18-08Pg1exHMNWJQE:Layout 1 8/18/22 12:21 AM Page 1

ఆదివారం
గత వారంరోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం f: fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
18-8-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 199, పేజీలు : 10+6 వెల : 6.50

**మహారాష్ట్రలో ప్యాసింజర్, గూడ్స్ రైలు ఢీ, 50 మందికి గాయాలు**

**బీహార్ మంత్రుల్లో 72% నేరచరితులే** 5లో



## హామీలిచ్చినా గెలవని నేతలు

### 'ఉచితా'లపై సుప్రీం సిజె ఎన్వీ రమణ ఆసక్తికర వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** రాజకీయ పార్టీలు ఇచ్చే ఉచిత హామీల కిందకు ఏం వస్తాయి, ఏం రావో తేల్చడం చాలా కష్టంగా మారుతోందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు హామీలు ఇవ్వకుండా అడ్డుకోలేమని తెలిపింది. ఈ ఉచిత హామీల అంశాన్ని తేల్చేందుకు ఓ కమిటీ వేయాలనుకుంటున్నట్లు వెల్లడించింది. ఎన్నికల ప్రయోజనాల కోసం ఓటర్లకు ఉచితాలను పంపిణీ చేయడానికి పార్టీలు చేస్తున్న ప్రయత్నాలను నియంత్రించాలంటూ న్యాయవాది అశ్వినీకుమార్ ఉపాధ్యాయ్ వేసిన పిటిషన్‌పై సిజెఐ జస్టిస్ ఎన్.వి.రమణ నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రాజకీయ పార్టీలు ఉచిత హామీలు ఇవ్వకుండా మేం అడ్డుకోలేం. అయితే ఉచిత హామీలు ≫2

## ఆరోగ్యశ్రీ పరిధిలోకి

### వైద్యఆరోగ్య శాఖపై సమీక్ష నిర్వహించిన సిఎం జగన్

### ప్రస్తుతం ఆరోగ్యశ్రీ పరిధిలో 3,118 చికిత్సా విధానాలు

### గ్రామాల్లో ఇంటి ముంగిటకే వైద్య సేవలు

# మరో 754 చికిత్సలు



**విజయవాడ,ఆగస్టు17.ప్రభాతవార్తప్రతినిధి:** ఆరోగ్యశ్రీపరిధిలోకి కొత్తగా 754 ప్రొసీజర్లు (చికిత్సా విధానాలు) అదనంగా చేరుస్తున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.దీంతో మొత్తంగా ఆరోగ్యశ్రీ కింద 3,118 చికిత్సా విధానాలు అందుబాటులోకి వస్తాయన్నారు.ఇకపై కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్లు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు వ్యవహరించాలన్నారు. బుధవారం వైద్యఆరోగ్యశాఖపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తాడేపల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయంలో కీలక సమీక్షను నిర్వహించారు..ఆరోగ్యశ్రీ నమూనా శిబిరాలను సీఎం జగన్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థలో ఫ్యామిలీ డాక్టర్ విధానం అమలులో ఉంది కాబట్టి క్యాన్సర్‌ను గుర్తించడం సులువు అవుతుందన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసే 16 వైద్యకళాశాలలతో కలిపి మొత్తం 27 మెడికల్ కాలేజీల్లోను క్యాన్సర్ నివారణకు రెండేసీ చొప్పున లైనాక్ మిషన్ ఉండే విధంగా ఉండేలా బ్లూప్రింట్ సిద్ధం చేయాలన్నారు.వీటితో పాటుగా పార్వతీపురం మన్యం జిల్లాలో వైద్య కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా కార్యక్రమాలతో పాటుగా గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి ముంగిటికి వైద్యసేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.చరిత్రలో ఎన్నడులేని రీతిలో ఆరోగ్యశ్రీ కార్యక్రమం కింద ఏడాదికి రూ.నాలుగువేల కోట్లు వ్యయం చేసి వైద్యరంగంలో అనుహ్యమార్పులు తీసుకుని వచ్చామన్నారు. ఆరోగ్యశ్రీ కింద ప్రతి నెలా రూ.270 కోట్లు వరకు వ్యయం చేస్తున్నామన్నారు.

ఆరోగ్య ఆసరా కింద నెలకు కనీసంగా రూ.37కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు,ఆరోగ్యశ్రీ పరిధిలో ఆరోగ్యమిత్రలు బాధ్యతగా వ్యవహరించాలన్నారు, నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో వారికి కేటాయించిన శిబిరాల్లో కచ్చితంగా ఉండి పథకం పరిధిలో నమోదులు సరిగ్గా చేయాలన్నారు.సేవల అందుతున్న తీరు పరిశీలన చేయాలన్నారు. ఆస్పత్రుల్లో జరిగే ఈ ఏ ప్రసవానికైనా తల్లికి రూ.5వేలు ఆరోగ్య ఆసరా కింద ఇస్తామన్నారు.సహజ ప్రసవమైనా, సిజెరియనైనా తల్లి సంరక్షణ కోసం ఈ మొత్తం ఇస్తామన్నారు. నాడు,నేడు కార్యక్రమం కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బోధనాస్పత్రుల వరకు అభివృద్ధి చేపట్టామన్నారు. దాదాపు 13వేల గ్రామీణ/పట్టణ ప్రాంత క్లినిక్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ఈ విలేజీ/అర్బన్ క్లినిక్ ప్రతి ఇంటికి కూతవేటు దూరంలో ఉంటాయన్నారు. అవసరమైన అన్ని వైద్యపరీక్షలు జరుగుతాయన్నారు. 24గంటలు పాటు పనిచేసే ఈ క్లినిక్‌లో అత్యవసర మందులు అందుబాటులో ఉంటాయన్నారు. అత్యవసర సమయాల్లో సైతం ముందస్తు ప్రాథమిక వైద్యం లభించడమే కాకుండా ఇవి రిఫరల్ ఆస్పత్రులుగా ఉంటాయన్నారు.

సమీప ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు(పిహెచ్‌సి) వైద్యులు నిరంతరం వీటిని పర్యవేక్షిస్తారన్నారు. ఆరోగ్యశ్రీలో మరింత సులువుగా వైద్యసేవలు పొందడం గురించి ఎక్కడిక్కడ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఆరోగ్యశ్రీ కింద చికిత్సల సంఖ్యను గణనీయంగా పెంచామన్నారు. ≫2

## వాసవి 'రియల్'పై ఐటి దాడులు

### ఎపి, తెలంగాణలో 40 బృందాలతో సోదాలు

### తెల్లవారు జామునుంచే రంగంలోకి అధికారులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు17:** వాసవి రియల్ ఎస్టేట్ గ్రూప్‌పై ఆదాయ పన్ను శాఖ దాడులు నిర్వహించింది. ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలలో ఏకకాలంలో 40 చోట్ల సోదాలు చేశారు. బంజారాహిల్స్ లోని వాసవి గ్రూప్ ప్రధాన కార్యాలయంతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఐటీ దాడులు కొనసాగాయి. వాసవి కన్‌స్ట్రక్షన్స్, వాసవి గ్రూప్ ఆఫ్ వెంచర్స్ ప్రధాన కార్యాలయాల్లో 20 మంది ఐటీ అధికారులు సోదాల్లో పాల్గొన్నట్టు అధికారులు తెలిపారు. వాసవి గ్రూప్ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ల ఇళ్లలో, సంస్థ ప్రధాన కార్యాలయం, అనుబంధ కార్యాలయాల్లోనూ ఆదాయపన్ను శాఖ సోదాలు చేసింది. వాసవి రియాలిటీ, వాసవి నిర్మాణ్, వాసవి ఇన్‌ఫ్రా,శ్రీముఖ సంస్థల కార్యాలయాల్లో తెల్లవారుజామున 5 గంటల నుంచే ఐటీ శాఖ దాడులు జరిపింది. వాసవీ గ్రూప్ భారీగా నిర్మాణాలు చేపడుతూ పన్నులు ఎగవేసినట్లు ఐటీశాఖ అను ≫2

## వ్యవసాయ రుణాలపై వడ్డీరాయితీ

### కేంద్ర కేబినెట్ నిర్ణయం

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** స్వల్పకాలిక వ్యవసాయ రుణాలపై వడ్డీరాయితీ పునరుద్ధరించాలని కేంద్ర కేబినెట్‌నిర్ణయించింది. రూ.3 లక్షల వరకూ ఉన్న రుణాలపై 1.5 శాతం చొప్పున రాయితీ ఇవ్వనున్నారు. ఈ రాయితీ మొత్తాన్ని రుణాలు జారీచేసే ఆర్థికసంస్థలకు కేంద్రం చెల్లిస్తుంది. ప్రధానిమోడీ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈమేరకు నిర్ణయించారు. కేంద్ర మంత్రి అనురాగ్‌ఠాకూర్ కేబినెట్ నిర్ణయాలను వివరించారు. వడ్డీరాయితీ నిర్ణయం వల్ల వ్యవసాయ రంగానికి రుణలభ్యత పెరుగుతుందని కేంద్రం వివరించింది. 2022:23నుంచి 2024:25 ఆర్థికసంవత్సరాలకుగాను ఈస్కీం వర్తిస్తుందని తెలిపింది. దీనివల్ల రూ.34,856 కోట్లు కేంద్రంపై భారం పడుతుందని వెల్లడించింది. ప్రభుత్వ, ప్రైవేటురంగ బ్యాంకులు స్మాల్‌ఫైనాన్స్ రీజినల్‌రూరల్ బ్యాంకులు, సహకార ప్రాథమిక పరపతి సంఘాలకు ఈ వడ్డీరాయితీ వర్తిస్తుందని కేంద్రం వెల్లడించింది. రైతులు తీసుకునే స్వల్పకాలిక రుణాలకు ఎప్పటిలాగనే నాలుగుశాతం వడ్డీ వర్తిస్తుంది. ఇక కోవిడ్‌కారణంగా దెబ్బతిన్న ఆతిథ్య రంగానికి ఊతమిచ్చేందుకు కేబినెట్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆతిథ్యం అనుబంధ రంగాల్లో సేవలందిస్తున్న సంస్థలకు అత్యవసర రుణహామీ స్కీం ప్రకటించింది. ఇసిఎల్‌జిఎస్‌గా ఉన్న ఈస్కీంకింద అందిస్తున్న రూ.4.5 లక్షల కోట్లకు మరో రూ.50 వేలకోట్లు అదనంగా కేటాయించింది. ఈ మొత్తం కేవలం ఆతిథ్య రంగానికే కేటాయించింది. ఇప్పటివరకూ అత్యవసర రుణపథకం కింద రూ.3.67 లక్షలకోట్లు మంజూరుచేసినట్లు కేంద్రం తెలిపింది.



బుధవారం నెల్లూరు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రసంగిస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

## రైతులకు అండగా జగన్ సర్కార్

### వైఎస్ కుటుంబానికి వ్యవసాయంతో విడదీయరాని బంధం: మంత్రి కె గోవర్ధన్ రెడ్డి

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా వుంటోందని.. వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతోందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్‌ప్రాసెసింగ్‌శాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ వ్యవసాయ కళాశాలలు..వ్యవసాయ పరిశోధనాకేంద్రాలు..కృషి విజ్ఞానకేంద్రాలలో రూ. 36 కోట్ల రూపాయలతో నిర్మించిన 13 నూతన భవనాలను మంత్రి బుధవారం నెల్లూరులోని వ్యవసాయ పరిశోధనాస్థానంనుండి వర్చువల్ విధానంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ కుటుంబానికి వ్యవసాయ రంగానికి విడదీయరాని అనుబంధం వుందన్నారు. నాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి..నేటి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు.

రాజశేఖర్‌రెడ్డి అమలులోకి తీసుకొచ్చిన జలయజ్ఞం సత్ఫలితాలిస్తోందన్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి రాజు మంచివాడైతే ప్రకృతి సహకరిస్తుందనికి నేటి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వమే నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి తీసుకున్న విధానపరమైన నిర్ణయాల వల్ల దేశంలో 31వ స్థానంలో వున్న ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నేడు 11వ స్థానానికి చేరుకుందన్న మంత్రి ≫2

## వ్యాపారులపై పెరిగిన వేధింపులు

### రాష్ట్రంలో వాణిజ్యం కుదేలు

### జగరోనా వైరస్‌కి త్వరలో వ్యాక్సిన్: లోకేష్



బుధవారం టిడిపి వాణిజ్యవిభాగం ఆత్మీయ సమావేశంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు లోకేష్

**అమరావతి, ఆగస్టు 17, ప్రభాతవార్త:** సిఎం జగన్‌రెడ్డి పాలనలో ప్రజలపై బాదుడే బాదుడని, అలాగే వ్యాపారస్తులపై వీరబాధుడు బాదారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు..బుధవారం విజయవాడలో టిడిపి వాణిజ్య విభాగం ప్రధాన సమావేశం నిర్వహించారు.. ఈసందర్భంగా అనూహ్యంగా హాజరైన వ్యాపారుల నుద్దేశించి నారా లోకేష్ మాట్లాడారు. రాష్ట్రంలో వ్యాపారులు కరోనాను తట్టుకుని నిలబడ్డారని అయితే, జగరోనాకి దొరికిపోయారన్నారు.. రాష్ట్రంలో జగరోనా వైరస్ దెబ్బకు వ్యాపారాలు అన్నీదెబ్బతిన్నాయన్నారు. చంద్రబాబు సిఎంగా ఉన్న కాలంలో వ్యాపారస్థులకు రెడ్ కార్పెట్ వేశారని అన్నారు.. ప్రస్తుతం సిఎం జగన్‌రెడ్డి పాలన ఎంటో తెలుసా అని పేర్కొంటే ఆయన మాత్రమే బాగుండాలి ఆయన చుట్టూ ఉన్ననలుగురు బాగుపడాలని.. విజయసాయిరెడ్డి, సజ్జలరెడ్డి, పెద్దిరెడ్డి, సుబ్బారెడ్డి బాగుంటే చాలు అని అనుకుంటున్నారని దుయ్యబట్టారు.. రాష్ట్రంలో టిడిఎ పాలనలో 39,450 పరిశ్రమలు వాటిద్వారా 5,13,351 ఉద్యోగాలు, ఐటి శాఖ ద్వారా 30,428 ఉద్యోగాలు వచ్చాయన్నారు.. అడ్వాన్స్ స్టేజ్‌లో ఉన్న 137 కంపెనీల ద్వారా 2,78,586 ఉద్యోగాలు రాబోతున్నాయని వైఎస్సార్సీ ప్రభుత్వమే శాసన మండలిలో అధికారికంగా చెప్పిందన్నారు. ప్రెసిడెంట్ మెడల్, బూమ్‌బూమ్, గోల్డ్‌మెడల్ కంపెనీలు జగన్ బ్రాండ్‌లు అయితే, ఐటి కంపెనీలు, ఆటో మొబైల్ కంపెనీలు చంద్రబాబు బ్రాండ్లు అని అన్నారు.. మేం బాగుండాలి, అందరూ బాగుండాలి అనేదే తమ పాలసీ అన్నారు. జగన్‌రెడ్డి టెన్త్‌పాస్, డిగ్రీ ఫెయిల్ ఆ తెలివితేటలు తట్టుకోలేక కంపెనీలు అన్ని ఇతర రాష్ట్రాలకే క్యూకడుతున్నాయని అన్నారు.. ఇక రాష్ట్రంలో వ్యాపారస్థుల పరిస్థితి దారుణంగా ఉందని, వైఎస్సార్సీ నేతల బెదిరింపులు, వేధింపులు, వాటాల దెబ్బకి వ్యాపారస్తులు అందూ ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారని అన్నారు.. సిఎం జగన్ ముఖంచూసి రాష్ట్రానికి ఒక్క కంపెనీ కూడ రాలేదని, ఇపుడు ఆయన రిబ్బన్ కటింగ్ చేస్తున్న వన్నీ టిడిపి పాలన హయాంలో వచ్చినవే అన్నారు.. విద్యుత్ చార్జీలపై వీరబాదుడు, చెత్తపన్ను వీరబాదుడు, బోర్డు పన్ను, బాత్‌రూమ్ పన్ను, పైగా వేధింపులు ఇక వ్యాపారాలు చేసేది ఎలా అన్నారు.. వైఎస్సార్సీ పాలనలో అన్నిరంగాలు దెబ్బతిన్నాయన్నారు..

చిరువ్యాపారులు, ఆక్వా, పౌల్ట్రీ, ఆటోనగర్లు, బెల్లం వ్యాపారులు, నిర్మాణ రంగం ఇలా చెప్పుకుంటూ పోతే ఎవరూ మిగలలేదని అందరూ జగన్‌రెడ్డి బాధితులే అన్నారు.. ఇసుక పాలసీని మార్చి భవన నిర్మాణ రంగాన్ని, దానికి అనుబంధంగా ఉన్న 130కి పైగా వ్యావస్థలను అస్తవ్యస్థం చేసేశారని విమర్శించారు.. అనాలోచిత విధానాలతో విద్యుత్: కోతలు ఆరంభించి పరిశ్రమలకు పవర్‌హాలిడే ప్రకటించేసేలా చేశారన్నారు. టిడిపి పాలనలో ఆక్వారంగం నెంబర్ 1 స్థానంలో ఉందని, ఇపుడు వైఎస్సార్సీ పాలనలో ఆక్వారంగం కూడ సంక్షోభంలో పడిందన్నారు.. విద్యుత్ చార్జీల పెంపు, ఫీడ్ ధర అధికం కావటం రొయ్యల ధర తగ్గిపోవటంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఆక్వా హాలిడే ప్రకటించే పరిస్థితి దుస్థితి వచ్చిందన్నారు.. కాగా చంద్రబాబుపాలనలో ఆక్వా రంగాన్ని ఆదుకునేందుకు విద్యుత్ సబ్సిడీలు ఇచ్చారని, ఉచితంగా ట్రాన్స్‌ఫార్మర్లు అందజేశారని అన్నారు.. వేలాది మందికి ఉపాధి కల్పించే ఆటోనగర్లను కొట్టేయటానికి వైఎస్సార్సీ నేతలు స్కెచ్ వేశారని అన్నారు. దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన ఇండస్ట్రియల్ ఎస్టేట్స్, ఆటోనగర్లు, ప్రస్తుతం జనావాసాల మధ్యలోకి వచ్చి కాలుష్య కారకాలుగా మారాయని, వాటిని ఊరికి దూరంగా తరలిస్తామనటంలో పెద్ద కుట్ర ఉందన్నారు. ఆభూములను ఉడా పరిధిలోకి తెచ్చి ఆవాస ప్రాంతాలుగా, వాణిజ్య సముదాయాలుగా అభివృద్ధి ≫2

# విశాఖలో ఆగని హత్యలు

- సైకో కిల్లర్ దారుణాలు మరువక ముందే మరో హత్య
- ఉషోదయ జంక్షన్ వద్ద రౌడీషీటర్ హతం
- హతుడు కాకినాడ రౌడీషీటర్ అనిల్‌గా గుర్తింపు
- పోలీసుల అదుపులో నిందితుడు శ్యామ్!
- మరో ముగ్గురి ప్రమేయం? ఎంవిపి పోలీసుల దర్యాప్తు



హత్యకు గురైన రౌడీషీటర్ అనిల్ (ఫైల్)



నేరస్తుడు శ్యామ్ (ఫైల్)

**విశాఖ క్రైమ్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** అందమైన నగరం.. ప్రశాంతతకు నిలయంగా చెప్పుకొనే విశాఖకు ఒక్కసారైనా రావాలని అభిలాషించే వాళ్ల ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో వారి అభిప్రాయాన్ని మార్చుకొంటున్నారు. హత్యలతో ప్రతిరోజు రక్తం ఏరులై పారడంతో విశాఖలో భయానక వాతావరణం నెలకొంటుంది. పోలీసుల ఆలోచనలకు అందకుండా నేరస్తులు ఇట్టే నేరాలకు పాల్పడుతూ ఖాకీలకు నిద్ర లేకుండా చేస్తున్నారు. కొన్ని రోజులుగా జరిగిన సైకో హత్యలను పోలీసులు చేధించిన కొన్ని గంటల వ్యవధిలోనే నగరంలో ఓ రౌడీ షీటర్‌ను అత్యంత దారుణంగా కత్తులతో గొంతు కోసి హత్య చేశారు. దీంతో మరో సారి పోలీసులు ఉరుకులు పరుగులు పెట్టారు. స్థానికుల సమాచారం మేరకు ఎంవిపి పోలీస్‌స్టేషన్ పరిధి, ఉషోదయ జంక్షన్, అనుపమ బార్‌కు బుధవారం మధ్యాహ్నం అప్పుఘర్‌కు చెందిన ఓ వ్యక్తితో పాటుగా మరో నలుగురు కలిసి మద్యం సేవించారు. అప్పటివరకు బాగానే ఉన్న వాళ్ళ మధ్య ఏం జరిగిందో తెలియదు గానీ అందరూ మద్యం సేవించి బయటకు వచ్చిన తర్వాత వారిలో నలుగురు కలిసి అప్పుఘర్‌కి చెందిన వ్యక్తిపై కత్తులతో దాడి చేసి గొంతు కోసి పరారయ్యారు. రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతూ ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.

సమాచారం అందుకొన్న పోలీసులు క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌తో సంఘటన స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు. ఇదిలా వుండగా హతుడు కాకినాడలో రౌడీషీట్ కల్గిన అనిల్‌గా గుర్తించారు. ప్రధాన నిందితుడు శ్యామ్‌గా కనుగొన్నారు? మిగిలిన ముగ్గురు నిందితుల వివరాలతోపాటుగా హత్యకు గల కారణా ≫2



ప్రకాశం బ్యారేజీ వద్ద పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ


## 'ప్రకాశం'వద్ద కృష్ణమ్మ పరవళ్లు

### పులిచింతల నుంచి దిగువకు నీరు

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణా నది వరద ప్రవాహ ఉధృతి బుధవారం కుడా కొనసాగుతుంది. ప్రకాశం బ్యారేజీ ఇన్‌ఫ్లో 3.15లక్షల క్యూసెక్కులుగా నమోదైంది.దీంతో బ్యారేజీ వద్ద నిండుకుండలా కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతోంది.పులిచింతల ప్రాజెక్టుకు వరద ప్రవాహం పెరుగుతోంది. నాగార్జునసాగర్ నుంచి 3.42 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.

ప్రాజెక్ట్ దిగువ ప్రాంతా ప్రజలను అధికారులు అప్రమత్తం చేసారు,పల్నాడు జిల్లా అచ్చంపేట వద్ద పులిచింతల ప్రాజెక్ట్‌కు వరద ప్రవాహం పెరిగింది. ఎగువ నుంచి భారీ స్థాయిలో వరద వచ్చి చేరుతుంది. ఎగువన నాగార్జునసాగర్ నుంచి 3.42లక్షల క్యూసెక్కుల వరద పులిచింతల ప్రాజెక్ట్‌కు వచ్చి చేరుతుంది.

దీంతో 13 గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్ దిగువన నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసారు.దీంతో ప్రకాశం బ్యారేజీ వద్దకు వరద నీరు వచ్చి చేరుతుంది.ప్రాజెక్ట్ గేట్లు నీరు దిగువకు విడుదలకు వీలుగా ఎత్తి ఉంచు తున్నారు. ఇరిగేషన్ అధికారుల సమాచారాన్ని అనుసరించి వంశధార-నాగవళి నదుల వరద ప్రవాహం పెరిగింది, గోట్టా బ్యారేజీ వద్ద ఔట్ ఫ్లో 30,712 క్యూసెక్కులుగా ఉంది.



## కరోనా సమాచారం

| |
|---|
| **ప్రపంచంలో** |
| మొత్తం బాధితులు 59.73 కోట్లు |
| మరణాలు-64.60 లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 9,062 |
| మరణాలు - 36 |
| **తెలంగాణలో** |
| తాజా కేసులు- 507 |
| మృతులు -0 |

**పిల్లల అక్రమ రవాణాపై విచారణ సెప్టెంబర్ 14కు వాయిదా** 2లో

18-08Pg2exHMNWJQE:Layout 1 8/18/22 12:24 AM Page 1






బుధవారం న్యూఢిల్లీలో భారత్ వ్యాక్సిన్ పురోగతిపై అంతర్జాతీయ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్

# స్థానిక సంస్థలకు రూ.379కోట్లు విడుదల

**విజయవాడ, ఆగస్టు17, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.379 కోట్ల నిధుల మంజూరయ్యాయి. కేంద్రం నుంచి 2021-22 సంవత్సరానికి రెండో విడుతలో వచ్చిన ఈ నిధులు వారం.పది రోజుల్లో పంచాయతీల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.379 కోట్లు వచ్చాయి. ఇందులో నుంచి జిల్లా, మండల పరిషత్లకు చెరో 15శాతం,మిగిలిన 70శాతం నిధులను జనాభా ఆధారంగా గ్రామపంచాయతీలకు కేటాయించారు. కేంద్రంనుంచి 2021-22 ఆర్థిక సంవత్సరానికి రెండో విడుతలో వచ్చిన ఈ నిధులన్నీ నేరుగా ఆయా పంచాయతీ బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని అధికారులు తెలిపారు. ఆర్థిక సంఘం నిధులకుసంబంధించి పంచాయతీల పేరిట ప్రత్యేకంగా బ్యాంకు ఖాతాలు తెరిచారా నిధులు జమ కావడం ఇదే మొదటిసారి అవుతుంది. గతంలో 14,15 ఆర్థిక సంఘాల నిధుల్లో నుంచి రెండు విడతల్లో దాదాపు రూ.1,245 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు బకాయిల కింద డిస్కంలకు సర్దుబాటు చేసినట్లు సమాచారం. ఇంతకు ముందు పంచాయతీశాఖలు రాష్ట్ర ఆర్థికశాఖ ఆధ్వర్యంలోని సమగ్ర ఆర్థిక నిర్వహణ వ్యవస్థకి అనుసంధానించి ఉండేవి. దాంతో గ్రామాల్లో ఆర్థిక సంఘం నిధులతో పూర్తి చేసిన పనులకు బిల్లులు ఇవ్వడానికి ఎదురు చూడాల్సి వచ్చేది.ఇకపై ఆసమస్య తలెత్తేఅవకాశం ఉండదంటున్నారు.

# బిజెపి పార్లమెంటరీ బోర్డుప్రక్షాళన

## గడ్కరీ, యోగి ఔట్, యెడియూరప్ప ఇన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** బిజెపి పార్లమెంటరీ పార్టీ బోర్డును అధ్యక్షుడు జెపినడ్డా ప్రక్షాళన చేశారు. ప్రధాని నరేంద్రమోదీ, అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్‌లు బోర్డులో యథాతథంగా కొనసాగుతుండే బుధవారం జరిగినప్రక్షాళనలో కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యెడియూరప్పను తీసుకున్నారు. ఇప్పటివరకూ పార్లమెంటరీ బోర్డులో ఉన్న నితిన్‌గడ్కరీ స్థానంలో కర్ణాటక మాజీ సీఎంను తీసుకున్నారు. మధ్యప్రదేశ్ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్‌ను కూడా తప్పించారు. గడ్కరీని తొలగించేందుకు ప్రత్యేకకారణం కూడా ఉంది. ఆయన అంతకుముందు పార్టీ అధ్యక్షుడుగా కూడా పనిచేసారు. మరో ఇద్దరు మాజీ అధ్యక్షులు హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌లు కూడా సభ్యులుగాకొనసాగుతున్నారు. బోర్డులో ఐదు ఖాళీలున్నాయి. సీనియర్ నాయకులు అరుణ్‌జైట్లీ, సుష్మ స్వరాజ్, అనంత్‌కుమార్‌లు మృతిచెందడం, వెంకయ్యానాయుడిని దేశ ఉపరాష్ట్రపతిగా ఎన్నుకోవడం,కర్ణాటక గవర్నర్‌గా తావర్‌చంద్ గెహ్లోత్‌ను నియమించడంతో ఐదు ఖాళీలు వచ్చాయి. 11 మంది సభ్యులున్న పార్లమెంటరీ బోర్డు 2014నుంచి పునరుద్ధరణజరగలేదు.

# మరో 754 చికిత్సలు

≫ వైద్య ఆరోగ్య సేవల విషయంలో క్షేత్రస్థాయి సిబ్బంది కూడా ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తే సత్ఫలితాలు సాధించగల్గుతున్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది ఆరోగ్యశ్రీ రోగులకు అందుతున్న వైద్యంపై ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటుండాలన్నారు. పూర్తిస్థాయిలో పర్యవేక్షణ కొనసాగించాలని చెప్పారు. దీనివల్ల పేద రోగులకు మెరుగైన వైద్యం అందే అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. ఆరోగ్యశ్రీ పథకం కోసం దరఖాస్తు చేసుకున్న ఆసుపత్రులకు అనుమతులు ఇచ్చే విషయంలో చాలా జాగ్రత్తగా వుండాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని సౌకర్యాలు, సిబ్బంది ఉంటేనే అనుమతులు ఇవ్వాలని చెప్పారు. ఆరోగ్యశ్రీ కేసులకు చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నాయా లేదా చూసే ఆడిట్ కూడా ఎప్పటికప్పుడు పూర్తిస్థాయిలో జరగాలని చెప్పారు. ఆరోగ్యశ్రీ పథకంలో ఇబ్బందులు ఎదురయితే ప్రభుత్వం దృష్టికి రోగులు తీసుకొచ్చేలా మనం టోల్ ఫ్రీ నంబరును అందుబాటులోకి తీసుకొచ్చామని, ఈ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్న ఆసుపత్రుల ఆవరణలో అక్కడ అందే ఆరోగ్యశ్రీ వైద్య సేవల వివరాలు అందరికి కనిపించేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఇవే బోర్డులు ఆ ఆసుపత్రి పరిధిలోని సచివాలయంలో కూడా కనిపించేలా ఏర్పాట్లు చేయాలన్నారు.

అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. సహజ కాన్పులను తమ ప్రభుత్వం ప్రోత్సాహిస్తోందని, కాన్పులకు కూడా ఆరోగ్యశ్రీ వర్తిస్తోంది. కాబట్టి ప్రభుత్వ వైద్యశాలలకు ఇది ఎంతగానో దోహదం అవుతుందని తెలిపారు. ఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందిన రకపరే పీరియడ్ లోపే మళ్లీ అనారోగ్య సమస్య వస్తే ఆ రోగికి ఆరోగ్యశ్రీ కిందే మళ్లీ వైద్యం అందాలని చెప్పారు. సిబ్బంది మొత్తం చిత్తశుద్ధితో పనిచేసేలా ప్రభుత్వ ఆశయాలు నెరవేరతాయని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో జీఎంపీ, డబ్ల్యూహెచ్‌ఓ ప్రమాణాలున్న మందులు ఇస్తున్నామన్నారు.భారీ మార్పులను ఆశించి,దానికి అనుగుణంగా లక్ష్యాలు పెట్టుకున్నామన్నారు.అందుకే విద్య,వైద్య సహ కీలకరంగాలను అత్యంత సీరియస్‌గా తీసుకుంటున్నామన్నారు. అనుభవం.సమర్థత ఉన్న అధికారులకు ఆయా శాఖలను అప్పగించడంజరిగిందన్నారు.ఒక ముఖ్య మంత్రిగా తాను లక్ష్యాలను నిర్దేశిస్తున్నాముగాని సీరియస్‌గా తీసుకుని ఆ లక్ష్యాలను అందుకునేందుకు యుజంలా అధికారులు పనిచేయాలన్నారు.శాఖాధిపతులు వారి కింద పనిచేస్తున్న సిబ్బంది లక్ష్యాలను సవాళ్లుగా స్వీకరించాలన్నారు.

ఆశించిన మార్పుల సాధనకు లక్ష్యాలు చేరుకోవడాని అధికారులతో పాటు సిబ్బంది సీరియస్‌గా పనిచేయాలన్నారు.ఆస్పత్రుల్లో నాడు,నేడు కార్యక్రమం కింద మనం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి కావాలన్నారు.రూ.16000కోట్లతో చేపట్టిన ఈ పనులన్ని వేగవంతంగా ముందుకు సాగాలన్నారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న 16 వైద్యకళాశాలలకుగాను 8 కళాశాలలకు భూసేకరణ పూర్తయిందని అధికారులు సీఎం జగన్‌కు ఈ సమావేశంలో వివరించారు.ఆరు చోట్ల వైద్యకళాశాలల నిర్మాణం జోరుగా జరుగుతున్నట్టు అధికారుల సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్మోహనరెడ్డి వెల్లడించారు.రాష్ట్రంలో విలేజ్ క్లినిక్కుల నిర్మాణం పూర్తి చేసుకుని అందుబాటులోకి రావాలన్నారు.వైఎస్ ఆర్ హెల్త్ క్లినిక్కుల వైపు చూడగానే ఇది ఆస్పత్రి అనే భావన కలగాలన్నారు.ఈ క్లినిక్కులకు అవసరమైన నిధులన్నింటిని వెంటనే విడుదల చేయాలన్నారు.గతంలో ప్రభుత్వాస్పత్రుల్లో మందులు తీసుకోవాలంటే భయంగా ఉండేదని సీఎం జగన్ అన్నారు.అవి నాసిరకంగా ఉండేవన్నారు, అప్పట్లో 230 రకాల మందులు నాసి రకానికి ఉండేవన్నారు. అయితే గుడ్ మానుఫ్యాక్చరింగ్ ప్రాక్టీస్ ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలకు అనుగుణంగా వాటిని అందుబాటులో ఉంచామన్నారు.

నాకే కాదు,ప్రధాని స్థానంలో ఉన్న వారు సైతం మన ప్రభుత్వాస్పత్రికి వస్తే మంచి మందులు దొరుకుతాయని గర్వంగా చెబుతున్నాను. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రజలు వైద్యంగా ప్రభుత్వాస్పత్రికి వెళ్తున్నారు. ఇప్పుడున్న ఎన్ఏబీఎల్ ల్యాబులు నాలుగు నుంచి ఆరుకు పెంచామన్నారు..మూడు ప్రాంతీయ డ్రగ్స్‌ల్యాబ్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేసామన్నారు. ప్రస్తుతం అవి నిర్మాణంలో ఉన్నాయన్నారు. విశాఖ, తిరుపతి,గుంటూరులో క్యాన్సర్ నివారణ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రపంచంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని తమ ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు.అందులో భాగంగానే దేశంలోనే ఎక్కడా లేని రీతిలో వైద్యఆరోగ్యంలో విప్లవాత్మక మార్పులను తీసుకుని వచ్చామన్నాంఈ సమీక్షా సమావేశానికి వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజనీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమీర్‌శర్మ, ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి జీఎస్ నవీన్‌కుమార్,వైద్య ఆరోగ్యశాఖ డ్రగ్స్ డైరెక్టర్ రవిశంకర్,వైద్యవిధాన పరిషత్ కమీషనర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్,డాక్టర్ వైఎస్సార్ ఏహెచ్‌సీటీ అడిషనల్ సీఈవో ఎంఎన్ హరేంద్రప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఆరోగ్యశ్రీ నమూనా శిబిరాలను పరిశీలిస్తున్న సీఎం జగన్

# ఆగని హత్యలు

≫ లపై ఎంపిపి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**పాత కక్షలే కారణాలు!**

ఎంపిపి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం హత్యకు గురైన రౌడీషీటర్ అనిల్‌ను పాతకక్షల కారణంగా హత్య చేసినట్లు తెలుస్తోంది. హతుడు అనిల్ కాకినాడలో డ్రైవర్‌గా పనిచేస్తూ కొన్నాళ్ల క్రితం భార్య ఇద్దరు పిల్లలతో విశాఖలోని అప్పుఘర్ ప్రాంతానికి వచ్చాడు. కాకినాడలో అనిల్‌పై రౌడీ షీట్ ఉంది. ఇదిలా వుండగా రెండేళ్ల క్రితం అదే ప్రాంతానికి చెందిన ఓ స్కూల్ బస్ డ్రైవర్‌గా పనిచేస్తున్న శ్యామ్‌కి అనిల్‌కి మధ్య గొడవలు జరిగినట్టు తెలిసింది. దాంతో శ్యామ్ పాత కక్షల కారణంగా అనిల్‌కళ్లల్లో కారం కొట్టి హత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిసింది. ఆ తర్వాత పాత గొడవలు మరిచిపోయి తనతో కలిసిపోయాలని అనిల్‌ను శ్యామ్ కోరగా ఇద్దరు స్నేహితులుగా చెల్లా పట్టాల్ వేసుకుని తిరిగినట్లు సమాచారం. ఇదిలా వుండగా మంగళవారం శ్యామ్ స్నేహితులతో అనిల్ గొడవ పడి వాళ్లను కొట్టినట్లు తెలుస్తోంది. దీంతో అనిల్‌తో తనున్న పాత గొడవలను ఆపై తన స్నేహితులపై జరిపిన దాడిని దృష్టిలో పెట్టుకొన్న శ్యామ్ పథకం ప్రకారం బుధవారం ఉషోదయ జంక్షన్ వద్ద అనిల్‌ను హత్య చేసినట్లు తెలుస్తోంది. అన్నీ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని ద్వారకా ఏసీపీ మూర్తి మీడియాకు తెలిపారు. అనిల్‌ను ఏ కారణంతో హత్య చేశారన్నదిపోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

**పోలీసుల అదుపులో ప్రధాన నిందితుడు?**

రౌడీషీటర్ అనిల్‌ను కత్తులతో గొంతు కోసి హత్య మార్చిన నిందితుల్లో ప్రధాన నిందితుడు శ్యామ్‌ను టాస్క్‌ఫోర్స్ పోలీసులు చాకచక్యంగా గాలించి అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈహత్యలో శ్యామ్ తోపాటుగా మరోముగ్గురు ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది. వాళ్లను కూడా కనిపెట్టే పనిలో ప్రత్యేక బృందాలు కృషి చేస్తున్నాయి.

# వేధింపులు

≫ దేశంమని, అందులో సంగం తమకివ్వాలని ప్రభుత్వం ఏకంగా జీఓ నెంబర్5ను జారీచేసిందన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా 160కిపైగా ఆటోనగర్లు, ఇండస్ట్రియల్ ఎస్టేట్లు ఉన్నాయన్నారు.. ఒక్క జీఓతో వేల కోట్లు కొట్టేయాలని జగన్‌రెడ్డి ఆటోనగర్లపై పడ్డారని దుయ్యబట్టారు. మరోవైపు మద్యపాన నిషేధంఅని అక్రమమద్యం, విషపూరితమైన మద్యం అమ్ముతోంది జగన్‌రెడ్డే అని, ఒకవేళ అరెస్టు చేయాల్సివస్తే ముందుగా జగన్‌రెడ్డిని అరెస్టుచేయాలన్నారు. బెల్లం వ్యాపారులపై ప్రభుత్వ కక్షసాధింపుధోరణి అవలంభిస్తోందని లోకేష్ ఆరోపించారు. ప్రభుత్వ దుర్మార్గపు ఆలోచనలతో నిర్మాణరంగం, రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. ఇసుకను బంగారం చేశారని, ఈరోజికి ఇసుక సమస్య అలాగే ఉందని, లక్షలాది మంది కార్మికుల ఉపాధి కోల్పోయారన్నారు. నిర్మాణ రంగాన్ని నమ్ముకున్నవారంతా అప్పుల పాలయ్యారని అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో రేషన్ డీలర్ల వ్యవస్థను వైఎస్సార్సీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందన్నారు. బ్రాండ్ గురించి మాట్లాడుతున్న మంత్రి అమరనాథ్ జగన్ ముఖం చూసి వచ్చిన కంపెనీల వివరాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని అన్నారు.. జగరోనా వైరస్‌కి త్వరలోనే వ్యాక్సిన్ వస్తుందన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:17/08/22

DAY - SINGAM SERIES Dr No:148
1st Prize Rs.100000/- 963713
2nd Prize Rs.7000/- 60276
3rd Prize Rs.3500/-
34846 36728 41889 48373 51013
82713 87805 96884 98764 98814
4th Prize Rs.200/-
0094 1131 1871 3810 4469 5530 7777
8041 8875 9304
5th Prize Rs.100/-
0035 1694 3153 4479 4606 5786 6480
6736 6992 9386
6th Prize Rs.50/-
0315 2267 3356 4896 6229 7603 8559
0439 2294 3363 4992 6357 7627 8566
0469 2373 3377 5021 6511 7641 8580
0597 2741 3471 5062 6512 7680 9080
0642 2758 3672 5138 6565 7726 9102
0667 2774 3744 5176 6585 7783 9405
1196 3020 3960 5239 6622 8040 9600
1612 3082 4106 5247 6684 8044 9799
1619 3110 4184 5313 6740 8045 9953
1664 3122 4222 5599 6916 8062 9975
1688 3157 4355 5624 6963 8144
1856 3260 4451 5936 7057 8365
1967 3272 4485 6017 7385 8409
2067 3276 4667 6064 7452 8449
2227 3320 4802 6122 7516 8459

DAY - KUIL SERIES Dr No:148
1st Prize Rs.100000/- 485632
2nd Prize Rs.7000/- 52489
3rd Prize Rs.3500/-
30984 31271 34639 38803 43027
53362 72196 73127 93930 97002
4th Prize Rs.200/-
1244 1939 2312 4387 5399 6850 7372
8425 9468 9714
5th Prize Rs.100/-
1584 1697 1850 2667 2907 3582 4124
6452 7023 7107
6th Prize Rs.50/-
0012 1707 2766 4021 5796 7621 9352
0108 1720 2770 4033 6187 7817 9364
0213 1734 2856 4095 6215 7986 9430
0371 2010 3092 4248 6225 8060 9480
0402 2214 3155 4377 6279 8260 9522
0738 2235 3339 4524 6481 8305 9738
0823 2266 3399 4647 6537 8341 9867
0863 2270 3405 4655 6544 8415 9886
1024 2364 3416 4657 6597 8537 9914
1064 2376 3520 4684 6649 8600 9961
1072 2485 3651 4721 6707 8834
1204 2538 3721 4833 6732 8909
1216 2540 3791 4917 6993 9051
1299 2561 3799 5021 7012 9131
1526 2569 3804 5447 7433 9323

ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:17/08/22

DAY - ROSA SERIES Dr No:148
1st Prize Rs.100000/- 818947
2nd Prize Rs.7000/- 76096
3rd Prize Rs.3500/-
19716 32640 43028 43160 43679
67364 72288 73414 83144 84577
4th Prize Rs.200/-
0084 1740 3890 5484 5592 6341 6438
8125 8502 9404
5th Prize Rs.100/-
1167 3191 3233 3302 5819 6059 7043
7366 7733 9990
6th Prize Rs.50/-
0053 2062 3472 4818 5997 7810 8982
0388 2074 3477 4833 6101 7992 9017
0715 2114 3602 4992 6213 8120 9018
0885 2216 3628 5069 6239 8150 9087
0931 2236 3709 5072 6277 8279 9183
0980 2341 3834 5294 6310 8283 9701
0994 2449 4152 5334 6326 8484 9813
1157 2508 4283 5371 6428 8524 9922
1445 2570 4284 5586 6798 8682 9932
1546 2616 4393 5605 6804 8708 9956
1587 2709 4422 5622 7147 8842
1633 2743 4526 5726 7255 8902
1704 3263 4662 5880 7342 8913
1961 3287 4667 5886 7387 8935
2002 3342 4804 5953 7694 8977

DAY - DEER SERIES Dr No:148
1st Prize Rs.100000/- 546189
2nd Prize Rs.7000/- 04191
3rd Prize Rs.3500/-
09974 42775 56633 58816 61564
65351 76419 80181 84941 93586
4th Prize Rs.200/-
0562 0972 1421 2654 2873 2938 3651
4328 5122 5741
5th Prize Rs.100/-
1512 1599 1854 2468 3133 3415 3699
6206 8364 9375
6th Prize Rs.50/-
0027 1313 3545 5372 6702 7961 9404
0101 1609 3692 5531 6795 8050 9420
0131 1867 3891 5573 6849 8114 9497
0154 1960 4039 5808 6898 8397 9519
0415 2170 4161 5954 7035 8420 9709
0443 2209 4203 6203 7395 8535 9780
0451 2255 4467 6289 7521 8600 9928
0473 2343 4591 6364 7524 8702 9943
0535 2733 4724 6376 7559 8715 9953
0584 2765 4748 6466 7561 8811 9978
0593 2959 4847 6489 7605 8919
0676 2972 4921 6548 7619 8953
1064 3230 5055 6549 7638 8985
1153 3269 5108 6641 7686 9188
1273 3463 5318 6662 7957 9371

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:17/08/22

DAY - THANGAM SERIES Dr No:148
1st Prize Rs.100000/- 645624
2nd Prize Rs.7000/- 70327
3rd Prize Rs.3500/-
06853 07464 07870 24680 33354
39333 47681 47721 83703 95495
4th Prize Rs.200/-
1637 2066 2826 3848 4353 4475 7252
7311 8098 8853
5th Prize Rs.100/-
0597 2967 3388 3949 4529 4959 6380
7189 8553 9897
6th Prize Rs.50/-
0193 1780 3583 5013 6749 8063 9331
0250 1805 3783 5020 6980 8087 9441
0301 1915 3993 5050 7000 8182 9513
0531 2103 4022 5207 7140 8326 9537
0588 2196 4091 5404 7293 8401 9651
0776 2427 4255 5464 7335 8428 9682
0948 2450 4322 5518 7450 8445 9869
1000 2470 4383 5810 7472 8447 9931
1213 2681 4433 5871 7588 8531 9936
1279 2702 4656 5942 7606 8905 9975
1369 2704 4800 6042 7688 8913
1404 2982 4835 6097 7726 8961
1513 3441 4962 6144 7753 9099
1609 3469 4997 6269 7941 9119
1675 3513 5011 6717 8000 9260

DAY - VAIRAM SERIES Dr No:7
1st Prize Rs.50000/- 334985
2nd Prize Rs.7000/- 22957
3rd Prize Rs.3500/-
10636 13121 33760 49336 52988
53460 69913 86849 97069 98482
4th Prize Rs.200/-
0013 0156 0203 1019 3906 4789 6168
6887 7530 7904
5th Prize Rs.100/-
0177 1467 1581 1949 5539 5902 6378
7056 8446 8791
6th Prize Rs.50/-
0054 1163 2218 3888 5413 6532 9028
0057 1164 2248 4021 5555 6613 9110
0155 1196 2294 4149 5597 6686 9134
0260 1210 2331 4216 5661 6988 9152
0344 1439 2464 4279 5712 7309 9227
0462 1530 2686 4300 5810 7445 9337
0657 1563 2911 4456 5869 7534 9479
0680 1637 2946 4473 5971 7546 9522
0745 1787 3076 4623 6115 7581 9703
0770 1894 3222 4829 6166 7614 9910
0790 1911 3317 5075 6175 8228
0796 1917 3433 5078 6231 8493
0860 1966 3507 5160 6254 8589
1006 2038 3520 5176 6383 8595
1137 2099 3605 5268 6528 8865

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:17/08/22

DAY - NALLANERAM SERIES Dr No:148
1st Prize Rs.50000/- 738915
2nd Prize Rs.7000/- 89030
3rd Prize Rs.3500/-
08949 18885 62096 69097 69586
70606 77167 81343 86740 92748
4th Prize Rs.200/-
2277 2639 3035 3437 3679 3980 5244
7636 7896 8752
5th Prize Rs.100/-
2453 2477 2546 2836 3251 4271 5994
6198 7178 9128
6th Prize Rs.50/-
0047 1906 3551 5038 6603 7464 9248
0137 1997 3572 5123 6671 7469 9296
0262 2084 3582 5186 6684 7558 9362
0504 2127 3652 5261 6859 7727 9421
0549 2222 3719 5321 6973 7819 9482
0656 2613 3725 5504 6995 7868 9522
0720 2624 3741 5804 7058 8014 9537
0852 2761 4040 5813 7149 8048 9597
0966 2908 4128 6043 7172 8203 9688
1370 3032 4154 6110 7334 8346 9785
1603 3115 4182 6159 7365 8457
1631 3397 4495 6306 7396 8608
1783 3417 4517 6361 7401 8714
1801 3532 4590 6395 7431 8795
1894 3540 4673 6471 7432 9233

DAY - MANI SERIES Dr No:7
1st Prize Rs.50000/- 373810
2nd Prize Rs.7000/- 16548
3rd Prize Rs.3500/-
05505 17549 17603 17659 36556
47445 74497 85296 85913 99784
4th Prize Rs.200/-
2377 2596 4151 4388 7602 7889 8578
9020 9594 9658
5th Prize Rs.100/-
1317 1390 3745 3899 5835 5903 7834
8174 8228 9582
6th Prize Rs.50/-
0066 1772 3219 4738 6494 7434 8676
0110 1812 3334 4992 6613 7497 8698
0240 1871 3378 5257 6716 7498 8831
0242 1923 3723 5362 6756 7630 8875
0322 2153 3941 5516 6757 7757 8876
0367 2249 4112 5602 6760 7758 8895
0576 2364 4148 5618 6800 8355 9180
0622 2440 4196 5719 6802 8438 9269
0727 2476 4472 6098 6817 8482 9466
0744 2611 4499 6149 6868 8506 9614
0919 2677 4526 6385 7062 8549
0951 2724 4530 6415 7186 8570
1068 3009 4583 6442 7266 8600
1586 3033 4593 6449 7366 8640
1631 3171 4595 6453 7389 8669

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:17/08/22

DAY - KUMARAN SERIES Dr No:148
1st Prize Rs.50000/- 176760
2nd Prize Rs.7000/- 49592
3rd Prize Rs.3500/-
03485 08229 08318 12353 22757
29903 53471 57966 77779 80367
4th Prize Rs.200/-
1876 2125 5084 5854 6240 7677 8348
8589 8784 9743
5th Prize Rs.100/-
0632 0943 2924 6632 7253 8521 8740
8760 9366 9790
6th Prize Rs.50/-
0034 1579 3145 4890 6681 8345 9485
0044 1627 3484 4954 6733 8350 9516
0090 1655 3644 5152 6762 8376 9526
0106 1713 3682 5168 6783 8508 9577
0443 1886 3722 5328 6927 8566 9702
0507 2724 3829 5577 6944 8568 9709
0513 2753 3988 5824 7018 8640 9741
0557 2828 4131 5834 7026 8709 9748
0685 2851 4289 5906 7036 8731 9906
0706 2855 4489 6065 7142 8828 9986
0815 2949 4528 6389 7206 8872
1065 2999 4714 6416 7312 8986
1141 3012 4734 6552 7399 9025
1283 3120 4874 6657 7509 9092
1367 3129 4884 6669 8171 9265

DAY - VISHNU SERIES Dr No:148
1st Prize Rs.50000/- 682781
2nd Prize Rs.7000/- 75534
3rd Prize Rs.3500/-
12747 20066 22604 24546 26010
36425 41610 62112 64745 66786
4th Prize Rs.200/-
0001 1979 2328 3244 3512 3652 3704
5292 8173 9620
5th Prize Rs.100/-
1513 2724 3218 3612 3736 4879 5978
7089 8704 9432
6th Prize Rs.50/-
0053 2573 3655 4939 5793 6906 9108
0133 2613 3857 4972 5822 6922 9161
0489 2616 3859 4999 5938 7034 9243
0562 2808 3878 5015 6103 7191 9465
0665 2875 3897 5022 6142 7356 9523
0736 2990 3932 5044 6248 7390 9576
0795 2995 4020 5077 6256 7449 9679
1165 3142 4164 5114 6369 8082 9814
1231 3333 4272 5202 6428 8123 9846
1637 3457 4372 5450 6470 8254 9982
1778 3506 4515 5526 6527 8292
2098 3520 4629 5612 6658 8328
2128 3534 4830 5632 6700 8539
2243 3552 4868 5716 6815 8557
2468 3564 4871 5724 6905 8757

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:17/08/22

SWARNALAXMI SERIES Dr No:148
1st Prize Rs.50000/- 262447
2nd Prize Rs.7000/- 95456
3rd Prize Rs.3500/-
16136 27365 38406 49639 51802
62703 73406 84554 84992 95607
4th Prize Rs.200/-
0520 1202 1410 1470 3279 3619 5424
6525 7358 9257
5th Prize Rs.100/-
0888 2044 3239 3298 4144 6048 8101
8647 9594 9969
6th Prize Rs.50/-
0053 1637 2895 4371 5984 7725 9275
0062 1722 2955 4413 6487 7852 9355
0483 1966 3381 4490 6536 7968 9536
0547 1988 3466 4631 6655 7988 9542
0690 2035 3489 4729 6713 8126 9544
0763 2046 3517 4993 6749 8167 9571
0772 2188 3640 5075 6806 8346 9580
0773 2454 3665 5084 6870 8484 9713
0831 2501 3667 5093 6981 8543 9783
0978 2512 3909 5344 6982 8549 9797
0998 2527 3945 5377 7019 8774
1092 2543 3959 5491 7426 8784
1436 2592 4009 5506 7523 8851
1532 2665 4083 5935 7556 8924
1550 2750 4322 5981 7696 9255

DAY - LION SERIES Dr No:7
1st Prize Rs.50000/- 672840
2nd Prize Rs.7000/- 59137
3rd Prize Rs.3500/-
15259 26420 37887 48649 59790
61603 72396 83234 83509 94140
4th Prize Rs.200/-
0468 0533 0658 1177 1215 2829 3919
4543 4574 9873
5th Prize Rs.100/-
0437 2146 2423 3999 4001 5075 5811
6112 6380 8889
6th Prize Rs.50/-
0058 1265 3158 4226 5648 7175 8966
0064 1347 3159 4241 5794 7313 9573
0115 1460 3246 4320 5977 7330 9577
0197 1524 3256 4364 6174 7393 9705
0318 1633 3337 4445 6354 7426 9734
0422 1693 3412 4651 6473 7552 9735
0524 1723 3434 4683 6523 7689 9768
0622 2019 3500 4795 6533 7791 9780
0735 2058 3536 4835 6666 7886 9898
0794 2161 3572 4881 6706 7967 9937
0878 2348 3599 4924 6734 8018
1033 2579 3912 4932 6843 8189
1118 2782 3930 5130 6909 8724
1157 2914 3943 5482 6911 8810
1201 3092 4034 5499 6989 8877

# ఐటి దాడులు

≫ మానిస్తోంది. 2020 నుంచి ఈ గ్రూప్ సంస్థల ఐటీ రిటర్న్లు పట్ల సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ఈ దాడులు నిర్వహించినట్లు సమాచారం. వాసవి రియల్ ఎస్టేట్ సంస్థల్లో ఐటీ సోదాల నేపథ్యంలో రియల్ బూమ్‌పై కలకలం రేగింది. ఈసంస్థ తమకు వస్తున్న ఆదాయానికి,ప్రభుత్వానికి చెల్లిస్తున్న ఆదాయ పన్నుకు వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించి కేసు నమోదు చేసినట్లు ఐటీ అధికారులు తెలిపారు. వాస్తవ ఆదాయం చూపడం లేదన్న ఆరోపణలపై ఐటీ సోదాలు చేస్తున్నట్లు ఐటీ అధికారులు తెలిపారు. ఇప్పటికే ఆ సంస్థకు చెందిన విలువైన పత్రాలు,ఎలక్ట్రానిక్ వస్తువులు స్వాదీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. వేల కోట్లు పనులు చేస్తూ ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లించడంలో అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణలుఉన్నాయి.

కంపెనీ అక్రమ లావాదేవీలపై ఐటీ అధికా రులు ఆరా తీశారు. వాసవీ గ్రూప్స్ ఇప్పటివరకు పూర్తి చేసిన ప్రాజెక్టుల నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల గురించి సమాచారం సేకరించారు. ఈ సోదాల్లో సంస్థకు అక్రమాలకు సంబంధించి పలు కీలకఫైళ్లను,సమాచారాన్ని సేకరించినట్లు తెలుస్తోంది.

# జగన్ సర్కార్

≫ రానున్న రోజులలో మొదటిస్థానానికి చేరుకొనేందుకు కృషిచేయడం జరుగుతోందన్నారు. పరిశోధన. బోధనపై తమ ప్రభుత్వం ప్రత్యేకదృష్టి సారించిందనన కాకాణి తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించేలా రైతులను ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. రైతులకు అండగా వుంటూ ఆధునిక సాంకేతిక పద్ధతులు.. పరిశోధనలు వారికి అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోళ్లు..గిట్టుబాటు ధరల విషయంలో వున్న కొద్దిపాటి లోపాలను సరిదిద్ది రైతులకు మేలు చేసే కార్యక్రమాలను ప్రభుత్వం త్రికరణశుద్ధిగా అమలుచేస్తోందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా సాగునీటి కొరత లేకుండా చూస్తున్నామన్న కాకాణి చిరుధాన్యాల సాగుకు ప్రత్యేకచర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇక రైతులకు గిట్టుబాటు ధర అందించేందుకై రూ. 400 నుండి రూ. 500 కోట్ల మేర భారం పడుతున్నప్పటికీ ప్రభుత్వం రైతుల నుండి మద్దతు ధరలకు ఉత్పత్తులను కొనుగోలు చేయడం జరుగుతోందన్నారు. ఓవైపు వినియోగదారుడిపై భారం పడకుండా..మరోవైపు రైతు నష్టపోకుండా చూస్తున్నామన్నారు. రైతు సంక్షేమ పథకాలలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోందన్న ఆయన ఇందులో భాగంగానే డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను తిరిగి 70 శాతం సబ్సిడీతో ప్రారంభించామన్నారు. అలాగే రాష్ట్రంలోని ప్రతి రైతుభరోసాకేంద్రానికి అనుసంధానంగా ఒక గోడవున్ నిర్మించనున్నామన్నారు. ఇక రైతుల కట్టాల్సిన భీమా ప్రీమియమ్‌ను ప్రభుత్వమే భరిస్తోందన్న మంత్రి ప్రకృతి వైపరీత్యాలు సంభవించి రైతులు పంట నష్టపోతే తిరిగి పంటలను సాగుచేసుకొనేందుకు సబ్సిడీతో విత్తనాలు ఇవ్వడంతోపాటు ఆ పంట సీజన్‌లోనే నష్టపరిహారం అందజేస్తున్నామన్నారు. ఇక నూతన వంగడాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు దృష్టిసారించాలన్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి పంట మార్పిడి విధానం రైతుకు.. పొలాలకు శ్రేయస్సు అయిన నేపథ్యంలో ఈ విషయమై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కాగా ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు, కృషివిజ్ఞానకేంద్రం డైరెక్టర్ డాక్టర్ ఎల్‌ప్రశాంతి. జిల్లా వ్యవసాయ పరిశోధనాస్థానం అధిపతి యు.వినీత, వ్యవసాయశాఖ జేడీ సుధాకర్‌రాజు, పశుసంవర్ధకశాఖ జేడీ డాక్టర్ మహేశ్వరుడు, మార్కెటింగ్ ఏడి అనిత, హార్టికల్చర్ ఏడి సుబ్బారెడ్డి, ఏపిఎంఐపీ పీడీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# గెలవని నేతలు

≫ ఒక్కటే ఎన్నికల్లో గెలుపును నిర్ణయిస్తాయని చెప్పడం సరికాదు. కొన్ని పార్టీలు అనేక వాగ్దానాలు చేసినప్పటికీ, ఎన్నికల్లో గెలువలేకపోతున్నాయి. అంతేకాకుండా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ వంటి పథకాలు పౌరులు గౌరవంగా జీవించేందుకు దోహదపడుతున్నాయి అని చీఫ్ జస్టిస్ ఎన్‌వి రమణ అభిప్రాయపడ్డారు. అయితే ఏది సరైన హామీ అనేనే ఇక్కడ ప్రశ్న. ఉచిత విద్య, వైద్యం, తాగు నీరు అందించడం వంటి వాటిని ఉచితాలుగా పరిగణించాలా? కన్స్యూమర్ ఉత్పత్తులు, ఉచిత ఎలక్ట్రానిక్ వస్తువులను సంక్షేమ పథకాలుగా అభివర్ణించాలా? ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని కొందరు అంటున్నారు. మరికొందరేమో అవన్నీ సంక్షేమ పథకాలని చెబుతున్నారు. దీంతో ఈ అంశం సంక్లిష్టంగా మారుతోంది. అందుకే ఉచితాలపై చర్చించి సూచనలు చేసేందుకు ఓ కమిటీని ఏర్పాటు చేయాలనుకుంటున్నాం. దీనిపై మీ సలహాలు ఇవ్వండి అని సిజెఐ జస్టిస్ ఎన్.వి.రమణ వ్యాజ్యదారులకు సూచించారు. అనంతరం ఈ కేసులో తదుపరి విచారణను ఆగస్టు 22వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు వెల్లడించారు.

# పిల్లల అక్రమ రవాణాపై విచారణ సెప్టెంబర్ 14కు వాయిదా

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఇద్దరు పిల్లలు అక్రమ రవాణా గురించి వివిధ పత్రికల్లో వచ్చిన కథనాలను ఏపీ హైకోర్టు సుమోటో ఫిల్‌గా స్వీకరించి విచారణ చేపట్టింది.పిల్లల దత్తత చట్ట నిబంధనలను సులభతరం చేస్తూనే చిన్నారుల అక్రమ రవాణా, అమ్మకాలు వంటి వాటిని నివారించేందుకు వీలవుతుందని హైకోర్టుకు సహాయకారిగా నియమితులైన న్యాయవాది (అమిస్‌క్యూరీ) పి.శ్రీరఘురామ్ తెలిపారు.

పిల్లలులేని తల్లి దండ్రులకు ఇప్పుడున్న నిబంధనలు సంక్లిష్టంగా ఉన్నాయన్నారు. పిల్లల అదృశ్యం కేసు వచ్చిన వెంటనే పోలీసులు స్పందిస్తే అక్రమ రవాణా చాలావరకు అరికట్టవచ్చునన్నారు. పేదరికం, ఆడపిల్లల బారం వంటి వాటి పేరు చేయకుండా చైతన్యం చేయాలన్నారు.

శిశు విక్ర యాలు, మానవ అక్రమ రవాణాపై ఎన్‌జివోలతో మాట్లాడి వివరాలు వివరించేందుకు గడువు కావాలని కోరడంతో ఫిల్‌పై విచారణను సెప్టెంబరు 14కు వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ప్రశాంత కుమార్ మిశ్రా, జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులుతో కూడిన డివిజన్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది.

## వారం - వర్జ్యం

**18-8-2022 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి మఖ
సప్తమి రా.11-47; భరణి రా.2-53
వర్జ్యం ఉ.11-53 ల 1-33
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వృథా కాలక్షేపం చేస్తారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి బాగుంటుంది.

**వృషభం:** ఆకస్మిక సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.వాహన ప్రాప్తి.

**మిథునం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. సంతానాభివృద్ధి బాగుంటుంది.

**కర్కాటకం:** వివాదాలకు దూరంగా ఉండడం మంచిది. స్త్రీలకు శుభ యోగం.

**సింహం:** కుటుంబంలో ఐకమత్యం బలపడుతుంది. కళాకారులకు బాగుంటుంది.

**కన్య:** శుభ వార్తలు వింటారు. చిరకాల కోరిక నెరవేర్చుకుంటారు. గృహ ప్రాప్తి.

**తుల:** ఎదురు చూస్తున్న సమాచారం మరింత ఆలస్యమయ్యే సూచనలున్నాయి.

**వృశ్చికం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**ధనుస్సు:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**మకరం:** ఆరోగ్య సమస్యలుంటాయి. భాగస్వామ్య వ్యాపారులకు సామాన్యం.

**కుంభం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. సోదరుల మధ్య ఐకమత్యం లోపిస్తుంది.

**మీనం:** శత్రువులు మిత్రులవుతారు. గతంలో ఆగిపోయిన పనులు తిరిగి ప్రారంభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

18-08Pg3exHMNWJQER:Layout 1 8/18/22 12:27 AM Page 1



# రూ.కోటి విరాళాల దాతలకు ఆహ్వానం

## సిఎస్ఆర్ ద్వారా విరాళమిస్తే శ్రీవారి ఉదయాస్తమానసేవ టిక్కెట్



**తిరుమల, ఆగస్టు 17, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం సుమారు 300కోట్ల రూపాయల అంచనాతో అధునాతన వైద్యసదుపాయాలతో నిర్మించతలపెట్టిన చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రికి దాతల నుంచి విరాళాలు ఆహ్వానిస్తోంది. ఇప్పటికే ఈ ఆస్పత్రి నిర్మాణానికి సంబంధించి భూమిపూజ పూర్తికావడం, టెండర్లప్రక్రియ ముగియడంతో రెండేళ్లలో ఆస్పత్రి భవనాలు నిర్మించేలా టిటిడి ప్రణాళికలు సిద్ధంచేసింది. ఇప్పటికే ఈ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి కోసం కోటి రూపాయలు, 1.50 కోట్ల రూపాయలు విరాళాలిచ్చిన దాతలకు టిటిడి ఉదయాస్తమానసేవా (శుక్రవారం రోజు) టిక్కెట్ దర్శన భాగ్యం కల్పించిన విషయం విదితమే. ఈ పథకం క్రింద 130మంది దాతలు కోటిరూపాయలు, కోటిన్నర రూపాయలు విరాళాలిచ్చి దర్శన అవకాశాన్ని వినియోగించుకున్నారు. ఇంకా ఈ టిక్కెట్లు అవసరమైన దాతలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సిఎస్ఆర్)ద్వారా విరాళాలందించినా ఈ అవకాశం లభిస్తుంది. దాతలు విరివిగా విరాళాలందించి శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందుకోవాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.

టిటిడి వద్ద 500వరకు ఉదయాస్తమాన సేవ టిక్కెట్లు అందుబాటులో వుండగా ఇప్పటికే 130 సేవా టిక్కెట్లు దాతలు బుక్‌చేసుకుని ఆయా రోజుల్లో తిరుమలకు చేరుకుని తమ ఇష్టదైవాన్ని దర్శించుకుంటున్నారు. ఈ సేవా టిక్కెట్ల విక్రయాల ద్వారా టిటిడికి సుమారుగా 600కోట్ల రూపాయలు ఆదాయం అదనంగా సమకూరుతుంది. ఈ సేవా టిక్కెట్లు పొందిన భక్తులను 25 సంవత్సరాలుపాటు అనుమతించి, ఏడాదిలో ఒకరోజు ఆరుమంది భక్తులను అనుమతిస్తారు. తిరుమల ఆలయంలో ఏడుకొండలస్వామికి తెల్లవారు జామున 2.30 గంటలకు జరిగే సుప్రభాత సేవ నుంచి తోమాల, అర్చన, కల్యాణోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవ, డోలోత్సవం, వసంతోత్సవం, సహస్రదీపాలంకరణసేవ ఇలా అన్ని సేవలతోబాటు అర్ధరాత్రి జరిగే ఏకాంతసేవ వరకు రోజంతా అన్ని సేవలకు ఈ టిక్కెట్లుకలిగిన భక్తులను అనుమతిస్తారు. చాలావరకు ఈ సేవా టిక్కెట్లు టిటిడి నిలుపుదలచేసింది. ప్రస్తుతం టిటిడి యాజమాన్యం అవసరాల దృష్ట్యా శ్రీపద్మావతి చిన్నపిల్లల హృదాలయం వైద్యశాలను సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిగా తీర్చిదిద్దడానికి నిధుల సేకరణలో ముందుకొచ్చింది. శుక్రవారం రోజు మాత్రం దేవదేవుడు ఏడుకొండలస్వామివారికి అభిషేకం జరుగుతుంది. ఈ సేవను వీక్షించడానికి ఎంతోమంది భక్తులు ఉవ్విళ్లూరుతుంటారు. నిజంగా ఏడుకొండలవాని అభిషేకసేవలో తరిస్తే మరో భాగ్యం వుండదనే విశ్వాసం భక్తుల్లో వుంది.

**చిన్నపిల్లల కోసం అధునాతన వైద్యసేవలు**

ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యంత అధునాతన వైద్యసేవలను చిన్నపిల్లలకు ఉచితంగా అందించే సదుద్దేశ్యంతో టిటిడి ఈ నిర్ణయం తీసుకుంది. ఇందుకుగాను తిరుపతిలో పద్మావతి చిన్నపిల్లల గుండె శస్త్రచికిత్సల వైద్యశాలను టిటిడి ఆధ్వర్యంలో గత ఏడాది అక్టోబర్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఇప్పటివరకు సుమారు 500మంది చిన్నపిల్లలకు పుట్టుకతో ఏర్పడిన గుండె సమస్యలకు సంబంధించి ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించారు. లక్షలాదిరూపాయలు వ్యయమయ్యే చిన్నపిల్లల గుండె వ్యాధులకు సంబంధించిన శస్త్రచికిత్సలను టిటిడి సహకారంతో ఉచితంగా చేస్తోంది. అనేక సేవా ధార్మిక కార్యక్రమాలకు, వివిధ రకాల ట్రస్టులకు భారీమొత్తంలో విరాళాలు స్వీకరిస్తున్న టిటిడి ప్రస్తుతం సిఎస్ఆర్ ద్వారా కోటి రూపాయలు విరాళాల సేకరణపై దృష్టి పెట్టింది.



## గోవును జాతీయప్రాణిగా ప్రకటించాలి

### అఖిలభారత గోసేవ మహాపాదయాత్ర

**తిరుపతి,ఆగస్టు 17ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ సనాతనధర్మంలో 16వేల దేవతలు కొలువైన గోమాతను పవిత్రంగా పూజించి ,ఆరాధించే గోవును జాతీయప్రాణిగా గుర్తించాలని టిటిడి పాలకమండలి తీర్మానం చేసింది. ఈతీర్మానాన్ని బలపరుస్తూ అఖిల భారత గోసేవ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బాలకృష్ణ గురుస్వామి, యుగతులసీ వ్యవస్థాపకుడు శివకుమార్, టిటిడి బోర్డు సభ్యుడు మూరంశెట్టిరాములు 40మంది రైతులతో చేపట్టిన గోమహాపాదయాత్ర బుధవారం రాత్రి తిరుపతికి చేరింది. తిరుపతిలో టిటిడి బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్ సాదర స్వాగతం పలికారు. గోవును జాతీయప్రాణిగా ప్రకటించేందుకు అందరూ కలసి కృషి చేద్దామన్నారు. గోవులను రక్షించాలని, గో ఉత్పత్తులు, గో ఆధారిత వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని హైదరా బాద్ నుంచి మహాపాదయాత్ర 20 రోజులు 565 కిలోమీటర్లు సాగి తిరుపతికి చేరింది. గురువారం ఉదయం ఈ మహాపాదయాత్ర తిరుమలకు చేరుకుంటుంది.

## పారిశ్రామికవేత్తల చూపు ఎపి వైపు

### వైఎస్సార్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పరిశ్రమలకు ఇస్తున్న ప్రోత్సాహం ఫలితంగా పారిశ్రామిక దిగ్గజ కంపెనీల చూపు ఇప్పుడు ఎపి వైపు మళ్లిందని వైఎస్సార్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ట్వీట్టర్ వేదికగా బుధవారం పలు అంశాలు వెల్లడించారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లో జపాన్ టైర్ల తయారీ కంపెనీ యొకహోమా నెలకొల్పిన అలయన్స్ టైర్స్ మొదటి దశ ప్లాంట్లో ఉత్పత్తిని ప్రారంభించి రెండో దశ ప్లాంట్‌కు సీఎం జగన్ శంకుస్థాపన చేశారు. మరో ఎనిమిది పరిశ్రమలకు కూడా శంకుస్థాపన చేశారనిచెప్పారు. సెజ్‌లో పీడీలైట్స్, మేఘా ఫ్రూట్ ప్రొసెసింగ్, ఇనాక్స్ ఎయిర్ ప్రోడక్ట్స్, ఆప్టిమస్ డ్రగ్స్, విన్ విన్ స్పెషాలిటీ ఇన్సులేటర్, సైనాప్టిక్స్ ల్యాబ్స్, స్టెరాక్స్ లైఫ్ సైన్స్, ఇషా రిసోర్సెస్ తదితరకంపెనీలకు ప్రభుత్వం భూములు కేటాయించిందని పేర్కొన్నారు. వందల కోట్ల పెట్టుబడులతో ఆయా కంపెనీలు వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నాయని ఆయన తెలిపారు.



**చంద్రబాబు, లోకేష్‌ల శకం ముగిసినట్టే**

పచ్చకుల మీడియా ఎంతగా ప్రాకులాడుతున్నా ఫలితం శూన్యమని విజయసాయిరెడ్డి ఎద్దేవా చేశారు. జాకీలు, క్రేన్లు, భజనలన్నీ వేస్ట్ అని, ఇక చంద్రబాబు, లోకేష్‌బాబుల శకం ముగిసినట్లేనని ఆయన పేర్కొన్నారు. మంచి కార్యక్రమాలకు, ప్రజా ఉద్యమాలకు మీడియా దన్నుగా నిలవడం ఆనవాయితీ అని పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేకత మూటగట్టుకొని దివాళా తీసిన టీడీపీతో కుల మీడియా అతుక్కుపోయిందన్నారు.

**పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలి**

2021-22 సంవత్సరానికి దేశంలో వరి, మొక్కజొన్న, పప్పులు,నువ్వులు, నూనె గింజలు, చెరుకు తదితర పంటలు రికార్డుస్థాయి ఉత్పత్తి సాధించనున్నట్లు అంచనాలు తెలిపాయని, కేంద్ర ప్రభుత్వం ఆయా పంటలకు కనీస మద్దతుధర కల్పించే దిశగా హామీ ఇవ్వాలని విజయసాయిరెడ్డి కోరారు. ఆయా పంటలతో పాటు ఇతర పంటలకు కూడా కనీస మద్దతు ధర పరిధిలోకి తేవాలని, అన్నదాతకు మేలు చేకూర్చాలని విజయసాయిరెడ్డి వివరించారు.



## తిరుపతిలో స్పీకర్ తమ్మినేని

**తిరుపతి, ఆగస్టు 17ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారామ్ తిరుపతి పర్యటనకు బుధవారం మధ్యాహ్నం ఇక్కడకు చేరుకున్నారు. రెండురోజుల తిరుపతి జిల్లా పర్యటనలో ఉండనున్న స్పీకర్‌కు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్పి పి.పరమేశ్వరరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. తిరుపతిలో బసచేయనుండటంతో భద్రత కల్పించారు. బుధవారం సాయంత్రం స్పీకర్ తమ్మినేని సీతారాం కుటుంబంతో కలసి తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు అమ్మవారితీర్థప్రసాదాలు అందజేశారు.

## ఎసిబి వలలో పొన్నుటూరు వీఆర్వో

### పొన్నుటూరు సచివాలయంపై ఎసిబి దాడి

### రూ.15వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ విఆర్వో

### కేసు నమోదు, విశాఖ ఎసిబి కోర్టుకు తరలింపు

**కొత్తూరు (శ్రీకాకుళం జిల్లా), ఆగస్టు 17 ప్రభాతవార్త:** సచివాలయ కార్యాలయంపై ఎసిబి అధికారులు ఆకస్మిక దాడులు జరిపి లంచం తీసుకుంటుండగా ఓ విఆర్వోను పట్టుకున్న ఘటన మండలంలో సంచలనం రేపింది. వివరాల్లోకి వెళితే శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలంలోని మారుమూల పొన్నుటూరు సచివాలయంపై బుధవారం మధ్యాహ్నం ఎసిబి అధికారులు ఆకస్మిక దాడి చేశారు. పొన్నుటూరు గ్రామానికి చెందిన బెవర శ్రీదేవి దగ్గర నుంచి విఆర్వో టి.సోమేశ్వరరావు 15వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఎసిబి డిఎస్పీ రమణమూర్తి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ భాస్కరరావులు మాటువేసి దాడి చేసి పట్టుకున్నారు. తన భర్త బెవర కృష్ణారావు నాలుగేళ్ల క్రితం మృతి చెందడంతో ఆయన పేరున గల మూడెకరాల భూమి తన పేరున మార్చడానికి మ్యుటేషన్ కోసం చాలా కాలంగా 30వేలు లంచం డిమాండ్ చేశాడని ఒంటరి మహిళగా ఉన్న ఆమె ఏమి చేయాలో తెలియక 15వేల రూపాయలు ఒప్పందం చేసినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా విఆర్వో సోమేశ్వరరావు లంచం డిమాండ్ చేస్తుండడంతో చివరకు ఏమి చేయాలో ఆలోచించిన బెవర శ్రీదేవి ఎసిబి అధికారులను ఆశ్రయించింది. ఈ మేరకు ఎసిబి డిఎస్పీ రమణమూర్తికి ఈ నెల మూడున ఫిర్యాదు చేసింది. శ్రీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు డిఎస్పీ రమణమూర్తి విలేకర్లకు వెల్లడించారు. అయితే ముందస్తు పథకం ప్రకారం సచివాలయంలో ఉన్న విఆర్వో సోమేష్ దగ్గరకు వెళ్లి ఒప్పందం ప్రకారం పదిహేను వేల రూపాయలు ఇస్తుండగా పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. మీసేవలో పూర్తి ఆధారాలతో మ్యుటేషన్ కోసం నమోదు చేశారు. ఈ ఫైల్ తహాశీల్దార్ కార్యాలయంకు తీసుకెళ్లేందుకు పదిహేను వేల రూపాయలు ఇస్తే తీసుకుని వెళ్తానని ఖచ్చితంగా చెప్పడంతో ఇచ్చేందుకు ఆమె నిరాకరించినట్లు ఎసిబి అధికారులు వెల్లడించారు. పట్టుబడిన సోమేశ్వరరావుపై కేసు నమోదు చేసి విశాఖ ఎసిబి కోర్టుకు గురువారం తరలించనున్నట్లు డిఎస్పీ రమణమూర్తి వెల్లడించారు.

ఈదాడిలో సర్కిల్ఇన్‌స్పెక్టర్ భాస్కరరావు, సిబ్బంది కూడా పాల్గొన్నారు. పొన్నుటూరు విఆర్వో సోమేశ్వరరావు లంచం తీసుకుం టుండగా బుధవారం ఎసిబికి పట్టుబడిన ఘటనలో కొత్తూరు తహాశీల్దార్ పాము బాల, డిప్యూటీ తహాశీల్దార్ కె.బాలకృష్ణ, కంప్యూటర్ ఆపరేటర్‌ను విచారి స్తున్నట్లు ఎసిబి డిఎస్పీ రమణమూర్తి స్థానిక విలేకర్లకు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంఘటనలో కార్యాలయం సిబ్బందిని కూడా విచారిస్తామన్నారు. వీరివద్దనుంచి వాంగ్మూలం రికార్డుచేసినట్లు తెలియ జేశారు.

## ధార్మిక పరిషత్ ఏర్పాటుపై టిడిపి నిర్లక్ష్యం

### దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ

**సచివాలయం, ఆగస్టు 17, ప్రభాతవార్త :** ధార్మిక పరిషత్ ఏర్పాటు చేయడంలో గతంలో అధికారం చెలాయించిన టిడిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. రాష్ట్రంలో ఉన్న దేవాలయాల్లో 25లక్షలకు పైబడి 1కోటి రూపాయల ఆదాయం వచ్చే దేవాలయాలకు ట్రస్టు బోర్డులు నియామకానికి ధార్మిక పరిషత్‌ల ద్వారానే సాధ్యమవుతుందన్నారు. గత ప్రభుత్వం దేవాదాయ వ్యవస్థను,ప్రతిష్టను దిగజార్చిన చర్యలు తీసుకొన్నారని తెలిపారు. ఇప్పుడు వైఎస్సార్ ప్రభుత్వం అధికారంలోనికి రాగానే ధార్మిక పరిషత్ ఏర్పాటుకు జీవో ఇవ్వడం జరిగిందన్నారు. రోడ్డు విస్తరణ సందర్భంగా టిడిపి ప్రభుత్వం మొత్తంగా అన్ని ప్రాంతాల్లో హిందూ దేవాలయాలను కూలదోసిందని తెలిపారు. ఎక్కడైతే హిందూ దేవాయాల కూల్చివేశారో వాటి అన్నింటిని వైఎస్సార్ ప్రభుత్వం తిరిగి నిర్మించే కార్యక్రమం చేపట్టిందన్నారు. అందులో భాగంగా ఇప్పటికే 9దేవాలయాలను పునఃనిర్మించామన్నారు. సిజిఎఫ్ కమిటీలు సైతం గతంలో ఉన్న 3సభ్యులను 7కు పెంచుతూ కొత్త వారికి అవకాశం కల్పించి దేవాదాయ శాఖలో కొత్త మార్పులు చేశామన్నారు. పరిమితి లేకుండా సంతృప్తికర స్థాయిలో ధూప, దీప,నైవేద్య పథకం అమలు చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి దైవంపై అపారమైన నమ్మకం, గౌరవం ఉందని గుర్తు చేశారు. గతంలో ఎండోమెంట్ ట్రిబ్యునల్‌లో అపరిష్కృతంగా ఉన్న కేసులను సత్వర పరిష్కారం చేసేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రంలో కోటి రూపాయలకు పైగా ఆదాయం వచ్చే దేవాలయాలకు ట్రస్టు బోర్డులను నియమించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందని తెలిపారు. మాకు,మా ప్రభుత్వానికి దేవాదాయ శాఖపై అపారమైన భక్తి ఉందని అందుకోసం గతంలో ఉన్న అన్ని సమస్యలను తొలగిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా దేవాలయాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు.





## గో(భూ)మాత పరిరక్షణలో భాగస్వాములు కావాలి

### టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,ఆగస్టు 17ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధర్మప్రచారంలో భాగంగా గోమాతను, భూమాతను పరిరక్షించి సమాజాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. వ్యవసాయంలో వినియోగిస్తున్న రసాయన ఎరువుల దుష్ప్రచారం నుంచి రక్షించుకునేందుకు టిటిడి ప్రారంభించిన గో ఆధారిత ఉత్పత్తుల వినియోగం యజ్ఞంలో భాగస్వాములు కావాలని ఇఒ కోరారు. బుధవారం తిరుపతి, తిరుమలలోని హోటల్స్ యజమానుల అసోసియేషన్‌తో ఇఒ ధర్మారెడ్డి సమావేశమయ్యారు. టిటిడి ఆలయాల్లో ఉపయోగించిన పుష్పాలతో స్వామివారి చిత్రపటాలు, అగరబత్తులు టిటిడి తయారుచేస్తోందన్నారు. పంచగవ్యాలతో సబ్బులు, ఫ్లోర్‌క్లీనర్లు తదితర 32 రకాల ఆయుర్వేద ఉత్పత్తులు తయారుచేస్తున్నామని చెప్పారు. దీంతోబాటు దేశవాళీ గోజాతులు, గోఆధారిత వ్యవసాయం అభివృద్ధికి టిటిడి అనేక కార్యక్రమాలు అమలుచేస్తోందన్నారు.

## ముంపు మండలాల్లో అధికారులను అప్రమత్తం చేసిన కలెక్టర్

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం పెరుగుతుంటడంతో వరద ముంపులో ఇబ్బందులు పడుతున్న వేలేరుపాడు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు అధికార యంత్రాంగం బుధవారం బాసటగా నిలిచింది. వరదతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు యుద్ధప్రాతిపదికన సహాయ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలతో జిల్లా పరిషత్ సీఈవో రవికుమార్, డ్వామా పీడీ రాంబాబు, జంగారెడ్డిగూడెం ఆర్డీవో డాక్టర్ ఝాన్సీ రాణి బుధవారం హుటాహుటీన వేలేరుపాడు చేరుకున్నారు. అక్కడ తహసీల్దార్ చెల్లన్న దొరతో కలిసి నివాసిత ప్రాంతాల్లోని ప్రజలతో అత్యవసర సమావేశాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని వీఆర్వోలు, సచివాలయాల సిబ్బంది, గ్రామస్థాయి అధికారులతో కలిసి సమావేశాలు నిర్వహించి, తక్షణం తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. వరద ముంపు ప్రాంతాల ప్రజలను అత్యవసరంగా కూరగాయలు, వాటర్ ప్యాకెట్లు, పాలు, నిత్యావసర సరుకులను అందించారు. రవాణా సదుపాయం లేని గ్రామాలకు సిబ్బంది పడవలలో వెళ్లి అందించి, వారికి ధైర్యం చెప్పారు. వరద నీరు పెరిగే సమయంలో ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు చేర్చి పునరావాస శిబిరాలలో వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తామన్నారు. గురువారం కూరగాయలు, నిత్యావసర సరుకులు అందించేందుకు 13 టన్నులు



కూరగాయలు, లక్షవాటర్ ప్యాకెట్లు, 2100 లీటర్ల పాల ప్యాకెట్లు, 20 వేల క్యాండిల్స్, 250 గ్యాస్ సిలిండర్లు సిద్ధం చేశామని, గురువారం ఉదయం నుంచి వరద ముంపు ప్రాంతాల్లోని కుటుంబాలకు పంపిణీ చేస్తామని జెడ్పీ సీఈవో రవికుమార్ తెలిపారు. వరద ముంపు ప్రమాదం తొలగిపోయే వరకు అప్రమత్తంగా ఉండాలని గ్రామ, మండల స్థాయి అధికారులకు ఆదేశించారు. వరద నీటిలో ప్రస్తుతం ఎటువంటి ప్రమాదం లేదని, వరద ఉధృతి మరింత పెరిగితే తీసుకోవలసిన అత్యవసర చర్యలపై గ్రామ, మండల స్థాయి అధికారులతో సమీక్షించడం జరిగిందని సీఈవో రవికుమార్ తెలిపారు.

## జగనన్న విదేశీ విద్యా దీవెన పథకానికి,అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకానికి సంబంధం లేదు

### మంత్రి మేరుగు నాగార్జున స్పష్టీకరణ



**సచివాలయం, ఆగస్టు 17, ప్రభాతవార్త :** విదేశీ విద్య పథకానికి అంబేద్కర్ పేరు తొలగించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పేరు పెట్టుకున్నారంటూ టిడిపి నేతలు చేస్తున్న ప్రచారంలో ఎంత మాత్రం నిజం లేదని రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున స్పష్టం చేశారు. అవాస్తవాలు అబద్దాలను ప్రచారం చేయడం ద్వారా ప్రజలను గందరగోళానికి గురిచేసి తద్వారా రాజకీయంగా లాభం పొందాలని చూసే చంద్రబాబు నాయుడు, పచ్చపార్టీ నేతలు ఇప్పుడు మరోకొత్త అబద్దాన్ని ప్రచారం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయాంలో అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యానిధి అనే ఒక పథకం ఉండేదనడం వాస్తవం, కానీ ఆ పథకానికి ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రకటించిన 'జగనన్న విదేశీ విద్యా దీవెన' పథకానికి ఎలాంటి సంబంధం లేదని బుధవారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో నాగార్జున పేర్కొన్నారు.ఇవి రెండు వేర్వేరు పథకాలని చెప్పారు.ఈ రెండు పథకాలు విధివిధానాలు వేర్వేరు అని అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యనిధి పథకం కేవలం ఎస్సీలు,ఎస్టీలకు మాత్రమే చెందింది కాగా జగనన్న విదేశీ వసతి దీవెన ఎస్సీలు,ఎస్టీలు,బిసీలు,మైనార్టీలతో పాటుగా ఆర్థికంగా వెనుకబడిన అగ్రకులాల వారికి కూడా సంబంధించిన పథకమని తెలిపారు.అంబేడ్కర్ ఓవర్సీస్ విద్య నిధి పథకం కేవలం 15దేశాలకు మాత్రమే వర్తించిన పథకమని,ఈ పథకం ద్వారా ఏడాదికి ఎస్సీల్లో 300మందికి,ఎస్టీల్లో 100మందికి మాత్రమే అవకాశం కల్పించే పరిమితమైన పరిధి కలిగిన పథకం అని చెప్పారు.అయితే జగనన్న విదేశీ విద్యాదీవెన పథకం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో 1నుంచి 200 వరకు క్యూఎస్ ర్యాంకులు కలిగిన యూనివర్సిటీలన్నింటికి వర్తిస్తుందని, ఎస్సీలు, ఎస్టీలు, బిసీలు, మైనార్టీలు, అగ్రకులాలకు చెందినవారు ఎంతమంది అర్హత సాధిస్తే అంతమందికి కూడా విదేశీ విద్యను అందించే అపరిమితమైన అవకాశాలను కల్పించే పథకం అని నాగార్జున వివరించారు.

అంబేడ్కర్ ఓవర్సీస్ విద్య నిధి అనేది ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు మాత్రమే రూ.15లక్షల ఆర్థికసాయం అందించే పథకం అని తెలిపారు. జగనన్న విదేశీ విద్యాదీవెన పథకం ఎస్సీలు, ఎస్టీలు, బిసీలు, మైనార్టీలు, అగ్రకులాలకు చెందిన పిల్లలు ఎవరైనా క్యూఎస్ ర్యాంకింగ్‌లో 1నుంచి 100లోపు ర్యాంకులు కలిగిన యూనివర్సిటీల్లో సీట్లు తెచ్చుకుంటే కోటి రూపాయలైనా సరే ఆ ఫీజు మొత్తాన్ని నూటికి నూరు శాతం రియింబర్స్‌మెంట్ అలాగే క్యూఎస్ ర్యాంకుల్లో 101 నుంచి 200లోపు కలిగిన యూనివర్సిటీల్లో సీట్లు తెచ్చుకుంటే రూ.50లక్షల దాకా ఫీజు రియంబర్స్‌మెంట్ చేసే పథకమని స్పష్టంచేశారు.రూ.6లక్షల లోపు ఆదాయం ఉంటే లబ్దికలిగించేది అంబేడ్కర్ ఓవర్సీస్ పథకమైతే రూ.8లక్షల దాకా ఆదాయం ఉన్న వారికి కూడా విదేశీ విద్యను అభ్యసించే అవకాశం కల్పించేది జగనన్న విదేశీ విద్యాపథకం అని మంత్రి తెలిపారు.గతంలో విదేశీ విద్యపేరిట జరిగిన అక్రమాలు మళ్ళీ జరగటాదనికి అవకాశం లేకుండా పైరవీలు,సిఫార్సులకు వీల్లేకుండా ప్రతిభ కలిగిన పేద పిల్లల ఉజ్వలమైన భవిష్యత్తు కోసం ఎంతైన ఖర్చు పెట్టే విధంగా,పేదరికంలో ఉన్నవారు ఏ కులంలో ఉన్నా ఏ మతంలో ఉన్నా ప్రతి ఒక్కరికి అవకాశం అందే విధంగా సీఎం జగన్మోహనరెడ్డి ఎంతో విశాలదృక్పథంతో రూపొందించి అమలు చేయాలని నిర్ణయించిన కొత్తపథకం జగనన్న విదేశీ విద్యాదీవెన అని నాగార్జున విపులీకరించారు. ఇది కొత్త పథకం కావడంతో జగన్మోహన్‌రెడ్డి పేరు పెట్టడం జరిగింగే తప్ప,అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకానికి పేరు మార్చడం జరగలేదని స్పష్టంచేశారు.టిడిపి ప్రభుత్వ హయాంలో విదేశీ విద్యపేరుతో అనర్హత కలిగిన వారిని అందలం ఎక్కించి, పైరవీలు,సిఫార్సులకు పెద్దపీట వేసి ఎన్నో అక్రమాలు చేయడం ద్వారా ప్రజలకు చెందిన సొమ్మును దుర్వినియోగం చేసిన కారణంగా ప్రస్తుతం అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకంపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ద్వారా విచారణ జరుగుతోందని వెల్లడించారు.

## రైల్వే డివిజన్‌లో నేడు జాతీయ ముఖ్య భద్రతా కమిషనర్ తనిఖీలు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 17 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో పూర్తైన వివిధ అభివృద్ధి పనులను రైల్వే జాతీయ స్థాయి ముఖ్య భద్రతా కమిషనర్ శైలేష్‌కుమార్ పాఠక్ గురువారం విస్తృత తనిఖీలు నిర్వహించనున్నారు. డివిజన్ పరిధిలో, గుంతకల్లు-ధర్మవరం సెక్షన్, జంగాలపల్లి- ప్రసన్నాయనపల్లిల మధ్య పూర్తైన 9.30 రూట్‌కిలోమీటర్లు, ప్రసన్నాయనపల్లి- అనంతపురంల మధ్య పూర్తైన 4.92 రూట్ కిలోమీటర్లు, అనంతపురం-తాటిచెర్లల మధ్య పూర్తయిన 7.47 రూట్ కిలోమీటర్లు వెరసి మొత్తం 21.69 రూట్ కిలోమీటర్లతో పాటు, ఈ రైల్వే స్టేషన్లలో యార్డులలో పూర్తి చేసిన డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గాల ట్రాక్ కిలోమీటర్లను నిర్వహజంచే నిమిత్తం అనుమతించేందుకు, కేంద్ర పౌరవిమానయాన శాఖకు చెందిన రైల్వే భద్రతా కమిషనర్ విస్తృత తనిఖీలు నిర్వహించి అనుమతించాల్సి ఉంది. జాతీయ స్థాయి ముఖ్య భద్రతా కమిషనర్ శైలేష్‌కుమార్ పాఠక్ గురువారం గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో పైనైన డబ్లింగ్ విద్యుదీకరణ ప్రాజెక్టు పనులను పరిశీలించి అనుమతించాల్సి ఉంది.

## మెప్మా పిడి కారును ఢీకొన్న లారీ

### పిడి సతీమణి మృతి, మరో ముగ్గురికి గాయాలు

### మెరుగైన చికిత్సకోసం పిడి హైదరాబాద్‌కు తరలింపు

**చింతకొమ్మదిన్నె అగస్టు, 17 ప్రభాతవార్త:** కడప రింగు రోడ్డు సమీపంలో పబ్బాపురం గ్రామం సమీపంలోని బిడ్జి దగ్గర బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో కడప మెప్మా పిడి రామ్మోహన్‌రెడ్డి సతీమని నళిని మృతి చెందగా మరో ముగ్గురు గాయాల పాలైయ్యారు. బుధవారం ఉదయం మెప్మా పి.డి. తన సిబ్బందితో పులివెందులకు విదులపై వెళ్లేందుకు కడప నుండి బయలు దేరారు. పిడి సతీమని వేంపల్లిలో జరిగే వివాహానికి అదే కారులోనే బయలు దేరింది. కడప రింగు రోడ్డు సమీపంలోకి రాగానే ముందు వెళ్లుతున్న కారును వెనక వైపునుండి వేగంగా వస్తున్న లారీ ఢీకోట్టడంతో కారు నుజ్జు నుజ్జు అయింది. కారులో ప్రయాణిస్తున్న పిడి సతీమనికి తీవ్ర గాయాలు తగలడంతో చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తీసుకెళ్లగా రిమ్స్‌లో మృతి చెందింది.

పిడి రామ్మోహన్‌రెడ్డి, ఎఓ సురేష్‌రెడ్డి, సిఓ సుబ్బారెడ్డి, డ్రైవర్ రమణారెడ్డిలు కారులో ఇరుక్క పోయారు. కారులో ఇరుక్క పోయిన మెప్మా అదికారులను వెలికి తీసేందుకు కష్టసాధ్యమైంది. సమాచారం తెలుసుకోన్న కడప డిఎస్పి వెంకట



శివారెడ్డి, యస్ఐ అర్జున్‌రెడ్డి, ఫైర్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకోని అతికష్టం మీద కారు డోర్లను తోలగించి బయటకు తీశారు. పిడికి వెన్నుమకకు రక్తం గడ్డ కట్టడంతో వెరుగైన చికిత్స కోరకు హైదరాబాద్ తీసుకెల్లారు. ఎఓ సురేష్‌రెడ్డికి తలకు బలమైన గాయాలు తగలడంతో నగరంలోని ఓ ప్రవైట్ అనుపత్రికి తీసుకెల్లారు.డ్రైవర్ రమణారెడ్డిని రిమ్స్‌కు తరలించారు. ఈ మేరకు సికె దిన్నె పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

18-8Pg4 :Layout 1 8/18/22 12:28 AM Page 1



వార్త

విధుల నిర్వహణ మార్గమే పేరుప్రతిష్టల సంపాదనకు దారితీస్తుంది.

-మహాత్మాగాంధీ

# పేదరిక నిర్మూలనే లక్ష్యం!


ధనిక, పేదల మధ్య వ్యత్యాసం తగ్గించి సమసమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా ఎంతోకృషి చేస్తున్నామని అందు కోసం లక్షలాది కోట్లరూపాయలు వెచ్చిస్తున్నట్లుపాలక పెద్దలు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి చెబుతూనే ఉన్నారు. కానీ ధనికులు మరింత లక్ష్మిపుత్రులుగా ఎదిగిపోతున్నారు. పేదలు మరింత పేదలుగా దిగజారిపోతున్నారు. ఈ డెబ్బైఐదేళ్ల స్వతంత్ర భారతావనిలో ఎంతో అభివృద్ధి సాధించిన మాట వాస్తవమే. అందులో మరో వాదనకు తావులేదు. కానీ ఆ స్వతంత్ర ఫలితాలు అందరికీ అందించలేకపోయారనేది కూడా కాదనలేని నిజం. మొన్న స్వాతంత్ర్యదినోత్సవం నాడు జాతిని ఉద్దేశించి ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడుతూ అమృత కాలంలో అడుగుపెట్టామని, వచ్చే ఇరవైఐదేళ్లలో ఒక్కక్షణం కూడా వృధా చేయకుండా ప్రతినిమిషం, ప్రతిరోజూ మాతృభూమికోసం జీవించాలని, దేశాన్ని ప్రగతిపథంలో పరుగులుపెట్టించాలని, అప్పుడే స్వాతంత్ర్యసమర యోధులకు నివాళ్లు అర్పించినట్లవుతుందని పిలుపునిచ్చారు. గత ఏడున్నర దశాబ్దాలుగా అభివృద్ధిచెందుతున్న దేశంగానే కొనసాగుతున్న భారతదేశాన్ని రాబోయే పాతికేళ్లలో అభివృద్ధి చెందిన దేశంగా అవతరింప చేయాలని ఆయన ఎర్రకోట బురుజులపై నుంచి పిలుపునిచ్చారు. దేశాన్ని పట్టిపీడిస్తున్న అవినీతిభూతాన్ని పారద్రోలాల్సిన అవసరం గురించి కూడా ప్రస్తావించారు. ఇప్పటికీ భారతదేశం మొత్తం సంపదలో యాభైఎనిమిది శాతంపైగా కేవలం లెక్కపెట్టగలిగిన గుప్పెడు మంది గుప్పెట్లో చిక్కుకుపోయినట్లు అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. మొన్న కరోనా సృష్టించిన బీభత్సంలో పేదరికం మరింత పెరిగిపోయింది. సమస్యల వలయాలు చుట్టుముట్టాయి. ఇప్పటికీ ఆ వలయం నుంచి బయట పడలేక కోట్లాది కుటుంబాలు ఎన్నో అర్థాకలితో అల్లాడుతున్నాయి. జీవనోపాధి కోల్పోయిన కుటుంబాలు నేటికీ విలవిల్లాడుతున్నాయి. ఇలాంటి కరోనా సమయంలో కూడా కొందరు లక్ష్మీపుత్రులు రోజుకు కోట్లాది రూపాయల ఆదాయం సంపాదించగలిగారు. అందుకే ఎలాంటి విపత్తులు వచ్చినా మధ్యతరగతి, పేదలపైనే తీవ్ర ప్రభావం చూపవచ్చు. దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాల ద్వారా పేదల సంఖ్యలో కొంత మార్పు కన్పిస్తున్నా వెచ్చిస్తున్న నిధులు, చేపడుతున్న పథకాల స్థాయిలో పేదల సంఖ్య తగ్గడం లేదు. పేదరిక నిర్మూలన విషయంలో చైనా, ఇండోనేషియా, వియత్నం తదితర దేశాలతో పోలిస్తే భారత్ చాలా వెనుకబడిపోయిందని చెప్పొచ్చు. పేదరిక నిర్మూలనలో భారత్ చెప్పుకోదగిన ప్రగతి సాధించలేదని ఆర్థికరంగ నిపుణులు అంగీకరిస్తున్నారు. కేంద్రప్రభుత్వం వెల్లడిస్తున్న లెక్కల ప్రకారం పరిశీలించినా ఈ విషయం స్పష్టమవుతున్నది. 1990లో భారత్‌లో పేదల సంఖ్య 33కోట్ల ఎనభైలక్షలు ఉండగా అది రెండు దశాబ్దాల తర్వాత ఇరవైకోట్ల పద్దెనిమిది లక్షలకు తగ్గింది. కొన్ని లక్షల కోట్లరూపాయలు వెచ్చించిన తర్వాత పేదల అభ్యున్నతికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి, అమలు చేసిన పిదప పది, పన్నెండు కోట్లు మాత్రమే తగ్గించగలిగారు. అదే సమయంలో పొరుగునున్న చైనాలో నిరుపేదల సంఖ్య డెబ్బైఐదున్నర కోట్ల నుంచి రెండున్నర కోట్లకు తగ్గించుకోగలిగారు. అలాగే బ్రెజిల్, ఇండోనేషియా, వియత్నాం తదితర దేశాలకు కూడా భారత్ కంటే పేదల సంఖ్య అత్యంతవేగంగా గణనీయంగా తగ్గిపోతున్నది. అసలు ప్రపంచం మొత్తం పేదల్లో ముప్పైశాతం మంది భారత్‌లో ఉన్నారనేది ఒక అంచనా. భారత్, ఆఫ్రికా దేశాలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలుగా ఈ పేదరికం తయారవుతున్నది. పేదరికం పెరుగుతున్నదంటే అసమానతలు కూడా పెరిగిపోతుంటాయనేది అందరికీ తెలిసిన నిజం. పారిశ్రామిక ఉత్పత్తి రంగాల్లో చైనా సాధించిన ప్రగతి నుంచి అనేక పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఉంది. వ్యవసాయాభివృద్ధి, గ్రామాల్లో వ్యవసాయేతర రంగాల్లో ఉపాధి కల్పన, మౌలిక వసతులతోపాటు మానవ వనరుల అభివృద్ధికి పెట్టిన పెట్టుబడులు లాంటి అంశాల్లో చైనా అనుసరించిన పద్ధతులను దృష్టిలోఉంచుకోవాలి. అన్నింటికంటే ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ఉపాధి కల్పించినట్లయితే పేదరికాన్ని కొంతవరకు ఎదుర్కొనవచ్చు. భారతదేశంలో దాదాపు అరవైశాతం మందికిపైగా వ్యవసాయమే జీవనాధారం కల్పిస్తున్నది. ఆ రంగంలో అనుబంధ వృత్తివ్యాపారాల్లో ఉద్యోగాలను పెద్దసంఖ్యలో అందించగలదు. కేంద్రప్రభుత్వం రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీలు మాటలకే పరిమితమైపోయాయి. రైతులకు వ్యవసాయంలో ఆదాయం రానంతకాలం పేదరికాన్ని దేశం నుంచి పారద్రోలడం అనేది ఆచరణసాధ్యంకాని విషయమని వ్యవసాయరంగ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. మరొకపక్క భారతీయ శ్రామికుల్లో అధికశాతం అసంఘటిత రంగాల్లోనే పనిచేస్తున్నారు. వారికి ఉద్యోగ భద్రత లేదనే చెప్పొచ్చు. కరోనా సమయంలో కోట్లాదిమంది కార్మికులు జీవనోపాధి కోల్పోయి రోడ్లపైకి వచ్చారు. మరొకపక్క పెరుగుతున్న ధరలు, జీవన విధానానికి అనుగుణంగా వారి జీతభత్యాలు పెరగడం లేదు. పాశ్చాత్య దేశాల్లో యాభైశాతంనుంచి ఎనభైశాతంవరకు మహిళలు ఉద్యోగాలు చేస్తుంటే భారత్‌లో మహిళలు ముప్పైశాతానికి మించడంలేదు. ఇతర సేవలుకూడా పేదలకు అందుబాటులో లేవు. పారిశుధ్యలోపాలు, పేదల ఆరోగ్యం, ఎదుగుదలను దెబ్బతీస్తున్నాయి. ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని పరిష్కారంవైపు నిర్మాణాత్మకంగా అడుగులు వేస్తేనే ప్రధాన మంత్రి లక్ష్యం కొంతమేరకైనా నెరవేరే అవకాశం ఉంది.

సమస్యలను చేపట్టేవారి శక్తి సామర్థ్యాలపై వాటి పరిష్కారం ఆధారపడి ఉంటుంది.




వివేకానంద

సోమరిలా, బలహీనంగా నూరేళ్లు బతకడం కన్నా దృఢసంకల్పంతో కొద్ది కాలమైనా జీవించడం ఉత్తమం.



అరిస్టాటిల్

## ప్రజావాక్కు



### ముందు జాగ్రత్త చర్యలు అవశ్యం!

రానున్న కొద్ది రోజుల్లో ఎగువ రాష్ట్రాల్లో, మన రాష్ట్రంలోనూ భారీ వర్షాలు పడతాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేస్తున్న నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. గతంలో ఫలానా ప్రాంతాల్లో పిడుగులు పడతాయని ముందస్తుహెచ్చరికలు ఎలక్ట్రానిక్ మీడియాలో, మొబైల్ ఫోన్‌లలో సంక్షిప్త సందేశాల రూపంలో వచ్చేవి. ఇప్పుడు రావడం లేదు. ఇప్పటికే పిడుగుపాట్లతో అనేక మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. అలాగే సాగునీటి జలాశయాలు భద్రతపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టాలి. భారీ వరదలతో చెరువులు, నదుల గట్లు తెగిపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే అనావృష్టి, అతివృష్టితోరైతాంగం చాలానష్టపోయారు. ప్రభుత్వం ఏమాత్రం అలసత్వం చూపినా భారీ నష్టం జరిగే ప్రమాదం ఉంది.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### సత్సంప్రదాయాలకు తిలోదకాలు!

స్వాతంత్ర్య దినోత్సవ వేడుక సభలో ముఖ్యమంత్రి చేసిన ప్రసంగం చాలా ఎబ్బెట్టుగా ఉందని చెప్పకతప్పదు. ప్రసంగమంతా అబద్ధాలు, పరనింద, స్వోత్కర్షతో ప్రజలు అస్యహించునే విధంగాఉంది. ఆపైన ప్రసంగమంతా ఉచ్చారణ దోషాలతో కర్ణకఠోరంగా ఉంది. రాసుకొచ్చిన ప్రసంగం కూడా సరిగా చదవలేక పోవడాన్ని ఎలాఅర్థం చేసుకోవాలి? పాఠశాల విద్యార్థులుకూడా నవ్వుకుంటున్నారని చెప్పడంలోఅతిశయోక్తి లేదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### సిబ్బంది కొరత అసలు రోగం!

రాష్ట్ర ప్రభుత్వం వైద్యరంగానికి ప్రాధాన్యత అని పదే పదే చెబుతున్నా, ఆచరణలో పూర్తిగా వెనుకబడిపోయింది. తాజాగా ఫ్యామిలీ డాక్టర్ అన్నారు. అదీ అటకెక్కింది! సిబ్బందిని నియమిస్తున్నామంటూ పత్రికల్లో ప్రకటనలు మూడు సంవత్సరాలుగా వింటున్నాం. రాష్ట్రం మొత్తం మీద వైద్య, ఆరోగ్యశాఖలో దాదాపు 20వేల మంది సిబ్బంది కొరత ఉంది. మరోవైపు కేంద్ర పథకాలను కూడా రాష్ట్రం సద్వినియోగం చేసుకోవడం లేదని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి అంటున్నారు. గర్భిణీలకు సాయం ఆపేశారు. బిల్లుల బకాయిలు పేరుకుపోతున్నాయి. వైద్యపరికరాలు పనిచేయవు. విషజ్వరాలతో సరైన వైద్యం అందక పేద ప్రజలు విలవిల్లాడుతున్నారు. అసలు వైద్య, ఆరోగ్యశాఖలే రోగగ్రస్తమైందని చెప్పాలి.

-జి.భారతి, ఏలూరు

### ఇంకెప్పుడు మద్యపాన నిషేధం?

యువత మద్యం మత్తులో తేలియాడుతూ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. నేటి ప్రభుత్వానికి మద్యంపై వచ్చేఆదాయమే ప్రధానంగామారింది. నేటి సమాజంలో మద్యం ప్రజల జీవనంలో భాగం అయిందిఅనేది కొట్టివేయలేం. ప్రజల సంక్షేమం, శ్రేయస్సు కోసంపాటుపడాలి కానీప్రభుత్వం మద్యంతో వ్యాపారం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుంది. గుజరాత్, బీహార్ రాష్ట్రాలు సంపూర్ణ మద్యపానం నిషేధించి అభివృద్ధి సాధిస్తూ ఆదర్శం అయ్యాయి. నేరాలు, మరణాలు తగ్గాలన్నా మద్యపాన నిషేధం చేయాల్సిందే. సామాజిక చైతన్యాన్ని నిర్వీర్యపరిచే మద్యం సంపూర్ణంగా నిషేధించవలసిన అవసరం ఎంతైనా ఉంది. దశలవారీగా నిర్మూలించాలి.

-ఎం.సురేష్‌బాబు, నల్గొండ

### కొలనూరు కేంద్రంగా మండలం ఏర్పాటు!

ఉమ్మడి రాష్ట్రంలో మండల వ్యవస్థ ఏర్పడిన నాటి నుంచి కొలనూరు గ్రామాన్ని మండల కేంద్రంగా చేయాలని చుట్టుపక్కల ఆనుకొని ఉన్నగ్రామాల ప్రజలు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్నారు. కానీ మండలం కేంద్రం ఏర్పడకపోవడం వలన అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న ఓదెల మండలానికి పోవాలంటే ఐదు కిలోమీటర్ల దూరం వెళ్లవలసి ఉంటుంది. సరైన రవాణా సౌకర్యాలు లేవు. అలాగే ప్రస్తుతం ఓదెలమండలంలో ఉన్నకొన్ని గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులు కూడా కొలనూరు మండలం కేంద్రం చేయాలని కోరుతున్నారు. అన్ని సౌకర్యాలుకలిగి, నాలుగు దిక్కులరోడ్ సౌకర్యం ఉన్న కొలనూరు గ్రామాన్ని మండల కేంద్రంగా చేయాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

### మహిళలకు రక్షణ కల్పించాలి

ఇటీవల కాలంలో మహిళలపై లైంగికదాడులు, అత్యాచారాలు ఎక్కువైపోయాయి. ముఖ్యంగా ప్రేమోన్మాదుల దాడులు ఎక్కువైపోయాయి. మనం ప్రేమించిన అమ్మాయి సుఖంగా ఉండాలని కోరుకునే వారే నిజమైన ప్రేమికుడు. అంతేకాని అమ్మాయి దక్కకపోతే దాడులుచేయడం, సమంజసంకాదు. ఇటీవల కాలంలో మహిళలపై గ్యాంగ్‌రేప్‌లు ఎక్కువైపోయాయి. పాలకుల నిర్లక్ష్యం వలన ఇటువంటి పరిస్థితులు నెలకొంటున్నాయి. అందువలన మహిళలపై దాడులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలి. మహిళలకు భరోసా కల్పించాలి. యువత అవగాహన కల్పించేలా కార్యక్రమాలు చేపట్టాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఈ విద్యావిధానంతో ఉద్యోగాలొచ్చేనా?

**ఉన్నత విద్యాసంస్థలు కూడా చాలా తక్కువ ఫీజులకే విద్యార్థులకు కోర్సులను అందించడంవల్ల కూడా వీటి ఆదాయం చాలా తక్కువగా ఉంది. ఉన్నత విద్యాసంస్థల బడ్జెట్లో కేవలం ఏడు శాతం లోపే ఆదాయం విద్యార్థుల ఫీజుల ద్వారా లభిస్తుంది. ఒకవేళ ఫీజులు పెంచుదామంటే పేద, మధ్యతరగతి వర్గాలకు ఉన్నత విద్య అందని ద్రాక్షగానే మారుతుంది. ప్రస్తుతం విదేశాల్లోనే ఉన్నత విద్యాసంస్థలు మార్కెట్లో డిమాండ్ ఉన్న కోర్సులను రూపొందించి వాటిలో చదవడానికి విద్యార్థులకు బ్యాంకుల ద్వారా లోన్లను ఇప్పిస్తూ ఉద్యోగాలు వచ్చిన తర్వాత వాటిని తీర్చడానికి వెసులుబాటు కల్పిస్తున్నాయి. అదేవిధంగా మనదేశంలోని విద్యాసంస్థలు కూడా 'నేడు చదువుకో, రేపు ఫీజు కట్టు' వంటి పథకాల ద్వారా విద్యార్థులకు అవకాశాలు కల్పిస్తే మరింత మంది ఉన్నతవిద్య వైపు ఆకర్షింపబడటమే కాకుండా వారికాళ్ల మీద వాళ్లు నిలబడటానికి కూడా అవకాశం ఏర్పడుతుంది.**

అలేఖ్య

స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుండి మనదేశం ఉన్నత విద్యారంగంలో చెప్పుకోదగ్గ అభివృద్ధిని సాధించిందని చెప్పవచ్చు. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో అంటే 1950 దశకంలో మనదేశంలో 20 విశ్వవిద్యాలయాలు ఉంటే నేడు 1040 విశ్వవిద్యాలయాలు నడుస్తున్నాయి. సుమారుగా 39 మిలియన్ల ఈ విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసిస్తూ దేశ స్థూల ప్రవేశాల నిష్పత్తిని 27శాతానికి తీసుకువెళ్లారు. రాశి పరంగా దేశంలో సరిపడినన్ని విశ్వవిద్యాలయాలు ఉన్నప్పటికీ వాసిపరంగా మాత్రం మనం వెనుకబడే ఉన్నామని చెప్పకతప్పదు. కేవలం 10 శాతం ఉన్నత విద్యాసంస్థలు మాత్రమే అంటే కేవలం 135 మాత్రమే జాతీయ ప్రాముఖ్యతగల సంస్థలుగా అంతర్జాతీయ ప్రమాణాలతో కొనసాగుతున్నాయి. గత రెండు వందల సంవత్సరాలుగా శాస్త్ర సాంకేతికరంగాలలో గణనీయంగా వచ్చిన మార్పులకు అనుగుణంగా పారిశ్రామిక రంగం ఏవిధంగా అయితే అభివృద్ధి చెందుతూ వచ్చిందో అదే విధంగా విద్యారంగం కూడా సమాంతరంగా ఎదుగుతూ వచ్చింది. 1784లో మొదలైన మొదటి పారిశ్రామిక విప్లవంలో ఆవిరియంత్రాలు, మరయంత్రాలను కొనుగొంటే, 1873లో వచ్చిన రెండవ పారిశ్రామిక విప్లవం ద్వారా విద్యుత్ శక్తిని పరిశ్రమల్లో వాడుకుంటూ పెద్దఎత్తున ఉత్పత్తిని ప్రారంభించారు. ఇక 1969 దశకంలో ప్రారంభమైన మూడవ పారిశ్రామిక విప్లవంలో కంప్యూటర్లు కనుక్కోవడం ద్వారా పరిశ్రమలలో ఆటోమేషన్ మొదలైంది. నేడు కొనసాగుతున్న నాలుగో పారిశ్రామిక విప్లవంలో రొబోట్లు, కృత్రిమమేధా, యంత్ర అభ్యాసన వంటి వినియోగం ద్వారా పారిశ్రామిక ఉత్పత్తి గణనీయంగా పెరుగుతూ వస్తుంది. ఇదే విధంగా మొట్టమొదటి విద్యావిధానంలో ఉపాధ్యాయులు గణనీయమైన పాత్ర పోషించారు. గురుకులాలకు వెళ్లి అక్కడ గురువుల దగ్గర అభ్యాసన చేస్తూ విద్యార్థులు జ్ఞానాన్ని పొందేవాళ్లు. క్రమేణా విద్యుత్ శక్తి, కంప్యూటర్లు, అంతర్జాలం వంటి ఆధునిక సాంకేతిక ఆవిష్కరణలతో విద్యారంగం కూడా కొత్త పుంతలు తొక్కుతూ నేడు నాలుగవ విద్యావిప్లవం లేదా విధానంలోకి అడుగుపెట్టింది. ప్రస్తుతం ఉన్న విద్య విధానంలో విద్యార్థులు ఎక్కడి నుంచి అయినా ఎప్పుడైనా వాళ్లకు అవసరమైన పాఠ్యాంశాలను నేర్చుకోవడానికి అవకాశం ఏర్పడింది. కరోనా నేపథ్యంలో గురువు పాత్ర పరిమితం అయిపోయింది. గురువు నేడు బోధకుడిగా కాక ఒక మార్గదర్శిగా, సలహాదారుడిగా మాత్రమే మెలగాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. నేటి పాఠ్యాంశాలు సైతం సరికొత్త శాస్త్ర సాంకేతిక అంశాలు నాయకత్వ నైపుణ్యాలు నూతన ఆవిష్కరణ ఉత్పాదక అంశాలు వంటి వాటికి ఎక్కువ ప్రాముఖ్యతను ఇస్తున్నాయి. తరగతి లోపల అభ్యాసం కన్నా తరగతి



బయటే ఎక్కువ నేర్చుకోవడానికి నేటి విధానం ప్రాముఖ్యతను ఇస్తోంది. నేటి చదువులు అన్నీ కూడా మార్కెట్ అవసరాలకు అనుగుణంగా మారిపోతున్నాయి. కాబట్టి అధ్యాపకులు కూడా వాటికి అనుగుణంగా తమ ఆలోచనా విధానాన్ని మార్చుకోవాల్సిన అవసరం ఉంది. ఐఐటీలు, ఎన్ఐటిలు వంటి సంస్థలు ఇప్పటికే నాణ్యతాప్రమాణం కార్యక్రమాలను నిర్వహిస్తూ అధ్యాపకులకు నూతన అంశాలలో శిక్షణ ఇస్తున్నాయి. అనేక అంతర్జాతీయ పరిశ్రమలు నేడు సరికొత్త శాస్త్రసాంకేతిక అంశాలైన కృత్రిమ మేధ, యంత్ర అభ్యాసనం, క్వాంటం కంప్యూటింగ్ వంటి వాటిలో పరిశోధనలకుగాను పెద్దఎత్తున నిధులు వెచ్చిస్తున్నాయి. ఆధునిక విజ్ఞానశాస్త్ర రంగాలలో పరిశ్రమలకు చెందిన పరిశోధనాశాలలు ముందడుగులు వేస్తుండగా దురదృష్టవశాత్తు ఉన్నత విద్యాసంస్థలు మాత్రం వెనుకబడే ఉన్నాయని చెప్పడంలో ఏమాత్రం సందేహం అక్కర్లేదు. నూతన ఆవిష్కరణలో ఆధిపత్యం కోసం, వాటి హక్కులను కైవసం చేసుకోవడం కోసం పరిశ్రమలు తహతహలాడుతూ ఉంటాయి. కానీ ఇటువంటి ధోరణి వల్ల సమాజానికి పెద్దగా మేలు జరగదు. పరిశోధన ఫలితాలు సమాజ మొత్తానికి సమానంగా అందాలి. అది కేవలం విద్యాసంస్థల వల్ల సాధ్యం అవుతుంది. ఉన్నత విద్యాసంస్థలు నూతన ఆలోచనల వినూత్న ఆవిష్కరణల పరిశ్రమలుగా మారితే తప్ప ఇది సాధ్యపడదు. ఇది సాధ్యం అవ్వాలి అంటే ఉన్నత విద్యాసంస్థలు బహుళ రంగాలలో పరిశోధనలకు పెద్దపీట వేయాలి. భిన్నధ్రువాలు విభిన్న మేధస్సులు ఒక దగ్గర చేరినప్పుడే నూతన ఆవిష్కరణలు సాధ్యమవుతాయి. ఉన్నత విద్యాసంస్థలు అంతర్జాతీయ స్థాయిలో విదేశీ సంస్థలతో శాస్త్రసాంకేతిక రంగాలలో సహాయ సహకారాలు పొందుతూ తమ ప్రాంతంలోని సమస్యలకు పరిష్కారాలను కనుగొనటానికి ముందడుగు వేసినప్పుడే గ్రామీణ భారతావని అభివృద్ధి చెందుతుంది. సమాజంలోని సమస్యలను పరిష్కరించినప్పుడే విజ్ఞానాన్ని సంపదగా మార్చగలం. విభిన్నమైన ఆర్థిక నమూనాలతో ఉన్నత విద్యాసంస్థలు పనిచేసినప్పుడే అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చెందగలవు. ఈ దిశగా ప్రయాణించినప్పుడు ఉన్నత విద్యాసంస్థలు ప్రభుత్వ ఆర్థిక సహాయం కోసం చూడకుండా తమ కాళ్ల మీద తాము నిలబడగలవు. కానీ దురదృష్టవశాత్తు మనదేశంలోని ఉన్నత విద్యాసంస్థలు ఎక్కువ శాతం ప్రభుత్వ నిధులపై ఆధారపడి పనిచేస్తున్నాయి. ఉన్నత విద్యాసంస్థలు కూడా చాలా తక్కువ ఫీజులకే విద్యార్థులకు కోర్సులను అందించడం వల్ల కూడా వీటి ఆదాయం చాలా తక్కువగా ఉంది. ఉన్నత విద్యాసంస్థల బడ్జెట్లో కేవలం ఏడు శాతంలోపే ఆదాయం విద్యార్థుల ఫీజుల ద్వారా లభిస్తుంది. ఒకవేళ ఫీజులు పెంచుదామంటే పేద, మధ్యతరగతి వర్గాలకు ఉన్నత విద్య అందని ద్రాక్షగానే మారుతుంది. ప్రస్తుతం విదేశాల్లోనే ఉన్నత విద్యాసంస్థలు మార్కెట్లో డిమాండ్ ఉన్న కోర్సులను రూపొందించి వాటిలో చదవడానికి విద్యార్థులకు బ్యాంకుల ద్వారా లోన్లను ఇప్పిస్తూ ఉద్యోగాలు వచ్చిన తర్వాత వాటిని తీర్చడానికి వెసులుబాటు కల్పిస్తున్నాయి. అదేవిధంగా మనదేశంలోని విద్యాసంస్థలు కూడా 'నేడు చదువుకో, రేపు ఫీజు కట్టు' వంటి పథకాల ద్వారా విద్యార్థులకు అవకాశాలు కల్పిస్తే మరింత మంది ఉన్నత విద్య వైపు ఆకర్షింపబడటమే కాకుండా వారికాళ్ల మీద వాళ్లు నిలబడటానికి కూడా అవకాశం ఏర్పడుతుంది. ●

# రుష్దీపై దాడి వాక్స్వాతంత్ర్యాన్ని హరించడమే!

పూసాల సత్యనారాయణ

ఒక కలం లక్ష మెదళ్ల కదలికనే కాదు, ప్రపంచ దేశాలలో మిలియన్స్ మందిలో అక్షరం చెలరేగింది. సంచలనం సృష్టించింది. ఆ కలం మరెవరిదో కాదు సల్మాన్ రుష్దీది. సాహిత్య ప్రపంచంలో ఈయన పేరు తెలియని వారంటూ ఉండరు. ఈయనపై హత్యాప్రయత్నం దుండగులు చేసిన దాడిని అనేక దేశాలు ముక్తకంఠంతో ఖండించాయి. మన దేశ సాహితీవేత్తలు నుండి కనీస సానుభూతి కూడా రాకపోవడం సాహితీలోకాన్ని ఆశ్చర్యంలో ముంచెత్తింది. భావాలను వ్యక్తీకరించే స్వాతంత్ర్యం ప్రతి కవికి, ప్రతి రచయితకు ఉంటుంది. 'అర చేతిని అడ్డుపెట్టి, సూర్యకాంతిని ఆపలేరు.' మతాలు, కులాలు, సంస్కృతులు ప్రాంతాలను బట్టి మనం సృష్టించుకున్నవి మాత్రమే. మనిషిలో ప్రవహించేది అందరిలో ఎర్రటి రక్తమే. ఈ విశాల దృక్పథం మరచి మానవత్వం మట్టిలో కలిపి ఊచకోత కోయడం సరైనది కాదు. రుష్దీ నేపథ్యానికి వస్తే భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన యేడాదే ముంబాయిలోని కాశ్మీరీ ముస్లిం కుటుంబంలో 19 జనవరి 1947లో జన్మించాడు. భిన్నమైన ఆలోచనలు ఆయనలో సుడులు తిరిగేవి. నాటి నుండి నేటి వరకు పరిణామం చెందిన మనిషి మనుగడను జీర్ణించుకున్నవారు హేతువాదులుగా కానీ నాస్తికులుగా కానీ మారవచ్చు. దేవుడిని కొలిచే వాడిగా కూడా ఉండవచ్చు. ఆయన సాహిత్యంలో నాస్తిక భావాలు తొంగి చూస్తాయి అనడంలో సందేహం లేదు. ప్రశ్నించేతత్వం, తర్కం ఆయన సొంతం. అన్ని కోణాలలో విషయాలను ఔపోసన పట్టి తన భావాలకు ఇచ్చిన రూపాలే అతని నవలలు. భారతదేశంలో పుట్టిన బ్రిటన్ పౌరసత్వం తీసుకొని ఇప్పుడు అమెరికా వారసత్వంతో అక్కడే స్థిరపడ్డారు. 1947 ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్యం వచ్చిన అర్ధరాత్రి అవభక్త భారత దేశంలో జన్మించిన పిల్లలపై ఒక నవల రాశారు. దాని పేరు 'మిడ్‌నైట్ చిల్డ్రన్స్' పుస్తకం ఎంతో పాపులర్ అయింది. ఈ నవలకు బుకర్‌ప్రైజ్ కూడా వచ్చింది. 1988లో మరో పుస్తకం రాశాడు. దాని పేరు'సాటానిక్ వెర్సెస్' ఈ పుస్తకంపై గాలి దుమారం రేగింది. వివాదాలతో రక్తపాతం కూడా జరిగింది. ఈ పుస్తకం భారతదేశంలో కూడా నిషేధించారు. సాటానిక్ వె' పుస్తకంపై విచారించకుండానే దానిని అర్థం చేసుకోకుండానే నిషేధించడం సరైనది కాదని అనేక ఇంటర్వ్యూలలో తన అభిప్రాయం వెలిబుచ్చాడు. ఇరాన్ అతనిపై ఫత్వా జారీ చేసింది. బ్రిటన్ వీధుల్లో రుష్దీ దిష్టిబొమ్మలు తగలబెట్టారు. దీని తర్వాత అతను దాదాపు ఒక దశాబ్దం పాటు అండర్ గ్రౌండ్‌కు వెళ్లాల్సి వచ్చింది. అయినా అప్పటికి కూడా రాయడం ఆపలేదు. ఒక కవి ఒక రచయితగా అభిప్రాయాలు వెలిబుచ్చే స్వాతంత్ర్యం లేదా అన్నది మిలియన్స్ సంధించే ప్రశ్న. 16వ శతాబ్దంలో శాస్త్రవేత్తలు పరిశోధనలు చేసి సృష్టి రహస్యాలు కొనుగొంటే మతాధికారుల నుండి బాధలు



సల్మాన్ రుష్దీ

తప్పించుకోలేకపోయారు. గెలీలియో టెలిస్కోప్ ద్వారా అనేక పరిశోధనలు చేసి భూమి తిరుగుతుందని కోపర్నికస్ చెప్పింది సత్యమని ప్రకటించినందులకు చర్చ్ అధికారులు అతనికి పిచ్చెక్కిందని ఎగతాళిచేసి జీవిత ఖైదీ విధించి హింసకు గురిచేశారు. అతను మరణించిన తర్వాత కూడా స్మశానంలో స్థానం ఇవ్వవద్దని, సంతాప సభలు పెట్టవద్దని చర్చ్ తీర్మానించడం చరిత్రలో మరపుకు కాని సంఘటన. అనేక సమస్యలు ఎదుర్కొన్నా చివరికి సత్యమే జయించింది. భూమి గుండ్రంగానే ఉండి తన చుట్టూ తాను తిరుగుతూ సూర్యుని చుట్టూ తిరుగుతుందని రుజువైంది. 'యధార్థవాది లోక విరోధి' అన్న చందంగా ఉంది. హేతువాది అయిన రచయిత సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగంగారు తన రచనలలో సతీసహగమనం విడనాడాలని, బాల్య వివాహం జరుపరాదని, విధవ వివాహాలు చేసుకోవచ్చని పిలుపు ఇచ్చినందుకు ఆయనపై సనాతనులు దాడిచేశారు. మతం పేరిట సాగుతున్న అంటరానితనాన్ని ఖండిస్తూ జాషువాకవితలు సమాజంలో మార్పుతీసుకొని వచ్చాయి. రుష్దీ విషయానికి వస్తే సాటనిక్ వెర్సెస్ నవల ఇస్లాం మతానికి వ్యతిరేకంగాఉందంటూ వివాదాలు మొదలయ్యాయి. ఇస్లాం మతానికి వ్యతిరేకంగా రచనలు చేసి ఇస్లాం దేవుడిని అవమాన పరచాడని పెద్దఎత్తున గొడవులు మొదలు పెట్టారు. ఇతను రాసిన నవలలోని విషయాలను జీర్ణించుకోలేని ఛాందసవాదులు రుష్దీనిచంపడానికిపథకాలు వేశారు. ఇరాన్‌లో రిపబ్లిక్ వ్యవస్థాపకుడు అత్యున్నత నాయకుడు అయిన ఆయతుల్లా రుహల్లా ఖోమేనా 1989లో అతనికి వ్యతిరేకంగా ఫత్వా జారీ చేశాడు. రుష్దీని చంపిన వారికి 26 కోట్ల రివార్డుకూడా ప్రకటించారు. ఇటీవల న్యూయార్క్‌లోసల్మాన్ రుష్దీ సాహితీ సభలో ప్రసంగిస్తున్న సమయంలో ఆకస్మాత్తుగా భద్రత సిబ్బందిని పక్కకునెట్టి స్టేజిపైకి దూసుకువెళ్లిన దుండగుడు కత్తితో రుష్దీపై నిర్దాక్షిణ్యంగా దాడి చేయడం సాహితీ లోకాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇండియాకు చెందినపలువురు ప్రముఖులు కాంగ్రెస్ నేత శశిథరూర్ బ్రిటన్, ఫ్రెంచ్ నేతలు సైతం ఈ దుశ్చర్యను ఖండించారు. ఈదాడిని వాక్ స్వాతంత్ర్యంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. పాకిస్థాన్‌లో మాత్రం సంబరాలు చేసుకొన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తి న్యూజెర్సీకి చెందిన 24ఏళ్ల యువకుడు హాడిమేటర్‌గా పోలీసులు గుర్తించారు. ఏదిఏమైనా రచయితల కలం నుండి భావాలు సెలయేరులా దూకుతూ ఉండాలని ఇటువంటి దాడులు ముమ్ముందు పునరావృతం కావద్దని ఆశిద్దాం. రుష్దీపై కత్తివేటు సాహిత్యంపై మూకుమ్మడి వేటకొడవల్ల వేటుగా పరిగణించి సాహితీ లోకం ఖండించాలి. మానవత్వం పరిమళించాలి. ●

# న్యాయస్థానాల తీర్పులలో జాప్యమెందుకు?



మునిగంటి శతృఘ్నచారి

మహాత్మాగాంధీ న్యాయస్థానాల విధి నిర్వహణలో, తీర్పులలో రెండుమాటలు చెప్పారు. నూరు మంది అపరాధులు తప్పించుకొనిపోయినా సరే ఒక్క నిరపరాధి కూడా శిక్షించబడకూడదుఅని. తరువాత ఈ మధ్యకాలంలో ఇంకో మాట వెలుగులోకి వచ్చింది. మన న్యాయస్థానాలలో గెలిచిన వాడు ఓడినవాడితో సమానం. ఓడినవాడు చచ్చినవాడితో సమానం అని. మొదటిది పెద్దగా ప్రాచుర్యం పొందలేదు. ప్రజలు కూడా అంతగా అంగీకరించలేదు. రెండవది మాత్రం బహుళ ప్రాచుర్యంపొందింది. ప్రజల అభిమానం చూరగొన్నది. కారణం న్యాయస్థానాలలో విచారణ సంవత్సరాలుగా జాప్యం జరుగుతుండడం చేత. వెయ్యి సంవత్సరాల క్రితం హైదరాబాద్ నుండి ఢిల్లీకి గుర్రాలపై వెళ్లేవారట. అందుకు నాలుగు రోజులు పట్టేదట. అంటే 96 గంటలు. ఆ తర్వాత రైళ్లువచ్చిన తర్వాత ఒక రోజు అంటే 24 గంటలు. ప్రస్తుతం విమానంలో అయితే రెండు గంటలే. అనగా 96 గంటల నుంచి రెండు గంటలకు చేరింది. ప్రపంచంలో అన్ని కూడా ఆధునీకరించబడి అత్యంత వేగవంతమయ్యాయి. ఒకప్పుడు మన పక్క ఊరిలో ఏమైనా జరిగితే ఆ ఊరి వ్యక్తి వచ్చి చెప్పే వరకు తెలిసేదికాదు. మరి ఇప్పుడు ప్రపంచంలో 106 దేశాలలో ఏం జరిగింది, జరుగుతుంది అనేవి మనకు తెలుస్తుండడమే కాక సెల్‌ఫోన్ ద్వారా ప్రత్యక్షంగా చూస్తున్నాం. అన్ని విషయాలలో దేశం అత్యంత ఆధునీకరణవైపు శరవేగంగా పరుగెడుతున్నప్పుడు శాస్త్ర, సాంకేతిక, వైద్య, విద్య, విజ్ఞాన, అంతరిక్ష మొదలైన రంగాలు పురోగతివైపు పయనిస్తుంటే న్యాయస్థానాలలో మాత్రం విచారణ అలాగే ఉంది. మే నెలలో ఓ వార్త అన్ని పత్రికలలో ప్రముఖంగా ప్రచురించబడింది. బీహార్ రాష్ట్రంలో ఓ నేరం కింద 23 సంవత్సరాల యువకుడు పట్టుబడి జైలుకు పంపబడినాడు. 28 సంవత్సరాలు విచారణ జరిగిన అనంతరం ఈ సంవత్సరం మే నెలలో తుది తీర్పువెలువడింది. విచారణలో నీవు నేరం చేయలేదని తేలింది. నిరపరాధివి కావున ఇక ఇంటికి వెళ్లవచ్చు అని న్యాయమూర్తి తీర్పు చెప్పారు. అది విని ఆ వ్యక్తి కిందపడిపోయి బిగ్గరగా ఏడుస్తూ కొట్టుకున్నాడట. 1994లో నేను పట్టుబడినప్పుడే అపరాధిగా శిక్షవేసి ఉంటే ఆరునెలలు జైలు శిక్ష, రెండువేల జరిమానా విధించేవారట అడ్వకేట్ చెప్పినాడు. కాని ఇప్పుడు నన్ను నిరపరాధిగా ప్రకటించి ప్రయోజనమేముంది. 28 సంవత్సరాలు జైలు జీవితం గడిపాను. అడ్వకేట్‌కు యాభై లక్షలపైన ఖర్చు అయింది. అంతేకాకుండా ఇప్పుడు నా వయసు 51ఏళ్లు అని ఏడ్చుకుంటూ కోర్టు బయటకు వచ్చాడట. ఇటువంటి కేసులు



మనదేశంలో చాలా జరుగుతున్నాయి. విపరీతమైన జాప్యం వల్ల నిరపరాధులు కూడా శిక్షఅనుభవించినట్టు అవుతున్నది. పది సంవత్సరాలకుపైగా విచారణలో ఉన్నకేసులు మనరాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్ నగరంలోనే లక్షలసంఖ్యలో ఉన్నాయి. కోర్టుల చుట్టూ తిరిగి విసుగు చెందుతున్నారు. అందుకే గెలిచినవాడు ఓడిపోయిన వాడితో సమానం. ఓడినవాడు చచ్చినవాడితో సమానం. అనేసామెత బహుళ ప్రచారంపొందింది. అంతేకాకుండా అక్షరసత్యం కూడా అయింది. ఈ మధ్యనే కడపజిల్లా రాయచోటిలో ఓ అత్త కోడలు తలనరికి, ఆ తలను తీసుకొని పోలీసుస్టేషన్‌కు వెళ్లి పోలీసులకు లొంగిపోయింది. ఆమెను క్షణాలలోనే కోర్టుకు తరలించి న్యాయమూర్తి ముందు నిలబెడితే ఆమెకు గంట, రెండు గంటలలో తగిన శిక్ష విధించవచ్చుకదా! ఇంకా దానికి విచారణ, సాక్షాలు, రుజువులు ఎందుకు? వాదనలు, ప్రతివాదనలు ఎందుకు? ఇక ప్రతిరోజు పత్రికలలో చూసే మరో వార్త ఏమిటంటే అక్రమ సంబంధానికి భార్య అడ్డువస్తున్నదని భార్యని చంపిన భర్త, భర్త అడ్డువస్తున్నాడని ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య. ఇటువంటివి దేశంలో సర్వసాధారణమైనవి. వీటిలో అపరాధులకు శిక్షలు విధించడంలో విపరీతమైన జాప్యమెందుకు? వారం పది రోజులలోనే కఠిన శిక్షలువిధించి, ఆ శిక్షల విషయాలు కూడా పత్రికల్లో ప్రచురిస్తే ఇటువంటివి చేయాలనుకునేవారిలో కొంత భయం ఏర్పడుతుంది. ఇలాంటి నేరాలు తగ్గుముఖం పడతాయి. కోర్టు కేసుల విచారణలలో విపరీతమైన జాప్యంవల్ల ముఖ్యంగా నాలుగు నష్టాలు జరుగుతున్నాయి. ఖర్చులు పెరగడం. రాష్ట్ర ప్రభుత్వం జైళ్లశాఖ కోసం కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నది. ఖైదీలకు ఉదయం టీ, టిఫిన్లు, మధ్యాహ్నభోజనం, రాత్రిభోజనం. జంటనగరాలలో ఉన్న దాదాపు 40 కోర్టులకు విచారణ నిమిత్తం ఖైదీలను వ్యానులలో తీసుకు రావాలి. వాళ్లకు కాపలాగా ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్లు ఉండాలి. విచారణ జాప్యం వల్ల కారాగారాలు ఖైదీలతో కళకళాడుతున్నాయి. విచారణలో జాప్యంవల్ల రుజువులు, సాక్ష్యాలు తారుమారు అవడానికి అవకాశం ఉంటుంది. అందుకే అపరాధులు నిరపరాధులుగా విడుదల అవుతున్నారు. అలాగే కోర్టులు అంటే గౌరవం, భయం లేకుండాపోతున్నది. ఓ యాభై, అరవై ఏళ్లక్రితం నేరస్తులలో కోర్టులంటే భయం ఉండేది. కానీ ఇప్పుడు ఆ భయం నేరస్తులలో కన్పించడంలేదు. పట్టుబడితే శిక్ష ఇప్పుడు పడుతుందా? ఎన్నిఏళ్లకు పడుతుందో? అప్పటి వరకు ఏదోరకంగా మనం బయటపడవచ్చు అనే భావన కలుగు తుంది. అంతేకాకుండా ఈ జాప్యం వల్ల నిరపరాధులకు కూడా కఠినమైన శిక్షలు పడ్డట్టు అవుతున్నది. విలువైన కాలం వృధా అవుతున్నది. అంతేకాకుండా సమాజంలో గౌరవమర్యాదలు పాడై పోతున్నాయి. వీటన్నింటికి ఏకైక మార్గం విచారణ వేగవంతం అవ్వాలి. గంటలోపే నేరస్తులు సెల్‌ఫోన్ల ద్వారా పట్టుబడుతున్నా రు. కాని విచారణ వేగం కావడం లేదు. ఈ విషయంపై రాష్ట్రాల న్యాయశాఖ మంత్రులు, ఆశాఖలలోని ఉన్నత అధికారులు, న్యాయమూర్తులు, పోలీసు ఉన్నతాధికారులు సమావేశమై కేసుల విచారణ వేగవంతమవడానికి మార్గాలను అన్వేషించాలి. అప్పుడే అపరాధికి శిక్షపడుతుంది. ఏశిక్షపడిందో పత్రికలలో ప్రచురించాలి. దీనివల్ల నేరం చేయాలనుకునేవాళ్లు కొంతవరకు భయపడతారు. దీంతో కొంతవరకు నేరాలు తగ్గవచ్చు. అప్పుడే న్యాయస్థానంపై గౌరవం పెరుగుతుంది. ●

(రచయిత: సూపరింటెండెంట్ (రిటైర్డ్) క్రిమినల్ కోర్టు)

18-08Pg5:Layout 1 8/18/22 12:30 AM Page 1



# బీహార్ న్యాయశాఖ మంత్రికి అరెస్టు వారంట్

## సెప్టెంబరు ఒకటవ తేదీ వరకూ మంత్రికి ఊరట



**పాట్నా,ఆగస్టు 17:** బీహార్ కేబినెట్ విస్తరించిన మరుసటిరోజే ఆర్జెడికి న్యాయశాఖ మంత్రి కార్తికేయసింగ్ అలియాస్ మాస్టర్‌సాహెబ్ ఒక కిడ్నాప్‌కేసులో పోలీసులకు వాంటెడ్ ఉన్నారు. అంతేకాకుండా ఆయనపై ఒక పాత కిడ్నాప్‌కేసుకు సంబంధించి అరెస్టు వారంట్‌ను జారీచేసారు. ఇదే విషయమై బీహార్ సిఎం నితీష్‌కుమార్ మాట్లాడుతూ తనకు ఈ సమాచారం ఏదీ తెలియదని ప్రకటించారు. అయితే స్థానికంగా ఉన్న ధనాపూర్ కోర్టు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని, సెప్టెంబరు ఒకటవ తేదీవరకూ కార్తికేయసింగ్‌పై చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. మోకామా నియోజకవర్గంనుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అంతేకాకుండా ఆర్‌జెడి అధినేతకు అత్యంత సన్నిహితుడిగా మెలగడంతో ఆయనకు న్యాయశాఖమంత్రిగా బాధ్యతలు అప్పగించారు. గత జులై14వ తేదీ కార్తికేయసింగ్‌పై నమోదయిన ఒక పాత కిడ్నాప్‌కేసు 859/14కు సంబంధించి అరెస్టు వారంట్ జారీచేసారు. దీనితో ఆయన ఈనెల 16వ తేదీన కోర్టులో లొంగిపోవాల్సి వచ్చింది. అయితే అదేరోజు ఆయన కేబినెట్ మంత్రిగా ప్రమాణంచేసారు. కార్తికేయసింగ్ మరో 17 మందిపై పాట్నాలోని బిహత్తాపోలీస్‌స్టేషన్‌లో ఎనిమిదేళ్లక్రితం కిడ్నాప్‌కేసునమోదయింది. ఒకబిల్డర్‌ను కుట్రచేసి ఆయన్ను హత్యచేసేందుకు పథకం వేసి కార్తికేయసింగ్ మరో 17 మంది బిల్డర్‌ను కిడ్నాప్‌చేసారన్న కేసులో కార్తికేయసింగ్ వారంట్ ఎదుర్కొంటున్నారు. పార్టీలోకి ఇటీవలే వచ్చిన కార్తికేయసింగ్ పార్టీతరపున ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ఆర్‌జెడినుంచి కొత్తకేబినెట్‌లో భూమిహార్ కులంనుంచి ఎన్నికైన ఏకైక అగ్రవర్ణ మంత్రిగా ఉన్నారు. తనకు ఈ అరెస్టు సమాచారం ఏదీ లేదని ముఖ్యమంత్రి మీడియా ప్రశ్నలకు జవాబుగా చెప్పారు. అంతకుముందు కోర్టు ఆయనకు తాత్కాలికంగా ఊరటనిచ్చిందని తెలిపారు. ఈకేసు వివరాలను కూడా కార్తికేయసింగ్ తన అఫిడవిట్‌లో పొందుపరిచారు. రాజ్యసభ ఎంపి సుశీల్‌కుమార్ మోడీ ఈ మంత్రిని వెంటనే తొలగించాలని డిమాండ్‌చేసారు. కోర్టులో లొంగిపోవాల్సిన తీవ్రస్థాయి నేరంలో నిందితుడయినందున వెంటనే తొలగించాలని సుశీల్‌మోడీ కోరారు. మొత్తం 31 మంది మంత్రుల్లో 16 మంది ఆర్‌జెడి, జెడియునుంచి 11 మంది ఉన్నారు. ఇద్దరు కాంగ్రెస్, ఒకరు హామ్ పార్టీనుంచి మరొకరు స్వతంత్ర అభ్యర్థిగా ఉన్నారు. కేబినెట్ మంత్రుల్లో అత్యధిక శాతం నేరచరితులే ఉన్నట్లు అసోసియేషన్‌ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్ ప్రకటించింది.

# డిటెన్షన్ సెంటర్లలోనే రోహింగ్యా ముస్లింలు

## వారంతా శరణార్థులు కాదు అక్రమంగా వచ్చిన విదేశీయులే



## కేంద్ర హోంశాఖ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** దేశరాజధాని న్యూఢిల్లీలో రోహింగ్యా శరణార్థులకు అపార్టుమెంట్లు కేటాయించి వారికి పోలీసు రక్షణ కల్పిస్తామని కేంద్ర మంత్రి హర్‌దీప్‌సింగ్ పూరీ ప్రకటించిన వెంటనే హోంశాఖ స్పందించింది. రోహింగ్యా వసలజీవులు ఉన్న ప్రాంతాన్ని డిటెన్షన్ సెంటర్‌గా ప్రకటించాలని ఢిల్లీప్రభుత్వాన్ని కోరినట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది. కేంద్ర హోంశాఖ ఈ రోహింగ్యా విదేశీ శరణార్థులకు ఆర్థికంగా బలహీనవర్గాల కేటగిరీకింద నిర్మించిన ఫ్లాట్లను కేటాయించాలని ఎలాంటి మార్గదర్శకాలు జారీచేయలేదని, న్యూఢిల్లీలోని బక్కర్‌వాలాలో ఉన్న ఈ ప్రాంతం మొత్తం డిటెన్షన్ కేంద్రంగా పరిగణించాలని మాత్రం ఢిల్లీ ప్రభుత్వాన్ని కోరినట్లు వివరించింది. అంతకుముందు గృహనిర్మాణం, పట్టణాభివృద్ధి వ్యవహారాల మంత్రి హర్‌దీప్‌సింగ్‌పూరి మాట్లాడుతూ రోహింగ్యాశరణార్తుల్లో ఎక్కువమంది ముస్లింలున్నారని, వీరందరిని బక్కర్‌వాలా ప్రాంతంలోని ఇడబ్ల్యుఎస్ ఫ్లాట్లలోకి మారుస్తామని ప్రకటించారు. రోహింగ్యాలపై ప్రధాని నరేంద్రమోడీ అనుసరించే విధానంలో స్వల్ప మార్పులు వచ్చినట్లుగా అందరూ భావించారు. భారత్ నిరంతరం ఆశ్రయం పొందాలనుకున్నవారిని స్వాగతించిందని, అంతేకాకుండా రోహింగ్యా శరణార్థులను ఆర్థికంగా వెనుకబడిన ఫ్లాట్లలోకి తరలించనున్నట్లు కూడా ట్వీట్‌చేసారు. అంతేకాకుండా వారికి ఢిల్లీపోలీసులు రక్షణ కూడా కల్పిస్తామని, ఐక్యరాజ్యసమితి శరణార్థిక సదస్సు 1951లో జరిగిన ఒప్పందాలను గౌరవిస్తుందని, వారి వర్ణం, మతం జాతితో సంబంధంలేకుండా వారికి ఆశ్రయం కల్పిస్తుందని తెలిపారు. అయితే హోంశాఖ మాత్రం తాము కేవలం రోహింగ్యా శరణార్తులను ఒక ప్రత్యేకప్రాంతంలో కొనసాగించాలని కోరామని, ఢిల్లీ ప్రభుత్వం వారిని మరొక ప్రాంతానికి తరలిస్తున్నందున ఒక నిర్దిష్టమైన ప్రాంతంలోనే ఉంచాలని ఆదేశించినట్లు తెలిపింది. అక్రమవిదేశీయులను డిటెన్షన్ కేంద్రాల్లో ఉంచాల్సిందేనని, వారిని ఆదేశానికి అప్పగించేంతవరకూ ఇదే విధానం అనుసరించాలని సూచించింది. ప్రస్తుతప్రాంతాన్ని ఢిల్లీప్రభుత్వం డిటెన్షన్‌కేంద్రంగా ప్రకటించలేదని, వెంటనే ప్రకటించాలని ఆదేశించామని రోహింగ్యా ముస్లింలు అక్రమ విదేశీయులుగా భారత్‌కు వచ్చారని, వారేమీ శరణార్థులు కాదని హోంశాఖ స్పష్టంచేసింది.

ప్రస్తుతం దేశంలో 18వేలమందికిపైగా రోహింగ్యా ముస్లింలు ఢిల్లీలో ఉన్నారని,

మరో 17వేలమంది దేశంలోని ఇతరప్రాంతాల్లో ఉన్నారరని, వీరంతా రోజువారి కార్మికులు, హాకర్లు, రిక్షాపుల్లర్లుగా ఉంటున్నట్లు తెలిపారు. రోహింగ్యా హక్కుల కార్యకర్త ఆలిజోహార్ వివరాలప్రకారం మరో రెండువేలమందిని బంగ్లాదేశ్‌కు పంపించినట్లు తేలింది.

# రెచ్చగొట్టేదీ మీరే.. ఫిర్యాదులు చేసేదీ మీరే!

## సామాజిక కార్యకర్త సివిక్ చంద్రన్‌కేసులో

## కేరళ కోర్టు మందలింపు



**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** ఒక వ్యక్తిపై లైంగిక వేధింపుల ఆరోపణలు అన్ని సందర్భాల్లోను చెల్లనేరవని, ఎవరైతే ఈ ఆరోపణలుచేసారో ఆ వ్యక్తి లైంగిక ప్రేరపణలకు వీలుగా దుస్తులు ధరిస్తే ఈ ఆరోపణలను లైంగిక వేధింపులకిం పరిగణించలేమని కేరళ కోర్టు వెల్లడించింది. పౌరహక్కులనేత సివిక్‌చంద్రన్‌పై నమోదయిన లైంగిక వేధింపులకేసులో కోర్టు ఆయనకు బెయిల్ మంజూరుచేస్తూ లైంగికవాంఛలుప్రేరేపించే దుస్తులు ధరించిన మహిళ తనను లైంగికంగా వేధించారని చేసిన ఆరోపణలను పరిగణనలోనికి తీసుకోలేమని కోర్టు అభిప్రాయపడింది. సామాజిక కార్యకర్త, రచయిత చంద్రన్ ఒక యువ రచయిత్రిని నందిబీచ్‌లోని ఒక శిబిరంలో లైంగికంగా వేధించారని, 2020 ఫిబ్రవరి 8వ తేదీ ఆయనపై కేసు దాఖలయింది. ఈకేసులో 74 ఏళ్ల చంద్రన్ తన బెయిల్ దరఖాస్తుతోపాటు నిందితురాలు ధరించిన దుస్తుల తీరు ఉన్న చిత్రాలను కూడా కోర్టుకు అందచేసారు. కోజికోడ్ సెషన్స్‌కోర్టు బెయిల్‌మంజూరు విషయంలో లైంగికేచ్ఛను ప్రేరేపించే దుస్తులు ధరించి ఉందని, ఆమె ఆరోపణలు పరిగణనలోనికి తీసుకోలేమని ప్రకటించింది. ఇందుకు సంబంధించి సెక్షన్ 354ఎ నిందితునికి ఆపాదించలేమని అభిప్రాయ పడింది. దివ్యాంగుడయిన 74 ఏళ్ల సివిక్‌చంద్రన్ మరో వ్యక్తిని బలవంతంగా తీసుకోలేరన్న వాదనను కూడా కోర్టు విశ్వసించలేదు. 74 ఏళ్ల దివ్యాంగుడయిన నిందితుడు ఆరోపణలుచేస్తున్న మహిళను బలవంతంగా లాక్కొని తన తొడపై కూర్చోబెట్టుకున్నారని విశ్వసించలేమని కోర్టు వెల్లడించింది. నందిబీచ్‌లో 2020 ఫిబ్రవరి 8వ తేదీ చంద్రన్ ఒక శిబిరం నిర్వహించారని, చంద్రన్ తనను ఈ శిబిరానికి తీసుకువెళ్లి తనను తాకరాని ప్రదేశాల్లో తాకుతూ అసభ్యంగా ప్రవర్తించారని ఫిర్యాదులుచేసి కేసునమోదు చేసింది. ఈ ఏడాది జులై 29వ తేదీ పోలీసులు కేసునమోదుచేసారు. చంద్రన్ న్యాయవాదులు ఈకేసు అంతా అవాస్తవమని, నిందితుడి ప్రత్యర్థులుచేసిన కుట్రగా వాదించారు. కేసు నమోదుకు రెండేళ్లకుపైగా ఎందుకు సమయం తీసుకున్నారని, 2020లో జరిగిన సంఘటనకు రెండేళ్లతర్వాత కేసు నమోదు కావడం వెనుక కుట్రలు దాగి ఉన్నాయన్న వాదనను పరిగణనలోనికి తీసుకున్న కోర్టు ఆయనకు బెయిల్‌మంజూరుచేసింది.

# శ్రీలంక తీరంలో మా నౌక అందుకే నిలిపాం:చైనా

**చైనా, ఆగస్టు 17:** శ్రీలంకలోని హంబన్‌తోట్టై నౌకాశ్రయంలో చైనాకు చెందిన భారీ నిఘా, పరిశోధన నౌక నిలపడంపై భారత్, యుఎస్ సహా పలు దేశాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే తైవాన్‌లో అమెరికా హౌస్ స్పీకర్ నాన్సీ పెలోసీ పర్యటన, అనంతరం దక్షిణ చైనా సముద్రంపై పట్టు కోసం జరుగుతున్న ప్రయత్నాల నేపథ్యంలో చైనా ఓడ శ్రీలంకకు రావడంపై అనుమానాలు మొదలయ్యాయి. దీనిపై చైనా తొలిసారి స్పందించింది. తమ హైటెల్ పరిశోధన నౌక కార్యకలాపాలు ఏ దేశ భద్రతను ప్రభావితం చేయవని, భారత్ సహా మరే ఇతర దేశం కూడా దీనికి అడ్డు చెప్పకూడదని చైనాకోరింది. శ్రీలంక యొక్క వ్యూహాత్మక దక్షిణ నౌకాశ్రయం హంబన్‌తోటలో నౌకను నిలిపివేసింది. దీనిపై భారత్, యుఎస్ అభ్యంతరాలు తెలుపుతున్నాయి. దీనిపై స్పందించిన చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్, యువాన్ వాంగ్ 5 నౌక శ్రీలంక వైపు నుంచి క్రియాశీల సహకారంతో హంబన్‌తోట్టై నౌకాశ్రయంలో విజయవంతంగా నిలిపినట్లు పేర్కొన్నారు. చైనా నుంచి అప్పులు తీసుకున్న యుఎస్‌డి 51 బిలియన్ల విదేశీ రుణంలో దివాలా తీసిన శ్రీలంకకు ఆర్థిక సహాయాన్ని అందించడంపైనా వాంగ్ స్పందించారు. శ్రీలంకకు ఓడ చేరుకున్నప్పుడు, శ్రీలంకలోని చైనా రాయబారి క్వి జెన్‌హాంగ్ హంబన్‌టోటా ఓడరేవులో ఆన్‌సైట్ స్వాగత కార్యక్రమాన్ని నిర్వహించారని వాంగ్ పేర్కొన్నారు. దీనిని చైనా 2017లో అప్పుల జమ కింద 99 యేళ్ల లీజుకు తీసుకుందని ఆయన చెప్పారు. హిందూ మహాసముద్రంలోని హంబన్‌తోట్టై ఓడరేవులో మిలిటరీ అప్లికేషన్‌లు కలిగిన ఈ నౌకపై భారతదేశం, యుఎస్ ఆందోళనలను ప్రస్తావిస్తూ, యువాన్ వాంగ్-5 నౌక సముద్ర శాస్త్రీయ పరిశోధన కార్యకలాపాలు అంతర్జాతీయ చట్టాలకు, సంప్రదాయాలకు, నిబంధనలకు అనుగుణంగానే ఉన్నాయని తెలిపారు. కాబట్టి భారత్ సహా మరే ఇతర దేశం కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అయితే భారత్, యుఎస్ మాత్రం ఈ వాదనను నమ్మేలా కనిపించడం లేదు.

**భారత్, యుఎస్‌కు భయాలొద్దు..**

# ఒక్కరోజులో కరోనా కేసులు 9,062, మృతులు 36

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,42,86,256

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్ ఆగస్టు17:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 9,062కేసులు నమోదయ్యాయి. 36 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,42,86,256కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,36,54,064 మంది కోలుకోగా 1,05,058మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

# రూ.200 కోట్ల దోపిడీ కేసులో జాక్వెలిన్ ఫెర్నాండెజ్ నిందితురాలే

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** మనీ లాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్ చుట్టూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఉచ్చు బిగిస్తోంది. ఆర్థిక నేరగాడు సుకేశ్ చంద్రశేఖర్ ప్రధాన నిందితుడిగా ఉన్న రూ.200 కోట్ల దోపిడీ కేసులో జాక్వెలిన్‌ను ఇడీ నిందితురాలిగా పరిగణించింది. ఈ మేరకు ఈ కేసులో దాఖలు చేసిన అనుబంధ ఛార్జ్‌షీట్‌లో ఆమె పేరును చేర్చింది. దోపిడీ చేసిన డబ్బు నుంచి నటి లబ్ధి పొందినట్లు దర్యాప్తులో గుర్తించామని ఇడి వర్గాలు వెల్లడించాయి. సుకేశ్ చంద్రశేఖర్ దోపిడీదారు అని జాక్వెలిన్‌కు ముందే తెలుసని, అయినప్పటికీ అతడితో సాన్నిహిత్యాన్ని కొనసాగించారని సదరు వర్గాలు పేర్కొన్నాయి. దాదాపు రూ.200 కోట్ల మనీలాండరింగ్ కేసులో ప్రధాన నిందితుడైన సుకేశ్ నుంచి జాక్వెలిన్ ఖరీదైన బహుమతులు అందుకున్నట్లు వార్తలు వచ్చిన విషయం విదితమే. అత్యంత ఖరీదైన డిజైనర్ బ్యాగులు, జిమ్ సూట్లు, వజ్రాల చెవిపోగులు, బ్రాస్‌లెట్, మినీ కూపర్ ఇలా దాదాపు రూ.10 కోట్ల విలువైన కానుకలను జాక్వెలిన్, ఆమె కుటుంబసభ్యులకు సుకేశ్ ఇచ్చినట్లు ఇడి దర్యాప్తులో గుర్తించింది. సుకుశ్‌తో నటికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ఇడి విచారణలో తేలినట్లు సమాచారం. గతంలో వీరిద్దరూ సన్నిహితంగా ఉన్న ఫోటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో ఈ కేసు విచారణ నిమిత్తం ఇడి పలుమార్లు ఆమెకు సమన్లు జారీచేసింది. ఆ మధ్య జాక్వెలిన్ విదేశాలకు వెళ్లకుండా లుక్‌అవుట్ నోటీసులు కూడా జారీచేసింది. అయితే దీనిపై ఆమె కోర్టుకు వెళ్లగా, విదేశాలకు వెళ్లేందుకు న్యాయస్థానం అనుమతినిచ్చింది. మరోవైపు కేసు విచారణలో భాగంగా ఈ యేడాది ఏప్రిల్‌లో జాక్వెలిన్‌కు చెందిన రూ.7.27 కోట్ల ఆస్తులను ఇడి అధికారులు అటాచ్ చేసుకున్నారు. ఇందులో రూ.7 కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లే ఉన్నాయి. రాన్‌బాక్సీ మాజీ ప్రమోటర్లు మల్విందర్ సింగ్, శివిందర్ సింగ్‌కు బెయిల్ ఇప్పిస్తామని నమ్మించి వారి భార్యల దగ్గర నుంచి ఏకంగా రూ.200కోట్లు వసూలుచేశాడు సుకేశ్ చంద్రశేఖర్. తర్వాత బెయిల్ విషయాన్ని దాటవేస్తుండడంతో శివిందరక్ష్ సింగ్ భార్య అదితి సింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఢిల్లీ పోలీసులు 2021లో సుకేశ్‌ను అరెస్టు చేశారు.



## అజిత్‌దోవల్‌ఇంటివద్ద భద్రతా లోపంపై ఐదుగురిపై వేటు

### ముగ్గురు కమాండోల డిస్మిస్

### మరో ఇద్దరు ఉన్నతాధికారుల బదలీ

న్యూఢిల్లీ, ఆగస్టు 17: జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోవల్ నివాసం వద్ద సెక్యూరిటీ సిబ్బంది విధుల్లో ఉల్లంఘన, నిర్లక్ష్యంచూపించడంతో ముగ్గురు సిఐఎస్‌ఎఫ్ కమాండోలను సర్వీసునుంచి డిస్మిస్‌చేయడంతోపాటు మరో ఇద్దరు ఉన్నతాధికారులను బదలీచేసారు.

డిఐజి స్థాయి అధికారి వివిఐపి సెక్యూరిటీ యూనిట్‌ను పర్యవేక్షిస్తున్నారు. ఆయన తర్వాత ర్యాంకులో ఉన్న సీనియర్ కమాండెంట్ ర్యాంకు అధికారిని కూడా బదిలీచేయాలని సిఐఎస్‌ఎఫ్ ఆదేశాలు జారీచేసింది.

# ప్రతిపక్షంలో చీలికపై హైకోర్టు సంచలన తీర్పు!

**చెన్నై, ఆగస్టు 17:** తమిళనాడు రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ప్రధాన ప్రతిపక్షం ఎఐఎడిఎంకె చీలికపై మద్రాస్ హైకోర్టు కీలక తీర్పును వెలువడించింది. పార్టీలో ద్వినాయకత్వాన్ని కొనసాగించడంపై ఇదివరకు ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశాన్ని రద్దు చేసింది. దీన్ని గుర్తించట్లేదని పేర్కొంది. కొత్తగా మళ్లీ జనరల్ కౌన్సిల్ భేటీని నిర్వహించాలని మద్రాస్ హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. ఈ పరిణామాలు మాజీ ఉప ముఖ్యమంత్రి ఓ పన్నీర్ సెల్వం, ఆయన వర్గానికి ఊరట ఇచ్చినట్లయింది. ద్వినాయకత్వానికి తెరదించి, పార్టీ ప్రధాన కార్యదర్శి పోస్టును భర్తీ చేసేలా తీర్మానం చేయడానికి కిందటి నెలలో ఎఐఎడిఎంకె ప్రధాన కార్యాలయంలో సర్వసభ్య సమావేవం ఏర్పాటైన విషయం విదితమే. ఈ విషయం మీద మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి, పన్నీర్ సెల్వం మధ్య విభేదాలు తలెత్తాయి. అవి కాస్తా చిలికి చిలికి గాలీవానగా మారాయి. కొట్టుకునే స్థాయికి వెళ్లాయి. పన్నీర్ సెల్వం, ఆయన వర్గానికి పార్టీలో చోటు దక్కలేదు. ఒకరకంగా ఆయనను బహిష్కరించింది పళనిస్వామి వర్గం. పళనిస్వామి, పన్నీర్ సెల్వంతో కూడిన ద్వినాయకత్వాన్ని స్వస్తి పలికి, ప్రధాన కార్యదర్శి పోస్టును భర్తీ చేసేలా బైలాస్‌లో మార్పులు చేయాలంటూ జనరల్ కౌన్సిల్ సమావేశంలో తీర్మానించాలని పార్టీ నిర్ణయించగా, అది బెడిసికొట్టింది. పన్నీర్ సెల్వం వర్గం ఈ మార్పులు చేయడాన్ని వ్యతిరేకించింది. ద్వినాయకత్వాన్ని రద్దు చేయడంతో పాటు ఎఐఎడిఎంకె ప్రధాన కార్యదర్శిగా పళనిస్వామి అపాయింట్ అయ్యారు. దీనికి సంబంధించిన తీర్మానాలన్నింటినీ ఆమోదించింది అప్పటి సర్వసభ్య సమావేశం. ఆ తీర్మానాలను సవాల్ చేస్తూ పన్నీర్ సెల్వం మద్రాస్ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. దీనిపై తాజాగా తన తీర్పును వెలువడించింది హైకోర్టు. స్టేటస్ కో ఇచ్చింది. జూన్ 23కు ముందు నాటి పరిస్థితులను పార్టీలో కొనసాగించాలని ఆదేశించింది. అలాగే పన్నీర్ సెల్వం, ఆయన వర్గానికి అవకాశం ఇవ్వకుండా నిర్వహించిన జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని గుర్తించట్లేదని స్పష్టం చేసింది. తీర్మానాలను ఆమోదించుకోవడానికి కొత్తగా కౌన్సిల్ భేటీని జరపాలని ఆదేశించింది.



# రెండు వేర్వేరు ఇళ్లల్లో ఆరు మృతదేహాలు

## సత్వర దర్యాప్తుకు జమ్ముకాశ్మీర్‌లో సిట్ ఏర్పాటు

**శ్రీనగర్,ఆగస్టు 17:** జమ్ముకాశ్మీర్‌లోని సిద్రా ప్రాంతంలోని రెండు ఇళ్లల్లో ఆరుగురు మృతదేహాలను పోలీసులు గుర్తించారు. ఇందుకోసం సత్వర దర్యాప్తునిర్వహించి విచారణచేపట్టేందుకు జమ్ముకాశ్మీర్‌ప్రభుత్వం సిట్ నియమించింది. ఈ ఆరుగురుమృతి మిస్టరీగా మారడంతో అధికారులుసైతం పూర్తి బందోబస్తు ఏర్పాట్లుచేసారు. మృతుల్లో ఐదుగురు దోడాలోని చెనాబ్ లోయలోని మర్మత్‌గ్రామానికి చెందినవారుకగా మరొకరు శ్రీనగర్‌లోని బర్జుల్లా ప్రాంతానికి చెందినవారు. వీరి మృతికి గల కారణాలు మాత్రం తెలియరాలేదు. శ్రీనగర్‌కు చెందిన ఒక వ్యక్తి బంధువుద్వారా ఈ మృతదేహాలను గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. బాధితుడు ఎలాంటి కాల్స్‌ను స్వీకరించడంలేదని, గడచిన 24 గంటలుగా తమకు ఎలాంటి సమాచారం లేదని ఫిర్యాదులుచేసారు. లోపలినుంచే రెండు ఇళ్లకు గడయిలు వేసి ఉన్నాయి. రెండు ఇళ్లల్లోను దుర్గంధం వ్యాపించింది. ఎఫ్‌ఎస్‌ఎల్ నిపుణులు, ఫోటోగ్రాఫర్లను నియమించి ఈ సంఘటన మొత్తం దర్యాప్తుచేస్తున్నారు. హబీబుల్లా కుమారుడు నూరుల్ హబీబ్, సాకినా బేగం, గులామ్ హుస్సేన్‌కు సంబంధించి వితంతువుగా ఉంది. ఫరూక్ అహ్మద్ మాగ్రే కుమారుడు సాజద్ అహ్మద్, గులామ్ హసన్‌కుమార్తె నసీమా అక్తర్‌ల మృతదేహాలను ఒక ఇంటిలో గుర్తించినట్లు తెలిపారు. ఈ ఇంటికి సమీపంలోనే ఉన్న మరొక ఇంటిలో మరో రెండు మృతదేహాలు గుర్తించారు. వారిని రూబినా బానో, ఆమె సోదరుడు జఫార్ సలీమ్‌గా పోలీసులు నిర్ధారించారు. ఇందుకు సంబంధించి ఎస్‌పి ఆధ్వర్యంలో ఒక సిట్‌ను నియమించినట్లు ఉన్నతాధికారులు తెలిపారు.



# బీహార్ మంత్రుల్లో నితీష్, తేజస్వి సహా 72% మంది నేరచరితులే

## ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక వెల్లడి

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** బీహార్‌లో కొత్తగా ఏర్పాటయిన ప్రభుత్వంలో ప్రమాణస్వీకారం చేసిన మంత్రుల్లో 70 శాతం పైగా నేరారోపణలున్నవారేనని ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక (ఎడిఆర్ ) స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి నితీష్‌కుమార్, డిప్యూటీ చీఫ్ మినిస్టర్ తేజస్వియాదవ్‌లపైనా కేసులు నమోదయి ఉన్నాయని ఎడిఆర్ తెలిపింది. బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఈ మధ్యనే బిజెపితో తెగదెంపులు చేసుకుని, ఆర్జెడీతో కలిసి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే మంగళవారం 31 మంది కొత్త మంత్రులతో కేబినెట్‌ను విస్తరించారు. ఆగస్టు 10న నితీష్‌కుమార్ ముఖ్యమంత్రిగా, తేజస్వీయాదవ్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. 2020 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా 32 నుండి 33 సభ్యుల నామినేషన్ సమయంలో సమర్పించిన అఫిడవిట్‌లు పరిశీలించిన ఎడిఆర్ ముఖ్యమంత్రితో పాటు మిగిలిన వారంతా క్రిమినల్ కేసుల్లో ఉన్నవారేనని తేల్చింది. కేబినెట్‌లో చేరిన జెడియుకు చెందిన అశోక్ చౌదరి అనే శాసనసభ్యుడు తన ఆర్థిక వ్యవహారాలు, నేరారోపణలు, ఇతర వివరాలను తన అఫిడవిట్‌లో చేర్చలేదని ఎడిఆర్ నివేదికలో చెప్పింది. 23 మంది మంత్రులపై నేరారోపణల కేసులు ఉన్నాయని, వారిలో 17 మంది మంత్రులపై సీరియస్ క్రిమినల్ కేసులు నమోదయి ఉన్నాయని ఎడిఆర్ వెల్లడించింది. 32 మందిలో 27 మంది కరోడ్‌పతులని, దాదాపు 32 మంత్రులు రూ.5.82 కోట్ల ఆస్తులు కలిగి ఉన్నారని ఆ సంస్థ తన పరిశీలనలో స్పష్టం చేసింది. మంత్రులందరిలోకి మధుబని నియోజకవర్గం ఎమ్మెల్యే రూ.24.45 కోట్ల ఆస్తులు కలిగి ఉన్నారని, అందరిలోకి తక్కువ అనగా రూ.17.66 లక్షల ఆస్తులు చెనారి నియోజకవర్గం ఎమ్మెల్యే మురారి ప్రసాద్ గౌతమ్‌కు ఉన్నాయని తెలిపింది. మంత్రుల్లో 23 మంది మాత్రమే తమ ఆస్తుల వివరాలను వెల్లడించారన్నారు. వీరిలో దర్భాంగ రూరల్ నియోజకవర్గం శాసనసభ్యుడు లలిత్ కుమార్ యాదవ్ రూ.2.35 కోట్ల ఆస్తులు ఉన్నట్లు వెల్లడించారన్నారు. అంతేగాక ఎనిమిది మంది మంత్రులు 8వ తరగతి నుండి 12 వ తరగతి వరకు చదివినట్లు తమ విద్యార్హతలను వెల్లడించారన్నారు. మరో 24 మంది గ్రాడ్యుయేట్లు, ఆపై చదివినవారేనన్నారు. 17 మంది మంత్రులు 30 నుండి 50 యేళ్ల వయసు ఉన్నవారని, మరో 15 మంది 51 నుండి 75 యేళ్ల వయసు ఉన్నవారన్నారు. ఈ కౌన్సిల్‌లో ముగ్గురు మహిళా మంత్రులున్నారు. 11 మంది నితీష్‌కుమార్ పార్టీ జెడియుకు చెందినవారని, 16 మంది ఆర్జేడి, ఇద్దరు కాంగ్రెస్ నుండి వచ్చినవారు. హెచ్‌ఎఎంకు చెందిన జితిన్ రామ్ మాంఝి గతంలో ముఖ్యమంత్రిగా చేశారు. ఇంకా స్వతంత్ర్య అభ్యర్థులు కూడా ఉన్నారు.

# అండర్17 మహిళా కప్ నిర్వహణకు చర్యలు తీసుకోండి

## ఫిఫా సస్పెన్షన్‌పై సంప్రదింపులతో పరిష్కరించండి

## కేంద్రానికి సుప్రీం బెంచ్ సూచనలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** ప్రపంచ ఫుట్‌బాల్ సమాఖ్య (ఫిఫా) అఖిలభారత ఫుట్‌బాల్ సమాఖ్యను సస్పెండ్‌చేసినసంఘటనపై సుప్రీంకోర్టుకు దాఖలయిన పిటిషన్‌పై కేంద్రానికి సూచనలు జారీచేసింది. కేంద్రం అక్టోబరులో అండర్17 మహిళా కప్‌ను నిర్వహించేందుకు సానుకూల కార్యాచరణచేపట్టాలని, ప్రపంచ సంస్థతో సంప్రదింపులు జరిపి సర్దుబాట్లుచేయాలని సూచించింది. ఈ ఏడాదిప్రపంచకప్ నిర్వహించడం పై ఫిఫా ఒకవిధమైన అనిశ్చితిని కల్పించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టులో అత్యవసర విచారణకు స్వీకరించిన ఈకేసులో సొలిసిటర్ జనరల్ తుషార్‌మెహతా మాట్లాడుతూ ఈ కేసును ఈనెల 22వ తేదీవరకూ వాయిదా వేయాలని కోరడంతో కోర్టు అంగీకరించింది. ఈకేసులో ఫిఫా సస్పెన్షన్ రద్దుకు సంప్రదింపులు జరుపుతున్నట్లు సొలిసిటర్ జనరల్ సుప్రీంబెంచ్‌కు తెలిపారు. దీనితో జస్టిస్ డివై చంద్రచూడ్ వాయిదాకు అంగీకరించారు. ప్రభుత్వం ఇప్పటికే ఫిఫా అధికారులతో సమస్య పరిష్కారంకోసం రెండుపర్యాయాలు కలిసిందని, చురుకుగా చర్చలుజరుగుతున్నాయని, అందువల్ల 22వ తేదీవరకూ వాయిదా వేయాలనికోరారు. కమిటీ ఆఫ్‌అడ్మినిస్ట్రేటర్లు కూడా ఫిఫాతో చర్చల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. భారత ప్రభుత్వం ఫిఫా ప్రపంచకప్‌నిర్వహణకు సానుకూలంగా ఉందని, పిటిషనర్ రాహుల్‌మెహ్రా వెనుక కొందరు కుట్ర ఉన్నట్లు ఆరోపించారు.

# ఒటిటి తరహా సేవలతో యూట్యూబ్ ఆన్‌లైన్ స్టోర్!

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** వీడియో ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ త్వరలో కొత్త సర్వీస్‌లను యూజర్లకు పరిచయం చేయనుంది. ఒటిటి తరహాలో వీడియో స్ట్రీమింగ్ సేవల కోసం యూట్యూబ్ ఆన్‌లైన్ స్టోర్‌ను ప్రారంభించనున్నట్లు సమాచారం. రోకు, యాపిల్ వంటి సంస్థలు ఇందులో భాగస్వామ్యం కానున్నాయి. యూట్యూబ్ సబ్‌స్క్రిప్షన్ సేవల్లో భాగంగా కొత్త సర్వీస్‌లను ప్రారంభించనుంది. గత యేడాదిన్నర కాలంగా వీడియో స్ట్రీమింగ్ సేవలకు సంబంధించి పనులు జరుగుతున్నాయని, త్వరలోనే ఈ సేవలను యూజర్లకు పరిచయం చేస్తారని టెక్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఎక్కువ మంది యూజర్లు కేబుల్, శాటిలైట్ టివి సర్వీసులకు బదులుగా సబ్‌స్క్రిప్షన్ ఆధారిత ఒటిటి, స్ట్రీమింగ్ సేవలపైపు మొగ్గుచూపుతున్నారు.

# ఒక్కరోజులోనే 5.25 లక్షల మందికి మహమ్మారి వైరస్

## ప్రపంచంలో 59.73 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 64.60 లక్షల మందికి చేరిన మృతులు

**జెనీవా, ఆగస్టు 17:** ప్రపంచదేశాల్లో కరోనా ఉధృతి కొనసాగుతోంది. ఒక్కరోజులోనే 5.25 లక్షలమందికికరోనాసోకింది. ప్రతి పదిలక్షల జనాభాలో 76,631 మందికి వైరస్ సోకుతుంటే 829 మంది చనిపోతున్నారు. ప్రపంచంలో బుధవారం నాటికి 59.73 కోట్లమందికి కరోనాసోకి వారిలో 64.60 లక్షలమంది చనిపోయారు. మరో 44,415 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 57.14 కోట్లమందివరకూ ఉంటే మరో 1.94 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 21.91 కోట్లమందికి కరోనాసోకి వారిలో 18.91 లక్షలమంది చనిపోయారు. మరో 9459 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 54.51 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.26 కోట్లకుపైగా కరోనాకేసులునమోదుకాగా 15.14 లక్షలమంది చనిపోయారు. మరో 9853 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.59 కోట్లకుపైగా నమోదుకాగా మరో 52.34 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 17.80 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 14.57 లక్షలమంది చనిపోయారు. మరో 13,384 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 16.94 కోట్లకుపైగా నమోదుకాగా మరో 71.09 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అఊవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.31 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.21 లక్షలమంది చనిపోయారు. మరో 10,581 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.08 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9.20 లక్షలమంది పరిస్థితి ఆందోళనగా ఉంది.

18-8Pg6exHMNWJQE:Layout 1 8/18/22 12:32 AM Page 1





# రాష్ట్రమంతా ఎన్‌టిఆర్ వైద్యసేవలు విస్తరిస్తాం

## హిందూపురంలో వైద్యసేవలు ప్రారంభించిన ఎమ్మెల్యే బాలకృష్ణ

**హిందూపురం టౌన్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** ఎన్‌టిఆర్ ఆరోగ్యరథం, ఎన్‌టిఆర్ సంజీవని ఉచిత వైద్యసేవలను హిందూపురం, మంగళగిరి నియోజకవర్గాల్లోనే కాకుండా దశల వారిగా రాష్ట్రమంతా విస్తరిస్తామని స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. అనంతపురం జిల్లా హిందూపురంలో రెండు రోజుల పర్యటన నిమిత్తం బాలయ్య సతీసమేతంగా బుధవారం ఇక్కడికి విచ్చేశారు. కోట్లాది రూపాయల వ్యయంతో ఎమ్మెల్యే బాలకృష్ణ, ఎన్‌టిఆర్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త సహకారంతో గ్రామాల్లో మొబైల్ ఆరోగ్య సేవలను లాంచనంగా ప్రారంభించారు. టిడిపి నాయకులు, బాలయ్య అభిమానులు పెద్దఎత్తున తరలిరాగా మండలంలోని చలివెందుల గ్రామంలో ప్రారంభించిన అనంతరం వేదికపై బాలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి వ్యక్తికి ఉచిత వైద్యం అందించాలన్నదే తమ లక్ష్యమన్నారు. అన్ని రకాల జబ్బులకు కూడా మొబైల్ వాహనంలో వైద్యులు చికిత్స అందిస్తారని వెల్లడించారు. ఎంతో విలువైన ఈ సేవలతో కూడిన వాహనాన్ని ఎవరైనా డ్యామేజ్ చేయాలని చూస్తే పరిణామాలు తీవ్రంగా వుంటాయని పరోక్షంగా ప్రత్యక్ష పార్టీ శ్రేణులను ఉద్దేశించి హెచ్చరించారు. కాగా ఈ కార్యక్రమానికి ముందు డిసిఎ ఫంక్షన్‌హాల్‌లో మడకశిర మాజీ ఎమ్మెల్యే ఈరన్న కుమారుడు వివాహా వేడుకకు సతీసమేతంగా బాలయ్య హాజరయ్యారు. అలాగే రాచపల్లి గ్రామంలో శ్రీఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కన్వీనర్ అశ్వర్థరెడ్డి స్వగ్రామం వెళ్లి ఇటీవలే గృహప్రవేశం జరిగిన నేపథ్యంలో కుటుంబసభ్యులను కలిసి అభినందనలు తెలిపారు. సాయంత్రం మండల కేంద్రమైన లేపాక్షిలో జరిగిన బాదుడే బాదుడు కార్యక్రమానికి హాజరయ్యారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడు తోందని విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుండె నిండా దేశ భక్తిని నింపే సినిమా భారతీయన్

## - నిర్మాత శంకర్, ఎస్కేయూ మాజీ రిజిస్ట్రార్ ఆచార్య కె.సుధాకర్‌బాబు

**అనంతపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త బ్యూరో:** ప్రతిభారతీయ గుండెల్లో దేశ భక్తిని నింపే భారతీయన్స్ చిత్రాన్ని ప్రతి ఒక్కరూ విశేషంగా ఆదరించాలని, ఇలాంటి జాతీయ భావాలతో కూడిన ఈ గొప్ప చిత్రాన్ని నిర్మించడం తన అదృష్టమని నిర్మాత డాక్టర్ అడుసుమిల్లి శంకర్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం అనంతపురం నగరంలోని హోటల్ సప్తగిరి బల్లాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నిర్మాత శంకర్ ఎస్కేయూ మాజీ రిజిస్ట్రార్ ఆచార్య కె.సుధాకర్‌బాబుతో కలిసి భారతీయన్స్ సినిమా టీజర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. భారతీయుల్లో మరింత జాతీయవాద స్పూర్తిని రగిలించేలా అన్ని భారతీయ భాషల్లో ఈ చిత్రాన్ని త్వరలో విడుదల చేయబోతున్నామన్నారు. ప్రముఖ సినీ రచయిత దీన్‌రాజ్ ఈ సినిమాకు దర్శకత్వం వహించారని, అద్భుతమైన దేశభక్తి పూరిత సన్నివేశాలతో ఆయన ఈ చిత్రాన్ని తెలరకెక్కించామన్నారు. స్థానిక ఔత్సాహిక నటి నటులతోనే వినూత్నంగా రూపించామన్నారు. కొత్తవారైన ప్రతి ఒక్కరూ అద్భుతంగా నటించారని భారతీయన్స్ టీమ్‌ను డాక్టర్ శంకర్ అభినందించారు. తెలుగు చిత్ర పరిశ్రమకు గొప్ప గౌరవాన్ని తెచ్చేలా ఈ సినిమా నిలుస్తుందని ఆయన తెలిపారు. తెలుగు చిత్ర పరిశ్రమకు గొప్ప గౌరవాన్ని తెచ్చేలా ఈ సినిమా నిలుస్తుందని ఆయన తెలిపారు. అన్ని భాషల్లోనూ సినిమా విజయవంతం కావాలని ప్రముఖ కళాకారుడు, సంస్కార భారతి గౌరవాధ్యక్షుడు ప్రొ.సుధాకర్‌బాబు ఆకాంక్షించారు. చిత్ర నిర్మాత డాక్టర్ శంకర్, దర్శకుడు ధీన్‌రాజ్ ఇద్దరూ అనంతపురం జిల్లాకు చెందిన ఆణిముత్యాలని ప్రశంసించారు. డా.శంకర్ యుఎస్ఏలో వైద్య రంగంలోనూ విశేషమైన సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరూ సినిమాను ఆదరించాలని వారు కోరారు.



- నిర్మాత శంకర్, ఎస్కేయూ మాజీ రిజిస్ట్రార్ ఆచార్య కె.సుధాకర్‌బాబు

# మలేషియా దేశ టూరిజం ఆర్ట్స్ అండ్ కల్చరల్ మంత్రిని కలిసిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు



మలేషియా దేశ టూరిజం ఆర్ట్స్ అండ్ కల్చరల్ మంత్రిని కలిసిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు

**విశాఖపట ్ణం(అల్లిపురం), ఆగస్టు 17, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర అధ్యక్షుడు పైడా కృష్ణప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ములగడ సుధీర్‌లు బుధవారం ఉదయం మలేషియా దేశ టూరిజం ఆర్ట్ ్స అండ్ కల్చర్ మంత్రి సంతరకుమార్, వారి బృందాన్ని కలిశారు. అనంతరం వారు విశాఖపట్నంకు మలేషియా నుంచి విమానాలు నడపవలసినదిగా కోరడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ మలేషియాల మధ్య ఏవిధంగా టూరిజం పెంచాలి అన్న విషయంపైన కూడా మాట్లాడటం జరిగింది. అంతేకాకుండా ఎక్కువ మంది టూరిస్ట్‌లు మలేషియా వెళ్ళడానికి వీలుగా వీసా ఆన్ ఎరైవల్‌ను ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. అనంతరం మలేషియా దేశ టూరిజం ఆర్ట్స్ అండ్ కల్చర్ మంత్రి సంతరకుమార్ మాట్లాడుతూ ఈ విషయంపై సానుకూలంగా స్పందిచి పాజిటివ్ డెసిషన్ తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. అతి త్వరలోనే విశాఖపట్నం తప్పక వస్తామని చెప్పారు.

# ఎంప్లాయీస్ యూనియన్ల మద్దతు కోరిన వెన్నపూస రవీంద్రరెడ్డి

**అనంతపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త బ్యూరో** విజయవాడలోని ఎపి ఎన్జీఓ రాష్ట్ర కార్యాలయంలో ఏపి ఎన్జీఓ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవి.శివారెడ్డిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఎపిజిఇఎ) రాష్ట్ర అధ్యక్షులు కె.సూర్యనారాయణ, రాష్ట్రప్రదాన కార్యదర్శి ఆస్కార్‌ని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వైసీపీ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి మద్దతుని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో రాష్ట్ర ఎన్జీఓ సంఘ అధ్యక్షుడిగా పనిచేసిన వెన్నపూస గోపాల్‌రెడ్డి మేము కలసి ఉద్యోగుపాధ్యాయ పెన్షనర్ల కోసం ఎన్నో ఉద్యమాలుచేశామని, వారి తనయుడు అయిన వెన్నపూస రవీంద్రారెడ్డికి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకలు, ఉద్యోగ సంఘం మాజీ నాయకులు ప్రస్తుత రజక కార్పోరేషన్ చైర్మన్ మీసాల రంగన్న తదితరులు పాల్గొన్నారు.

# సిరిగల భారతదేశాన్ని తాకట్టు పెడుతున్న నరేంద్రమోడికి సహకరిస్తున్న జగన్‌ను గద్దె దించాలి

## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జ ఓబులేసు డిమాండ్

**రాయచోటి, ఆగస్టు 17ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహాసభల సందర్భంగా రెండవ రోజు బుధవారం ప్రతినిధుల సభల ఈ సందర్భంగా మొదట భాతర కమ్యూనిస్టు పార్టీ జెండా ఆవిష్కరణ చేసి అమరుల అయినటువంటి కామ్రేడ్‌లకు నివాళుల ర్పించారు. అనంతరం ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, భారత కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ గుజ్జుల ఒబేలేసు నారాయణలు మాట్లాడుతూ సిరిగల్లా భారతదేశంని నరేంద్రమోడి తాకట్టు పెడుతున్నాడని దానికి సహకరిస్తున్న జగన్‌రెడ్డిలను గద్దె దించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానాల పట్ల సమస్యలపైన పోరాటాలకు భారత కమ్యూనిస్టు పార్టీ శ్రీకారం చుట్టాలని పిలిచారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలపైన ధరలపైన, ధరలు పెంచి పేదల నోట్లో మట్టి కొడుతున్నారి ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో నరేంద్రమోడి ఒంటెద్దు పోకడతో రకరకాల నల్ల చట్టాలను తీసుకుకొచ్చి రాష్ట్రంలో అనేక రకాల ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేసి తద్వారా దేశంలో ఉండేటువంటి అనిల్ అంబానీ, ముఖేష్ ఆదానీలకు ఈ దేశాన్ని అప్పనంగా అప్ప చూపుతున్నారని, సిరిగల్లా భారతదేశంని తాకట్టు పెడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. రాష్ట్రంలోని అనేక రకాల ప్రజా సమస్యలను విస్మరించి రాష్ట్రానికి రావాల్సినటువంటి వాటాను కూడా అడక్కుండా తమ స్వార్థపూరిత ప్రయోజనాల కోసం రాజకీయాల కోసం రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం దగ్గర తాకట్టు పెడుతున్నారని రాబోయే రోజుల్లో ప్రజా పోరాటాల లక్ష్యంగా ప్రభుత్వంపైన కర్షక, కార్మిక విద్యార్థి యువజన రైతాంగ పోరాటాలు చేసి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడైనా గాని ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలు చేస్తే పోలీసులు నిర్బంధం ఇస్తున్నారని ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న జగన్‌మోహన్‌రెడ్డికి గుర్తుకొచ్చిన ప్రజాస్వామ్యం ఈనాడు అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం కనబడలేదా అని అన్నారు. కర్షక కార్మిక లోకానికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని శ్రమదోపిడి నుండి పెత్తందారీ వ్యవస్థ నుండి రక్షించుకోవాలంటే ప్రపంచ కార్మికులారా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ పేదలకు అండగా అనునిత్యం ఎర్రజెండా భారత కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని ప్రజలు ఎదుర్కొంటున్న ఇటువంటి సమస్యల పట్ల అనునిత్యం ప్రజలకు తోడ్పాటు కమ్యూనిస్టు పార్టీ నిలుస్తుందని తెలిపారు. పాలకులు వ్యాపారులు అయితే ప్రజలు భిక్షగాళ్ల అవుతారంటూ ఇటీవలకాలంలో అటు పార్లమెంట్‌లో శాసనసభలో ఎన్నిక కాబడ్డ ప్రజాప్రతినిధులు తమ స్వార్థం కోసమే సమయం కేటాయించి ఒకరిపైన ఒకరు బురద చల్లుకుంటూ ప్రజా సమస్యలను విస్మరిస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా 45 కౌన్సిల్ మెంబర్‌లను 15 కార్యవర్గ సభ్యులను నూతనంగా ఏకగ్రీవంగా ఎను ్నకున్నట్లు గుజ్జుల ఓబులేసు తెలిపారు.

ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శిగా మహేష్‌ను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్. నరసింహులు, నియోజకవర్గ కార్యదర్శులు శ్రీనివాసులు, కృష్ణప్ప, జ్యోతి, చిన్నయ్య, మనోహర్‌రెడ్డి, సాంబ, వెంకటేష్, మురళీ, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు విశ ్వనాధ నాయక్, అఃల భారత విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, కోటేశ ్వరరావు, జక్కుల వెంకటేష్, రంగారెడ్డి, సుధీర్, భాస్కర్, లవకుమార్, సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.




# పేద, మధ్యతరగతి ప్రజలకు బాబు చేసిందేమీ లేదు

## వైఎస్సార్‌సి జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త** ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు అమలుచేసిన సంస్కరణలతో రైతులు, నిరుపేదల జీవితాలు అతలాకుతలమయ్యాయని, అది ఇంకా తెలుగు జనం మర్చిపోలేదని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. చంద్రబాబు ఇప్పటికైనా మారాలని, సొంతడబ్బా కొట్టుకోవడం మానుకోవాలని హితవు పలికారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటనను సోషల్ మీడియాలో విడుదల చేశారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ రోజున కూడా తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు ధోరణి మారలేదని అన్నారు. పీవీ నరసింహారావు, అటల్ బిహారీ వాజపేయి గార్ల హయాంలో ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల అమలులో తనది కీలకపాత్ర అని చంద్రబాబు చెప్పుకోవడాన్ని ఆయనచ తప్పుబట్టారు. టెలికం రంగంలో సంస్కరణలు, పౌర విమానయాన రంగంలో ఓపెన్ స్కై పాలసీ, దేశవ్యాప్తంగా గ్రీన్ ఫీల్ ్డ విమానాశ్రయాల ఏర్పాటులో తెలుగుదేశం ముఖ్యపాత్ర పోషించిందంటూ ఆగస్టు 15న బాబు ఉపన్యాసం దంచిపొట్టారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన టెలికం పాలసీలో చంద్రబాబు పాత్ర లేనే లేదని, విమానయాన రంగంలోనూ ఆయన కృషి అంతంత మాత్రమేనని చెప్పుకొచ్చారు. చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా ఉండగా కేంద్రంలో జరిగిన అన్ని విధాన నిర్ణయాలకు, రాజకీయ పరిణామాలకూ తానే కారకుడననే ధోరణికి ఆయన ఇకనైనా స్వస్థి పలికితే మొదట టీడీపీ కార్యకర్తలు సంతోషిస్తారని చెప్పారు. ప్రపంచ బ్యాంకు చెప్పినట్టు వింటూ ప్రజలపై భారం మోపారని మండిపడ్డారు.

ముందూ వెనుకా ఆలోచించని చంద్రబాబు క్రియాశీలక పాత్ర రాష్ట్ర ప్రజలకు ఎప్పుడూ నష్టదాయకమేనని విభజిత ఏపీలో ఆయన ఐదేళ్ళ పాలన నిరూపించిందని తెలిపారు. ఇకనైనా చంద్రబాబు– అంతా నావల్లే– అనే ధోరణికి వీడ్కోలు చెప్పి వర్తమానంలో జీవిస్తే అందరికీ మంచిదని విజయసాయిరెడ్డి హితవు పలికారు. లోకేష్ వ్యాఖ్యాల్లో ఏమా ్రతం సభ్యత లేదు మంగళగిరి పర్యటనలో 'టెన్త్ పాస్, డిగ్రీ ఫెయిల్ ఆయన తెలివితేటలు' అంటూ చంద్రబాబు 'సుపుత్రుడు' లోకేష్ చేసిన వ్యాఖ్యాలు చదువుకోలేకపోయిన యువకులను అవమానించే విధంగా వున్నాయని విజయసాయిరెడ్డి వివరించారు. ఎడాపెడా ఇలాంటి వ్యాఖ్యాలు చేయడం ఏమాత్రం సభ్యతగా లేదని మండిపడ్డారు.

అమెరికాలోని ప్రఖ్యాత యూనివర్సిటీలో డిగ్రీ చదవడానికి తనకు బిలియనీర్లు సాయపడినట్టుగా పేదలకు సంపన్నులు తోడ్పాటు అందించరనే విషయం లోకేష్ గ్రహిస్తే మంచిదని హితవు పలికారు. ఏపీ శాసనమండలిలో నారా లోకేష్ అత్యంత సంపన్నుడు అనే వార్త చంద్రబాబును గర్వపడేలా చేసిందన్నారు. లోకేష్ జీవతం...' ఉంటే హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని సొంత నివాసంలో.. లేకుంటే మంగళగిరి నియోజకవర్గం పర్యటనలో' అన్నట్టు నడుస్తోందని విజయసాయిరెడ్డి ఎద్దేవా చేశారు.

# 2023 ఆగస్టు నెలకు అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో రీ సర్వే పనులు పూర్తి చేసేందుకు చర్యలు

## - త్వరలో అర్బన్ ఏరియాల్లో కూడా రీ సర్వేని మొదలు పెడతాం

## - పాత్రికేయుల సమావేశంలో రాష్ట్రస్థాయి స్టీరింగ్ కమిటీ చైర్మన్ అజేయకల్లం

**అనంతపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త బ్యూరో :** వైఎస్ఆర్ జగనన్న శాశ్విత భూ హక్కు, భూరక్ష పథకం కింద అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో రీ సర్వే పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం రాష్ట్ర స్తాయి స్టీరింగ్ కమిటీ చైర్మన్ అజేయ కల్లం పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నగరంఓలని కలెక్టరేట్‌లో ఉన్న రెవెన్యూ భవనంలో వైఎస్ఆర్ జగనన్న శాశ్విత భూ హక్కు, భూ రక్ష పథకం రాష్ట్రస్థాయి స్టీరింగ్ కమిటీ చైర్మన్ అజేయకల్లం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సర్వే అండ్ సెటిల్‌మెంట్ అడిషనరల్ డైరెక్టర్ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, పుట్టపర్తి జిల్లా జాయింట్ కలెక్టర్ చేతన్, డిఆర్ఓ గాయత్రిదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి స్టీరింగ్ కమిటీ చైర్మన్ అజేయకల్లం మాట్లాడుతూ.. వైఎస్ఆర్ జగనన్న శాశ్విత భూ హక్కు, భూ రక్ష పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రీ సర్వేక ఆర్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా అనంతపుంర, శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో రీ సర్వే పురోగతి ఎలా ఉందో అనే విషయంపై, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై ఈ రోజు సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. రెండు జిల్లాల్లోనూ సర్వే చాలా జాగ్రత్తగా, పురోగతిలో చేయడం జరుగుతోందన్నారు. అయితే విస్తీర్ణంలో పెద్ద జిల్లాలు కావడంతో రీ సర్వే కోసం అవసరమైన డ్రోన్లు, రోవర్స్ అందించలేకపోయామని, దీంతో చేయగలిగిన సర్వే చేయలేకపోయారని, అయితే అందుబాటులో ఉన్న పరికరాలతో చేయగలిగినంత సర్వే చేయడం జరిగిందన్నారు. 2023 ఆగస్టు నెలకు రెండు జిల్లాల్లోనూ రీ సర్వే పనులు పూర్తి చేసందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే గ్రామకంఠం భూములను సంబంధించికూడా సర్వే జరుగుతోందని, ఆ సర్వేను కూడా 2023లోగా త్వరగా పూర్తి చేసి అందరికీ హక్కు పత్రాలు ఇచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ అర్బన్ ఏరియాలో రీ సర్వేని మొదలు పెడుతున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన డ్రోన్ల టెండర్ ఫ ్రైనలైజ్ చేయడం జరిగిందని, త్వరలో అర్బన్ ఏరియాలో కూడా రీ సర్వేని మొదలు పెడతామన్నారు. మొత్తంగా అర్బన్ ఏరియా, గ్రామ కంఠం భూములు, వ్యవసాయ భములకు సంబంధించి రీ సర్వేని 2023 నాటికి న్ోయతగా పూర్తి చేయాలని, భూ రికార్డులకు సంబంధించిన సమస్యలనుపరిష్కరించి వాటిని అప్డేట్ చేసి కొత్త రికార్డులను తయారు చేయాలని ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. పద్దతి ప్రకారం రీ సర్వేని చేయాలని ఇప్పటికే ట్రైనింగ్ పూర్తి చేసి అధికారులను గాడిలో పెట్టామన్నారు. రాష్ట్రంలో 17500 గ్రామలు ఉండగా, వచ్చే అక్టోబర్ 2వ తేది నాటికి రాష్ట్రంలో దాదాపు 2వేల గ్రామాల్లో హక్కు పత్రాలు ఇవ్వాలని, ప్రయత ్నం చేయడం జరుగుతోందని, అప్పట్లోగా కనీసం 1,500 గ్రామాల్లో హక్కు పత్రాలు కచ్చితంగా తయారు చేయడం జరుగుతుందన్నారు. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలకు సంబంధించి డ్రోన్ ఫ్లయింగ్ 160 గ్రామాల్లో పూర్తికాగా ఒక్కొక్క జిల్లాలో 80 గ్రామాల్లో పూర్తి కావడం జరిగిందన్నారు. వాటిల్లో ఓఆర్ఐ ఇమేజ్ (ఆర్థోరెట్టిఫైడ్ ఇమేజ్)80 గ్రామల్లో రావడం జరిగిందని, ఓఆర్ఐ ఇమేజ్ వచ్చిన తర్వాత రెవెన్యూ, సెటిల్‌మెంట్ ప్రక్రియ మొదలవుతుందన్నారు. ఆయా గ్రామాల్లో అక్టోబర్ 2వ తేది నాటికి ప్రక్రియ పూర్తి చేసి హక్కు పత్రాలు పంపిణీ చేస్తామన్నారు. మిగిలిన 80 గ్రామాల్లో ఓఆర్ఐ ఇమేజ్ రాకపోవడంతో వాటికి సంబంధించి డ్రోన్ ఏజెన్సీలను పిలిచి మాట్లాడి సమస్య ఎక్కడుందో తెలుసుకుని పరిష్కరించేందుకుచర్యలు తీసుకోవడం జరుగుతుందని, కొన్ని చోట్ల ఇమేజ్ రాకపోతే మళ్లీ డ్రోన్ల ఫ్లెయింగ్ చేయాల్సి వస్తుందన్నారు.



### తెలుగు రాష్ట్రాల్లోని రిజర్వాయర్లలో నీటి మట్టం వివరాలు

| రిజర్వాయర్ పేరు | నిల్వసామర్థ్యం (టిఎంసి) | ప్రస్తుత నిల్వ (టిఎంసి) | ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు) | అవుట్‌ఫ్లో (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| **కృష్ణా పరీవాహకం** | | | | |
| ఆలమట్టి | 129.72 | 115.91 | 2,15,278 | 1,32,000 |
| నారాయణపూర్ | 37.64 | 35.32 | 1,25,000 | 1,28,612 |
| ఉజ్జయిని | 117.24 | 117.24 | 49,908 | 62,201 |
| జూరాల | 9.66 | 8.38 | 2,47,000 | 2,46,714 |
| తుంగభద్ర | 100.86 | 105.79 | 51,292 | 51,639 |
| శ్రీశైలం | 215.81 | 210.03 | 3,75,689 | 3,56,218 |
| నాగార్జునసాగర్ | 312.05 | 298.59 | 2,70,596 | 3,50,735 |
| మూసీ | 4.46 | 2.95 | 1,001 | 1,304 |
| పులిచింతల | 45.77 | 39.27 | 3,42,942 | 2,91,804 |
| **గోదావరి పరీవాహకం** | | | | |
| జైక్వాడి | 102.73 | 99.31 | 58,372 | 66,624 |
| సింగూరు | 29.91 | 28.84 | 5,862 | 3,315 |
| నిజాంసాగర్ | 17.80 | 16.36 | 1,120 | 1,120 |
| శ్రీరామసాగర్ | 90.31 | 83.25 | 45,830 | 19,604 |
| మధ్యమానేరు | 27.50 | 20.39 | 1,368 | 153 |
| దిగువ మానేరు | 24.07 | 20.23 | 5,980 | 3,789 |
| కడెం | 7.60 | 5.82 | 3,064 | 0 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 15.66 | 57,187 | 71,215 |

# రాష్ట్ర అభివృద్ధి చూసి చంద్రబాబు ఓర్వలేకపోతున్నారు మంత్రి గుడివాడ అమర్‌నాథ్

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** పారిశ్రామికంగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుంటే ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు ఓర్వలేనితనంతో వ్యవహరిస్తున్నారని ఏపీ పరిశ్రమలశాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వ్యాఖ్యానించారు.అందుకే అభివృద్ధిని అడ్డుకునేందుకు ఇష్టానుసారంగా విమర్శలు చేస్తున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వంపైనా,సీఎం జగన్‌పై విషం చీముతున్నారని ఆరోపించారు.బుధవారం ఉదయం తాడేపల్లిలోని వైకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునేందుకు చంద్రబాబు పలు ప్రయత్నాలు చేస్తూ బొక్కబోర్లా పడుతున్నారన్నారు.గతంలో ఆయనకు ప్రజలు అవకాశం ఇచ్చినా,రాష్ట్రంలో అభివృద్ధిని కుంటుపర్చారన్నారు. ఇప్పుడు అందుకు భిన్నంగా అన్ని దిశల్లో ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. తమ ప్రభుత్వం ప్రజాసంక్షేమం ,అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు.గత ప్రభుత్వం హయంలో ఇచ్చిన మాటలకు,చేసిన ఎంవోయులకు పొంతనే లేదని విమర్శించారు. టీడీపీ ఒక డ్రామా కంపెనీ అన్నారు.నేపాల్ గుర్ఖాలకు సూటు,బూటు తగిలించి ఎంవోయులు చేసిన ఘనత చంద్ర బాబు దన్నారు. ఆయన ప్రభుత్వ హయంలో అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడ్డారన్నారు.ప్రతిదీ తామే చేసామని అధికారంలో లేకపోయిన ప్రగాల్భాలకు పోవడం చంద్రబాబు,నారా లోకేష్‌కు అలవాటుగా మారిందన్నారు. వారు అబద్దాలు మాను కోవాలన్నారు. వారి దుశ్చర్యలను,అసత్యాలను ప్రజలు గమనిస్తున్నారని గుర్తించా లన్నారు. రాష్ట్రంలో 972 కోస్తా తీరం ఉంటే పారిశ్రామీకరణ అభివృద్ధి దిశగా ఎందుకు చంద్రబాబు వినియోగించు కోలేదన్నారు.మోదీ దగ్గర వేషాలు వేసే తత్వం పవన్ కల్యాణ్‌దన్నారు.పవన్ కల్యాణ్‌కు దమ్ముంటే 175 స్దానాలకు తమ అభ్యర్ధులను పోటీ పెట్టాలని సవాల్ చేసారు.రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందన్నారు.పెద్ద,పెద్ద కంపెనీలు రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టేందుకు ముందుకు వస్తున్నారన్నారు.



# బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడిగా డా.లక్ష్మణ్ ఎంపిక పట్ల హర్షం

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త :** రాజ్యసభ సభ్యుడు డా.కె.లక్ష్మణ్‌ను బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యునిగా నియమించడం పట్ల ఓబీసీ మోర్చా నేష నల్ సోషల్ మీడియా ఇంచార్జ్ పెరిక సురేశ్ హర్షం వెలిబుచ్చారు. బుధవారం డా.లక్ష్మణ్‌ను కలిసి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పార్టీకి సేవ చేసిన వారికి గుర్తింపు ఇవ్వడం ఒక్క బీజేపీలోనే సాధ్యమైందన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహా 11 మంది కీలక నేతలు ఉండే బీజేపీ పార్లమెంటరీ బోర్డులో డా.లక్ష్మణ్‌కు చోటు కల్పించడం రాష్ట్రానికి పార్టీ అధిష్టానం ఇచ్చిన ప్రాధాన్యతను తెలుపుతోందన్నారు. ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షునిగా లక్ష్మణ్ చేసిన సేవలను గుర్తించి రాజ్యసభ సభ్యునిగా అవకాశం కల్పించారన్నారు.

## మలేషియా దేశ టూరిజం ఆర్ట్స్ అండ్ కల్చరల్ మంత్రిని కలిసిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు



**అల్లిపురం, ఆగస్టు 17, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర అధ్యక్షుడు పైడా కృష్ణప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ములగడ సుధీర్‌లు బుధవారం ఉదయం మలేషియా దేశ టూరిజం ఆర్ట్స్ అండ్ కల్చర్ మంత్రి సంతరకుమార్, వారి బృందాన్ని కలిశారు. అనంతరం వారు విశాఖపట్నంకు మలేషియా నుంచి విమానాలు మిగతా11లో

నగరానికి వచ్చిన సీఎం జగన్మోహన్‌రెడ్డిని స్మార్ట్ సిటీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ జి.వెంకటేశ్వరరావు(జీవీ) మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ నివాసానికి వచ్చిన సీఎం జగన్మోహన్‌రెడ్డితో జి.వెంకటేశ్వరరావు(జీవీ) వివిధ అంశాలపై చర్చించారు.
(ప్రభాతవార్త-విశాఖపట్నం)





# అంతా.. భయం.. భయం..!



హత్యకు గురైన రౌడీషీటర్ అనిల్ (ఫైల్‌ఫోటో)

**విశాఖలో వరుస హత్యాక్రందనలు - సైకో కిల్లర్ దారుణాలు మరువక ముందే మరో హత్య - ఉషోదయ జంక్షన్ వద్ద రౌడీషీటర్ హతం - అనుపమ బార్ బయట గొంతుకోసి చంపిన దుండగులు - పాత కక్షల నేపధ్యంలో పథకం ప్రకారం హత్య - హతుడు కాకినాడ రౌడీషీటర్ అనిల్‌గా గుర్తింపు - రెండేళ్ల క్రితం హతుడు అనిల్‌పై హత్యాయత్నం..? - పోలీసుల అదుపులో నిందితుడు శ్యామ్...! - మరో ముగ్గురి ప్రమేయం..? ఎంవిపి పోలీసుల దర్యాప్తు**

ప్రశాంత నగరంగా పేరొందిన విశాఖలో ఏం జరుగుతుంది..!! రేపు ఏం జరగబోతోంది..!! అనేది ప్రశ్నార్ధకంగా మారింది. రోజుకొక హత్యతో రక్తం ఏరులై పారుతుండగా మరో పక్క దోపిడీ దొంగల భయం.. అదీ పక్కన పెడితే నిత్యం రౌడీలు, అల్లరి మూకల బెడద.. ఇన్ని భయానక పరిస్థితుల దృష్ట్యా విశాఖ ప్రజలు ఏ క్షణం ఏం జరుగుతుందోనన్న భయంతో గజగజ వణుకుతున్నారు. సైకో మరణమృదంగం సంఘటనలు మరువక ముందే తాజాగా మరో రౌడీ షీటర్ హత్యతో విశాఖ ఉలిక్కి పడింది. ఇంకా రౌడీలా మధ్య పాత కక్షలు, ఆదిపత్య పోరు కొనసాగుతూనే ఉంది. పథకం ప్రకారం పట్టపగలు కత్తులతో దాడి చేసి రౌడీషీటర్‌ను హత్య చేసిన సంఘటన ఎంవిపి పోలీస్‌స్టేషన్ పరిధి ఉషోదయ జంక్షన్లో జరిగింది. వార్త 11లో




పోలీసుల అదుపులో నేరస్తుడు



నిందితుడు శ్యామ్ (ఫైల్‌ఫోటో)

## పారిశ్రామికవేత్తల చూపు ఏపీ వైపే

**వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి**



**విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పరిశ్రమలకు ఇస్తున్న ప్రోత్సాహం ఫలితంగా పారిశ్రామిక దిగ్గజ కంపెనీల చూపు ఇప్పుడు ఏపీ వైపు మళ్లిందని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ట్వీట్టర్ వేదికగా బుధవారం పలు అంశాలు వెల్లడించారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లో జపాన్ టైర్ల తయారీ కంపెనీ యెకహోమా నెలకొల్పిన అలయన్స్ టైర్స్ మొదటి దశ ప్లాంట్లో ఉత్పత్తిని ప్రారంభించి రెండో దశ ప్లాంట్‌కు సీఎం జగన్ శంకుస్థాపన చేశారు. మరో ఎనిమిది పరిశ్రమలకు కూడా శంకుస్థాపన చేశారని చెప్పారు. సెజ్‌లో పీడీలైట్స్, మేఘా ఫ్రూట్ ప్రొసెసింగ్, ఇనాక్స్ ఎయిర్ ప్రోడక్ట్స్, ఆప్టిమస్ డ్రగ్స్, విన్ విన్ స్పెషాలిటీ మిగతా11లో

## జీవీఎంసీకి స్వచ్ఛ విశాఖ అంబాసిడర్‌గా హీరో సుమన్

**నగర ప్రజలను చైతన్యపరిచేందుకు తన సేవలందిస్తానని కమిషనర్ లక్ష్మీశకు సుమన్ హామీ**



**విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త**

జీవీఎంసీకి స్వచ్ఛ విశాఖ అంబాసిడర్‌గా నగర ప్రజలను చైతన్యపరిచేందుకు తన సందేశాలను, సేవలను అందిస్తానని సినీనటుడు సుమన్ తెలిపారని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ లక్ష్మీశ వివరించారు. బుధవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ లక్ష్మీశను సినీనటుడు సుమన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ లక్ష్మీశ మాట్లాడుతూ, విశాఖ నగరంలో హీరో సుమన్ ఒక ప్రయివేటు కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంలో ఆయనను ఆహ్వానించడమైందన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఈ ఏడాది జూన్ 5వ మిగతా11లో

## పేదవాడి గుండెచప్పుడు తెలుసుకోవడానికి గడపగడపకు మన ప్రభుత్వం

**ఉప ముఖ్యమంత్రి పర్యటనకు అపూర్వ స్పందన- వాడవాడలా ఘన స్వాగతం**



**మాడుగుల ఆగస్టు 17 ప్రభాతవార్త**

మాడుగుల నియోజకవర్గం దేవరాపల్లి మండలం పెదనందిపల్లి గ్రామంలో బుధవారం (మూడవరోజు) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు బూడి ముత్యాలనాయుడు విచ్చేసి ముందుగా శివాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పేద ప్రజల గుండె చప్పుడు ద్వారా వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వారి ప్రభుత్వంలో ఈ గ్రామానికి ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు నిమిత్తం సుమారు నాలుగు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి పలు అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రారంభ మిగతా11లో



## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముత్తంశెట్టి



**అల్లిపురం, ఆగస్టు 17, ప్రభాతవార్త**

భీమిలి మండలం టి నగరప్పాలెం పంచాయితీలో గడప గడపకు మన ప్రుభుత్వం కార్యక్రమంలో స్థానిక మాజీ మంత్రి భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రజలు సాదరస్వాగతం పలికారు. అనంతరం ఆయన మొదటి రోజు ఈతపేట కొత్తూరు 12 వార్డులు 500 ఇళ్ళు ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అందించే పథకాలు అన్నీ సక్రమంగా అందుతున్నాయని ప్రతీ ఒక్కరు సంతోషంతో చెప్పడం జరిగిందన్నారు. అనంతరం ఆయన 44.76 లక్షలు రూపాయల నిధులతో జలజీవన్ మిషన్ రక్షిత మంచినీటి సరఫరా పథకం ద్వారా నగరప్పలెం పంచాయతీ ప్రజలకు ఇంటింటికి కొళాయి శంకుస్థాపన చేయడం జరిగింది రెండు నెలల్లో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇంటికి త్రాగునీటి సౌకర్యం కల్పిస్తున్నందుకు ముత్తంశెట్టి శ్రీనివాసరావు స్థానిక ప్రజలు సంతోషంతో కృతజ్ఞతలు తెలిపారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ప్రజలను అడుగగా యాతపేటలో 4 కొత్తూరులో 2 శ్రీరాముడి దేవాలయం దగ్గర 1 విద్యుత్ స్తంభాలు వేయాలని అన్నారు. కోత్తూరు మెట్ట గోస్తానీ నది ఆనుకొని ఉండటం వలన కొతకు గురి అవుతుంది రిటర్నింగ్ గోడ (రక్షణగోడ) నిర్మించాలని యాత పేటలో డ్రైయినేజీ మరియు సిసి రోడ్లు వేయాలని కొత్తూరులో 200మీ డ్రైనేజీకావాలని సమస్యలు విన్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు వెంటనే స్పందించి పనులు మిగతా 11లో

## సిమ్లా కార్పొరేషన్‌ను సందర్శించిన 'గ్రేటర్' మేయర్ బృందం

**జీవీఎంసీలో పారిశుద్ధ్య నిర్వహణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన నగర మేయర్**



**విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త**

మహా విశాఖ నగరంలో పారిశుద్ధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు మేయర్ గొలగాని హరి వెంకటకుమారి వివరించారు. అధ్యయన యాత్రలో భాగంగా బుధవారం సిమ్లా మునిసిపల్ కార్పొరేషన్‌ను మేయర్, కార్పొరేటర్ల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా మేయర్ బృందానికి ఆ రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సురేష్ భరద్వాజ్, కమిషనర్ ఆశీష్ కోహ్లీ, సిమ్లా మేయర్ సీనియర్ పిఎస్ డిఎస్ పరమార్ తదితరులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మేయర్ గొలగాని హరి వెంకటకుమారి మాట్లాడుతూ, నగరంలో కొండవాలు ప్రాంతాలు, సాగరతీర ప్రాంతాలు, ఇతర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ చేయు విధానాన్ని, క్లీన్ ఆంధ్రప్రదేశ్(క్లాప్)లో భాగంగా ఇంటింటి నుంచి చెత్త సేకరణ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సిమ్లా అధికారులకు చూపించామన్నారు. వీటితో పాటు నగరంలో నిషేధిత ప్లాస్టిక్‌ను అంచలంచెలుగా నిర్మూలిస్తున్నామని, ప్రత్యామ్నాయ మార్గాలైన సహజ సిద్ధమైన ఆరటి ఆకులు, విస్తరాకులు, వస్త్ర సంచులు, నార సంచులు, కాగితపు గ్లాసులు, ప్లేట్లు, చెక్క స్పూన్స్ తదితరులను ఉపయోగిస్తున్నామని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ చర్యల్లో భాగంగా వారంలో ఒక్కరోజు సోమవారం సొంత వాహనాలను వదిలి ప్రజా రవాణా ద్వారా కార్యాలయాలకు రావడం జరుగుతుందని వివరించామన్నారు. సిమ్లాలో పారిశుధ్య మిగతా11లో

## టిడ్కో గృహాలకు విద్యుత్ సౌకర్యం కల్పించండి

**35, 39వ వార్డుల్లో పర్యటించిన జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీశ**

**విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త**

టిడ్కో గృహాల లబ్దిదారులకు, వారి పేరు మీద విద్యుత్ మీటర్లు అమర్చేందుకు చర్యలు చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశ, యూసీడీ పీడీ పాపునాయుడ్ని ఆదేశించారు. బుధవారం ఉదయం జోన్-4 పరిధిలో 35, 39వ వార్డుల పరిధిలోని సీహార్స్ జంక్షన్, చిలకపేటల్లో నిర్మించిన టిడ్కో ఇళ్ళను మిగతా11లో



## డ్రాపౌట్స్ లేకుండా చూడండి - విద్యా ప్రమాణాలు మెరుగుపర్చండి

**అనధికార గైర్హాజరును నేరంగా పరిగణిస్తాం -విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ**





**పాడేరు, ఆగస్టు 17 ప్రభాతవార్త**

బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని, ఆశ్రమ పాఠశాలల్లో డ్రాపౌట్స్ లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. గిరిజన విద్యాసంస్థలో విద్యా ప్రమాణాలు మెరుగుపడాలని చెప్పారు. బుధవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో పాడేరు డివిజన్ పరిధిలోని 11 మండలాల సహాయ గిరిజన సంక్షేమాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఎంపీడీఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8, 9, 10వ తరగతుల్లో ఎక్కువగా బడి మానేస్తున్నారన్నారు. డ్రాపౌట్స్‌ను తగ్గించడానికి సచివాలయ వ్యవస్థను సమర్ధవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఎంపీడీవోలు, ఎటిడబ్ల్యూఓలు ఉపాధ్యాయులతో, వాలంటీర్లతో తరచూ సమావేశమై విద్య పట్ల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి డ్రాపౌట్ల నిర్మూలనకు కృషి చేయాలని పేర్కొన్నారు. బడి బయట పిల్లలను బడిలో చేర్పించాలని చెప్పారు. అదేవిధంగా గిరిజన విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించాలన్నారు. ఆశ్రమ పాఠశాలలను సహాయ గిరిజన సంక్షేమాధికారులు తరచూ తనిఖీలు చేసి నివేదికలు సమర్పించా లన్నారు. వైద్యాధికారులు, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు ఫోన్ నెంబర్లను ఆయా విద్యా సంస్థల్లో అందుబాటులో ఉంచాలన్నారు. ఎఎన్ఎంలు ప్రతీ వారం ఆశ్రమ పాఠశాలలను సందర్శించాలన్నారు. వైద్య మిగతా11లో

## సర్పంచ్ వేచలపు దొరబాబును సన్మానించిన చౌడువాడ పిహెచ్‌సి కమిటీ

**అల్లిపురం, ఆగస్టు 17, ప్రభాతవార్త**

కోటపాడు మండలం చౌడువాడ గ్రామంలో మండల వైఎస్ఆర్‌సిపీ నాయకులందరు కలుసుకుని మండలంలోని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న పథకాలు ప్రజలందరికి, అర్హులైన ప్రతి పేద వాడికి అందేటట్లు చూడాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం, పంచాయితీ రాజ్ మినిస్టర్ బూడి ముత్యాలు నాయడు సలహాల మేరకు కె కోటపాడు మండలం అధ్యక్షులు రెడ్డి మోహన్ ఆధ్వర్యంలో పిహెచ్‌సి హెచ్‌డిఎస్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చౌడువాడ పిహెచ్‌సి కమిటీ సభ్యులు కూడా పాల్గొన్నారు. మంత్రి, ఎంపీపీ ఆదేశాలు మేరకు లంకవానిపాలెం సర్పంచ్ వేచాలపు దొరబాబు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. హస్పిటల్ కూడా కట్టాలి అని అడగటం జరిగింది. ఈ కొత్త హస్పిటల్ చాలా





బాగా నిర్మణాం చేయడం చూసి మాది కూడా ఇలా చేయండి అని అడగటం దీనిపై వెంటనేఎంపీపీ స్పందిస్తు మీ సమస్యలు మంత్రికి చెప్పాడం జరిగిందన్నారు. వాటిని త్వరలోనే నెరవేర్చడం జరుగుతుందని మినిస్టర్ హామీ ఇచ్చారని చెప్పారు. చౌడావాడ పిహెచ్‌సి కమిటీ సభ్యులు సన్మానించడం జరిగింది. ఈ సమావేశంలో మండల పార్టీ నాయకులు, ఎంపీపీ రెడ్డి మోహన్, వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, వైస్సార్సీపీ జిల్లా కార్యదర్శి దాట్ల శివాజీ, చౌడువాడ సర్పంచ్ ఎరుకునాయుడు, ఎంపీటీసీ ఏటుకూరి రాజేష్, వైదుయలు నిర్మల, సుబ్రహ్మణ్యం, ఎంఆర్ఓ రమేష్‌బాబు, ఎంపిహెచ్ఈఓ కెవి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీప్రకాష్‌లో కృష్ణాష్టమి వేడుకలు

పాయకరావుపేట, ఆగష్టు 17 ప్రభాతవార్త



పాయకరావుపేట శ్రీప్రకాష్ విద్యాసం స్థనందు ఎల్‌కెజి నుంచి 2వ తరగతి విద్యా ర్థులకు కృష్ణాష్టమి సంభరాలు నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకుని విద్యార్థులు కృష్ణుడు గోపికల వేషధారిణిలో చూపరులను ఆకట్టుకున్నారు. వీరుచేసిన నృత్యాలు అలరించాయి. విద్యార్థులకు శ్రీకృష్ణుని గొప్పతనం, ఆయన విశిష్టత పట్ల ఉపాధ్యాయులు వివరించారు. శ్రీకృష్ణుడు, గోపిక, బలరాముడు, యశోద, వసుదేముడు తదితరవేషధారణలతో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియన్ ప్రిన్సిపాల్ మూర్తి, అకడమిక్ ఇంచార్జిఉషారాణి, విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రాజానగరంలో వైరల్ జ్వరాలు

## ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్న రోగులు



పాయకరావుపేట రూరల్, ఆగష్టు 17 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం రాజానగరం గ్రామంలో వైరల్ జ్వరాలు వ్యాపించడంతో వలువురుప్ర భుత్వవైద్యానువ త్రులను వెళుతుండగా అనేకమంది ప్రవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. గతరోజు మండలంలో శ్రీరామపురం పిహెచ్‌సి నిర్వహించిన వైద్యశిబిరంలో 127మందిపరీక్షలు చేయించుకోగా వీరిలో ఐదుగురుకు జ్వరలక్షణాలను గురించిన వైద్యసిబ్బంది రక్తనమూనాలను సేకరించారు. బుధవారం కూడా గ్రామంలో వైద్యశిబిరం కొనసాగించగా ముగ్గురు వ్యక్తులకు వైద్యసిబ్బంది ఏఎన్ఎం జ్యోతి పరీక్షలు చేసారు. గ్రామంలో అత్యధికశాతం మంది జ్వరపీడితులు ప్రవేటువైద్యంకు వెళుతున్నట్లు తెలిసింది. ప్లేట్‌లైట్లసంఖ్య పడిపోతుందన్న భయం వీరిని ఆవరించడంతో సర్కారువైద్యం రుచింపక ప్రవేటు ఆసుపత్రుల వద్దకు వెళుతున్నారు. ఇదిలా ఉండగా గ్రామంలో పరిశుభ్రవాతావరణం దిశగా పంచాయితీ సిబ్బంది బ్లీచింగ్ వేసారు. పారిశుధ్యం మెరుగుపరచేవిధంగా అధికారులు మరింతగా చర్యలు తీసుకోవాల్సి ఉంది. గ్రామస్తులు ఇళ్ళల్లో నీరు నిల్వఉంచకుండా చూసుకోవాలంటున్నారు. అపరిశుభ్రవాతావరణంలేకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీటినిల్వల వల్ల లార్వాలు వ్యాపించి రోగాలకు కారణాలుగా వీరు అంటున్నారు. శరీరంపై దద్దుర్లు ఏర్పడినా వాంతులు జ్వరలక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వైద్యచికిత్స పొందాలని వైద్యసిబ్బంది తెలియచేస్తున్నారు

# ఇంటిగ్రేటెడ్ యాప్ వినియోగం పట్ల అభ్యంతరం

పాయకరావుపేట, ఆగష్టు 17 ప్రభాతవార్త




ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు మధ్యాహ్నభోజనపథకం తదితర వివరాల నుఅప్‌లోడ్ చేసేందుకు ఇటీవల పాఠశాల విద్యాశాఖ ప్రవేశపెట్టిన ఇంటిగ్రేటెడ్ యాప్‌ను సొంతఫోన్‌లలో డౌన్‌లోడ్ చేసుకో వాలన్న ఉత్తర్వులు వల్ల అభ్యంతరా లనుతెలియచేస్తున్నట్లు ప్యాప్టో పాయకరావుపేట తరుపున ప్రాతినిధ్యం ఇస్తున్న యుటిఎఫ్, ఏపిటిఎఫ్ ఎస్సీ, ఎస్టీ యూనియన్ నాయకులు బుధవారం ఎంఈఓకు అందచేసిన వినతిపత్రం ద్వారా తెలిపారు. ఇంటిగ్రేటెడ్ యాప్‌ను సొంత ఫోన్‌లలో అప్‌లోడ్ చేసి వివరాలను నమోదుచేయడం వలన మాఅనా శక్తిని తెలియ చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఏదైనా ప్రత్యామ్నాయ ఏర్పాటుచేసి దానిద్వారా మాహాజరు విద్యార్థుల హాజరు నమోదు చేయాలని అలాగే మిగిలిన వివరాలు అప్‌లోడింగ్ భాధ్యత మానుండి తప్పించవలసిందిగా కోరుచున్నట్లు ఎంఈఓకు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో బివివిరమణ, కెలోవరాజు, రహీమ్, కెశ్రీను, వైఆనందరావు, శ్రీరామచంద్రమూర్తి, శైలజ, ఎశ్రీను,ఎంవినాగేశ్వరరావు, బివిప్రసన్న కుమార్, ఇస్సాక్, వైశ్రీనివాసరావు, టినాగేశ్వరరావు, కెవివిరామారావు, ఎస్‌చైతన్య, కెవిద్యాసాగర్ పాల్గొన్నారు.

# ప్రేమసమాజం నూతన భవనానికి శంకుస్థాపన

చోడవరం, ఆగష్టు 17, ప్రభాతవార్త



చోడవరం ప్రేమ సమాజంలో సలహా సంఘం అధ్యక్షుడు పూసర్ల రామారావు ప్రసాద్‌రాజు సమన్వయంతో ప్రేమసమాజం విశాఖ కార్యదర్శి కె.జగదీష్ నిర్వహణలో ప్రేమ సమాజం అధ్యక్షుడు కృష్ణప్రసాద్, ముఖ్యఅతిథిగా నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బుద్ది శివాజీ, అడ్వకేట్ నరసింహమూర్తి, కార్యవర్గ సభ్యులు ఏ.నాగేశ్వరరావు, సత్యనారాయణ, అడ్వకేట్ బాబీ. పుట్టా గంగయ్య, ఎంఎంరాజు, పీఎస్ఎన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి యోగ పోటీలకు చోడవరం విద్యార్థుల ఎంపిక



చోడవరం, ఆగష్టు 17, ప్రభాతవార్త

చోడవరం పతంజలి యోగ శిక్షణ కేంద్రం విద్యార్థులు 14న విశాఖ యోగ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖ సీతమ్మధార కృష్ణ మందిర్‌లో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో 8 నుంచి 10 సంవత్సరాల బాలుర విభాగంలో వై.కార్తీక్ మొదటిస్థానం, జీ.హేమంత్ శ్రీను నాల్గవ స్థానం, పీ.సాయిసుధీర్ 6వ స్థానం, మరియు 12 నుంచి 14సంవత్సరాల బాలుర విభాగంలో జి.లయవర్తన్ మొదటిస్థానం, ఎన్.దినేష్: 5వ స్థానం, బాలికల విభాగంలో పీ.వెన్నలశ్రీ 3వ స్థానం, 14 నుంచి 16 సంవత్సరాల బాలుర విభాగంలో పీ.పవన్‌కుమార్ మొదటిస్థానం, 21 నుంచి 25సంవత్సరాల బాలుర విభాగంలో కొట్టాపు హరికిరణ్ మొదటిస్థానం, విజయం సాధించారు. విజయం సాధించిన ఎనిమిది మంది విద్యార్థులు ఈ నెల 28,29తేదీల్లో నంద్యాల్లో జరగబోయే రాష్ట్ర యో పోటీలకు ఎంపికైనట్టు యోగ గురువు పుల్లేటి సతీష్ తెలిపారు. వీరిని యోగ కేంద్రం గౌరవాధ్యక్షులు పప్పల రమణమూర్తి, చైర్మన్ పసుమర్తి అశోక్, వాసవిక్లబ్ ప్రెసిడెంట్ పూసర్ల సతీష్, యోగ టీచర్ బోగవిల్లి గణేష్, పూసర్ల శ్రీరామ్‌రెడ్డి అప్పారావు, అడ్వకేట్ శ్రీనివాస్, బోగవెల్లి రవితేజ యోగ కేంద్ర సభ్యులు అభినందించారు.

# పంచాయతీ కార్యాలయం ముందు నిరసన

చోడవరం, ఆగష్టు 17, ప్రభాతవార్త



చోడవరం పంచాయతీలో పర్మినెంట్ కార్మికుడు కొరబిల్లి సముద్రాలు సుమా రుగా అయిదు సంవత్సరాలు పైబడి రిటైర్మెంట్ అయిపోయింది. నెట్‌వర్కు ఆయన యొక్క బెనిఫిట్‌లో చెల్లింపులు అధికారులు అలసత్వం కారణంగా ఆయనకు రెండు కిడ్నీలు పోయి మండం మీద చావు బతుకు మధ్య పోరాడుతూవుంటే అధికారులు పట్టించుకోలేని కారణంగా ఈ రోజు చోడవరం పంచాయతీ కార్యాలయం ముందు అనకాపల్లి జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అధికారులు స్పందించి ఆయనకు రావలసిన బెనిఫిట్స్ వెంటనే చెల్లిస్తామని హామీ ఇచ్చారు.

# ఐసీటీసీ కౌన్సిలర్‌కు వీడ్కోలు



చోడవరం, ఆగష్టు 17, ప్రభాతవార్త

సామాజిక ఆరోగ్య కేంద్రం ఐసీటీసీ కౌన్సిలర్ రావి వెకంటరాజుకు ఘనంగా వీడ్కోలు ఇచ్చారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆసుపత్రి చైర్మన్ జ్యోతుల రమేష్ డైరెక్టర్ అన్నపూర్ణ, డాక్టర్స్ వైదేహి, వినయ్‌కుమార్, సరోజ, రవికుమార్, శ్రీనివాస్, హెడ్‌నర్స్ జయంతి, వెంకటరాజు, కౌన్సిలర్ ఈ నెల 16సంవత్సరాల రోగులకు చేసిన సేవలను కొనియాడారు. అంకితభావం విధులకు సరైన సమయానికి రావడం అలాగే చోడవరంలో కాలేజీలో హెచ్ఐవీ, ఎయిడ్స్ అవగాహన మరియు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఐసీటీసీ నూతనంగా వచ్చిన శ్రీనివాసు, లాబ్ టెక్నీషన్స్ రమేష్, రవి, శ్యామల, అనిల్, క్షయవ్యాధి యూనిట్ నుంచి పర్యవేక్షకుడు ఫణివారరావు, సత్తిబాబు, పుష్ప మరియు వరలక్ష్మీ, స్టాఫ్ నర్స్ మాట్లాడారు.

# అప్పన్న హుండీ ఆదాయం రూ. 2.02 కోట్లు

సింహచలం ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఆరాధ్యదైవం శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి హుండి ఆదాయం రూ. 2,02,45,940/-లు. భక్తులు స్వామివారికి ముడుపులు, మొక్కుబడులుగా హుండిలో బంగారం 0.166.000 మిల్లీ గ్రాములు, వెండి 11 కేజీల 440 గ్రాములు, యు.ఏ.ఈ. 70 దిరంస్, ఇంగ్లాండ్ 65 పౌండ్లు, బి.ఎల్.ఈ 15 యురోలు, సింగపూర్ 44 డాలర్స్, యు.ఎస్.ఎ. 534 డాలర్స్, ఖతర్ 2 దిరమ్స్ విదేశి కరెన్సీను భక్తులు సమర్పించినట్లు కార్యనిర్వాహణాధికారి డి. భ్రమరాంబ తెలిపారు. హుండి లెక్కింపులో దేవస్థానం సిబ్బందితో పాటు శ్రీహరి, శ్రీవారి సేవా సంస్థలు పాల్గొన్నాయని దేవస్థానం చరిత్రలో రెండు కోట్లు ఆదాయం రావటం తొలిసారి అని కార్యనిర్వాహణాధికారి తెలిపారు.

# అంతర్జాతీయ కరాటే పోటీలకు నగర క్రీడాకారులు :కెఎన్‌ఆర్

గాజువాక, ఆగష్టు17, ప్రభాతవార్త.



గాజువాక ఆర్.జి.ఐ స్టేడియంలో అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలకు వెళ్లే క్రీడాకారులకు ట్రైనింగు క్యాంపు జరిగింది. ఈనెల 19, 20, 21తేదీలలో తెలంగాణాలో 4వ గ్లోబల్ షోటోకాన్ కరాటే కో ఇండియా వారి ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ కరాటే చాంపీయన్ షిప్ పోటీ లకు మన విశాఖపట్నం జిల్లా నుండి 40మంది విద్యార్థులు వెళ్తున్నారు. వీరిని ముఖ్య అతిధి డా.కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని అభినందించారు. పోటీలలో గెలుపొంది మన రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ మాస్టర్ ఎన్.రంవబాబు, రమేష్, దిల్లేశ్వరరావు పాల్గొన్నారు.

# భారీ గణపతి విగ్రహానికి పాదపూజ



గాజువాక, ఆగష్టు17, ప్రభాతవార్త.

గాజువాక లంకా మైదానంలో భారీ గణపతి విగ్రహానికి పాదపూజ కార్యక్ర మం బుధవారం జరిగింది. గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, గాజువాక బిజెపి ఇంచార్జి డాక్టర్ కరణంరెడ్డి నరసింగరావు హాజరయి పాదపూజ చేశారు. భారతదేశంలోనే అత్యంత పొడవైన విగ్రహం వినాయకచవితి రోజు నుండి 18రోజుల పాటు వేదపండితులచే పూజలు అందుకోనుందని భక్తులకు అన్ని ఏర్పాట్లు నిర్వాహకులు చేస్తున్నారని అతిధులు చెప్పారు. కార్యక్రమంలో బాటా శ్రీను, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ల అధ్యాయన యాత్రలో కార్పొరేటర్ పూర్ణశ్రీ

గాజువాక, ఆగష్టు17, ప్రభాతవార్త.



జీవీఎంసీ కార్పొరేటర్ల అధ్యాయన యాత్రలో భాగంగా 59వ వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీ బుధవారం మేయర్ గొలగాని హరివెంకట కుమారితో కలిసి హిమాచల్‌ప్రదేశ్, సిమ్లా మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఆ రాష్ట్ర అర్బన్ డవలప్‌మెంట్ శాఖ మంత్రి సురేష్ భరద్వాజ్, కమిషనర్ ఆశీష్‌కోహ్లీ ఇతర అధికారులతో కలిసి వారి పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా వాటి పనీతీరు తెలుసుకోవడం జరిగింది. ఈ యాత్ర ద్వారా ఎన్నో విషయాలు తెలుసుకోవడం జరిగిందని ఈ మంచి అవకాశం కల్పించిన మేయర్‌కు, కమిషనర్ లక్ష్మీశకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఉచిత ప్రసాదాల వితరణలో భక్తుల భాగస్వామ్యం కావాలి : ఇ.ఓ. భ్రమరాంబ



సింహచలం ప్రభాతవార్త

శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామివారి ఉచిత ప్రసాద వితరణలో భక్తులను భాగస్వామ్యం చేస్తూ స్వామివారి వితరణలో భాగంగా బుధవారం బోర్డు మెంబరు దినేష్ రాజ్ పదివేల రూపాయలు నగదు చెల్లించి ఈ పథకానికి తొలిత శ్రీకారం చుట్టారు. వారికి ఆలయ ఇ.ఓ. భ్రమరాంబ మొదట రషీదు అందజేశారు. ఇప్పటి వరకు భక్తుల భాగస్వామ్యంతో అన్నదానం మాత్రమే జరిగేది ఇక నుండి స్వామివారి ఉచిత ప్రసాద వితరణ కూడా భక్తుల భాగస్వామ్యంతో జరుగుతుంది. అని ఆలయ కార్యనిర్వాహణాధికారి అన్నారు. ఉచిత ప్రసాద వితరణగాను ఎం. బాలమన్మధరావు 20 వేలు ఎ.ఇ.ఓ. ఆనంద్‌కుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు శ్రీదేవి, శ్రీదేవి వర్మ, పంచాడి పద్మ, తదితరులు పాల్గోన్నారు

# అడవివరం సొసైటీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ సెప్టెంబర్ 1న ఎన్నికలు

సింహచలం ప్రభాతవార్త




అడివివరం సహాకార పరపతి సంఘము పాలక వర్గ ఎన్నికల నోటిఫికేషన్ బుధవారం విడుదల అయ్యింది. అని జిల్లా సహాకార ఎన్నికల అధికారి తెలియపరిచారు. ఎన్నికల నామినేషన్ 25 ఆగష్టున స్వీకరించబడతాయి అని, నామినే షన్ల ఉపసంహరణ 26 ఆగష్టున సాయంత్రం 5 గంటల ఉంటుంది అని, అదే రోజు నామినేషన్ జాబితా ప్రచురించబడుతుంది అని మరియు గుర్తులు కేటాయించబడతాయని ఎన్నికల అధికారి యం. శ్యామల తెలియపరిచారు. సెప్టెంబర్ 1న ఎన్నికలు నిర్వహించబడతాయని అదే రోజు నరసింహ సదన్‌లో ఓట్లు లెక్కింపు కార్యక్రమం జరుగుతుంది. ఎన్నికల అధికారి తెలియపరిచారు. సుమారు 14420 మంది సభ్యులు గల సొసైటిలో 13 మంది డైరెక్టర్‌లు చినగదిలి నియోజకవర్గం నుండి 9, పెందుర్తి 1, విశాఖ నుండి గాజువాక నుండి 1 పోటి చేయవచ్చును

# ఎట్టకేలకు ఆక్రమితస్థల ఇనుపకంచె తొలగింపు



కొయ్యూరు, ఆగష్టు17, ప్రభాతవార్త

ఎన్నోరోజులుగా ఆక్రమణలో ఉన్న ప్రభుత్వభూమి, స్మశానవాటికలో అక్రమంగా వేసిన ఇనుపకంచెను ఎట్టకేలకు బుధవారం రెవెన్యూ అధికారులు తొలగించిన సంఘటనిది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని బాలారం పంచాయితీ, బాలారం గ్రామానికి చెందిన గిరిజనేతరుడు బండారునూకినాయుడు గ్రామానికిగల గెడ్డవాగు ప్రాంతంలోని కొంతప్రభుత్వభూమిని, అలాగే గ్రామస్థులందరికీ ఉపకరించే స్మశానవాటిక స్థలాన్ని కూడా ఆక్రమించుకుని ఇనుపకంచె నిర్మించాడన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఈ విషయమై కొంతమంది గ్రామస్థులు, గిరిజనసంఘాల నేతల ఫిర్యాదుమేరకు విచారణ సాగుతోంది. అయితే ఎట్టకేలకు బుధవారం రెవెన్యూశాఖ అధికారులు ఆక్రమితస్థలంలోనికి వెళ్లి ఇనుపకంచెను తొలగించడం స్థానికంగా చర్చనీయాంశమైంది.

# పైడిమాంబ మహిళా సంక్షేమ సంఘం నూతన భవనం ప్రారంభం

పీఎం పాలెం, ఆగస్టు 17 ప్రభాతవార్త



డాక్‌యార్డ్ కాలనీలో పైడిమాంబ మహిళా సంక్షేమ సంఘం నూతన భవనం ప్రారంభించారు. 1994లో కాలనీ ఏర్పడ్డాక అక్కడ నివాసితులు అందరూ కలిసి అక్కడ గ్రామ దేవత అయిన పైడిమాంబ నామంతో సంక్షేమ సంఘం 16 జనవరి 1994 సంవత్సరంలో చిన్నపాటి కమ్మల పాకలో ఏర్పాటు చేశారు. ప్రస్తుత అధ్యక్షురాలు నాగమ బాధ్యతలు చేపట్టాక నూతన భవనానికి నాంది చేశారు. ఆమె, కాలనీవాసులు అందరూ కలిసి మహిళా సంక్షేమ సంఘం నూతన భవనాన్ని బుధవారం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా సంఘం అధ్యక్షురాలు నాగమ రిబ్బన్ కట్‌చేసి నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ భవనంలో డాక్‌యార్డ్ కాలనీకి సంబందించిన సమావేశాలు, పెళ్లిళ్ల సమయంలో విడిది ఏర్పాటు, ప్రతీఏటా నిర్వహించే గ్రా దేవత అయిన పైడిమాంబ మహోత్సవాలు సందర్భంలో సామాన్ల భద్రత ఈలా కాలనీ వాసుల అవసరానికి సంబందించిన కార్యక్రమాలకు ఉపయోగిస్తామని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పైడిమాంబ మహిళా సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు, ఉపాధ్యక్షులు ఎన్.త్రినాధరెడ్డి, ఆర్.జగన్నాధం, ఆదిలక్ష్మి, ఆర్.నారాయమ్మ, ఎస్‌పాపమ్మ, బుద్దమ్మ, యం.కుమారి, జి.భవాని, ఈశ్వరమ్మ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నిందితులను కఠినంగా శిక్షించాలి



నక్కపల్లి,ఆగస్టు17,ప్రభాతవార్త:

తన కుమారున్ని హత్యచేసారంటూ, ఆ హత్యచేసిన వారిని ఇంత వరకు శిక్షించలేదంటూ హత్యకు గురైన యువకుడు తల్లిదండ్రులు, ఆగ్రామస్థులు స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగిన సంఘటన. మండలంలోని అమలాపురానికి చెందిన చిట్టిమని సత్తిబాబు ఏప్రిల్ 30న హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ మేరకు మృతుడు తల్లిదండ్రులు చిట్టిమని రమణమ్మ, సింహాద్రిలు రా ష్ట్ర డీజీపీకి నింధితులను శిక్షించాలని కోరుతూ, ఆగస్టు 10న ఫిర్యాదు చేశారు. బుధవారం తనకుమారుడుని గ్రామానికి చెందిన దుంగా ప్రసాద్, చిట్టిమని ప్రసాద్, ఎన్.కనకరాజులు కలిసి ఒక పధకం ప్రకారం హత్యచేసి మండలానికి సమీపంలో ఉన్న గుల్లిపాడు రైల్వే ట్రాక్‌పై పడివేసారని ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదుచేశామని, కానీ ఇంత వరకు ఆ ముగ్గురిని అదుపులోకి తీసుకోలేదని, మా ముందే తిరుగుతున్నారని, న్యాయం చేయాలని కోరుతూ, ఆందోళన చేపట్టారు. తల్లిదండ్రులకు మద్దతుగా ఆ గ్రామ సర్పంచ్ పెదపూడి శంకరరావు ఉపసర ్పంచ్ నర్సింగరావు, బీజేపీ నాయకులు ఎం.అప్పలరాజు, పోలినాటి నానాజీతోపాటు గ్రామానికి చెందిన ఎరిపల్లి అప్పలరాజు, తాత తదితరులు బాధితులకు అండగా నక్కపల్లి పోలీస్ స్టేషన్ వద్ద ప్లేకార్డులు పట్టుకొని ఆందోళన చేపట్టారు. అనంతరం వినతిపత్రం అందజేశారు.

# పాడేరు ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ జవహర్‌కుమార్ పదోన్నతిపై బదిలీ: పాడేరు ఈఈగా కృష్ణ నియామకం

పాడేరు,ఆగస్టు 17,ప్రభాతవార్త:

పాడేరు ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈగా బాధ్యతలు నిర్వహిస్తున్న కె.జవహర్‌కుమార్ అనంతపురం ఈఈగా పదోన్నతి కల్పిస్తూ ఆశాఖ ఉన్నతధికారులు ఉత్తర్వులు జారీ చేసారు.పాడేరు ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈగా కృష్ణా జిల్లా కృష్ణను ఆశాఖ ఉన్నతధికారులు ఇక్కడకు బదిలీ చేసారు.పాడేరు ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ ఇన్‌చార్జిగా ఏడాది పాటు కె.జవహర్‌కుమార్ బాధ్యతలు నిర్వహిస్తూ వచ్చారు.అయితే ఆర్‌డబ్ల్యుఎస్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌గా జవహర్‌కుమార్‌కు పదోన్నతి కల్పిస్తూ అనంతపురం బదిలీ చేసారు.పాడేరు ఈఈగా ఈనెల 18వతేదీ గురువారం కృష్ణ బాధ్యతలు చేపట్టనున్నారని తెలిసింది.

# గిరిజన యువతులకు హైదరాబాద్‌లో ఉద్యోగాలు

**-మొదటి విడతగా 35 మందికి ఉద్యోగాలు - జీతంతో పాటు ఉచితంగా భోజనం.. వసతి సౌకర్యం -రెడ్‌క్రాస్-పోలీస్ శాఖ పర్యవేక్షణ - మావోయిస్టుల ప్రభావం లేదు.. ఎఒబిలో కొంత మావోల ప్రభావం అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ వెల్లడి**

పాడేరు, ఆగస్టు 17,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆధ్వర్యంలో గిరిజన యువతులకు స్వయం ఉపాధి,ఉద్యోగ అవకా శాలు కల్పించేనిమిత్తం జిఎంఆర్ సంస్థ నాగావళి స్వయంఉపాధి శిక్షణా సంస్థ సహకారంతో జి.మాడుగుల, ముంచంగిపుట్టు, అడ్డతీగల,వై.రామవరం, గంగవరం మండలాలకు చెందిన 35 మంది గిరిజన యుతవులకు శ్రీకాకుళంలో నాగావళి సంస్థ ద్వారా 30 రోజుల పాటు జూలై నుంచి ఆగస్టు 7వ తేదీ వరకూ హోంనర్సింగ్ కోర్సుపై శిక్షణ ఇవ్వడం జరిగిందని అల్లూరి సీతారామరాజు జిల్లా సూపరింటెండెంట్ సతీష్‌కుమార్ వెల్లడించారు.బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడారు.ముందుగా మొదటి బ్యాచ్‌గా 17 మంది గిరిజన యువతులను ఎంపిక చేసి ఉగ్యోగాలు నిమిత్తం పంపిస్తున్నామని ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. మిగిలిన 15 మంది గిరిజన యువతులను వాళ్ల కోరిక మేరకు ఈనెల 23వ తేదీన ఉద్యోగ నియామకాల నిమిత్తం హైదరాబాద్ పంపించనున్నామని ఎస్పీ తెలిపారు. వీరందరికీ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉద్యోగాల్లో చేరిన వారికి ఉచిత భోజనం,వసతి సదుపాయాలతో పాటు నెలకు 17వేల రూపాయలు జీతం ఇవ్వనున్నారని ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. ఉద్యోగాల్లో చేరిన వారికి ఏ సమస్యలు వచ్చినా రెడ్‌క్రాస్,పోలీస్ శాఖ అందుబాటులో ఉంటుందని ఎస్పీ స్పష్టం చేశారు. ఉద్యోగ అవకాశాలు వచ్చిన గిరిజనయువతులను స్పర్తిగా తీసుకొని మిగిలన యువత ముందుకు రావాలన్నారు. అల్లూరి జిల్లాలో ఉన్న 25 మండలాల్లో నాగావళి స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా అల్లూరి జిల్లాలో ఉన్న ప్రతీ మండలంలో జాబ్‌మేళా నిర్వహించి 35 మంది గిరిజన యువతులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. త్వరలో గిరిజన యువతులను ఎంపిక చేసి అనంతరం రెండవ బ్యాచ్‌కు కూడా ఈ సంస్థ ద్వారా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వనున్నామని గిరిజన యువతులకు ఉద్యోగ ఉపాధా అవకాశాలు కల్పించడమే పోలీస్ శాఖ లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.ఉద్యోగాల్లో చేరిన యువతులు ఉద్యోగాలు చేస్తూ పోలీ పరీక్షలకు ప్రిపేర్ కావచ్చున్నారు.ఉద్యోగం నచ్చకపోతే బయటకు వచ్చేయవచ్చని ఎస్పీ సతీష్‌కుమార్ స్పష్టం చేసారు.

## దండకారణ్యంలో మావోయిస్టుల ప్రభావం లేదు- ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో మావోల ప్రభావం

అల్లూరిజిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ వెల్లడి:దండకారణ్యంలో మావోయిస్టుల ప్రభావం లేదని ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల ప్రభావం కొంత మేరకు ఉందని అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ స్పష్టం చేసారు.ఎఒబి సరిహద్దు ప్రాంతమైన మల్కన్‌గిరిలో మావోయిస్టుల ప్రభావం ఉందని కోరాపట్టులో మావోల ప్రభావం అంతగా లేదన్నారు.సెద బయిలు,జి. మాడుగుల,అన్నవరం పోలీస్ స్టేషన్ సరిహద్దుల్లో మావోయిస్టు ప్రభావం ఉందని పోలీస్ శాఖకు సమాచారం ఉందని ఎస్పీ తెలిపారు.చత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి అల్లూరి జిల్లాలో చింతూరు దగ్గరలో ఉండటంతో మావోయిస్టు పార్టీకి చెందిన చెర్ల కమిటీ,కుంట ఏరియా కమిటీకి చెందిన మావోయిస్టులు సంచరిస్తున్నట్టు సమాచారం ఉందని ఎస్పీ పేర్కొన్నారు.

## మావోయిస్టుల వారోత్సవాల్లో ముందస్తు చర్యలతో నివారించాం:



మావోయిస్టు పార్టీకి చెందిన వారోత్సవాల్లో ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ముందస్తు చర్యలు తీసుకోవడంతో ఎటువంటి సంఘటనలు జరగకుండా నివారించగలిగామని అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ స్పష్టం చేసారు.మావోయిస్టుల వారోత్సవాలకు ముందు నుంచే పోలీస్ బలగాలతో కూంబింగ్‌లు నిర్వహించడం, 24 గంటల పాటు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో వాహనాలు తనిఖీలు విస్తృతంగా నిర్వహించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. వారోత్సవాల్లో ఎటువంటి సంఘటనలు జరగకుండా డాగ్ స్క్వాడ్, బలగాలతో తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. అంతేకాకుండా మావోలతో ఎటువంటి ప్రభుత్వ ఆస్తులకు నష్టం వాటిల్లకుండా కొన్ని చోట్ల జరుగుతున్న రహదారిని నిర్మాణాలను,మారుమూల గ్రామాలకు ఆర్టీసి బస్సులు వెళ్లకుండా ఆపడం ఈ విధమైన ముం దస్తు చర్యలు తీసుకోవడంతో వారోత్సవాల్లో ఎటువంటి సంఘటనలు చోటుచేసుకోకుండా నివారించగలిగామని అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్ పాల్గొన్నారు.

# ఘనంగా వినాయకచవితి రాట మహోత్సవం

ఆరిలోవ, ఆగస్టు 17, ప్రభాతవార్త



స్థానిక 12వ వార్డు పెదగదిలి సాలిపేట గ్రామ ప్రజల అరాధ్య దైవం శ్రీశ్రీ శ్రీఅభయ గణపతి ప్రాం గణంలో బుధవారం వినాయక పంచమ రాత్రి ఉత్స వాలకు ఆలయ నిర్వాహకులు గోవాడి కిరణ్‌కుమార్ రూప దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వ ర్యంలో రాట మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సభ్యులు మాట్లాడుతూ ఐదు రోజులు పాటు స్థానికంగా వినాయకచవితి ఉత్సవాలు వైభవంగా జరిపేందుకు సన్నాహాలుచేస్తున్నామని, ఆలయ ప్రాంగణంలో ఐదు రోజుల పాటు పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# విద్యుత్ షాక్‌కు గురై ఎలక్ట్రీషియన్ మృతి

నక్కపల్లి,ఆగస్టు17,ప్రభాతవార్త:



విద్యుత్ స్తంభం వద్ద జంపర్ మారుస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై ఎలక్ట్రీషియన్ మృతి చెందిన సంఘటన. మండలంలోని నెల్లిపూడికి చెందిన విత్తనాల అప్పలరాజు (22) ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. నెల్లిపూడితోపాటు చుట్టుపక్కల గ్రామాల్లో విద్యుత్ సిబ్బందికి సహాయకుడిగా సేవలందిస్తాడు. బుధవారం విద్యుత్ పోల్ వద్ద జంపర్ మారుస్తుండగా ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాడు. గాయపడిన అప్పలరాజును ఆస్పత్రికి తీసుకువెలుతుండగా మార్గం మధ్యలో మృతిచెందాడు. ఈ విషయం గ్రామంలో తెలియడంతో ఒక్కసారిగా విషాదం చోటుచేసుకుంది. అందరికీ అందుబాటులో ఉంటూ, ఏ రాత్రి ఏ సమస్య వచ్చినా సేవలందించే అప్పలరాజు చనిపోవడం బాధాకరమైన విషయమని గ్రామస్థులు దుఃఖంలో మునిగిపోయారు. అప్పలరాజు మృతిపట్ల సర్పంచ్ సురేష్ వర్మ, ఏ.ఈ కృష్ణ, ఎలక్ట్రికల్ సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఎస్.ఐ దోల వెంకన్న కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఉద్యోగ అవకాశాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం






ఎస్.రాయవరం,ఆగస్టు17,ప్రభాతవార్త

అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని పాయకరావుపేట శాసన సభ్యులు గొల్లబాబూరావు అన్నారు. బుధవారం ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డు జంక్షన్‌లో ఉన్న ఎస్.వి.ఎస్. డిగ్రీ కళాశాల వద్ద ఏపీ స్కిల్‌డవలెప్‌మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా జాబ్‌మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి ఏదో విధంగా ఆర్థికంగా బలపడేందుకు వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ వస్తున్నారని, ఇప్పటికే సచివాలయ వ్యవస్థ ద్వారా లక్షలాదిమందికి ఉద్యోగాలు కల్పించారని అన్నారు. ఏపీ స్కిల్ డవలెప్‌మెంట్ కార్పోరేషన్ ద్వారా పదవ తరగతి అర్హత నుంచి మొదలుకొని ఉన్న నిరుద్యోగులందరికీ ఉద్యోగ అవకాశాలు పలు పరిశ్రమల్లో కల్పించేందుకు నియోజకవర్గాల వారీగా జాబ్‌మేళాను ఏర్పాటు చేసి ఎంపిక చేస్తున్నారని అన్నారు. ఇటువంటి ఉద్యోగ మేళాద్వారా నిరుద్యోగులు అవకాశాలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ ఉద్యోగమేళాకు పాయకరావుపేట నుంచి హాజరైన 814మందిని ఇంటర్వ్యూలు నిర్వహించారు. అందులో ఎంపికైన 455 మందికి వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించారు. స్కిల్ డవలెప్‌మెంట్ అధికారి ఛాముండేశ్వర్రావు, ఎస్.వి.ఎస్. డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రాముల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాబూరావు చేతులమీదుగా ఎంపిక పత్రాలను అందజేశారు. అనంతరం ఎస .వి.ఎస్ కళాశాల యాజమాన్యం ఎమ్మెల్యే గొల్ల బాబూరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ అధ్యక్షులు చేకూరి శ్రీరామచంద్రరాజు, వైకాపా నాయకులు మామిడి చంటి, నక్కపల్లి పార్టీ నాయకులు శీరం నర్సింహమూర్తి, యలమంచిలి తాతబాబు తదితరులు ఉన్నారు.

**ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డు ఎస్.వి.ఎస్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జరిగిన మేగా ఉద్యోగ మేళాలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావును ఘనంగా సత్కరించిన కరస్పాండెంట్ రాము తదితరులు ఉన్న దృశ్యం (ఎస్.రాయవరం - ప్రభాతవార్త)**



# టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

ఆరిలోవ, ఆగస్టు 17, ప్రభాతవార్త

ఈనెల 19న క్రిష్ణష్టమి సందర్భంగా స్థానిక 10వ వార్డు తోటగరువు జిల్లా పరిషత్ హై స్కూల్ మైదానంలో వైజాగ్ టెన్నిస్ బాల్ కిక్రెట్ అసోషియేషన్ ఆధ్వర్యంలో జిల్లా జట్టు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు టెన్నిస్ బాల్ కిక్రెట్ అసోషియేషన్ జనరల్ సెక్రటరీ వి.దేముడు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుండి ఎంపికలు జరుగుతాయని, ఏ వయస్సు వారైనా ఈ ఎంపికల్లో పాల్గొన వచ్చునన్నారు. అదే విధంగా రాష్ట్ర స్థాయి పోటీలు ఆగస్టు 26,27,28 తేదిల్లో ఏలూరు దగ్గర ఎ స్టార్ స్పోర్ట్స్ ఆకాడమీ చింతలపుడిలో జరుగునున్నట్లు తెలిపారు. గెలుపొందిన విజేతలకు ప్రధమ బహుమతి30వేలు, రెండోవ బహుమతి 20వేలతో పాటు సర్టిఫికేట్లు అందజేయునున్నట్లు తెలిపారు. 9492900200, 9849207429, సంప్రదించాలని కోరారు.

# ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్వీంగ్ మెషిన్ ఆపరేటర్ కోర్సులో శిక్షణ

అల్లిపురం, ఆగస్టు 17, ప్రభాతవార్త

విశాఖ గవర్నమెంట్ మహిళా డిగ్రీ కళాశాల వద్ద ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మహిళలకు సూఇంగ్ మెషన్ ఆపరేటర్స్ కోర్సులో శిక్షణ అందిస్తామని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శోభారాణి తెలిపారు. ఈకోర్సులో 18 సంవత్సరాలు నుంచి 30 సంవత్సరాలు లోపు మహిళలు పాల్గొనవచ్చు ఎస్ఎస్‌సి పాస్/ఫైల్ డిగ్రీవరకు మహిళలు అర్హులని తెలిపారు. కళాశాల పూర్వ విద్యార్థులు 2019, 2020, 2021, 2022 ఈ అవకాశాన్ని వినియోగించ వలసినదిని ప్రిన్సిపాల్ తెలియ జేశారు. శిక్షణ అనంతరం ఉద్యోగాలు కల్పిస్తామని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సాయికృష్ణ చైతన్య తెలిపారు. ఈ కోర్సునందు ఆసక్తి గల మహిళలు ప్రవేశాలను విశాఖ మహిళ కాలేజ్ నందు ఈనెల 18వ తారీఖున ఉదయం 10.30 గంటలకు హాజరుకావలసినదిగా కోరారు. 8978415811 నెంబర్‌ని సంప్రదించాల్సిందిగా కోరారు

# ప్రజా శ్రేయస్సే వైసీపీ ప్రభుత్వ లక్ష్యం

## నాతయ్యపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

గాజువాక, ఆగస్టు 17, ప్రభాతవార్త



గాజువాక నియోజకవర్గం జీవీఎంసీ 69వ వార్డు నాతయ్యపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి హాజరయ్యారు. గడప గడపకు వెళ్లి ఈ మూడేళ్ల పాలనలో ప్రజలకు ఎంత లబ్ది చేకూర్చారో వివరిస్తూ స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రజలు వైసీపీ ప్రభుత్వానికి బ్రహ్మరథం పడుతున్నారని మళ్లీ సీఎంగా జగన్మోహన్‌రెడ్డినే చూడాలని ఆకాంక్షిస్తున్నారని అన్నారు. వార్డు వైసీపీ అధ్యక్షులు, ఏపీ ఔట్ సోర్సింగ్ డైరక్టర్ బోగాది సన్యాసిరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు ఈగలపాటి యువశ్రీ, రామునాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శ్రావణ లక్ష్మీ ఉచిత పూజలు

అల్లిపురం, ఆగస్టు 17, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా జరుగు శ్రావణలక్ష్మి ప్రత్యేక పూజలు బుధవారం శ్రీ అమ్మవారికి విశేష పూజ నిర్వహించారు.

**సహస్ర తులసి పూజ:** శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ప్రతి గురువారం నిర్వహించు సహస్ర తులసి పూజ 18వ తేదీన ఉదయం 8 గంటలకు నిర్వహించబడును. ఈ పూజా రుసుము రూ 1500/- ఈ ప్రత్యేక పూజను పరోక్ష పద్ధతిలో చేయుకొనుటకు ఆసక్తి గల భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్తరోడ్డు అకౌంట్ నెంబర్ 06081006691 ఐఎఫ్ఎస్‌కోడ్ యుబిఐఎన్ 0806081లో చెల్లించవచ్చును అని తెలిపారు.

**శ్రావణ లక్ష్మీ ఉచిత పూజలు**

ప్రతి సంవత్సరం శ్రీ అమ్మవారి దేవస్థానంలో నిర్వహించే ఉచిత సామూహిక శ్రావణ లక్ష్మీ ప్రత్యేక పూజలు ఈ సంవత్సరం 19వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ఉదయం 6.30 నిమిషాలకు రెండు విడతలుగా నిర్వహిస్తారని ఆసక్తి గల భక్తులు దేవస్థానం కార్యాలయంలో లభ్యమగు దరఖాస్తులు పూర్తిచేసి తిరిగి కార్యాలయంలో అప్పగించి పూజకు హాజరు కావాలని కోరారు. భక్తులు వరలక్ష్మీ వ్రతం కలశ కొరకు చెంబు, గ్లాసు (ఆచమనం కొరకు) తెచ్చుకొనవలెనని దేవాలయ కార్యానిర్వహణాధికారిణి కె.శిరీష ఒక ప్రకటనలో తెలిపారు.

# ఐఏసీఈ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారికి ఘన సన్మానం




గాజువాక, ఆగస్టు 17, ప్రభాతవార్త

పట్టుదల కృషి ఉంటే రైల్వేస్, బ్యాంక్స్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్‌లో ఉద్యోగాలు నేటి యువతకు నల్లేరు మీద నడకని అనకాపల్లి డీఎస్పీ సునీల్ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంలో అగ్రగామి ఐన ఐఏసీఈ ద్వారా యువత ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సందర్భంగా ఉద్యోగాలకు సన్మాన పత్రాలు, శాలువా, అవార్డు, అందించడం ఎంతో ఆనందమని, భవిష్యత్తులో మరెంతో మందికి ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించడమే ముఖ్యమైన లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని లాభ పేక్ష లేకుండా జాబ్ వొచ్చేవరకు మేముతోడుగా ఉంటామనే నినాదంతో గ్రామీణ ప్రాంతాల యువత కి సైతం తోడు నిలుస్తామని ఛైర్మన్ వినయ్ కుమార్‌రెడ్డి తెలిపారు.

# మట్టాతో కలిసి భారతదేశంలో రెండవ రోడ్ షో చేసిన టూరిజం మలేషియా

అల్లిపురం, ఆగస్టు 17, ప్రభాతవార్త



టూరిజం మలేషియా ఈ సంవత్సరం భారతదేశంలో తమ రెండవ రోడ్ షోను మలేషియా అసోసియేషన్ ఆఫ్ టూర్ అండ్ ట్రావెల్ ఏజెంట్స్‌తో కలిసి ఈనెల 17 నుంచి 24 వరకు నిర్వహించనుందన్నారు. ఈ రోడ్‌షో విశాఖలో ప్రారంభమై కోలకత్తా, కొచి, తిరుచిరాపల్లిలలో జరగనుంది. ఈ రోడ్‌షోకు మలేషియా పర్యాటక, కళలు, సంస్కృతిక శాఖ డిప్యూటీ మంత్రి వైబీడటుక్‌సెరి, డాక్టర్ శాంతారా, జెపి నేతృత్వం వహిస్తోన్న ఎయిర్‌లైన్ 18మంది ట్రావెల్ ఏజెంట్లు, ఇద్దరు హోటీలయర్లు, ఒక ప్రభుత్వ ఏజెన్సీ సైతం పాల్గొంటున్నాయని తెలిపారు. ఆరు ప్రధాన నగరాలలో 18 నుంచి 30 ఏప్రిల్ వరకూ నిర్వహించింది. మలేషియాకు అత్యంత ప్రధానమైన మార్కెట్‌లలో ఇండియా ఒకటి పర్యాటక రంగాన్ని మరింత బలపేతం చేసే లక్ష్యంతో ఈ రోడ్‌షోను నిర్వహిస్తున్నారు. పూర్తిగా టీకాలు వేయించుకున్న యాత్రికులు క్వారంటైన్ రహిత ప్రయాణాలను ఆస్వాదించవచ్చు వారు మలేషియా చేరుకున్న వెంటనే కొవిడ్ పరీక్షలు చేయించుకోనవసరం లేదు ప్రస్తుతం మలేషియా ఈవీసాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయవచ్చు ప్రతివారం 14 వేలకు పైగా సీట్లను మలేషియా ఎయిర్‌లైన్స్, బాటిక్ ఎయిర్ ఎయిర్ ఆసియా, ఇండిగో, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌లు అందిస్తున్నాయి.

# 28న జర్నలిస్టులకు పున:శ్చరణ తరగతులు

## వివరాలు వెల్లడించిన అధ్యక్షులు బంగారు అశోక్‌కుమార్



అల్లిపురం, ఆగస్టు 17, ప్రభాతవార్త

వర్కింగ్ జర్నలిస్టుల కోసం పున:శ్చరణ తరగతులు నిర్వహిస్తున్నట్లు స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బంగారు అశోక్‌కుమార్ తెలిపారు. ఈనెల 28వ తేదీన అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఈ శిక్షణా తరగతులను ఏర్పాటు చేసినట్టు ఆయన పేర్కొన్నారు. రంగసాయి నాటక గ్రంథాలయంలో బుధవారం పాత్రికేయుల సమావేశంలో సీనియర్ జర్నలిస్టు ఎన్ నాగేశ్వరరావు (ఎన్ఎన్ఆర్)తో కలిసి అశోక్‌కుమార్, మాట్లాడుతూ పాత్రికేయులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఒక్కొక్క సెక్షన్ 45 నిమిషాలు చొప్పున మూడు గంటల పాటు శిక్షణా తరగతులు ఉంటాయని ఇరువురు జర్నలిజం అధ్యాపకులు ఇరువురు జర్నలిజం అధ్యాపకులు, ఇరువురు సీనియర్ జర్నలిస్టులు తరగతులు చెప్పారని ఆయన తెలిపారు. ఈ తరగతుల్లో సర్టిఫికేట్స్ అందజేయబడునని పేర్కొన్నారు. ఉత్సాహవంతులు తమ పేర్లను 7386090368 నెంబర్‌కు ఫోన్ చేసి ఈనెల 26వ తేదీ లోపు నమోదు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎస్ఎన్ నాయుడు, రంగసాయి నాటక గ్రంధాలయం వ్యవస్థాపకులు బాదంగీర్ సాయి, అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు పద్మజా, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎల్లజీరావు తదితరులు పాల్గొన్నారు.


వార్త

## రిపోర్టర్లు కావలెను

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

— 35 ఏళ్ళ లోపు వయస్సు — స్థానికంగా నివాసం — డిగ్రీ

**రిపోర్టర్లు కావలెను**

అనంతగిరి ప్రాంతానికి రిపోర్టర్ కావలెను. అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 24-08-2022 బుధవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్లు 9848306312


# దేవదాయ, ధర్మదాయ శాఖ సీజీఎఫ్ కమిటీ నాన్ ఆఫీషియల్ సభ్యులుగా మలిరెడ్డి

విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త



రాష్ట్ర దేవదాయ, ధర్మదాయ శాఖ కామన్ గుడ్ ఫండ్(సిజిఎఫ్) కమిటీ నాన్ ఆఫీషియల్ సభ్యులుగా నగరానికి చెందిన మలిరెడ్డి వెంకట పాపారావును నియామకం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఛైర్మన్‌గా, దేవాదాయ, ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సభ్యులుగా, దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ సెక్రటరీ అండ్ ట్రెజరర్‌గా, టీటీడీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సభ్యులుగా వున్న ఈ కమిటీకి మలిరెడ్డి వెంకట పాపారావుతో పాటు మరో ఇద్దర్ని నాన్ ఆఫీషియల్ సభ్యులుగా ప్రభుత్వం నియామకం చేసింది. ఈ కమిటీ రెండు సంవత్సరాల్లో పదవులో వుంటోంది. కామన్ గుడ్ ఫండ్(సిజిఎఫ్) కమిటీ నాన్ ఆఫీషియల్ సభ్యులుగా నియామకమైన మలిరెడ్డి వెంకట పాపారావుకు పలువురు శాలువలతో సత్కరించి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు.

# 18 నుంచి శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు

## ఇస్కాన్ అధ్యక్షులు సాంబదాస్ ప్రభుజి




అల్లిపురం, ఆగస్టు 17, ప్రభాతవార్త

ఈనెల 18, 19, 20వ తేదీల్లో మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా ఇస్కాన్ చే శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు ఇస్కాన్ సాగర్‌నగర్ మందిరం ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ఇస్కాన్ సాగర్‌నగర్ అధ్యక్షులు సాంబదాస్ ప్రభుజి తెలిపారు. ఈ నేపధ్యంలో బుధవారం నగరంలోని ప్రముఖ హోటల్‌నందు విలేకరుల సమావేశం నిర్వహిం చారు. 18వ తేదీన సాయంత్రం యాపూర్ భక్త బృందం వారిచే భజన, సాయంత్రం 6 గంటలకు కృష్ణ లీల తెలుగు ప్రవచనం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, 19న శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని ఉదయం 4 గంటలకు మంగళహరతి, 9 గంటలకు దర్శన హారతి, అఖండ హరి నామసంకీర్తన ప్రారంభ మవుతాయన్నారు. సాయంత్రం 4 గంటలకు ఉట్లోత్సవం తర్వాత 4.30 నిమిషాలకు సోలో డాన్స్, గ్రూప్ డ్యాన్స్ పోటీలు ఉంటాయని, రాత్రి 8 గంటలకు శ్రీకృష్ణ జన్మాష్టమి విశిష్టతపై ప్రసంగం, రాత్రి 11 గంటలకు శ్రీకృష్ణ పరమాత్మునికి పాలు, పెరుగు, నెయ్యి, తేనే నీరు మొదలగు పంచామృతాలు 51 రకాలైన సుగంధ ద్రవ్యాలతో విశిష్టమైన మహాఅభిషేకం పుష్పాభిషేకము జరుగునన్నారు. 20వ తేదీ ఉదయం 10 గంటలకు దర్శన హారతి 10.30కు శ్రీల ప్రభు పాదుల వారి లీలామృతం 12.30కు నందోత్సవం శ్రీల ప్రభుపాదుల వారి విగ్రహాభిషేకం అనంతరం భక్తులకు మహాప్రసాద వితరణ, కనుక విశాఖవాసులందరూ విచ్చేసి శ్రీకృష్ణ భగవానుని దర్శించి భగవానుని కృపకటాక్షాలకు పాత్రులు కావలసిందిగా ఆయన కోరారు. అదేవిధంగా ఈ ఉత్సవాలలో ప్రత్యేక ఆకర్షణగా రాధాకృష్ణుల అలంకరణ నిలుస్తుందని వస్త్రాలను భరణాలను ఉత్తరప్రదేశ్‌లోని బృందావనం నుంచి ప్రత్యేక పుష్పాలంకరణ వుంటుందన్నారు. ఈ సమావేశంలో మాతాజి నితాయిసేవిని, ఇస్కాన్ పిఆర్ఓ ఫెస్టివల్ కోఆర్డినేటర్ ఎంవి రాజశేఖర్, ఇస్కాన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సమస్యలపై యువతకు అవగాహన కల్పించడం

## ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు నాయకత్వాన్ని అందిపుచ్చుకోవాలి- కోవిడ్ సమయంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సేవలు నిరుపమానం : ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి

అల్లిపురం, ఆగస్టు 17, ప్రభాతవార్త



ఫుడ్ సైన్స్‌లో ఇంటిగ్రేటెడ్ కోర్సు ఫుడ్‌టెక్నాలజీలో ఇంజనీరింగ్ కోర్సులను ప్రారంభించాలని ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి సూచించారు. గురువారం ఉదయం నిర్వహించిన వార్షిక బోర్డు ఆఫ్ స్టడీస్ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాదరెడ్డి మాట్లాడుతూ ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందన్నారు. గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియోను పెంపొందించే విధంగా దూరవిద్య కేంద్రం సేవలు విస్తృతం చేయడం ఆన్‌లైన్ కోర్సులను ప్రారంభించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపట్టిన నూతన విద్య విధానం 2020పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సకాలంలో పరీక్షలను నిర్వహించి, ఫలితాలను ఇవ్వడంతో విద్యార్థులు భారీ వేతనాలలో ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులతో పోటీ పడుతూ సైన్స్ ఆర్ట్స్ కళాశాలల విద్యార్థులు సైతం ఉద్యోగ అవకాశాలు సాధించారని వివరించారు. ప్రతీ విభాగ ఆచార్యులు పూర్వవిద్యార్థులతో అనుసంధానం అయి ఉండాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సైతం మాట్లాడటం ఎంతో అవసరమన్నారు. త్వరలో విదేశాలలో సైతం ఏయూ పూర్వవిద్యార్థులను భాగం చేస్తామన్నారు.నేటి తరం విద్యార్థులకు ఏయూ ప్రాముఖ్యత, విశిష్టతలను తెలియజేయాల్సిన అవసరం ఆచార్యులపై ఉందన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె సమత, రిజిస్ట్రార్ ఆచార్యవికృష్ణమెహన్, అకడమిక్ డీన్ ఆచార్య ఎన్ కిశోర్‌బాబు, ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# 48వ వార్డు కొండవాలు ప్రాంతంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కె కె రాజు

అల్లిపురం, ఆగస్టు 17, ప్రభాతవార్త



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 48వ వార్డు జై భారత్ నగర్ సచివాలయం జైభారత్‌నగర్ ప్రాంతంలో విశాఖ ఉత్తరనియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్రనెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు 48వ వార్డు ఇంచార్జి నీలి రవితో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎన్నడు లేనివిధంగా అధికారంలో ఉన్న ప్రభుత్వం నుంచి ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకు నేరుగా వెళ్ళి వాళ్ల సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నారని ఇటువంటి మంచి పనులు చేస్తున్న ప్రభుత్వాన్ని విమర్శించేందుకు లోకేష్ వాళ్ళ తొత్తులు బయలుదేరారని అన్నారు. దమ్ము ధైర్యం నిబద్ధత ఉంటే లోకేష్, టీడీపీ నాయకులు తమతో పాటు గడపగడపకు ప్రజల వద్దకు రమ్మని అన్నారు. ప్రజలు వద్దకు వస్తే ప్రజలు లోకేష్, టీడీపీ నాయకులను వెంటాడి కొడతారని కాబట్టి ఇప్పటికైన ఇంకిత జ్ఞానంతో వ్యవహరించి నిజాయితీగా రాజకీయాలు చేయ్యాలని లేకపోతే మీ స్థిరనివాసంకే పరిమితం అవ్వల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ అధ్యక్షులు పడి రమణ, గుజ్జు వెంకటరెడ్డి, కె పి రత్నాకర్, డైరెక్టర్లు ఆళ్ల శివగణేష్, 48వ వార్డు నాయకులు కర్రి రామారెడ్డి, రాంబాబు, పి పద్మా, పి అప్పారావు, నరేష్, శ్రీరామ్, హేమంత్, జయ, భారత్, భాస్కర్,సీనియర్ నాయకులు షేక్‌బాబ్జి, వసంతల అప్పారావు, నంబాలరాజేశ్, కె చిన్నా, సునీల్, పావని, సచివాలయం సిబ్బంది, వాలంటీరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఈగ నుంచి ఏనుగు వరకు కణాల పరిమాణం ఒకటే

## గీతం ఇన్సా వర్క్‌షాప్‌లో శాస్త్రవేత్తలు




రుషికొండ, ఆగస్టు 17 ప్రభాతవార్త

జీవ కోటిలో ఈగ నుంచి ఏనుగు వరకు శరీరంలోని కణాల పరిమాణం ఒకే విధంగా ఉంటూందని ఒక్క కణాల సంఖ్య మాత్రమే మారుతూ ఉంటుందని వీటి స్వభావాన్ని అర్థం చేసుకునేందుకు నిరంతరం పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయని టాటా ఇనిస్టిట్యూట్ ఫర్ జెనిటిక్స్ అండ్ సొసైటీ డైరెక్టర్ డాక్టర్ రాకేష్ మిశ్రా పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ బయోటెక్నాలజీ విభాగం ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమి (ఇన్సా) సంయుక్తంగా రెండు రోజుల పాటు రీసంట్ అడ్వాన్సెస్ ఇన్ జినామిక్స్ అండ్ ట్రాన్స్‌జెనిసిస్ అనే అంశంపై నిర్వహిస్తున్న జాతీయ స్థాయి వర్క్‌షాప్ లో బుధవారం ఆయనప్రసంగించారు. అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కణాల నిర్మాణాన్ని స్వరూప స్వభావాలను అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తున్నాము అన్నారు.ఈ సందర్భంగా తమ ప్రయోగశాలలో డ్రాసోఫిలా అనే ఈగ అండంపై జరిపిన పరిశోధన వివరాలను ఆయన వెల్లడించారు. కణ నిర్మాణం జన్యువుల విశ్లేషణ ద్వారా భవిష్యత్తులో జీవ రాశుల శరీర నిర్మాణాకి మూలాలను గుర్తించడం సాధ్యపడుతోందన్నారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రొఫెసర్ కృష్ణవేణి మిశ్రా మాట్లాడుతూ ఇమేజింగ్ టెక్నిక్ ఆధారంగా శరీరంలోని కణాల పనితీరును గుర్తించడంతో పాటు వివిధ రుగ్మతలకు ఔషధాలను తయారు చేసే పద్దతులు అందుబాటులోకి వచ్చాయన్నారు. సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సిసిఎంబి) శాస్త్రవేత్త డాక్టర్ ఇమ్రాన్ సిద్దికి భూమిపైన వృక్ష జాతుల ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులను ప్రస్తుత జన్యు పరిశోధనలను వివరించారు. కార్యక్రమంలో బయోటెక్నాలజీ విభాగం అధిపతి ప్రొఫెసర్ బి వీరేంద్రకుమార్, వర్క్‌షాప్ కోఆర్డినేటర్ డాక్టర్ జి వి శిరీష, సీనియర్ ప్రొఫెసర్లు ఎమ్ అనిత, డాక్టర్ పి కిరణ్మయి, తదితరులు పాల్గొన్నారు. నగరంలోని వివిధ కళాశాలకు చెందిన 150మంది విద్యార్థులు ఈ వర్క్‌షాప్‌కు హాజరయ్యారు

# వచ్చే ఏడాది ఫిబ్రవరి 9 నుంచి జరగనున్న 'అంతర్జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్' విజయవంతం చేయాలి




విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త

వచ్చే ఏడాది ఫిబ్రవరి 9నుంచి 12వ తేదీ వరకు నగరంలోని స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో జరగనున్న అంతర్జాతీయ కరాటే ఛాంపియన్ షిప్‌ను విజయవంతం చేసి విశాఖకు మంచిపేరు తీసుకురావాలని విశాఖ ఉత్తర నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త కెకె రాజు కోరారు. బుధవారం ఉదయం ఫోర్ట్ టౌన్ పోలీస్‌స్టేషన్ వెనుకనున్న సింధూర ఫంక్షన్ హాల్లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతర్జాతీయ క్రీడా పోటీలు నిర్వహించడంలో విశాఖ వున్న మంచిపేరును నిలబెట్టాలనా న్నరు. ఈ సమావేశంలో పాల్గొన్న సినీ నటుడు, కరాటే క్రీడాకారుడు సుమన్ మాట్లాడుతూ, ఆత్మ రక్షణకు బాగా ఉపయోగపడే కరాటే క్రీడను అందరూ ఆదరించాలని కోరారు. విజెఎఫ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ, అంతర్జాతీయ కరాటే పోటీలు విశాఖలో నిర్వహిస్తుండడం విశాఖ వాసులకు గర్వకారణమని, ఈ పోటీలకు విజెఎఫ్ తరపున అవసరమైన సహాయ సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటామన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో షియాన్ అనంతన్, మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, వైసీపీ నాయకులు ఆళ్ళ శివ గణేష్, ఆర్గనైజింగ్ కమిటీ చీఫ్ ఆర్గనైజర్ ఎస్‌పిఎండి నాయుడు, సభ్యులు ఎస్.కిషోర్, హేమంత్, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చిరంజీవి జన్మదిన సందర్భంగా డ్యాన్స్ పోటీలు



అల్లిపురం, ఆగస్టు 17, ప్రభాతవార్త

మెగాస్టార్ చిరంజీవి జన్మదిన సందర్భంగా విశాఖ జిల్లా మెగా స్టార్ చిరంజీవి యువత ఆధ్వర్యంలో డాన్స్ పోటీలను నిర్వహించారు శంకర్‌మఠం రోడ్డు కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి కాక ఇతర ప్రాంతాల నుండి కూడా అనేకమంది కళాకారులు పాల్గొన్నారు. ఈపోటీల్లో విజేత అయిన వారిని మెగాస్టార్ జన్మదిన రోజున విజయవాడలో సెమీఫైనల్స్ ఫైనల్స్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎస్ఎల్ ఎస్ క్రియేషన్స్ అధినేత కంచర్ల అచ్యుతరావు కుమారుడు సినీ హీరో కంచర్ల ఉపేంద్ర పాల్గొని విజేతలకు జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఉపేంద్ర మాట్లాడుతూ ఒడిస్సా ప్రాంతానికి చెందిన ప్రముఖ నాట్య కళాకారుని విష సర్పంకాటు గురై హస్పిటల్ పాలవడంతో వైద్య ఖర్చుల నిమిత్తం తమ సేవా సంస్థ తరుపున 25వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. పేద కళాకారులకు తమ వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటాయని మెగాస్టార్ జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసే కార్యక్రమాలకు తమ వంతు సహాయం ఉంటాయని అన్నారు. ముఖ్యంగా మెగాస్టార్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉత్తర నియోజకవర్గం పసుపులేటి ఉషాకిరణ్, జనసేన డాక్టర్స్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు బొడ్డేపల్లి రఘు అతిథులుగా పాల్గొని ప్రముఖులను సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్లాజీ, కార్యదర్శి శ్రీను, మీరా జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# బిచ్చగాడు మృతి



ఆరిలోవ, ఆగస్టు 17, ప్రభాతవార్త

జీవీయంసీ 12వ వార్డు పెదగదిలి శివాలయం వద్ద రోజు బిచ్చం అడుకునే సుబ్బారావు అనే వ్యక్తి గత కొంత ఆనారోగ్యం బాధపడుతూ బుధవారం కె.జీ.హెచ్ ఆసుపత్రిలో మృతిచెందారు. ఆరిలోవ సీ.ఐ. ఇమ్మాన్యుయేల్‌రాజు తెలిపిన వివరాలు మేరకు ఆనారోగ్యంతో బాధపడుతూ మతిస్థిమితం కోల్పోవడంతో స్థానికులు సహాయంతో చికిత్స నిమిత్తం కె.జీ.హెచ్ ఆసుపత్రికు తరలించారన్నారు. చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందినట్లు సీ.ఐ. తెలిపారు. అయితే మృతిచెందిన వ్యక్తి బంధువులు గాని, కుటుంబ సభ్యులు గాని ఎవరైనా ఇతన్ని గుర్తించి నట్లేయితే ఆరిలోవ పోలీసులకు సంప్రదించాలని కోరారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : అక్కరమాని విజయనిర్మల



ఆరిలోవ, ఆగస్టు 17, ప్రభాతవార్త

జీవీయంసీ 10వ వార్డు పరిధిలోగల ఇందిరానగర్‌లో బుధవారం వార్డు ఇంచార్జు జగ్గుపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వీఎంఆర్డీఏ చైర్‌పర్సన్, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల హాజరయ్యారు. అనంతరం ఆమె ప్రతి గడపకు వెళ్ళి ఇప్పటి వరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ పర్యటించారు. గత ప్రభుత్వ మాదిరి జన్మభూమి కమిటీలు కాకుండా వాలంటరీ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి నేరుగా ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తూ ప్రజా సంక్షేమమే జగనన్న ప్రభుత్వమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు, ఏపీ ఎడ్యుకేషనల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలెప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి,రాష్ట్ర అదనపు కార్యదర్శి చిర్ర రాజుకుమార్, కంటుబోతు తులసీరామ్, ఒమ్మి శ్రీను, నారాయణరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.


**BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**
# 31-31-21, Ground & 1st Floor, Sri Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

**O.A. No. 360/2020**

**Between:**
**Syndicate Bank, Chinnawaltair Branch,** Visakhapatnam District, represented by its Authorized officer... **Applicant Bank**

**And:**
1) **Sri Maddala Raja, S/o. M. Mahalakshmi Naidu,** residing at Flat No. 202, New Elegance Apartments, Near Baba Bazaar, Visakhapatnam-530017, PAN No: BAFPM5810G.
2) **Sri Nakka Durga Rao, S/o. N.Sivanarayana,** residing at Flat No. 202, Anand Bhavan, Prakasaraopeta, Visakhapatnam-530020, PAN No: ATXPN4016D.
**... Defendants**

**SUBSTITUTED SERVICE OF SUMMONS TO THE DEFENDANT NO. 1 AND 2 BY WAY OF PAPER PUBLICATION**

1. Whereas the applicant Bank has instituted an application U/S 19 of the Recovery of debts due to banks and Financial Institutions Act, 1993 against you for recovery of sum together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 am or at such time immediately thereafter according to the convenience of Tribunal on **16-09-2022** to answer the claim.
2. If you intended to file any documents you may file the same with a list along with the written statement
3. You should file the registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a pleader/Advocate duly instructed.
4. Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

**Given under my hand and seal of this Tribunal on this 16th day of August, 2022**

**Signature of the officer Authorized to issue Summons**



**BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**
# 31-31-21, Ground & 1st Floor, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, Andhra Pradesh State.

**O.A. No. 72/2021**

**Between:**
**Canara Bank, Chinnawaltair Branch (Former Syndicate Bank),** Visakhapatnam District, represented by its Authorized Officer
**... Applicant Bank**

**And:**
1) **Sri P. D. A. Srinivas Rao, S/o. Sri P Babu Rao,** residing at Flat No. 202, 2nd Floor, Andhra Residency, Near Tennis Park, North Extension Layout, Seethamadhara, Visakhapatnam-530016, PAN No: AG2PP6320P.
2) **Smt. P. Nooka Lakshmi, W/o. Sri P. D. A. Srinivas Rao,** residing at Flat No. 202, 2nd Floor, Andhra Residency, Near Tennis Park, North Extension Layout, Seethamadhara, Visakhapatnam-530016, PAN No: AOMPP5893E.
3) **Sri Vadamudula Satyam, S/o. (Late) V. Pydayya,** Residing at Door No. 32-11-9, Allipuram, Visakhapatnam-530020, PAN No: ACCPV1186G.
**... Defendants**

**SUBSTITUTED SERVICE OF SUMMONS TO THE DEFENDANT NO. 1 TO 3 BY WAY OF PAPER PUBLICATION**

1. Whereas the applicant Bank has instituted an application U/S 19 of the Recovery of debts due to banks and Financial Institutions Act, 1993 against you for recovery of sum together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 am or at such time immediately thereafter according to the convenience of Tribunal on **16-09-2022** to answer the claim.
2. If you intended to file any documents you may file the same with a list along with the written statement
3. You should file the registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a pleader/Advocate duly instructed.
4. Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

**Given under my hand and seal of this Tribunal on this 16th day of August, 2022**

**Signature of the officer Authorized to issue Summons**

## ఉత్తమ ప్రధానోపాధ్యాయునికి సన్మానం

పిఎం పాలెం, ఆగస్టు 17 ప్రభాతవార్త



రాష్ట్ర మంత్రివర్యులు విశాఖ జిల్లా ఇన్ చ్ఛార్జి మంత్రి విడదల రజనీ చేతుల మీదుగా ఇండిపెండెన్స్ డే ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు అందుకున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరపున తల్లిదండ్రుల కమిటీ తరపున ప్రధానోపాధ్యాయులు ఎం.రాజాబాబును ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల అదనపు ప్రధానో పాధ్యాయురాలు ఎ.జయప్రద, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ బుడుమూరి మీనా, ఉపాధ్యక్షులు కిల్లాన పోలినాయుడు, కో-ఆప్షన్ సభ్యులు పిల్లా సూరిబాబు, సభ్యులు ఇయ్యపు ఎర్రి నాయుడు, ఎం.స్వప్న, ఎం.శ్యామల, ఎన్.భవాని పాఠశాల పూర్వ విద్యార్థి పోతిన ప్రసాద్, ఉపాధ్యాయులు కొటాన శ్రీనివాస రావు, పైలా దేవుడు బాబు, ప్రకాష్ బాబు, సి.హెచ్. సునీతా తదితరులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు క్రమశిక్షణతో శతశాతం ఉత్తీర్ణత సాధించడానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు.

## కేంద్రమంత్రి మురళీధరన్‌ను కలిసిన ఎస్టీ కమిషన్ మెంబర్ లిల్లీ

పాడేరు, ఆగస్టు17, ప్రభాతవార్త



కేంద్ర విదేశీ వ్యవహారాలు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ వి.మురళీధరన్ విశాఖపట్నం కళావాణి ఆడిటోరియంలో ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ సభ్యురాలు జంప రంగి లిల్లీ సురేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సంద ర్భంగా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై లబ్దిదారులతో నిర్వహించిన ముఖాముఖిలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాధవ్ పాల్గొన్నారు.

## జగ్గంపేటలో గడపగడపకు మన ప్రభుత్వం

కోటవురట్ల(నర్సీపట్నం),ఆగస్టు17, ప్రభాతవార్త



కోటవురట్ల మండలంలో జగ్గంపేట గ్రామంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజైన పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారం దరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేయడం జరుగుతుందన్నారు. పార్టీకతీతంగా, అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. తొలుత కైలాసపట్నం గ్రామంలో జలజీవన్ మిషన్ పథకానికి ఎమ్మెల్యే గొల్ల బాబూరావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి దత్తుడు బాబు, మాజీ ఎమ్మెల్సీ డి.వి. సూర్యనారాయణరాజు, జెడ్పీటిసి ఉమాదేవి, పైల రమేష్, కోరుప్రోలు రమణ, గోవింద పాల్గొన్నారు.

## ఐదో తరగతి పాఠ్యపుస్తకంలో గిరిజన పండుగ

### హర్షం వ్యక్తం చేస్తున్న వైఎస్ఆర్‌టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమ్మిడీ సుబ్బారావు

డుంబ్రిగూడ, ఆగస్టు 17 ప్రభాతవార్త

ఐదో తరగతి తెలుగు పాఠ్యాంశానికి సంబంధించిన తెలుగు తోట పాఠ్యపుస్తకంలో ఇట్ ఈజ్ పండుగ (గిరిజన పండుగ) పాఠ్యాంశంలో చేర్చడం హర్షించదగ్గ విషయమని అల్లూరి సీతారామరాజు జిల్లా వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కమ్మిడి సుబ్బారావు అన్నారు. పాడేరు ఏజెన్సీ ప్రాంతంతో పాటు, మన్యం జిల్లాలలో ప్రతి ఏడాది ఏప్రియల్ చైత్రమాసంలో గిరిజనులు సాంప్రదాయబద్ధంగా ఆచార వ్యవహారాలు కనుగుణంగా అంగరంగ వైభవంగా గిరిజన పండుగ జరుపుకుంటారని ఆయన తెలిపారు. ఈ పండుగను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి, గౌరవించి ఐదవ తరగతి తెలుగు తోట పాఠ్యపుస్తకంలో ఇట్ ఇస్ పండుగ పేరుతో ఈ పాఠ్యాంశంలో చేర్చడం అభినందనీయమన్నారు. నేటి కంప్యూటర్ యుగంలో నాటి గిరిజన ఆచారాలు పండుగలు కనుమరుగవుతున్నాయని ఈ తరుణంలో గిరిజన పండుగలు భావితరాలకు గొప్పతనాన్ని తెలియజెప్పే విధంగా ఉండాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఓ గొప్ప నిర్ణయం తీసుకుని ఐదవ తరగతి పాఠ్యాంశంలో గిరిజన పండుగను చేర్చడం గొప్ప విషయమని ఆయన పేర్కొన్నారు. గిరిజనులపై ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో ఈ గిరి పండుగ పాఠ్యాంశమే నిదర్శనమని ఆయన అన్నారు. ప్రభుత్వ చర్య వలన భవిష్యత్తులో కూడా గిరిజన సంప్రదాయ పండుగలు కనుమరుగవడం జరగకుండా నేటి తరాలకు భవిష్యత్ తరాలకు కూడా గిరి పండుగలు ప్రాముఖ్యత ప్రాచుర్యం గుర్తుండి పోతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ అంశానికి వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమ్మిడి సుబ్బారావు అన్నారు. భవిష్యత్తులో కూడా గిరిజన ఆచార సాంప్రదాయ పాటించాలని తెలిపారు.

## స్వదేశీ మత్స్యకార సొసైటీ ఎన్నికల సంబంధించి సమావేశం

గొలుగొండ, ఆగస్టు 17 ప్రభాతవార్త



తాండవ రిజర్వాయర్‌లో మత్స్యకారులు అధ్యక్ష ఎన్నికకు అభ్యర్థి ఎంపిక గొలుగొండ మండలం పప్పు శెట్టిపాలెం గ్రామంలో వైసిపి నాయకులు జెడ్పీటీసీ సుర్ల వెంకట గిరిబాబు, మండల వైసిపి పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ ఆధ్వర్యంలో చైర్మన్ అభ్యర్థి ఎంపికకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మత్స్యకారులు నక్కా రమణను ఏకగ్రీవంగా ఆమోదించారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో వెనుకబడిన వర్గాల వారికి 25 శాతం సీట్లు

మాడుగుల ఆగస్టు 17 ప్రభాతవార్త



ఇకనుంచి ప్రవేట్ పాఠశాలలో 25% సీట్లను బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందిన పిల్లలకు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఎం.ఈ.ఓ బి.దేవుడమ్మ బుధవారం తెలిపారు. జీవో ఎంఎస్ నెంబర్ 129 ప్రకారం వెనుకబడిన వర్గాల చెందిన పిల్లల్ని ప్రైవేట్ పాఠశాలలో ఒకటవ తరగతిలో చేర్పవచ్చని చెప్పారు. ఇందుకు సంబంధించి ఉదయం 9గం.ల నుంచి సాయంత్రం 6గం.లకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. మరిన్ని వివరాలకు ఎం.ఈ.ఓ కార్యాలయాన్ని సందర్శించవచ్చని తెలిపారు.

## అవుట్ సోర్సింగ్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

పిఎం పాలెం, ఆగస్టు 17 ప్రభాతవార్త

విశాఖపట్నంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారం ఆదేశాల ప్రకారం విమ్స్‌లో వివిధ శాఖల్లో పోస్టులకు అవుట్ సోర్సింగ్ పద్ధతిలో మెరిట్, రిజర్వేషన్ ప్రకారం నియామకాలను జరుపుటకు అనుమతించిన కారణంగా ఆడియోలజిస్టు, బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్, సి.ఆర్మ్ టెక్నీషియన్, డాటా ఎంట్రీ ఆపరేటర్, ఫ్రంట్ డెస్క్ మేనేజర్, జూనియర్ అసిస్టెంట్, థియేటర్ అసిస్టెంట్ తదితర పోస్టులకు అర్హత గల అభ్యర్థులనుంచి దరఖాస్తులను కోరడమైనదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.కె.విజయలక్ష్మి తెలిపారు. మరిన్ని వివరాలకు హెచ్‌టిటిపి/విశాఖపట్నం.ఏపి.జిఒవి.ఇన్ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు.

## షిరిడీ సాయి ఆలయం నిర్మాణానికి శంకుస్థాపన

భీమునిపట్నం, ఆగస్టు 17 ప్రభాతవార్త



స్థానిక తగరపువలస విజయనగరం రహదారిపై అల్లుపేట దగ్గర జాతీయ రహదారి పక్కగా భారీ షిరిడీ సాయి ఆలయం నిర్మించేందుకు బుధవారం శంకుస్థాపన జరిగింది. భూమాత ఎండి తాళ్లూరి పూర్ణ చంద్రరామ దంపతులు ఆలయం నిర్మించేందుకు భూమి పూజ, వాస్తు హోమం నిర్వహించారు. జాతీయ రహదారికి అనుకుని ఎకరం స్థలంలో షిరిడీ సాయి ఆలయం నిర్మిస్తున్నారు. జాతీయ రహదారి పక్కగా ఆలయం అందరినీ ఆకట్టుకుంటుందని సంగివలస పోలమాంబ ఆలయం జాతీయ రహదారి పక్కగా ఉండడం నిత్యం సందర్శకులతో ఆలయం ఆదాయం జిల్లాలో రెండవ స్థానంలో ఉందని షిరిడీ సాయి ఆలయం జాతీయ రహదారి ప్రక్కగా భక్తులను ఆకట్టుకుంటుందని భూమాతకు చెందిన ప్రశాంతి విహార్‌లో ఆలయం నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా భూమాత మేనేజర్ తాళ్లూరి శివాజి, కిరణ్ శంకర్, జె.మోహన్, చంద్రమౌళి, గంగవరపు రమణ పాల్గొన్నారు.

## ఆ మాష్టార్ ... విద్యార్థులకు మెగాస్టార్...

### పూర్వ విద్యార్థులు మాష్టార్‌ని వెతికి పట్టుకుని సత్కారం

భీమునిపట్నం, ఆగస్టు 17 ప్రభాతవార్త



తమకు చదువు చెప్పిన మాష్టారు కాళ్ల వెంకటకృష్ణారావును నలభై సంవత్సరాలు తరువాత విద్యార్థులు గుర్తించి ఆయనను సత్కరించిన గొప్ప విషయం. భీమిలీకి చెందిన హిందీ మాష్టార్ కె.ఎస్.ఆర్ కృష్ణారావు గతంలో తూర్పు గోదావరి జిల్లా రాయవరం మండలంలో ప్రభుత్వ పాఠశాలలో హిందీ చెప్పేవారు. అప్పట్లో ఆయన విద్యార్థులను ఎంతో ప్రేమగా చేసేవారు. 1969 సమయంలో రాజమండ్రి వంతెన ప్రారంభించడానికి వచ్చిన ప్రధానమంత్రి ఇందిరాగాంధీకి హిందీ ఉపన్యాసం ఆయన తెలుగులోనికి అనువదించారు. అనంతరం వివాహం జరిగి మాష్టార్ భీమిలిలో స్థిరపడ్డారు. పద్మనాభం రెండవ విజయరామరాజు జూనియర్ కాలేజీలో లెక్చరర్‌గా పని చేశారు. గత పది సంలుగా ఆదర్శ హిందీ ప్రేమ మండలిలో హిందీ పరీక్షలకు వేల మంది విద్యార్థులకు ఉచిత శిక్షణ కూడా ఇచ్చారు. ఆయన దగ్గర చదువుకున్న విద్యార్థులు విశాఖపట్నంలో ఒక హోటల్‌లో సమావేశమై కృష్ణారావు దంపతులను ఘనంగా సత్కరించి మాష్టార్‌పై గౌరవాన్ని చాటుకున్నారు. విద్యార్థులు సీతారత్నం, సన్నా వెంకటలక్ష్మి, పోనిశెట్టి కనకదుర్గ, గంధం సత్యవాణి, నక్కా రామలక్ష్మి, సిహెచ్ దేవి తదితరులు భీమిలీ వచ్చి మాష్టార్‌ని తీసుకువెళ్లి ఘనంగా సత్కరించి ఆనందించారు. చదువుచెప్పిన మాష్టారుని మర్చిపోలేమని ఆయన ఎంతో ప్రేమగా విద్యార్థులకు చదువు చెప్పారని, మాష్టార్‌లోని మంచితనం ఆయనలో విద్య పట్ల శ్రద్ధ ఎంతో గొప్పవని విద్యార్థులు కొనియాడారు. నలభై సంవత్సరాల తర్వాత అప్పుడు చదువుకున్న విద్యార్థులు సమావేశమై తమని ప్రేమగా చూసిన హిందీ మాష్టార్‌ని గుర్తించి సత్కరించడం ఎంతో గొప్ప విషయమని స్థానిక జీవీఎంసీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని, మాష్టార్ సతీమణి వెంకట పద్మావతి అన్నారు.

## ఘనంగా వినాయకచవితి పందిరి రాట

భీమునిపట్నం, ఆగస్టు 17 ప్రభాతవార్త



బుధవారం 31న వినాయక చవితి సందర్భంగా బుధవారం మనకాళ్ల వీధి కుటుంబం రాంభుక్త ప్రసాద్ నాయుడు ఇంటి వద్ద ఘనంగా పం దిరి రాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటుభుక్త ముత్యాలరావు, మొకర పైడి సూర్యనారాయణ (రాజు), సంకురు భుక్త జోగారావు, మహిళలు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం అందజేత

మాడుగుల ఆగస్టు 17 ప్రభాతవార్త



మాడుగుల మండలం ఎం కోడూరు గ్రామం చెందిన సోమిరెడ్డి చిన్ననాయుడు పుష్ప దంపతుల మూడేళ్లు చిన్నారి ఇటీవల అనారోగ్య సమస్యలతో సతమతమవడంతో ఆమె వైద్యం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.62,000 ను మంజూరు చేయించి ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు బుధవారం ఆ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు తారువాలో గల ఉపముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో అందజేశారు. దీంతో బాధిత కుటుంబీకులు ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జి.సంజీవరావు, సహకార సంఘ అధ్య క్షుడు జి.రాజేష్, స్థానిక వైసీపీ నాయకులు చింత వెంకటనారాయణమూర్తి, పడాల అప్పల నరసయ్య, పడాల వెంకటరాజు, పి.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## క్వార్ట్జైట్ మైనింగ్ అనుమతుల పేరిట నిరుపేదలకు అన్యాయం

### దొడ్డి దారిన సహకరిస్తున్న అధికార్లపై చర్యలు తీసుకోవాలి

### -మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదరావు డిమాండ్

మాడుగుల ఆగస్టు 17 ప్రభాతవార్త



నిరుపేద సాగుదార్లకు అన్యాయం చేస్తూ.. కే.కోటపాడు మండలం మర్రివలసలో క్వార్ట్జైట్ మైనింగ్ అనుమతుల పునరుద్ధరణకు అధికార్లు ప్రయత్నాలు చేయడం అన్యాయమని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదరావు అన్నారు. ఈ మేరకు ఈ నెల 18న కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో ఇప్పటికే భూములు అనుభవిస్తున్న నిరుపేదలను అయోమయానికి గురిచేసే విధంగా అధికార్లు ప్రయత్నించడం సబబు కాదన్నారు. విశాఖకు చెందిన ఎం.ఎ.ఆర్. కుమారి పేరిట దాలివలస, మర్రివలస, పింద్రంగి గ్రామాల్లో 30 ఎకరాలకు పైగా భూముల్లో క్వార్ట్జైట్ ఖనిజ తవ్వకాల పునరుద్ధరణకు ప్రయత్నాల్లో ఇది భాగమని అన్నారు. ఇక్కడ ఏటా లక్షా 80 వేల మెట్రిక్ టన్నుల క్వార్ట్జైట్ ఖనిజ తవ్వకాల కోసం 2016 నుంచి ప్రయత్నిస్తున్నారని అన్నారు. 2016లో పర్యావరణ అనుమతులు లేకుండా ఇక్కడ తవ్వకాలు ప్రారంభించి, ఆ తరువాత పర్యావరణ అనుమతి కోసం దరఖాస్తు చేశారన్నారు. దీనిపై ఎన్విరాన్ మెంట్ అప్రైజల్ కమిటీ ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి చర్యలకు ఉపక్రమించగా లీజుదారు కోర్టు కేసు ద్వారా పెనాల్టీ కూడా కట్టారని అన్నారు. మైనింగ్ ప్రతిపాదిత ప్రాంతంలో పేదలు అనుభవిస్తున్న భూములను ప్రభుత్వ భూమిగా చూపించి మైనింగ్ లీజు, ప్లాన్‌లను పొందారని, ఇందుకు దొడ్డిదారిన సహకరించిన అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రజల్లో వచ్చిన వ్యతిరేకత మూలంగా తవ్వకాలు నిలిచిపోయాయని, పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో మరలా అనుమతులు పొందేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. సదరు భూముల్లో జీడిమామిడి తోటలు, ఇతర ఫలసాయాలపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు జిరాయితీ హక్కులు కల్పించి, పూర్తి న్యాయం చేసేవిధంగా ముందు అధికార్లు చర్యలు చేపట్టాలని పైలా ప్రసాదరావు డిమాండ్ చేసారు. అంతవరకూ మైనింగ్ ప్రతిపాదనలను విరమించుకోవాలని, ప్రజాభిప్రాయ సేకరణను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు.

## పైడితల్లమ్మ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



మాడుగుల, ఆగస్టు 17 ప్రభాతవార్త

మాడుగుల మండలం పోతనపూడి అగ్రహారంలో గ్రామ దేవత పైడి తల్లమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి బుధవారం భూమి పూజ నిర్వహించారు. గ్రామానికి చెందిన శ్రీనాథ్ నాగేశ్వరావు కుమారుడు రమేష్ తన తల్లి కనకలక్ష్మి జ్ఞాపకార్థం ఆలయ నిర్మాణానికి స్థలాన్ని విరాళంగా అందజేయడంతో బుధవారం గ్రామ సర్పంచ్ కోరుకొండ సాంబమూర్తి ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. గ్రామస్తులు దాతలు సహకారంతో సుమారు రూ.15 లక్షలతో ఈ ఆలయాన్ని నిర్మించినట్టు సర్పంచ్ తెలిపారు. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రహదారి కిరువైపులా దుకాణాలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు

చింతపల్లి (నర్సీపట్నం) ఆగస్టు 17 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని రహదారి కిరువైపులా దుకాణాలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. మేజర్ పంచాయితీ చింతపల్లి మండల కేంద్రంలోని బుధవారం నాడు నిర్వహించే వారపు సంత ప్రధాన రహదారికి ఇరువైపులా నిర్వహించడం వలన ట్రాఫిక్ సమస్య తీవ్రతరం కావడంతో వారపు సంతను మార్పు చేశారు. బుధవారం స్థానిక ఎస్సై మహ మ్మద్ అలీ, ఈవోపీఆర్డీ కొరుప్రోలు శ్రీనివాసరావుతో కలిసి మార్పు చేసిన సంతను ఆమె పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మైదాన ప్రాంతాల నుంచి వచ్చే వారు, స్థానిక వ్యాపా రస్తులు వారపు సంతలో రహదారికి ఇరువైపులా దుకాణాలు ఏర్పాటు చేసుకుంటే కఠిన చర్యలు తప్ప వన్నారు. ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యాపారస్తులు ఎంచుకున్న స్థలంలోనే దుకాణాలు నిర్వహించుకోవాలని, ప్లాస్టిక్ కవర్ల నియంత్రణకు సహకరించాలని లేని పక్షంలో అపరాధ రుసుముతో పాటు పంచాయితీ రాజ్ చట్టం ప్రకారం శిక్ష తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం మహిళా సంరక్షకురాలు వనగల రవణమ్మ, గ్రామ వాలంటీర్లు పోలోజు వరలక్ష్మి(సింధు) తదితరులు పాల్గొన్నారు.

## 19 నుంచి దుర్గమ్మ వారి ఆలయ ప్రారంభోత్సవ వేడుకలు

మాడుగుల ఆగస్టు 17 ప్రభాతవార్త



మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామంలో పునర్నిర్మాణం చేపట్టిన గ్రామదేవత శ్రీ దుర్గమ్మ వారి ఆలయ ప్రారంభోత్సవం కార్యక్రమాలు 19,20 తేదీల్లో నిర్వహించినట్టు ఆలయ కమిటీ బుధవారం తెలిపింది. ఈ సందర్భంగా ఆలయ పున: ప్రతిష్ట యంత్ర స్థాపన హోమాది కార్యక్ర మాలు ప్రత్యేక పూజలు కుంకుమ పూజలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కాబట్టి భక్తులందరూ హాజరై ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## విశాఖపట్టణం పోర్టు అథారిటీ ఆధ్వర్యంలో మ్యారీ టైం సదస్సు

విశాఖపట్నం, ఆగస్టు 17 ప్రభాతవార్త




కేంద్ర పోర్టులు షిప్పింగ్, జల రవాణా మంత్రిత్వ శాఖ సూచనల ను అనుసరించి విశాఖపట్టణం పోర్టు అథారిటీ ఆధ్వర్యంలో పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో మ్యారీ టైం సదస్సును నిర్వహించారు. పోర్టు సెక్టార్లో పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంలో మొదటి ప్రాజెక్టును నిర్మించి 25 ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా బుధ, గురు రెండు రోజుల సదస్సును విశాఖపట్నం పోర్టు అథారిటీ ఏర్పాటు చేసింది. కేంద్ర పోర్టు షిప్పింగ్, జల రవాణాశాఖ మంత్రి శర్బానంద్ సోనోవాల్, సహాయ మంత్రి శాంతను ఠాకూర్ బిజీ షెడ్యూల్ కారణంగా ఈ సమావేశంలో పాల్గొనలేక పోయారన్నారు. మరో సహాయ మంత్రి శ్రీపాద యశోనాయక్ తన ప్రారంభ ఉపన్యాసాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా కేంద్ర పోర్టులు షిప్పింగ్, జలరవాణా శాఖ సహాయ మంత్రి యశో నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం పోర్టు ఆధారిత అభివృద్ధికి కృత నిశ్చయంతో ఉందని సాగరమాల ప్రాజెక్టులో భాగంగా అనేక ప్రాజెక్టులను ప్రారంభిస్తుందని అంతర్గత జల రవాణా, స్మార్ట్ పోర్టు సిటీస్ పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంలోనే వినియోగంలోకి తీసుకురాగలుగుతామని అన్నారు. పోర్టు అథారిటీ చైర్మన్ కె రామమోహన్‌రావు మాట్లాడుతూ దేశంలో 20వేల కిలోమీటర్ల వరకు అంతర్గత జల రవాణాకు అవకాశాలు ఉన్నాయని ఇవి రోడ్డు రైలు మార్గాలకు ప్రత్యామ్నాయ అవకాశాలుగా ఉపయోగపడుతున్నాయని అన్నారు. జల రవాణా చేస్తున్న దేశాలలో భారతదేశం 19వ స్థానంలో ఉందని అన్నారు. మేజర్ మైనర్ పోర్టులలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం ఎంతో కీలకమైనదని అన్నారు. ప్రస్తుతం భారత ప్రభుత్వం ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం కింద సుమారు 55 వేల కోట్ల విలువైన 86 ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చింది. విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ కూడా రాబోయే కొద్ది సంవత్సరాలలో ల్యాండ్ లార్డ్ పోర్టుగా మారేందుకు అవసరమైన అన్ని అవకాశాలను వినియోగించుకుంటుందన్నారు. విశాఖపట్నం పోర్టు పిపిపి విధానంలో ఇప్పటికే ఆరు టెర్మినల్స్‌ను నిర్వహిస్తుందని చైర్మన్ వెల్లడించారు. మరో నాలుగు పిపిపి ప్రాజెక్టులు త్వరలో అందుబాటులోకి వస్తాయని అన్నారు. భారత వాణిజ్య పురోగతిలో ప్రైవేటు పెట్టుబడులను ఆకట్టుకునేందుకు పిపిపి విధానం ఎంతగానో దోహదపడుతుందని చైర్మన్ అన్నారు. సాగరమాల డెవలప్మెంట్ కంపెనీ, ఎస్బిఐ క్యాపిటల్ మార్కెట్స్ ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్, టా రీఫ్ అథారిటీ, ఏపీఎంబి, మార్ష్ ఇండియా లిమిటెడ్ ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొని వివిధ అంశాలపైన తమ అభిప్రాయాలను వెల్ల డించారు. ఈ కార్యక్రమంలో కస్టమ్స్ కమిషనర్ కే.ఇంజనీర్ రైల్వే డిఆర్ఎం అనూప్ కుమార్ విశాఖపట్నం పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, పోర్టు భాగస్వామ్యులు, ఏపీ మేరీ టైం బోర్డు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## జీకే వీధిలో పీవో రోణంకి గోపాలకృష్ణ ఆకస్మిక పర్యటన

గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) ఆగస్టు 17 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ సుడిగాలి పర్యటన చేశారు. కాఫీ ప్లాంటేషన్‌కు సంబంధించిన స్థల పరిశీలన నిమిత్తం పర్యటించిన ఆయన వివిధ కార్యాలయాలను, జికెవీధి కేంద్రంలో ఉన్నటువంటి గ్రామ సచివాలయాన్ని కూడా సందర్శించి హాజరు పట్టికను పరిశీలించి సచివాలయ సిబ్బంది గైర్హాజరుపై ఆరా తీస్తూ గైర్హాజరు అయినా సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. జీకేవీధి హెడ్ క్వార్టర్‌లోని సచివాలయ బిల్డింగ్ పనుల నిర్లక్ష్యంపై ఆరా తీస్తూ మారుమూల గ్రామాలలో సచివాలయ నిర్మాణాలను పూర్తయి ప్రారంభ దశకు సిద్ధమవుతున్న అప్పటికి, మండల హెడ్ క్వార్టర్‌లో ఇప్పటిదాకా గ్రామ సచివాలయ నిర్మాణం పూర్తి కాలేదని ఆలస్యం ఎలా జరుగుతుందో సంబంధిత అధికారులు పూర్తి సమాచారాన్ని సేకరించి త్వరగా నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే చిన్న అగ్రహారం పాఠశాలలో ఉపాధ్యాయుని నియమించే విషయంలో తక్షణమే విద్యాశాఖ అధికారులకు ఆదేశాలను ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.

## మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో గడప గడపకు కార్యక్రమం

గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) ఆగస్టు 17 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలం దేవరాపల్లి పంచాయితీలో మారుమూల ప్రాంతాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి నిర్వహించారు. వివరాల్లోకి వెళితే స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయినా ఇప్పటి వరకూ ఒక్క ఎమ్మెల్యే కూడా ఆ ఊళ్లెలకు వెళ్లలేదు తొలిసారి కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి వెళ్లి కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. ఆ పల్లెలకు వెళ్లిన తొలి ఎమ్మెల్యేగా రికార్డు సృష్టించారు. రహదారి సౌకర్యం కూడా లేని ప్రాంతాల్లో కొండలు, వాగులు, వంకలు దాటుతూ ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాల అమలు తీరు గురించి ఆరా తీశారు. ఇవే జీకేవీధి మండలం దేవరాపల్లి పంచాయితీ గోనలంక, దేవరాపల్లి, రామగడ్డ, మంగళపాలెం గ్రామాలు. ఈ గ్రామాలన్నీ నక్సలైట్ల ప్రభావం ఎక్కువగా ఉన్న పల్లెలు. అటువంటి గ్రామాలకు ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పోలీసుల హెచ్చరికలను బేఖాతరుల చేసి మరీ ఆ గ్రామాల్లో నిర్వహించి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. అదేదో గంటో రెండు గంటలో కాదు, తెల్లవారకముందే ఆ పల్లెల్లో వాలిపోయిన శాసన సభ్యులు మధ్యాహ్నం వరకూ అక్కడే ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్దిదారులకు ఎలా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. మొత్తంగా 246 గడపలను సందర్శించారు. ప్రతి గడపలోనూ భాగ్యలక్ష్మికి సాదర స్వాగతం లభించింది. స్థానికులు శాసన సభ్యురాలిని చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతాల్లో ఎమ్మెల్యే తిరగడమా? అంటూ ఆశ్చర్యానికి గురికావడం ఆ గ్రామాల వారి వంతు అయ్యింది. గిరిజనులు సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. అభివృద్ధికి దూరంగా ఉన్న ప్రాంతాలను కూడా ప్రగతి పథంలో నడిపించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వంలో ఎంపీపీటీ పి.కృష్ణమూర్తి, ఎంపీపీ బోయిన కుమారి, ఎంపిటీసీ నాగమణి, సీనియర్ నాయకులు మత్స్యరాజు, వైస్ ఎమ్‌పిపిలు ఆనంద్, దేముడు, వైఎస్ఆర్ సీపీ మండలాధ్యక్షులు లక్ష్మణ్ వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపిటీలు పాల్గొన్నారు.

## జీకేవీధిలో ఘనంగా ఏజీడబ్ల్యూజే వార్షికోత్సవం

గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) ఆగస్టు 17 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ 65 వ వార్షికోత్సవం జీకేవీధి మండలంలో పత్రిక మిత్రులతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గూడెం అద్దర వీధి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పెన్నులు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గూడెం మండల పత్రిక సంఘం ప్రెసిడెంట్ సాయం రమణ మాట్లా డుతూ విద్యార్థులంతా బాగా చదువుకొని మండలానికి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని పిల్లలకు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముక్కలి కామేశ్వరరావు జీకే వీధి మండలంలో మీడియా మిత్రులు సాయం రమణ (ఆంధ్రప్రభ), సురకత్తి లక్ష్మణ్ (ఈనాడు), పసుపులేటి రామ్మోహన్ (సాక్షి), బండి దారబాబు (ఆంధ్రజ్యోతి) మాధురి చంటి బాబు (పెన్ పవర్) సమిరెడ్డి విజయ్(వార్త), సాగిన లక్ష్మణ్ (జిల్లా వాణి), ఉమామహేశ్వరరావు (వి9 ఎలక్ట్రానిక్ మీడియా), బోండ్ల రాజ్ కుమార్(విశాఖ టుడే), సాగిన శివకుమార్ (ఉత్తర ప్రభ) పాల్గొన్నారు.

# సిఎం జగన్ మహోయజ్ఞం.. గిరిజనులకు గర్వకారణం

కొయ్యూరు, ఆగస్టు17, ప్రభాతవార్త



కొండపోడు భూములకై పట్టాలకొరకై ఏజన్సీలో గిరిజనరైతులు ఎన్నో ఏళ్లనుండి పోరాటాలు సాగిస్తుండటాన్ని గుర్తించిన సిఎంజగన్ ఓ మహోయజ్ఞంలా తలపెట్టి ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల పంపిణీచేయడం గిరిజనులకు నిజంగా గర్వకారణమని ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు అభివర్ణించారు. బుధవారం మండలంలోని ఎం.మాకవరంలో కొండపోడురైతులకు ఆర్ఓఎఫ్ఆర్పట్టాలను పంపిణీచేశారు. ఈ సంధర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లనుండి, ఎన్నో ప్రభుత్వాలు మారుతున్నా ఒక్క పట్టాకు కూడా నోచుకోనిరైతులు, వైసిపిప్రభుత్వంలో ఏ ఒక్కరికీ కాదనకుండా అర్హులైన ప్రతీఒక్కరికీ పట్టాలు పంపిణీచేస్తుండటంతో రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. సంక్షేమపధకాలు అమలుచేయడం, ఎన్నోగ్రామాలకు రహదారులు ఏర్పాటు చేయడం, చెక్ధ్యాంలు నిర్మించడం ఇవి అభివృద్ధికాదా?అని వారు ప్రతిపక్షాలను ప్రశ్నించారు. గిరిజనప్రాంత అభివృద్ధికోసం, మహిళల అభ్యున్నతికోసం ఎంతోపాటుపడుతున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, అరకు ఎంపి గొడ్డేటిమాధవి ఏజన్సీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కూడాచినతల్లి, రాజుబాబు, ఎంపిటిసి పొడుగురత్నం, విఆర్వో మరియమ్మ, నేతలు దూపంశ్రీను, ఊటాశ్రీను, సన్యాసిరావు, ధారమల్లేసు, వార్డుమెంబర్లు, సచివాలయసిబ్బంది, వాలం టీర్లు, పలువురురైతులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# జరిగేది అభివృద్ధి కాదా? సాగేది సంక్షేమం కాదా?

## వైసిపి ప్రజాప్రతినిధులపై విమర్శలు తగదు- మండల సర్పంచ్ల ఫోరం



కొయ్యూరు, ఆగస్టు17, ప్రభాతవార్త

ప్రస్తుతం జరుగుతున్నది అభివృద్ధి కాదా? ప్రజలందరికీ అందుతున్న పథకాలు సంక్షేమం కాదా? అని ప్రశ్నిస్తూనే పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి, అరకు ఎంపి గొడ్డేటిమాధవిపై కొంతమంది అనవసర విమర్శలు చేయడం మానుకోవాలంటూ మండల వైసిపిసర్పంచుల ఫోరం అధ్యక్షుడు ములిసినాయుడు హితవుపలికారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,ఎంపిమాధవిలు ఇద్దరూ ప్రారంభోత్సవాలు చేయడానికి, మంత్రులకు పుష్పగుచ్చాలు ఇవ్వడానికి తప్పా చేసేదేముందిలే..అంటూ ఆదివాసీజెఎసి రాష్ట్రవైస్ చైర్మన్ మొట్టడంరాజుబాబు పత్రికాముఖంగా ఎద్దేవా చేయడంపై మండలవైసిపి సర్పంచులఫోరం ఇలా స్పందించింది. ఎన్నోఏళ్లనుండి ఎన్నో ప్రభుత్వాలు మారినా చేయలేని అభివృద్ధిపనులు ప్రస్తుతం వైసిపిప్రభుత్వహయాంలో ఏజన్సీలో చురుగ్గా సాగుతున్నాయని, దీనిలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఎంపి మాధవి కృషి ఎంతో ఉందని అన్నారు. మహిళై ఉండికూడా ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి ఏజన్సీలోని అన్నిమారుమూల గ్రామాలను సైతం చుట్టుముట్టి వారిసమస్యలను తెలుసుకుని ప్రభుత్వం దృష్టిలో పెట్టారన్నారు. ఏజన్సీకి మెడికల్ కళాశాల మంజూరైనా, అభివృద్ధికోసం, మారుమూలగ్రామాల్లో తాగు,సాగునీరుకోసం, రహదారుల కోసం, విద్యుత్,వైద్యసౌకర్యాలకోసం ప్రత్యేకనిధులు మంజూరవుతున్నాయంటే అది ఎమ్మెల్యే,ఎంపిల కృషికాదా? అని ప్రశ్నించారు. జిఓనెం.97ని తీసుకువచ్చి, మైనింగ్కు వ్యతిరేకంగా పోరాడుతున్నారని, షెడ్యూల్డు ప్రాంతంలో గిరిజనహక్కులకు భంగం కలుగకుండా ఎప్పటికప్పుడూ చట్టసభల్లో ప్రస్తావిస్తూ కృషి చేస్తున్నారని సర్పంచులు గుర్తుచేసారు. గతంలో మారుమూల గ్రామాల పరిస్థితి, ప్రస్తుత వైసిపిప్రభుత్వహయాంలో మారుమూలగ్రామాల పరిస్థితి బేరీజువేయాలని కోరారు. విమర్శలు చేసేముందు వాస్తవమెంతో, అవాస్తవమెంతో తెలుసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చీడిపాలెం సర్పంచ్ నత్తూరు సోమన్నదొర, బకులూరు సర్పంచ్ పొట్టికశ్రీను, వైసిపినేతలు మర్రివాడ పొత్తూరు తాతారావు, వెలగలపాలెం సత్యనారాయణ, రత్నంపేట పాటిచిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# నర్సీపట్నం ఎపియుడబ్ల్యుజె 65వ వార్షికోత్సవం



నర్సీపట్నం, ఆగస్టు17, ప్రభాతవార్త

బుధవారం నర్సీ పట్నంలో ఎపియుడబ్ల్యుజె 65వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ డివిజన్ కేంద్రమైన నర్సీపట్నం స్కేటింగ్ ఫార్కులో మొక్కలు నాటారు. మున్సిపల్ చైర్పర్సన్ ఆదిలక్ష్మి, నర్సీపట్నంటౌన్ ఎస్ఐ గోవిందరావు, మున్సిపల్ వైస్చైర్మన్ గొలుసు నరసింహమూర్తి, ఆర్టీసిడిపో మేనేజర్ ధీరజ్, వైసిపిసీనియర్నేతలు జి.నాగేశ్వర్రావు, ముస్లింమైనార్టి స్టేట్డైరెక్టర్ ఛోటి, ఎపియుడబ్ల్యుజె రాష్ట్రఉపాధ్యాక్షులు పసుపులేటిరాము, జిల్లా అధ్యక్షుడు స్వామి, ఎలక్రానిక్ మీడియా అసోసియేషన్ రాష్ట్రసెక్రటరీ కిషోర్, నర్సీపట్నం ప్రెస్క్లబ్ జాయింట్సెక్రటరీ ప్రభాకర్, ఉపాధ్యక్షుడు రామకృష్ణ, ఎలక్రానిక్మీడియా అసోసియేషన్ నర్సీపట్నం ఏరియాఅధ్యక్షుడు విజయ్, సెక్రటరీ శ్రీనివాస్, ఎపియుడబ్ల్యుజె జిల్లాకార్యవర్గసభ్యులు అప్పారావు తదితరులు పాల్గొని సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

## పేదవాడి గుండెచప్పుడు తెలుసుకోవడానికి గడప గడపకు మన ప్రభుత్వం

7వపేజీ తరువాయి

దశకు చేర్చి ఇంకా కొన్ని అభివృద్ధి పనులు పూర్తి దశలో ఉన్నాయని తెలియజేశారు. ఇంకా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అత్యవసరంగా గ్రామ పంచాయితీ అభివృద్ధి పనులకు మరో ఇరవై లక్షలు రూపాయలు, జలజీవన్ మిషన్ కేంద్ర ప్రతి ఇంటికి త్రాగునీరు అందించుటకు ఒక కోటి రూపాయలు నిధులు మంజూరు చేసి తక్షణం పనులు జరిపించడానికి సంబంధిత అధికార్లకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే (యాదవ వీధి, ఎస్.సి.కాలనీ, యాతపేటలో గత పాలకుల నిర్లక్ష్యంతో ఎక్కడకి అక్కడ ఉన్న సమస్యలని తక్షణం ఒక ప్రత్యేక ప్రణాళిక ద్వారా వెనువెంటనే అభివృద్ధి పనులు చేపట్టుటకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం గ్రామ ప్రజలు, విద్యార్థులు, అధికార్లతో కలిసి వీధి వీధిన తిరుగుతూ ప్రతీ సమస్యను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వారి ద్వారా పరిష్కారం చూపుతామని, ప్రజలకు మరింత మెరుగైన ఫలితాలు, పరిపాలన సౌలభ్యం అందించడమే ధ్యేయంగా ప్రణాళిక పెట్టుకుని తగిన భరోసా కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మండల జెడ్పీటీసీ కర్రి సత్యం, దేవరపల్లి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు కెలవర్తి భాస్కరరావు, దేవరపల్లి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరె బాబూరావు, దేవరపల్లి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు కర్రి సూరినాయుడు, దేవరపల్లి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు రొంగలి నారాయణమ్మ, దేవరపల్లి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కిల్లాన శ్రీనివాసరావునాయుడు, దేవరపల్లి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఉపాధ్యక్షులు దాసరి సంతోష్ కుమార్, కాలిపాకాల పెద నాయుడు, పేదనందిపల్లి సర్పంచ్ సోమిరెడ్డి నర్సింహులు (నర్సియ్య), రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ వరదారెడ్డి సింహాచలం నాయుడు (డా.సింహాచలం నాయుడు) స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుల్లిపల్లి గంగునాయుడు రావాడ సూర్య నారాయణ గెడేల వెంకటరావు వేపాడ వెంకటరావు (వేపాడ వెంకటరావు), గెడేల సత్తిబాబు, ముద్దాడ అనిల్, కడుపుట్ల వినబాబు, బత్తిన నాగరాజు, వేపాడ అమృతరావు, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, కోఆప్టెడ్ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలను వెంటబెట్టుకుని పలు అంశాలపై తక్షణమే చర్యలు తీసుకొనేలా వీలుగా అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు.

## టిడ్కో గృహాలకు విద్యుత్ సౌకర్యం కల్పించండి

7వపేజీ తరువాయి

సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ లక్ష్మీశ మాట్లాడుతూ, చిలకపేటలో 64 టిడ్కో గృహ సముదాయాల్లో ఇప్పటికే 37 మంది లబ్ధిదారులు, సీవేర్స్ జంక్షన్లో 72 టిడ్కో గృహ సముదాయాల్లో 25 మంది లబ్ధిదారులకు బ్యాంకు రుణాలు మంజూరు చేయించామన్నారు. ఈ రెండు ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన పూర్తిచేశామని, మిగిలిన లబ్ధిదారులకు బ్యాంకు రుణాలు తీసుకొనేవిధంగా పూర్తిచేసి లబ్ధిదారులకు గృహాలు అప్పజెప్పాలని ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న లబ్ధిదారులకు విద్యుత్ మీటర్లు అమర్చుకొనేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తారకరామ నగర్ రోడ్డు పక్కన భవన నిర్మాణ వ్యర్థాలతో నిలిపి వున్న వాహనాలను గమనించారు. అవి ఏ ప్రాంతంలో డంపింగ్ చేస్తారో గమనించాలని, వారు ఎటువంటి అనుమతులు లేకుండా వ్యర్థాలను పారవేస్తే వారి వద్ద నుండి అపరాధ రుసుం వసూలు చేయాలని లేదా ఆ వాహనాన్ని సీజ్ చేయాలని పట్టణ ప్రణాళికాధికారులను ఆదేశించారు. నగరం భవన నిర్మాణ వ్యర్థాల వాలా పోట్ల రాత్రిళ్లు డంపింగ్ చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, అందుకు ప్రత్యేక స్క్వాడ్ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో సిఎంహెచ్ఓ డాక్టర్ కెఎస్ఎల్ శాస్త్రి, టిడ్కో ఎస్ఈ డిఎన్ మూర్తి, శ్రీనివాసవాడల్ల అమ్మవారి దేవస్థానం ఫ్లైఓవర్, 39వ వార్డు వైఎస్సార్సీపీ ఇన్చార్జి కొల్లి సింహాచలం, జీవీఎంసీ ఈఈలు డివి రమణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలకై ఉపాధ్యాయులు కృషి చేయాలి

## ఎమ్మెల్యే గొల్లబాబూరావు

నక్కపల్లి,ఆగస్టు17,ప్రభాతవార్త:



మండలంలోని ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా ఉపాధ్యాయులు చక్కని బోధన అందించాలని పాయకరావుపేట శాసన సభ్యులు గొల్లబాబూరావు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని నక్కపల్లి బాలుర హైస్కూల్, ఉపమాక శివారు అయ్యన్నపాలెం గ్రామంలో నాడు - నేడు పాఠశాలలో అదనపు భవనాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్లబాబూరావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా వేలాది కోట్ల రూపాయలు ఖర్చుచేసి ప్రభుత్వ పాఠశాలలు సుందరంగా తీర్చిదిద్దుతున్నారని, ఒక పక్క అభివృద్ధి చేస్తూనే మరొక పక్క అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, ఈవిధంగా విద్యను బలోపేతం చేస్తున్నారని, చదువుకున్న ప్రతీ ఒక్కరూ విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో ఈ ప్రభుత్వం ముందడుగు వేస్తుందని అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనిచేయడమే లక్ష్యంగా కృషిచేస్తున్నామని అన్నారు. [illegible]

# పారిశ్రామికవేత్తల చూపు ఏపీ వైపే

7వ పేజీ తరువాయి

ఇన్సులేటర్, సైనాప్టిక్స్ ల్యాబ్స్, స్టైరాక్స్ లైఫ్ సైన్స్, ఇషా రిసోర్సెస్ తదితర కంపెనీలకు ప్రభుత్వం భూములు కేటాయించిందని పేర్కొన్నారు. వందల కోట్ల పెట్టుబడులతో ఆయా కంపెనీలు వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నాయని ఆయన తెలిపారు.

## చంద్రబాబు, లోకేష్ల శకం ముగిసినట్టే

పచ్చకుల మీడియా ఎంతగా ప్రాకులాడుతున్నా ఫలితం శూన్యమని విజయసాయిరెడ్డి ఎద్దేవా చేశారు. జాకీలు, క్రేన్లు, భజనలన్నీ వేస్ట్ అని, ఇక చంద్రబాబు, లోకేష్బాబుల శకం ముగిసినట్లేనని ఆయన పేర్కొన్నారు. మంచి కార్యక్రమాలకు, ప్రజా ఉద్యమాలకు మీడియా దన్నుగా నిలవడం ఆనవాయితీ అని పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేకత మూటగట్టుకొని దివాళా తీసిన టీడీపీతో కుల మీడియా అతుక్కుపోయిందన్నారు. మీడియా రంగంలో 'కాస్ట్ బేస్ డే సపోర్టు' దేశంలో మరెక్కడా లేదని ఆయన తెలిపారు.

## పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలి

2021-22 సంవత్సరానికి దేశంలో వరి, మొక్క జొన్న, పప్పులు, నువ్వులు, నూనె గింజలు, చెరుకు తదితర పంటలు రికార్డు స్థాయి ఉత్పత్తి సాధించనున్నట్లు అంచనాలు తెలిపాయని, కేంద్ర ప్రభుత్వం ఆయా పంటలకు కనీస మద్దతు ధర కల్పించే దిశగా హామీ ఇవ్వాలని విజయసాయిరెడ్డి కోరారు. ఆయా పంటలతో పాటు ఇతర పంటలకు కూడా కనీస మద్దతు ధర పరిధిలోకి తేవాలని, అన్నదాతకు మేలు చేకూర్చాలని విజయసాయిరెడ్డి వివరించారు.

## మలేషియా దేశ టూరిజం ఆర్ట్స్ అండ్ కల్చరల్ మంత్రిని కలిసిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు

7వపేజీ తరువాయి

నడపవలసినదిగా కోరడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ మలేషియాల మధ్య ఏవిధంగా టూరిజం పెంచాలి అన్న విషయంపైన కూడా మాట్లాడటం జరిగింది. అంతేకాకుండా ఎక్కువ మంది టూరిస్టులు మలేషియా వెళ్ళడానికి వీలుగా వీసా ఆన్ ఎర్రివల్ను ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. అనంతరం మలేషియా దేశ టూరిజం ఆర్ట్స్ అండ్ కల్చర్ మంత్రి సంతరకుమార్ మాట్లాడుతూ ఈ విషయంపై సానుకూలంగా స్పందించి పాజిటివ్ డెసిషన్ తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. అతి త్వరలోనే విశాఖపట్నం తప్పక వస్తామని చెప్పారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముత్తంశెట్టి

7వపేజీ తరువాయి

త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల ఎంపీపీలు, జెడ్పిటిసీలు వైస్ యంపిపిలు, సర్పంచ్లు యంపిటిసిలు, ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీకి స్వచ్ఛ విశాఖ అంబాసిడర్గా హీరో సుమన్

7వ పేజీ తరువాయి



తేదీ నుంచి ప్లాస్టిక్ నిషేధం అమలు చేయడమైందన్నారు. తద్వారా ప్రజలను చైతన్య పరిచేందుకు అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నాయని సుమన్కు కమిషనర్ వివరించారు. ఇప్పటికే నగరంలో నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు ప్రజలు వినియోగించడం లేదన్నారు. ప్రత్యామ్నాయ వస్తువులైన వస్త్ర, కాగితపు, నార, చెక్క తదితర పర్యావరణహితమైన వస్తువులను ప్రజలు వినియోగిస్తున్నారని సుమన్కు వివరించారు. విశాఖ నగర ప్రజలకు సందేశాలు ఇచ్చి సేవలు అందించేందుకు నేను సైతం అంటూ అవగాహన, చైతన్య కార్యక్రమాలకు స్వచ్ఛ విశాఖ అంబాసిడర్గా జీవీఎంసీకి సేవలందిస్తానని, తద్వారా ప్లాస్టిక్ వస్తువుల నిర్మూలనకు సహాయ సహకారాలు అందించేందుకు అంగీకరించిన హీరో సుమన్కు కమిషనర్ లక్ష్మీశ ధన్యవాదాలు తెలుపుతూ పుష్పగుచ్ఛం అందించి, శాలువతో సత్కరించారు. అనంతరం హీరో సుమన్ మాట్లాడుతూ విశాఖ నగరానికి విచ్చేసిన వెంటనే నగరంలో ప్లాస్టిక్ను పూర్తిగా నిషేధించారన్న విషయం తెలుసుకొని ఆశ్చర్యపోయానన్నారు. ఇటువంటి బృహత్తర కార్య క్రమానికి శ్రీకారం చుట్టిన జీవీఎంసీ కమిషనర్ను కలవాలని జీవీఎంసీ కార్యాలయానికి వచ్చానని, కమిషనర్ను కలిసి ఆయనను అభినందించానని సుమన్ వివరించారు. స్వచ్ఛ విశాఖ అంబాసిడర్గా జీవీఎంసీ తనను గుర్తించినందుకు నా వంతు బాధ్యతగా విశాఖ నగరానికి ఎటువంటి సేవలైనా అందించేందుకు సిద్ధంగా వున్నానని హీరో సుమన్, కమిషనర్కు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఎస్ఎస్ వర్మ, సిఎంహెచ్ఓ డాక్టర్ కెఎస్ఎల్ శాస్త్రి, నిజీ షోటోకాన్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## డ్రాపౌట్స్ లేకుండా చూడండి - విద్యా ప్రమాణాలు మెరుగుపర్చండి

7వపేజీ తరువాయి

సేవలపై సంబంధిత అధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బంది సక్రమంగా స్పందించకపోతే ఐటిడిఏ పీఓ, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో వైద్యశిబిరాలు నిర్వహించడానికి ముందుగానే షెడ్యూలు సిద్ధం చేసుకుని ప్రకటించాలన్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన మెనూను పక్కాగా అమలు చేయాలన్నారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారాన్ని అందించాలన్నారు. డిప్యూటీ వార్డెన్లు విద్యార్థుల ఆరోగ్య బాధ్యతలు చేపట్టాలన్నారు. ఉపాధ్యాయులను, వాలంటీర్లును ఒకటికి పదిసార్లు గ్రామాలకు పంపించి విద్యార్థులు పాఠశాలలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు అనధికార గైర్హాజరైతే తీవ్రంగా పరిగణిస్తామని పేర్కొన్నారు. అవసరమైతే సెలవు పెట్టుకోవాలే గాని గైర్హాజరైతే సహించేది లేదని హెచ్చరించారు. అనికార గైర్హాజరును మోసపూరిత చర్యగా, నేరంగా పరిగణించి నేరుగా ముఖ్య కార్యదర్శికి నివేదించి సరెండరు చేయడం జరుగుతుందన్నారు. పనిచేసే వారిని ప్రోత్సహిస్తామని, పనిచేయని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాల సమస్యలను ప్రధానోపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా కలెక్టర్ స్పందిస్తూ గ్యాస్ బండలు, బియ్యం సకాలంలో సరఫరా చేయాలని జీసీసీ అధికారులను ఆదేశించారు. పాఠశాలలకు బల్క్గా సరఫరా చేసే పెరుగు 15 రోజులకు ఒక్కసారి కాకుండా రెండు మూడు రోజులకు ఒక్కసారి సరఫరా చేయిస్తామన్నారు. ఎక్కువ మంది విద్యార్థులను ఒకేసారి ఆసుపత్రికి తీసుకు వెళ్లాల్సిన పరిస్థితుల్లో అందుకు అయ్యే ఖర్చులను భరిస్తామన్నారు. సికిల్ సెల్ ఎనిమిరయా గుర్తిస్తే వారికి పింఛన్లు మంజూరుకు ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, 11 మండలాల సహాయ గిరిజన సంక్షేమాధికారులు, ప్రధానోపాధ్యాయులు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## సిమ్లా కార్పొరేషన్ను సందర్శించిన 'గ్రేటర్' మేయర్ బృందం

7వపేజీ తరువాయి

నిర్వహణ, వారు తీసుకుంటున్న జాగ్రత్తలు, తదితర అంశాలను సిమ్లా కార్పొరేషన్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారని మేయర్ వివరించారు. ముఖ్యంగా సిమ్లా ప్రాంతం కొండ ప్రాంతమైనందున అక్కడ ఇంటింటి చెత్త సేకరణకు ప్రతి ఇంటికి పారిశుధ్య కార్మికుడు వెళ్లి చెత్త సేకరిస్తారని తెలిపారు. 32 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న సిమ్లా ప్రాంతంలో తాగునీరు ప్రాజెక్టులు, పట్టణ ప్రణాళిక విభాగాల్లోని ప్లాన్లు మంజూరు చేయు విధానం, కొన్ని ప్రాంతాల్లో ఫ్రీ వెహికల్ జోన్లు పక్కాగా అమలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, వైఎస్సార్సీపీ ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాసరావు తదితర కార్పొరేటర్లు పాల్గొని, వారికి వున్న సందేహాలన్ని నివృత్తి చేసుకున్నారు. అనంతరం సిమ్లా సంప్రదాయ పద్దతుల్లో మేయర్ బృందానికి వస్త్ర టోపీలతో అలంకరించి పుష్పగుచ్ఛాలు పరస్పరం అందించుకున్నారు.

# అంతా.. భయం.. భయం..!

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

అందమైన నగరం.. ప్రశాంతతకు నిలయంగా చెప్పుకొనే విశాఖకు ఒక్కసారైనా రావాలని అభిలాషించే వాళ్లు ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో వారి అభిప్రాయాన్ని మార్చుకొంటున్నారు. హత్యలతో ప్రతిరోజు రక్తం ఏరులై పారడంతో విశాఖలో భయానక వాతావరణం నెలకొంటుంది. పోలీసుల ఆలోచనలకు అందకుండా నేరస్తులు ఇట్టే నేరాలకు పాల్పడుతూ ఖాకీలకు నిద్ర లేకుండా చేస్తున్నారు. కొన్ని రోజులుగా జరిగిన సైకో హత్యలను పోలీసులు చేధించిన కొన్ని గంటల వ్యవధిలోనే నగరంలో ఓ రౌడీ షీటర్ను అత్యంత దారుణంగా కత్తులతో గొంతు కోసి హత్య చేశారు. దీంతో మరో సారి పోలీసులు ఉరుకులు పరుగులు పెట్టారు. స్థానికుల సమాచారం మేరకు ఎంవిపి పోలీస్స్టేషన్ పరిధి, ఉషోదయ జంక్షన్, అనుపమ బార్కు బుధవారం మధ్యాహ్నం అప్పుఘర్కు చెందిన ఓ వ్యక్తితో పాటుగా మరో నలుగురు కలిసి మద్యం సేవించారు. అప్పటివరకు బాగానే ఉన్న వాళ్ళ మధ్య ఏం జరిగిందో తెలియదు గానీ అందరూ మద్యం సేవించి బయటకు వచ్చిన తర్వాత వారిలో నలుగురు కలిసి అప్పుఘర్కి చెందిన వ్యక్తిపై కత్తులతో దాడి చేసి గొంతు కోసి పరారయ్యారు. రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతూ ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకొన్న పోలీసులు క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్తో సంఘటన స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్ట్మార్టం నిమిత్తం కెజిహెచ్కు తరలించారు. ఇదిలా వుండగా హతుడు కాకినాడలో రౌడీషీట్ కల్గిన అనిల్గా గుర్తించారు. ప్రధాన నిందితుడు శ్యామ్గా కనుగొన్నారు? మిగిలిన ముగ్గురు నిందితుల వివరాలతో పాటుగా హత్యకు గల కారణాలపై ఎంవిపి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### పాత కక్షలే కారణాలు...!!


ఎంవిపి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం హత్యకు గురైన రౌడీషీటర్ అనిల్ను పాతకక్షల కారణంగా హత్య చేసినట్టు తెలుస్తోంది. హతుడు అనిల్ కాకినాడలో డ్రైవర్గా పనిచేస్తూ కొన్నాళ్ల క్రితం భార్య ఇద్దరు పిల్లలతో విశాఖలోని అప్పుగర్ ప్రాంతానికి వచ్చాడు. కాకినాడలో అనిల్పై రౌడీ షీట్ ఉంది. ఇదిలా వుండగా రెండేళ్ల క్రితం అదే ప్రాంతానికి చెందిన ఓ స్కూల్ బస్కి డ్రైవర్గా పనిచేస్తున్న శ్యామ్కి అనిల్కి మధ్య గొడవలు జరిగినట్టు తెలిసింది. దాంతో శ్యామ్ పాత కక్షల కారణంగా అనిల్కళ్ళల్లో కారం కొట్టి హత్యాయత్నానికి పాల్పడినట్టు తెలిసింది. ఆ తర్వాత పాత గొడవలు మరిచిపోయి తనతో కలిసిపోవాలని అనిల్ను శ్యామ్ కోరగా ఇద్దరు స్నేహితులుగా చెట్టాపట్టాల్ వేసుకొని తిరిగినట్టు సమాచారం. ఇదిలా వుండగా మంగళవారం శ్యామ్ స్నేహితులతో అనిల్ గొడవ పడి వాళ్ళను కొట్టినట్టు తెలుస్తోంది. దీంతో అనిల్తో తనకున్న పాత గొడవలను ఆపై తన స్నేహితులపై జరిపిన దాడిని దృష్టిలో పెట్టుకొన్న శ్యామ్ పథకం ప్రకారం బుధవారం ఉషోదయ జంక్షన్ వద్ద అనిల్ను హత్య చేసినట్టు తెలుస్తోంది. అన్నీ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని ద్వారకా ఏసీపీ మూర్తి మీడియాకు తెలిపారు. అనిల్ను ఏ కారణాలతో హత్య చేశారన్నది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

### పోలీసుల అదుపులో ప్రధాన నిందితుడు..?

రౌడీషీటర్ అనిల్ను కత్తులతో గొంతు కోసి హతమార్చిన నిందితుల్లో ప్రధాన నిందితుడు శ్యామ్ను టాస్క్ఫోర్స్ పోలీసులు చాకచక్యంగా గాలించి అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. ఈ హత్యలో శ్యామ్తో పాటుగా మరో ముగ్గురు నిందితుల ప్రమేయం ఉన్నట్టు తెలుస్తోంది. వాళ్ళను కూడా కనిపెట్టే పనిలో ప్రత్యేక బృందాలు కృషి చేస్తున్నాయి.

# ఎరువుల దుకాణంపై విజిలెన్స్ దాడులు - ఎరువులు సీజ్

నక్కపల్లి,ఆగస్టు17,ప్రభాతవార్త:



మండలంలోని పలుచోట్ల ఉన్న ఎరువుల దుఖాణాలను విజిలెన్స్ అధికారులు బుధవారం ఈ దాడులు నిర్వహించారు. చీడిక శివారు కొత్తూరులో ఉన్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ట్రేడర్స్ దుఖాణంపై దాడులు నిర్వహించగా, దుఖాణంలో ఉండాల్సిన సరుకు కంటే అదనంగా 26 బస్తాలు ఉన్నాయని వ్యవసాయాధికారి కె.ఉమాప్రసాద్ ఆధ్వర్యంలో విజిలెన్స్ ఇన్స్పెక్టర్ సి.హెచ్.తిరుపతిరావు గుర్తించారు. వీటి విలువ లక్షా 79వేలరూపాయలు ఉంటుందని చెబుతూ, అదనంగా ఉన్న 18 మెట్రిక్ టన్నుల ఎరువులను సీజ్ చేశారు. ఎరువుల దుఖాణాలపై విస్తృతంగా దాడులు నిర్వహించామని ఇన్స్పెక్టర తిరుపతిరావు స్థానిక విలేఖరులకు తెలిపారు. ఏఈఓ సత్యనారాయణ, వ్యవసాయ సహాయకురాలు షేక్ రుపియా ఉన్నారు.

# ఘనంగా ఏపీయూడబ్ల్యూజే వార్షికోత్సవం

యలమంచిలి, ఆగస్టు 17 ప్రభాతవార్త




ఏపీయూడబ్ల్యూజే 65వ వార్షికోత్సవాన్ని గొలుగొండ మండల కృష్ణదేవిపేటలో బుధవారం యూనియన్ సభ్యులు ఘనంగా జరిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు ఎన్.హరిప్రవీణ్ చేతుల మీదుగా రోగులకు పాలు, పండ్లు, రొట్టెలను సభ్యులు అందజేశారు. పాత్రికేయుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న ఏపీయూడబ్ల్యూజే బలోపేతానికి సభ్యులంతా కృషి చేయాలని నర్సీపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎస్.నానాజీ(సాక్షి) కోరారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సింగంపల్లి చిన్నయ్య నాయుడు (లీడర్), ప్రెస్ క్లబ్ కార్యదర్శి ఎ.వరహాలరాజు(ఆంధ్రజ్యోతి), సహాయ కార్యదర్శి కె.శ్రీను(లీడర్), వి.రమణ (ఈనాడు), జె.నరసింహమూర్తి(విజన్), కె.కొండలరావు(ప్రజాశక్తి), నర్సింగరావు(విశాఖ టుడే), పి.రమణ (విజన్), ఎ.దుర్గాప్రసాద్ (ఆంధ్రపత్రిక), జి.వరహాలు (న్యూస్వన్), ఎ.వరహాలు (జ్యోతి), ఎన్.అప్పలరాజు(గరుడ న్యూస్), డి.శివ(పెన్పవర్) ఏపీయూడబ్ల్యూజే వార్షికోత్సవంలో పాల్గొన్నారు.

# డివిజనల్ డెవలప్మెంట్ అధికారిగా ఉదయశ్రీ

నర్సీపట్నం, ఆగస్టు 17 ప్రభాతవార్త



డివిజనల్ డెవలప్మెంట్ అధికారిగా ఉదయశ్రీ పదోన్నతిపై నర్సీపట్నం డివిఎల్డిఓగా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. గతంలో వారు, మాకవరపాలెం, యలమంచిలి, మునగపాక మండలాల్లో ఎంపిడిఓగా పనిచేశారు. తన ఉత్తమ సేవలకుగాను పలుమార్లు కలెక్టర్ల నుండి ఉత్తమ ప్రతిభా పురస్కారాలు పొందడం జరిగింది. డిఎల్డిఓ బాధ్యతలు స్వీకరించిన వీరిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జయమధురి, ఏపి పంచాయితీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సత్తిబాబు, జిల్లా కౌన్సిల్ సభ్యులు నాగేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామకృష్ణ, కార్యాలయ సిబ్బంది కలసి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది.

# హెచ్ఎన్టిసిలను అభివృద్ధికి కార్యచరణ ప్రణాళికలు : ఐటిడిఏ పీఓ

పాడేరు, ఆగస్టు 17 ప్రభాతవార్త



ఐటిడిఏ పరిధిలోని హెచ్ఎన్టిసిల అభివృద్ధికి కార్యచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఐటిడిఏ పీఓ రోణంకి గోపాలకృష్ణ ఆదేశించారు. బుధవారం ఆయన కార్యాలయంలో ఉద్యానవన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతపల్లి, అరకువ్యాలీ మండలం కొత్తవలస హెచ్ఎన్టిసిలతో ఔషధ మొక్కలు, ఉద్యాన వన తోటలు, మిరియాల నర్సరీల పనులు ప్రారంభించాలని ఆదేశించారు. భూమి సదును పనులు చేయాలని పేర్కొన్నారు. నర్సరీలకు అవసరమైన నీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పాలీహౌస్లు నిర్మాణపు ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. కొత్తవలస హెచ్ఎన్టిసి భూములపై సమగ్రమైన సర్వే చేసి నివేదిక సమర్పించాలని అరకువ్యాలీ తహశీల్దార్ను ఫోనులో ఆదేశించారు. హెచ్ఎన్టిసిలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, సాంకేతిక ఉపకరణాలు అందిస్తామన్నారు. గిరిజన రైతులకు అవసరమైన ఉద్యాన మొక్కలు పెంచి రైతులకు సరఫరా చేస్తామన్నారు. నర్సరీల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. ఉద్యాన వన అధికారులు నర్సరీలను సందర్శించి తగిన సలహాలు, సూచనలు అందించాలన్నారు. ఈ సమావేశంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం.వెంకటేశ్వరరావు, జిల్లా ఉద్యాన వన అధికారి ఎ.రమేష్కుమార్రావు, పిహెచ్ఓఎన్ శరత్, పిఎఓ కె.ఝాన్సీలక్ష్మి, ఉద్యానవన అధికారులు ఎల్.బొజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యకు పాల్పడిన డిగ్రీ విద్యార్థిని

## నాగరత్నం కుటుంబానికి ఎబివిపి - జీఎస్యు ఆర్థిక సహాయం

పాడేరు, ఆగస్టు17, ప్రభాతవార్త



పాడేరు మండలం వంట్లమామిడి గ్రామానికి చెందిన పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థిని నాగారత్నం ఆత్మహత్య చేసుకొని చనిపోయిన విషయం తెలిసిందే. తన అంత్యక్రియలు కూడా అంతా తామై నిర్వహించారు. అయితే నాగరత్నం కార్యానికి కూడా ఏబీవీపీ నాయకులు అల్లంగి మహేష్, బిసాయ్, కామరాజు, సీసా సత్తిబాబు కిముడు మల్లేష్ బుజ్జి బాబు జిఎస్యు నాయకులు వెచ్చంగి నానిబాబు, డేవిడ్ అధిక సంఖ్యలో డిగ్రీ కళాశాల విద్యార్థులు కార్యంలో పాల్గొని తమతో కలిసి చదివిన ఓ మంచి విద్యార్థిని కోల్పోయామని, తమ సంతాపాన్ని మరోసారి తెలియజేశారు. అనంతరం విద్యార్థులు అందరూ రెండు బస్తాల బియ్యం, విద్యార్థిని కుటుంబానికి రూ.3000 ఆర్థిక సహాయం చేశారు. వంట్ల మామిడి జంక్షన్ వద్ద విద్యార్థిని జ్ఞాపకార్థంగా బెంచీలు ఏర్పాటు చేస్తున్నట్లు విద్యార్థి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిఎస్యు నాయకులు, గ్రామ పెద్దలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బావిలో పడి యువకుడు మృతి



పాడేరు, ఆగస్టు17, ప్రభాతవార్త

పాడేరు మండల బరిసింగి గ్రామానికి చెందిన కుర్ర బోయిన జనార్దన్ (24) గత మూడు సంవత్సరాల నుండి మతిస్థిమితం లేక ఇంటి వద్ద వుండకుండా తిరుగుతూ మంగళవారం మధ్యహ్నం సుమారు 2 గంటల సమయంలో జి.ముంచంగుపుట్టు గ్రామం వద్ద రోడ్ పక్కన వున్న బావిలో ప్రమాదవసాత్తు జారి పడి మరణించాడని పాడేరు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు తెలిపారు. మృతుడు తండ్రి కొండబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించామని ఎస్ఐ పేర్కొన్నారు.

# టి.నగరపాలెంలో గడపగడపకు ప్రభుత్వం

## అయిదు గంటలు తిరిగిన శాసనసభ్యులు

## -మహిళలు హారతులు పట్టి శాసనసభ్యునికి నీరాజనాలు

భీమునిపట్నం, ఆగస్టు 17 ప్రభాతవార్త



భీమిలి మండలం టి.నగర పాలెంలో శాసన సభ్యులు అవంతి శ్రీనివాసరావు బుధవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు, అయిదు గంటలు ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ పొట్నూరు ఛాయగౌతమ్ ఎంపీటీసీ పల్లా నీలిమ, పొట్నూరు చంద్రశేఖర్ పల్లా సన్యాసి రావు వెంట రాగా శాసన సభ్యులు అవంతి శ్రీనివాసరావు, టి.నగర పాలెంలో ప్రతీ3 ఇంటికి వెళ్లారు. మహిళలు ఎంతో ఆనందంతో శాసనసభ్యులు అవంతికి హారతులు పట్టి స్వాగతం పలికారు. ప్రతీ ఇంటి మహిళలు జగనన్న పథకాలు అందాయని కుటుంబాలు బాగు పడ్డాయని జగనన్నకు ఓటు వేస్తామని చెప్పారు. ఒక మహిళ తనకు ఇల్లు లేదని చెప్పగా శాసన సభ్యులు వెంటనే తహశీల్దార్ని పిలిచి స్థలం కేటాయించాలని ఆదేశించారు. ప్రజలు ఏ సమస్య చెప్పినా శాసనసభ్యులు ఎంతో శ్రద్ధగా విని సమస్యను వెంటనే పరిష్కరించాలని గ్రామంలో మొత్తం జగనన్న ప్రభుత్వంలో ఆనందంగా ఉన్నామని శాసనసభ్యులు ఎంతో ఓపికగా సమస్యలను వింటున్నారని చెప్పారు. పార్టీ నాయకులు ఎంపీపీ వీసంరాజు, జెడ్పీటీసీ జి.వెంకటప్పడు, జి.శ్రీను, దాట్ల పెదబాబు, ఎఎంసి చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ, జి.తాతినాయుడు, జివి.నారాయణ, పొట్టి రమణ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కెసిఆర్ ప్రధాని మాటలను వక్రీకరించారు

## ఎనిమిది సంవత్సరాలలో ప్రజలకు చేసింది ఏమిటి?: డి.కె.అరుణ



**హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రధానమంత్రి నరేంద్రమోడి మాటలను కూడా వక్రీకరించారని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ మండి పడ్డారు. ప్రజలకు కెసిఆర్ అన్ని అబద్దాలే చెప్తున్నారన్నారు. బుధవారం జుబ్లిహిల్స్‌లోని తన నివాసంలో ఆమె మాట్లాడారు. దేశంలో తెలంగాణ తప్ప మరే రాష్ట్రం బాగుపడలేదని తండ్రికొడుకులు గప్పాలు కొడుతున్నారన్నారు. ఎనిమిది సంవత్సరాలలో ప్రజలకు చేసింది ఏమిటని ప్రశ్నించారు. 1200 మంది అమరుల త్యాగాల మీద గద్దెనెక్కారన్నారు. మీరు చేసిన మోసాలకు ప్రజలు గద్దె దించాలని చూస్తున్నారన్నారు. ఆ భయంతో నోటికి వచ్చినట్లు వాగుతున్నారన్నారు. కుర్చీ కాపాడుకునే యావ తప్పితే ఈ అయ్యా కొడుకులకు వేరే ధ్యాస లేదన్నారు. ఇంతకు ముందు ప్రధాని మోడి మిత్రువు, ఇప్పుడు శత్రువు ఎలా అయ్యారన్నారు. తెలంగాణ శత్రువు మోడి అని కామెంట్స్ చేస్తావా? అన్నారు. మీరు చేసే దోపిడికి అడ్డు చెప్పకుంటే మిత్రుడు, లేదంటే శత్రువా అన్నారు. కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా కోయిల్ సాగర్ అన్ని మీరే పూర్తిచేశారా అన్నారు. పాలమూరు, రంగారెడ్డి ఎందుకు పూర్తిచేయలేదన్నారు. కాళేశ్వరం పూర్తిచేస్తే, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఎందుకు పూర్తిచేయట్లేవన్నారు. కెసిఆర్ ఒక జూటాకోర్ అన్నారు. కాళేశ్వరం నీళ్లను కోటి ఎకరాలకు నీళ్లు ఇచ్చావా అన్నారు. నీకుటుంబ బంగారు మయం అయిందని, ప్రజలకు అప్పులు మిగిలాయన్నారు. ఎవరికోసం అప్పులు చేశావ్ కెసిఆర్ అంటూ డికె అరుణ ప్రశ్నించారు. లక్షల కోట్లు కమీషన్లు మింగాడు కెసిఆర్ అన్నారు. అవన్నీ కెసిఆర్ కట్టాలని, ప్రజలపై భారం వేస్తే ఊరుకోం అన్నారు. టిఆర్ఎస్‌కు ఆదరణ దక్కడం లేదని జీర్ణించుకోలేక బిజెపి గ్రాఫ్ పెరుగుతుందని మా నేతలపై దాడులు చేస్తున్నారన్నారు. పాలన చేతకాకపోతే దిగిపోవాలన్నారు. పాలమూరు రంగారెడ్డి విషయంలో జగన్‌తో ఏం ఒప్పందం చేసుకున్నారోచెప్పాలన్నారు. పక్క రాష్ట్రం వాళ్లు సంగమేశ్వరం ప్రాజెక్టులు ఎలా పూర్తిచేశారన్నారు. వాళ్లకు కేంద్రం అడ్డుచెప్పలేదని, కానీ పాలమూరు రంగారెడ్డికి కేంద్రం అడ్డు చెప్పిందా అంటూ ప్రశ్నించారు. జగన్‌కు అమ్ముడుపోయావన్నారు. అసమర్ధ, అవినీతి కుటుంబ పాలన చూసి ప్రజలకు ఇంటికి పంపించేందుకు సిద్ధమయ్యారన్నారు.

## సిఎం నిర్లక్ష్యం వల్లే దక్షిణ తెలంగాణ ఎడారిగా మారింది: మాజీ మంత్రి చంద్రశేఖర్

**హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ నీళ్లు తరలించుకుంటూ పోతుంటే సిఎం కెసిఆర్ ఎందుకు మౌనంగా ఉన్నారో అర్థం కావడం లేదని, కెసిఆర్ నిర్లక్ష్యంగా కారణంగానే దక్షిణ తెలంగాణ ఎడారిగా మారిందని మాజీ మంత్రి చంద్రశేఖర్ మండి పడ్డారు. బుధవారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సిఎం కెసిఆర్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాళేశ్వర ప్రాజెక్టు కమిషన్ ఫైలు కెసిఆర్ ఎక్కడ దాచారో కేంద్రం వద్ద సమాచారం ఉందన్నారు. వికారాబాద్ ప్రాంతానికి ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా కెసిఆర్ అమలు చేయలేదన్నారు. ఉచిత ఎరువులు ఇవ్వటానికే పుట్టానన్న కెసిఆర్, రైతులను మోసం చేశారన్నారు. కెసిఆర్ కుటుంబం మాత్రమే ఉద్యమం చేస్తే తెలంగాణ రాలేదన్నారు. ఉద్యమ దొంగలను పక్కన పెట్టుకుని కెసిఆర్ రాజ్యం ఏలుతున్నారన్నారు. బంగారు తెలంగాణ నటానికి కెసిఆర్‌కు సిగ్గుపడాలన్నారు. ఇళ్ల నిర్మాణం కోసం కేంద్రం ఇచ్చిన నిధులను కెసిఆర్ కుటుంబం దాచుకుంటున్నారు. బిజెపి కార్యకర్తలపై టిఆర్ఎస్ చేస్తున్న దాడులను ఖచ్చితంగా బదులు తీర్చుకుంటామన్నారు. ప్రధాని మోదికి ముఖం చూపించే ధైర్యం లేకపోవడంతోనే కెసిఆర్ నీతి అయోగ్ సమావేశానికి వెళ్లలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో కెసిఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందన్నారు.

## నేను సోనియాకు ఏజెంట్‌ని...ఎవరికి కాదు

### మర్రిశశిధర్‌రెడ్డి వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన ఠాగూర్

**హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** కాంగ్రెస్ సీనియర్ మర్రిశశిధర్‌రెడ్డి ఆ పార్టీ రాష్ట్రవ్యవహారాల ఇంచార్జ్ మణికం ఠాగూర్‌పై చేసిన వ్యాఖ్యలకు ఠాగూర్ కౌంటర్ ఇచ్చారు. రేవంత్‌రెడ్డికి ఠాగూర్ ఏజెంట్‌గా వ్యవహరిస్తున్నారంటూ మర్రి శశిధర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ఠాగూర్ స్పందిస్తూ తాను సోనియాగాంధీకి మాత్రమే ఏజెంట్‌నని, మరెవరికి కాదన్నారు. టిపిసిసిచీఫ్ కెప్టెన్ మాత్రమేనన్నారు. నేతల కంటే పార్టీయే ముఖ్యమన్నారు. తెలంగాణ పరిస్థితులను సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలు తెలుసుకుంటున్నారన్నారు. తాను కాంగ్రెస్ అధిష్టానానికి, రాష్ట్రానికి మధ్య వారధిలాంటి వాడినన్నారు. ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తనకు సన్నిహితుడని, తన నివాసానికి ఆహ్వానించి బిర్యానీతో విందు ఇచ్చారన్నారు. బిజెపి లోకివెళ్లిన వారే తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్‌గా ప్రియాంకగాంధీ వస్తే సంతోషమేనన్నారు. కాళేశ్వరంప్రాజెక్టు పర్యటనకు వెళ్లిన సిఎల్‌పినేత భట్టి విక్రమార్కను అరెస్టు చేయడంపై మండిపడ్డారు. ప్రాజెక్టు సందర్శనకు వెళ్తే తప్పేమిటన్నారు.

## కెసిఆర్ దీక్ష చేయలేదన్నది ప్రజలకు తెలుసు: విజయశాంతి



**హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి ఉద్యమ సమయంలో నిరాహార దీక్ష ఘనంగా చేశారని, అందుకే తెలంగాణ సాధ్యమైందని స్వయంగా గొప్పలు చెప్పుకోవడం కంటే హాస్యాస్పదం మరొకటి లేదని బిజెపి సీనియర్ నేత విజయశాంతి అన్నారు. ఆయన ఏ దీక్ష చేయలేదని యావత్ ప్రజలకు తెలుసునన్నారు. ఖమ్మంలో కెసిఆర్ జ్యూసులు తాగితే విద్యార్థులు, ఉద్యమకారులు, ప్రజలు తిరగబడితే తన్నే పరిస్థితి వచ్చిందన్నారు. ఆ నిమ్స్‌లో దొంగ దీక్ష ముచ్చట అందరికి తెలిసిందేనన్నారు. ఢిల్లీలో దీక్ష పేరుతో గోల్ మాల్‌కలు టిఆర్ఎస్ ముఖ్యులందరికి తెలుసునన్నారు. ఇక కెసిఆర్ చావు నోట్లో తలపెట్టిన కోమాదాంగ ఎల్లిన అని చెప్పేవి మొత్తం అవాస్తవ తుపాకీ రాముడి కథలన్నారు. ఇవన్నీ విని మంది నవ్వుకుంటున్నారన్నారు. ఇక ఈ కెసిఆర్ చెబుతున్న ఆదొంగ దీక్ష కూడా చేసింది 2009ల తెలంగాణ వచ్చింది, 2014ల ఆ ఝూటా దీక్షకి, ఈ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధం ఏమిటో ఎవలికి సమజ్ కాదూ అంటూ ఎద్దేవా చేశారు. గీయనేమన్న 2009 నుంచి 2014వ వరకు దీక్షలో కూసున్నడా? ఏమో మనం అమాయకుగుంటే అట్ల కూడా చెప్పి పబ్లిక్ నెత్తిన టోపీ పెట్టే సమర్ధత సంపూర్ణం సిఎం కెసి ఆర్‌కు సొంతం అంటూ విజయశాంతి సెటైర్ వేశారు.

### గురుకుల డిగ్రీ కాలేజీల్లో ఇంటర్నేషనల్ రిలేషన్స్‌పై కొత్త కోర్సు

## ఈ యేడాది నుంచే ప్రారంభం

### సిలబస్ రూపొందిస్తున్న ఉస్మానియా యూనివర్సిటీ

### వచ్చే యేడాది నుంచి అన్ని డిగ్రీ కాలేజీల్లోనూ ప్రారంభం

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకుల డిగ్రీ కాలేజీల్లో ఈ ఏడాది బీఏలో కొత్త కోర్సును ప్రారంభించనున్నారు. బీఏలో ఇంటర్నేషనల్ రిలేషన్స్, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్ (ఐఆర్ఈపీ) కోర్సును ప్రారంభించనున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాల్లోని డిగ్రీ కాలేజీల్లో 2022-23 విద్యా సంవత్సరం నుంచే ఈ కోర్సును ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించిన సిలబస్‌ను ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్లతోపాటు ఎస్సీ గురుకుల సొసైటీ అధికారులు సంయుక్తంగా రూపొందిస్తున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన సమావేశం బుధవారం ఉన్నత విద్యా మండలిలో జరిగింది. కొత్త కోర్సుకు సంబంధించిన సిలబస్‌ను రూపొందించడం కోసం ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్లు కసరత్తు చేస్తున్నారు. కొద్ది రోజుల్లోనే ఈ కోర్సుకు సంబంధించిన సిలబస్‌ను, క్రెడిట్స్‌ను ఉన్నత విద్యా మండలి ప్రకటించే అవకాశం ఉంది. ఈ ఏడాది ఈ కొత్త కోర్సు (ఐఈఆర్ఈపీ)ని గురుకుల డిగ్రీ కాలేజీల్లో ప్రారంభించనున్నారు. వచ్చే ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లోనూ ఈ కోర్సును ప్రారంభించడానికి ఉన్నత విద్యా మండలి ఆలోచిస్తోంది.

## సంక్షేమ విద్యార్థులకు రూ.3,350 కోట్ల బకాయిలు

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** తెలంగాణలో గత రెండేళ్లుగా సంక్షేమ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోయాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద 2019-20, 2020-21 విద్యా సంవత్సరానికి సంబంధించి మొత్తం 3,350 కోట్ల రూపాయలకు పైగా బకాయిలు ఉన్నట్లు సంక్షేమ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. ఒకేసారి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల సొమ్ము చెల్లించడం ఆర్థిక భారంతో కూడుకున్నది కావడం వల్ల వీటిని ప్రతీ మూడు నెలలకు విడుదల చేయడం జరుగుతుందని ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసినా, అది కూడా అమలు కావడం లేదని చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 15 లక్షల మంది విద్యార్థులకు ఈ బకాయిలు ఉండడంతో వాటిని చెల్లించ లేదని సంబంధిత కళాశాల యజామాన్యలు వారికి ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా పెండింగ్ పెట్టాయి. మార్చి నెలతో ముగిసిన 2021-22 విద్యా సంవత్సరాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటే ఈ బకాయిలు మరింత పెరగనున్నాయి.

## నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌కు పట్టుబడ్డ గోవా డ్రగ్స్ స్మగ్లర్

### పలురకాల మాదకద్రవ్యాల పట్టివేత

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో గోవాకు చెందిన మాదకద్రవ్యాల స్మగ్లర్ పట్టుబడ్డాడు. ఇతనివద్ద నుంచి ఎస్‌టేసి, ఎల్ఎస్‌డి, ఎండిఎంఎ రకాలకు చెందిన డ్రగ్స్‌ను, సెల్‌ఫోన్, నాలుగు వేల రూపాయల నగదును జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను తూర్పు మండల డిసిపి గుమ్మి చక్రవర్తి బుధవారం మీడియాకు వెల్లడించారు. గోవాకు చెందిన ప్రతీష్ నారాయణ్ బోర్కర్ అలియాస్ బాబు ఊరఫ్ ఖలి (36) ఓ డ్రగ్స్ స్మగ్లర్. ఎనిమిదేళ్లుగా ఇతను మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌లో వున్నాడు. గోవాకు చెందిన తుకారం సాల్గావ్‌కర్, వికాస్ నాయక్, రమేష్ చౌహాన్, స్టీవ్, ఎడ్విన్ నునీస్, సంజా గోవేకర్ అనే వ్యక్తుల నుంచి ఇతను తక్కువ ధరకు అనేక రకాల మాదకద్రవ్యాలను తక్కువ ధరకు కొంటూ వాటిని గోవాలోనే బీచ్‌లకు వచ్చే వారికి ఎక్కువ ధరకు అమ్మేవాడు. దీంతో పాటు తెలుగు రాష్ట్రాల్లోనూ తనకు తెలిసిన వారికి ఇతను అమ్మసాగాడు. ఇతన్ని ఒకసారి గోవా పోలీసులు అరెస్టు చేశారు. కాగా ఇతను హైదరాబాద్‌లోని ఓయు పిఎస్ పరిధిలో తనకు నమ్మకంగా వుండే వారికి మాదకద్రవ్యాలు అమ్మేందుకు ఇటీవలే వచ్చాడు. ఓయు పరిధిలో గల హబ్సిగూడ వద్ద వుండగా బుధవారం ఉదయం నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌తో పాటు ఓయు పోలీసులు సంయుక్తంగా దాడిచేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి ఎస్‌టేసి, ఎల్ఎస్‌డి, ఎండిఎంఎ రకాలకు చెందిన డ్రగ్స్‌ను, సెల్‌ఫోన్, నాలుగు వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని విచారించగా ఇప్పటి వరకు 600 మందికి మాదకద్రవ్యాలు అమ్మినట్లు తేలింది. ఇందులో 166 మందిని గుర్తించినట్లు డిసిపి చక్రవర్తి తెలిపారు. మిగతా వారిని త్వరలోనే గుర్తిస్తా మని, వీరిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కాగా మాదకద్రవ్యాల వినియోగం ప్రమాదకరమని, ఈ విషయంలో యువత జాగ్రత్తగా వుండాలని ఆయన కోరారు. డ్రగ్స్ స్మగ్లర్ల గురించి సమాచారం వుంటే వెంటనే పోలీసులకు తెలపాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం అధికారులతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



డ్రగ్స్ స్మగ్లర్ అరెస్టు వివరాలను వెల్లడిస్తూ, మాదకద్రవ్యాలను మీడియాకు చూపుతున్న తూర్పు మండల డిసిపి గుమ్మి చక్రవర్తి

## గణేశ వేడుకల ఏర్పాట్లపై కొత్వాల్ సమీక్ష

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** ఈ నెల 31వ తేదీన మొదలుకానున్న గణేష్ వేడుకల ఏర్పాట్లపై సిటీ కొత్వాల్ సి.వి ఆనంద్ బుధవారం పోలీసు స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లతో సమీక్షించారు. బంజారాహిల్స్‌లోని పోలీసు కమాండ్ కంట్రోల్‌లో జరిగిన ఈ సమావేశంలో ఆనంద్ మాట్లాడుతూ ఈ ఏడాది ఇప్పటి వరకు అన్ని మతా లకు చెందిన అన్ని పండగలు, వేడుకలు, ఇతర కార్యక్రమాలు సాఫీగా సాగాయని తెలిపారు. ఇదే విధంగా గణేష్ వేడుకలను కూడా ఎక్కడా ఎలాంటి ఘటనలకు తావు లేకుండా నిర్వహించాలని ఆయన కోరారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో అందరు ఇన్‌స్పెక్టర్లు ముందుగానే సమావేశమై ఏర్పాట్లను సమీక్షిం చాలని, మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసేవిధంగా నిర్వాహకులకు నచ్చచెప్పాలని, పర్యావరణానికి నష్టం కలిగించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారయ్యే విగ్రహాలను ప్రతిష్ట చేయకుండా చూడాలని ఆయన కోరారు. గణేష్ వేడుకల్లో శాంతి భద్రతలకు ఎక్కడా సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరు సమిష్టిగా కృషి చేయాలని ఆయన కోరారు. ఇప్పటి వరకు జరిగిన పండగల బందోబస్తు క్వార్టర్ ఫైనల్, సెమీ ఫైనల్ వంటివి కాగా గణేష్ వేడుకల బందోబస్తు ఫైనల్ అని ఆనంద్ క్రికెట్ పరిభాషలో తెలిపారు. ఈ ఫైనల్‌లో కచ్చితంగా పోలీసులు విజయం సాధించాలని ఆయన కోరారు. గణేష్ విగ్రహాల ఏర్పాటు మొదలుకొని, నిమజ్జనం వరకు అంతా ముందుగానే ప్ర ణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడా పౌర పాట్లకు తావులేకుండా చూడాలని ఆయన కోరారు. ఇదే సమయంలో ఆయా ప్రాంతాలలోని పౌర విభాగాలతో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల అదనపు కమిషనర్ డిఎస్ చౌహాన్, క్రైం అండ్ సిట్ అదనపు కమిషనర్ ఏ. ఆర్ శ్రీనివాస్, ట్రాఫిక్ జాయింట్ సిపి రంగనాథ్, పరిపాలనా విభాగం జాయింట్ సిపి గజారావు భూపాల్, సాయుధ బలగం జాయింట్ సిపి కార్తికేయ తదితరులు పాల్గొన్నారు.



గణేష్ వేడుకల ఏర్పాట్లపై జరిగిన సమీక్షలో మాట్లాడుతున్న సిటీ కొత్వాల్ సి.వి ఆనంద్

## ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం

### సమస్యల పరిష్కారానికి మార్గం చూపేది కమ్యూనిస్టులే: చాడ వెంకటరెడ్డి



బుధవారం మీడియాతో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ సమస్యల పరిష్కారానికి మార్గం చూపేది కమ్యూనిస్టులేనని, ముందు ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై కార్యకర్తలు రాజీలేని పోరాటాలు చేయాలని సీపీఐ రాష్ట్రకార్యదర్శి చాడవెంకటరెడ్డి పిలుపు నిచ్చారు. జిల్లా కేంద్రంలోని శివానుభవ మండపంలో బుధవారం నిర్వహించిన సీపీఐ జిల్లా 3వ మహా సభలలో అయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వాలు అవలంభిస్తున్న వైఫల్యాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కేంద్రంలో బిజెపి సర్కారు, రాష్ట్రంలోని టిఆర్ఎస్ సర్కారు పేదలకు ఒరగబెట్టిందేమిలేదన్నారు. పార్టీని మరింత పటిష్టం చేయడానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ తదితరులు మాట్లాడారు. అంతకు ముందు సీపీఐ సీనియర్ నాయకులు ఈరి భూ మయ్య పార్టీ జెండాను అవిష్కరించగా చాడ వెంకటరెడ్డి, పార్టీ నాయకులు అమరవీరుల స్తూపానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వేల్పుల బాలమల్లు, యెడల వనే కనకుంట్ల శంకర్, అందె అశోక్, పాతిరెడ్డి వెంకటరెడ్డి, ఏఐటి యూసి, ఎఐఎస్ఎఫ్ నాయకులు అది రంగా రెడ్డి, బెక్కంటి సంపత్, బన్సీ లాల్, సుదర్శన్, మన్నె కుమార్, జేరిపోతుల జనార్ధన్, కొమ్ముల భాస్కర్, ముంజ గోపి, మంద శ్రీనివాస్, వేల్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు ఉప ఎన్నికపై సీపీఐ కార్యవర్గ సమావేశాలల్లో చర్చించి నిర్ణయం తీసుకుంటాం**

మునుగోడు ఉప ఎన్నికపై సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలల్లో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని..ఎది ఎమైనా ఉపఎన్నికపై అచితూచి అడుగు వేస్తుందని అ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని సిద్దిపేటలో అయన విలేకరులతో మాట్లాడారు. సీపీఐకి ప్రధాన శత్రువు బిజెపేనని తెలిపారు. మునిగోడు నియోజకవర్గంలో పొత్తుల్లో భాగంగా 5 సార్లు సీపీఐ ఎమ్మెల్యేలు గెలిచారని గుర్తు చేశారు. మునుగోడు ఉప ఎన్నిక రాజగోపాల్‌రెడ్డి స్వార్థ ప్రయోజనాల కోసమే వచ్చిందన్నారు. 75 యేండ్ల స్వాతంత్ర భారతంలో నేటికీ గ్రామ స్వరాజ్యం సాధ్యం కాలేదన్నారు. కేంద్రంలో మోడీ సర్కారు నినాదాలకే పరిమితమైందని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మాత్రం అమలు చేయడం లేదన్నారు. మోడీ సర్కారు బడా బాబుల కొమ్ముకాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మివేస్తుందన్నారు. మోడీ పాలనలో నిరుపేదలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. విభజన హామీలైన సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా, రైల్వే కోచ్ పరిశ్రమ తదితర హామీలను అమలు చేయ డం లేదన్నారు. తెలంగాణలో బిజెపి అధికారం లోకి రావడం పగటి కలే అన్నారు. బిజెపి పాలనలో మతోన్మాదం పెరిగిపోయిందన్నారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం చేసిందేమిలేదన్నారు. సిఎం కెసిఅర్ ప్రజలకు ఇచ్చిన హామీ లను వెంటనే అమలు చేయాలన్నారు. ధరణి తప్పుడు తడఖగా మారడంతో ఎన్నో ఇబ్బందులు వస్తున్నాయన్నారు.

## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన గంజాయి నూనె స్మగ్లర్లు

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో హాష్ ఆయిల్ (గంజాయి నూనె) స్మగ్లర్ల కార్యకలాపాలు ఆగడం లేదు. గంజాయి స్మగ్లింగ్ ఇదివరకటితో పోలిస్తే కొంత కష్టంగా మారడం, పోలీసులతో పాటు అనేక విభాగాల తనిఖీలు వుండడంతో దీనికి బదులుగా గంజాయి నూనెను అమ్ముతూ రెండు చేతులా సంపాదించడం మేలుగా భావించసాగారు. హాష్ ఆయిల్‌గా ప్రసిద్ధి చెందిన గంజాయి నూనెకు తెలంగాణలో మంచి డిమాండ్ వుండడంతో కొందరు నేరగాళ్లు ఎపిలోని వైజాగ్ ఏజెన్సీ నుంచి దీనిని స్మగ్లింగ్ చేయసాగారు. జంట నగరాలు, శివార్లలో ఈ తరహా నేరగాళ్లు ఇటీవల పలువురు పట్టుబడగా తాజాగా ఉత్తర మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులకు మరో ఐదుగురు దొరికిపోయారు. ఇందులో ఒకడు మైనర్ కావడం గమనార్హం. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 80 బాక్సుల్లో (చిన్నపాటి డబ్బాలు)వున్న గంజాయి నూనెతో పాటు ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్‌రావు బుధవారం మీడియాకు వెల్లడించారు. నాగర్‌కర్నూలుకు చెందిన వంగా హేమంత్ గౌడ్ అలియాస్ కోమల్ (22) కొంత కాలంగా శివార్లలోని ఉప్పర్‌పల్లిలో వుంటూ గంజాయి నూనె స్మగ్లింగ్ చేయసాగాడు. ఇతనితో పాటు బంజారాహిల్స్‌కు చెందిన రౌడీషీటర్ మైనోల్ల సతీష్ (26), నస్కంటి అభిలాష్ కుమార్ (23), కోలుకుల భాను ప్రకాష్ (20) మరో బాలుడు కలిసి కొంత కాలంగా ఈ గోల్‌మాల్ వ్యాపారం చేయసాగారు. ఈ ఆరుగురు పనీపాట లేకుండా జులాయిలుగా తిరుగుతూ చెడు వ్యసనాలకు బానిసగా మారి గంజాయి నూనె స్మగ్లర్లుగా మారారు. వైజాగ్ ఏజెన్సీలోని దువ్వాడ ప్రాంతానికి చెందిన వెంకట్ నుంచి కోమల్ గత జూలై నెలలో 40 వేల రూపాయలు చెల్లించి ఒక లీటర్ గంజాయి నూనెను కొన్నాడు. అనంతరం దీనిని భద్రంగా హైదరాబాద్‌కు తీసుకువచ్చి బంజారాహిల్స్‌లోని పార్క్ హయత్ వెనుక భాగంలో గల నిర్జన ప్రాంతంలో చెట్ల పొదల మధ్య దాచి వుంచాడు. అనంతరం రెండు రోజుల క్రితం దీనిని అందరు కలిసి చూసి అంతా సవ్యంగా వుందని నిర్ధారించుకుని 80 చిన్నపాటి డబ్బాలలో ఐదు మిల్లీ లీటర్ల స్థాయిలో వుంచి చక్కగా ప్యాకింగ్ చేశారు. అనంతరం తమకు సమ్మకమైన వారికి 1500 రూపాయల నుంచి రెండు వేల రూపాయల వరకు అమ్మేందుకు పథక ం వేశారు. కాగా ఈ ముఠా కదలికలపై నిఘా వుంచిన ఉత్తర మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలోని పోలీసు బృందం, బంజారాహిల్స్ పోలీ సులతో కలిసి బుధవారం ఉదయం దాడిచేయగా మొత్తం ఐదుగురు దొరికిపోయారు. వీరి వద్ద నుంచి 80 హాష్ ఆయిల్ డబ్బాలను, ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ కోసం బంజారాహిల్స్ పోలీసులకు అప్పగించారు.



టాస్క్‌ఫోర్స్‌కు పట్టుబడ్డ గంజాయి నూనె స్మగ్లర్లు. వారి వద్ద నుంచి జప్తు చేసిన హాష్ ఆయిల్

## మరో ప్రతిష్టాత్మక సమావేశానికి మంత్రి కెటిఆర్‌కు ఆహ్వానం

### స్విట్జర్లాండ్ రాజధాని జ్యూరిక్‌లో ఆసియా లీడర్స్ సమావేశానికి రావాలంటూ ఆహ్వానం



**హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి కె. తారకరామారావుకు మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సమావేశానికి ఆహ్వానం అందింది. అక్టోబరు 4వ తేదీన స్విట్జర్లాండ్ రాజధాని జ్యూరిక్‌లో జరిగే సమావేశానికి హాజరు కావాలని ఆసియా లీడర్స్ సిరీస్ ఫోరం ఆహ్వానం పంపింది. ఆసియా-యూరోప్ ఖండాల్లోని పలు దేశాల్లో పెరుగుతున్న రాజకీయ అనిశ్చితులతో దెబ్బతింటున్న ప్రముఖ కంపెనీలు వ్యాపార అవకాశాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. ఆసియా, యూరోప్ దేశాలకు చెందిన వివిధ రంగాలకు చెందిన ప్రముఖ వ్యక్తులు, వ్యాపార వేత్తలు రాజకీయ నాయకులు ఈ సమావేశంలో పాల్గొంటారు. మీ లాంటి గౌరవనీయమైన, ప్రతిభావంతులైన వ్యక్తుల మధ్య అర్థవంతమైన, ఆలోచనాత్మకమైన చర్చను నిర్వహించడం మా లక్ష్యం అని మంత్రి కెటిఆర్‌కు పంపిన ఆహ్వాన లేఖలో ఆసియా లీడర్స్ సిరీస్ వ్యవస్థాపకుడు కల్లమ్ ఫైజర్ తెలిపారు. ఆసియా లీడర్స్ సిరీస్ నుంచి ఆహ్వానం అందడం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. వివిధరంగాలకు చెందిన ప్రముఖ వ్యక్తులతో ఆలోచనలు పంచుకునేందుకు ఇదోచక్కటి వేదిక అవుతుందన్నారు. ఈ సమావేశానికి సర్ జాన్ స్కార్లెట్, బ్రిటీష్ ఇంటెలిజెన్స్ సర్వీస్ మాజీ చీఫ్ మార్గరిట టూయిస్ నడ్రేఫస్, ఎల్‌డి గ్రూప్ చైర్, లార్డ్ జిమ్, ఓనిల్, గోల్డ్‌మెన్ సాచ్స్ అసెట్ మేనేజ్‌మెంట్ మాజీ చైర్మన్ ప్రొ.విదాకాక్స, నాన్ ఎగ్జిక్యూటీవ్ చైర్మన్ డా.జోర్డి గువల్, బ్యాంక్ ఆఫ్ చైనాలో యుకె బోర్డు సభ్యులు డా.గెరాల్డ్ లియోన్స్, హెచ్‌ఎస్‌బిసి మాజీ గ్రూప్ సిఈఓ లార్డ్ స్టిఫెన్ గ్రీన్‌లు పాల్గొన్నారు.

## మునుగోడు ఉప ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు టిఆర్ఎస్‌కు లేదు

### బిజెపి, టిఆర్ఎస్ పార్టీలది కుమ్మక్కు రాజకీయాలు: మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికలో ఓటు అడిగే హక్కు టిఆర్ఎస్‌కు లేదని, ఎస్ఎల్‌బిసి పూర్తిచేయకుండా మునుగోడుకు అన్యాయం చేశారంటూ మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి మండిపడ్డారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాగం జనార్ధన్‌రెడ్డి మాట్లాడారు. సిఎం కెసిఆర్ కుటుంబం రాష్ట్రానికి పట్టిన శని అంటూ వ్యాఖ్యలు చేశారు. సిఎం వికారాబాద్‌లో మాట్లాడుతూ 4.5లక్షల ఎకరాలకు నీరు ఇస్తామంటున్నారు. కృష్ణానదిలో కేంద్ర వాటా ఇస్తలేదని చెప్పడానికి సిగ్గనిపిస్తలేదా అన్నారు. కృష్ణానదీలో 299టిఎంసిలకు సంతకం చేసింది కెసిఆర్ కాదా?హరీష్‌రావు కాదా అన్నారు.తీరా 299 టిఎంసిల నీటిని సరిగ్గా వాడుకోలేకపోతుందన్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకంలో కెపి లక్ష్మిదేవి పల్లి రిజార్వయర్ ఊసేలేదు. నేను పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టుపై కెసిఆర్ లూటిపై కేసు వేశానన్నారు. 5844వేల కోట్ల లూటి పాలమూరు ఎత్తిపోతల పథకం జరిగిందన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో జరిగిన ప్రమాదంకు బాధ్యత కెసిఆర్‌దే అన్నారు. కెసిఆర్ మహా అద్భుతం అన్న కాళేశ్వరం ప్రాజెక్టు ఏమైందన్నారు. కెసిఆర్ పాలనలో విద్యావ్యవస్థలు సర్వనాశనం అయ్యాయన్నారు. బిజెపి, టిఆర్ఎస్ పార్టీలది కుమ్మక్కు రాజకీయాలు అన్నారు. కెసిఆర్ అవినీతి గురించి మాట్లాడే బిజెపి నేతలు ఎందుకు చర్యలు తీసుకోరు, మునుగోడులో కాంగ్రెస్ పార్టీదే గెలుపు అన్నారు.

## మారుమూల ప్రాంతాలకు రవాణా సేవలు అందిస్తున్న ఘనత ఆర్టీసీదే: టీఎస్ఆర్టీసి చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్



షార్ట్‌ఫిలిం విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజుస్తున్న సజ్జన్నార్

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త :** ప్రజా రవాణా వ్యవస్థలో రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు సైతం రవాణా సదుపాయాలను కల్పిస్తున్న ఘనత టీఎస్ ఆర్టీసీదేనని ఆ సంస్థ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ఈ సంస్థను ఆదరించడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. బుధవారం టీఎస్ ఆర్టీసి సేవలకు ప్రజా బాహుళ్యం కల్పించేందుకు సంస్థ చైర్మన్ సూచన మేరకు నిర్వహించిన షార్ట్ ఫిలిం కాంటెస్ట్ 2022లో విజేతలుగా నిలచిన వారికి సంస్థ ఎండి విసి సజ్జన్నార్‌తో కలసి నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ సమ యంలో టీఎస్ ఆర్టీసి పిలుపును అందుకుని లఘు చిత్రాల ఎంట్రీలు రావడం చక్కటి స్పందనను తెలియజేస్తుందన్నారు. సంస్థ అందిస్తున్న రాయితీలతో పాటు సేవలను రెండు మూడు నిమిషాల నిడివిలో చూపించడం ఎంతో గొప్ప విషయం అంటూ లఘు చిత్రాల యూనిట్ సభ్యుల ప్రతిభను ప్రశంసించారు. టీఎస్ ఆర్టీసీతో ప్రతీ పౌరునికి అనుబంధం ఉంటుందనీ, ప్రజారవాణా ప్రాముఖ్యతను గడపగడపకూ తీసుకెళ్లే యజ్ఞంలో భాగస్వాములైన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజారవాణా వ్యవస్థలో ఆర్టీసి అందిస్తున్న గణనీయమైన సేవలను లఘుచిత్రాలలో కళ్లకు కట్టినట్లు చిత్రీకరించడం యూనిట్ ప్రతిభకు అద్దం పడుతుందని ప్రశంసించారు. కార్యక్రమంలో సీవోవో డా.రవీందర్, ఈడీలు వినోద్, సిటిఎం కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు. కాగా, షార్ట్ ఫిలిం కాంటెస్ట్‌లో మొత్తం 61ఎంట్రీలురాగా, ఉత్తమంగా నిలచిన రాము మొగిలోజి, రామ్ సర్ధార్,సంజీవ్ చిన్నకొట్లకు నగదుబహుమతి, ప్రశంసాపత్రంతో సత్కరించారు.

## ఆయిల్ ఫెడ్ చైర్మన్ కె ఆర్ కృష్ణారెడ్డి పదవీ కాలం పెంపు

**హైదరాబాద్, అగస్టు 17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ సంస్థ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న కె ఆర్ కృష్ణారెడ్డి పదవీ కాలాన్ని పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు తాజాగా విడుదల చేసిన ఉత్తర్వుల్లో మరో రెండేళ్ల పాటు ఆయన అదే పదవిలో కొనసాగుతారని వెల్లడించింది. ఆయిల్ ఫెడ్ సంస్థకు ఇప్పటికే మూడు పర్యాయాలుగా కృష్ణారెడ్డిని ఛైర్మన్‌గా నియమిస్తూ వచ్చిన ప్రభుత్వం, పదవీ కాలాన్ని పొడిగించడంతో నాల్గవ సారి కూడా ఆయనకే తిరిగి ఆ పదవి దక్కినట్లయింది. తొలిసారిగా 2018 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఛైర్మన్‌గా 2020 వరకూ రెండేళ్లపాటు కృష్ణారెడ్డిని నియమించింది. తదుపరి 2020 నుండి 2021 సంవత్సరం వరకూ మరల ఆయన్నే కొనసాగించింది. 2021 నుండి 2022 జూలై నెల వరకూ మరోసారి కృష్ణారెడ్డిని ఛైర్మన్‌గా కొనసాగించింది. మళ్లీ ఇప్పుడు 2024 జూలై వరకూ ఆయన్నే కొనసాగిస్తూ నిర్ణయం తీసుకుంది.

శ్రీకాకుళం వార్త

గురువారం 18 ఆగస్టు 2022


## వైద్యుడు కేసును చేధించిన టూటౌన్ పోలీసులు



**శ్రీకాకుళం క్రైం, ఆగస్టు 17 ప్రభాతవార్త**

శ్రీకాకుళం నగరానికి చెందిన ప్రముఖ వైద్యుడు, కిమ్స్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ గూడేన సోమేశ్వరరావును కిడ్నాప్ చేసేందుకు నలుగురు నిందితులు ఈ నెల పదో తేదీన ఉదయం 5 గంటలకు ప్రయత్నించినట్లు ప్రజలందరికీ తెలిసిందే. ఈ ఘటనపై బాధితుడు డా. గూడేన సోమేశ్వరరావు రెండోపట్టణ పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేసారు. ఈ ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసులు కిడ్నాప్ కేసు చేధించారు. వివరాల్లోకి వెళ్తే...గోలి రవితేజ అనే వ్యక్తి ఇసుక, లాజిస్టిక్స్, షిప్పింగ్, మైనింగ్ చేసి వ్యాపారంలో విఫలమయ్యాడని పోలీసులు తెలిపారు. అప్పుల ఊబిలో కూరుకుపోవడంతో...అప్పులను తీర్చేందుకు అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించాలని తనకు తెలిసిన వ్యక్తులతో ప్లాన్ వేసాడు. అందులో ఉర్జన చంద్రరావు (చందు) బ్లిస్ జిమ్‌ను ఫిర్యాది నుంచి అద్దెకు తీసుకున్నాడు. కాబట్టి వీరితో సన్నిహితంగా ఉంటూ..ఒకరి బాధలు ఒకరు పంచుకున్నారు. ఇతను కార్లు, ఇతర వ్యాపారాలు ప్రారంభించి విఫలం చెందాడు. రవితేజ తన స్నేహితుడైన చందుకి ఒక సలహా ఇచ్చాడూ. డా. గూడేన సోమేశ్వరరావు దగ్గర చాలా డబ్బులు ఉన్నాయని ఐడియా చెప్పగా, అతనిని కిడ్నాప్ చేసి రూ.50 లక్షలు డిమాండ్ చేద్దామని, డబ్బులు ఇవ్వకపోతే హత్య చేద్దామని ప్లాన్ చేసారు. డా.సోమేశ్వరరావు నుంచి మొత్తం డబ్బులు వస్తే ఇద్దరు సమానంగా పంచుకుందామని అనుకున్నట్లు పోలీసులకు తెలిపారు. కిడ్నాప్ కోసం మారుతీ సుపీరియర్ తెల్లటి కారును నెంబర్ ప్లేట్ మార్చి ఉపయోగించినట్లు చెప్పారు. పథకం ప్రకారం శ్రీలక్ష్మి శ్రీనివాస కళ్యాణ మండపం ప్రాంగణంలో డాక్టర్ సోమేశ్వరరావు తన ఇంటి నుంచి మెట్ల ద్వారా సెల్లార్ నుంచి దిగుతుండగా ఎ3,ఎ4 నిందితులు వెళ్లి వైద్యుడు ముఖంపై నలుపు, తెలుపు చారల టీషర్టును కప్పి కారులోకి ఎక్కించేందుకు ప్రయత్నించారు. డాక్టర్ పెద్ద శబ్దంతో అరవడంతో, చుట్టుప్రక్కల ప్రజలు గుమిగూడారు. తక్షణమే ఎ1 కారులో అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఎ4 నిందితుడు పరమేష్‌ని ప్రజలు పట్టుకొని టూటౌన్ పోలీసులకు అప్పగించారు. ఈరోజు విజయాదిత్య పార్క్ వద్ద ఎ1,ఎ2 నిందితులను మధ్యవర్తుల సమక్షంలో టూటౌన్ పోలీసులు పట్టుకొని ముగ్గురు నిందితులను రిమాండ్‌కి తరలించారు. ఎ3ని పట్టుకునేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

## సుమిల్ కెమికల్ ఇండస్ట్రీస్ నుంచి 'బ్లాక్‌బెల్ట్' ప్రారంభం

**శ్రీకాకుళం, ఆగస్టు 17 ప్రభాతవార్త :**

సుమిల్ కెమికల్ ఇండస్ట్రీస్ ఇటీవల తమ పేటెంట్ క్రిమిసంహారక మందు బ్లాక్ బెల్ట్‌ను ఆంధ్రప్రదేశ్‌లో విడుదల చేసినట్లు సుమిల్ కెమికల్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ సుకేతు దోషి తెలిపారు. ప్రత్యేకమైన డ్రైక్యాప్ టెక్నాలజీని ఉపయోగించామన్నారు. ఇది క్రిమి సంహారక పదార్థాల క్రియాశీల పదార్థాలను పాలిమర్ క్యాప్సూల్‌లో సురక్షితంగా భద్రంగా ఉంచుతుందన్నారు. తెగుళ్లతో పోరాడటానికి మొక్కకు అవసరమైనప్పుడు ముందుగా నిర్ణయించిన సమయానికి క్రియాశీల పదార్థాలు మొక్క ఆకుపై వెదజల్లుతాయని తెలిపారు. తెగుళ్లపై ప్రత్యేకంగా గొంగళి పురుగుపై సమర్థవంతమైన ప్రభావాన్ని చూపుతుందన్నారు. వరి, పత్తి వేరుశనగ, చెరకు, సోయాబీన్, టమాటో, క్యాబేజీ, మిరపకాయ, ఉల్లిపాయలు తదితర పంటలపై గల తెగుళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటుందని పేర్కొన్నారు.

## పాలకొండ డిఎల్‌డిఓగా వివి గోపాలక్రిష్ణ



**పాలకొండ, ఆగస్టు 16 ప్రభాతవార్త :**

పాలకొండ డివిజనల్ అభివృద్ధి అధికారిగా వివి గోపాలక్రిష్ణ నియామకమయ్యారు. మంగళవారం ఆయన విధుల్లో చేరడంతో స్థానిక తహశిల్దార్ పి.సోమేశ్వరరావు, డిప్యూటీ తహశిల్దార్ బి.బుచ్చిబాబు, విశ్రాంత నగరపంచాయతీ కమిషనర్ లిల్లీ పుష్పనాథం, విఆర్‌ఒలు బలివాడ శ్రీనివాసరావు, బంకిరాజా, కోట శ్రీనివాసరావులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అంతకుముందు విధుల్లో చేరిన డిఎల్‌డిఒ గోపాలక్రిష్ణ శాసనమండలి సభ్యులు పాలవలస విక్రాంత్‌ను మర్యాదపూర్వకంగా ఆయన స్వగృహంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి డివిజన్ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అయితే డిఎల్‌డిఒగా బాధ్యతలు తీసుకున్న గోపాలక్రిష్ణకు పాలకొండ మండలంతో ఎక్కువ పరిచయం వుంది. గతంలో ఈయన ఇక్కడ మండల అభివృద్ధి అధికారి పనిచేసి పలువురి మన్ననలు పొందడం విశేషం.

## రోటరీ క్లబ్‌కు అవార్డులు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త :**

స్థానిక రోటరీక్లబ్‌కు అవార్డులు వచ్చినట్లు అసిస్టెంట్ గవర్నర్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి చెప్పారు. విజయవాడలో వేదిక ఫంక్షన్ హాలులో జరిగిన రోటరీ జిల్లా అవార్డ్ నైట్స్ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ ఎం.రామారావు, మాజీ గవర్నర్ పి.రాము చేతుల మీదుగా అవార్డులు వచ్చినట్లు చెప్పారు. రోటరీ అధ్యక్షులు ఎం.నవీన్‌కుమార్, ఎంజి.రామన్, దినేష్, రోహిత్, గోపి, తదితరులు అభినందనలు తెలియజేశారు. ఉత్తమ పబ్లిక్ ఇమేజ్, ఉత్తమ కమ్యూనిటీ సర్వీస్, ఉత్తమ వ్యాధుల నివారణ, ఉత్తమ క్లబ్‌ల అవార్డు, ఉత్తమ నైపుణ్యాభివృద్ధి అవార్డు, ఉత్తమ పోలియో ఫండ్ అవార్డులు వచ్చినట్లు చెప్పారు.

## ఇంటి బిల్లులు సకాలంలో లబ్ధిదారులకు అందాలి

### ఎంపిపి కడియాల పద్మ ప్రకాష్



**కవిటి,ఆగష్టు17ప్రభాతవార్త :**

గృహనిర్మాణ లబ్ధిదారులకు బిల్లులు సకాలంలో చెల్లింపు చేసే విధంగా సంబంధిత శాఖ చర్యలు తీసుకోవాలంటూ ఎంపిపి కడియాల పద్మప్రకాష్ అన్నారు.ఈమేరకు బుధవారంనాడు మండలం శిలగాం సచివాలయంలో గృహనిర్మాణశాఖ అధికారులు అలానే సచివాలయ సిబ్బందితో గృహనిర్మాణాలుపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భముగా ఎంపిపి కడియాల పద్మప్రకాష్‌లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న గృహనిర్మాణ లబ్ధిదారులకు అనేక విధాలుగా సహకారం అందిస్తుందని సంబంధిత శాఖ అధికారులు,సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేసి సకాలంలో బిల్లులు అందే విధంగా చర్యలు తీసుకోవాలంటూ తెలిపారు.ఈ కార్యక్రమంలో గృహనిర్మాణశాఖ ఎఇ సాయితోపాటు సర్పంచ్ కడియాల హేమలత బాబురావు, కార్యదర్శి మన్మధరావులతోపాటు పలువురు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మేఘవరంలో పాఠశాల అభివృద్ధి పనులకు భూమిపూజ



**సంతబొమ్మాళి, ఆగస్టు 17 ప్రభాతవార్త :**

మండలంలోని పాత మేఘవరం గ్రామంలో ఉన్నత పాఠశాల అభివృద్ధి పనులకు జెడ్పీటిసి వసంతరెడ్డి, ఎంపిపి రాజేశ్వరి బుధవారం భూమిపూజ చేశారు. ఈ పాఠశాల అభివృద్ధికి నాడు-నేడు కింద కోటి 32లక్షలు మంజూరు కాగా స్థానిక సర్పంచ్ సునీత శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో పనులకు టెంకాయ కొట్టి శ్రీకారంచుట్టారు. ఈ సందర్భంగా జెడ్పీటిసి, ఎంపిపిలు మాట్లాడుతూ నాడు నేడు పథకం ద్వారా పాఠశాలలకు మహర్దశ వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి జగనన్న ఆశయం మేరకు కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపు దిద్దుకుంటున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు (గోవింద్), ఎంపిపి ప్రతినిధి మేరుగు అప్పారావు, వైస్‌ఎంపిపి ప్రతినిధులు నక్క భీమారావు, పొందల రామకృష్ణ, ఎంపిటిసి సూరాడ రాజారావు, సర్పంచ్‌లు తైనారాయణ, జీరు బాబూరావు, పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మి రాము, ఉపసర్పంచ్ సింహాచలం, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాప్‌లను తక్షణమే రద్దు చేయాలి

### - ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో పలు చోట్ల నిరసన



**వీరఘట్టం, ఆగస్టు 17 ప్రభాతవార్త :**

యాప్‌లను రద్దు చేయాలని, 117 జీఓను వెంటనే నిలుపుదల చేయాలని, ప్రతి పాఠశాలకు యాప్‌ల నిమిత్తం ఒక డివైజ్‌ను ఇవ్వాలని ఎమ్మెల్సీ పాలకపాటి రఘువర్మ డిమాండ్ చేశారు. ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో మండలంలోని చిడిమి పాఠశాల కేంద్రంగా నిరసనను వ్యక్తం చేసిన సందర్భంగా మాట్లాడారు. పాఠశాలలకు బయోమెట్రిక్ డివైజ్‌ను అందించి మాత్రమే టీచర్ల అటెండెన్స్‌ను కొనసాగించాలని, 3, 4, 5 తరగతుల విలీనాన్ని నిలుపుదల చేయాలని, సిపిఎస్‌ను రద్దుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు ఇంత వరకు ఇవ్వాల్సిన పిఆర్‌సి బకాయిలు, డిఎ బకాయిలు చెల్లించకుండా వాటిని దాటవేసేందుకు, వాటి కోసం ఉపాధ్యాయులకు ఉద్యమించే అవకాశం లేకుండా కొత్త సమస్యలను సృష్టిస్తున్నారని ఎంఎల్‌సి ఆరోపించారు. పాఠశాలలకు సంబంధించి ప్రభుత్వ విధానాల పట్ల ఆయన తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి మజ్జి మదన్ మోహన్, పార్వతీపురం మన్యం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి బి.వి.నాయుడు, పాలకొండ మండల ప్రధాన కార్యదర్శి మరడాన సంపత్‌కుమార్, వీరఘట్టం మండల కార్యవర్గ సభ్యులు మండల మురళి, రఘు, మంజుల, ధనుంజయనాయుడు, దత్తి వెంకటనాయుడు పాల్గొన్నారు.

## ఎంపిడిఓను సన్మానించిన ఎంపిటిసి విమల



**కంచిలి, ఆగస్టు 17 ప్రభాతవార్త :**

కంచిలి ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డిని శ్రీరాంపురం ఎంపిటిసి మాదిన విమల సన్మానించారు. స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడంతో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డిని దుశ్శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాదిన ప్రదీప్ పాల్గొన్నారు.

## టీడీపీ విజయానికి ప్రతి కార్యకర్త పని చేయాలి



**ఆమదాలవలస, ఆగస్టు 17 ప్రభాతవార్త :**

టీడీపీ విజయానికి ప్రతి కార్యకర్త పని చేయాలని జిల్లా టీడీపీ పార్లమెంటరీ అధ్యక్షుడు కూన రవికుమార్ అన్నారు. బుధవారం బూర్జ మండలం వావాంలో ఎలక్షన్ బూత్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. మాజీ విప్ కూన రవికుమార్, బూర్జ మాజీ జెడ్పీటిసి సభ్యులు అన్నెపు రామకృష్ణనాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా బూత్ కమిటీ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని కార్యకర్తలకు, నాయకులకు వివరించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రవికుమార్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం అభివృద్ధికి, విజయానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని సూచించారు. అలాగే గ్రామస్థాయిలో పార్టీ పటిష్టతకు ఇప్పటి నుంచే పని చేయాలని సూచించారు.

## తిత్లీ తుపాన్ పరిహారం ఇప్పించండి



**కంచిలి, ఆగస్టు 17 ప్రభాతవార్త :**

గత తిత్లీ తుపాన్ సమయంలో చాలా మంది నిరుపేదల కొబ్బరిచెట్లు, జీడిమామిడి చెట్లు నేలకొరిగాయని ఇందులో అర్హులైన ఎంతో మంది రైతులు ఉన్నారని వారికి పరిహారం ఇప్పించాలని శ్రీరాంపురం ఎంపిటిసి మాదిన విమల కోరారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పైల దేవదాసురెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులకు పలువురు సమస్యలు విన్నవించారు. ఎంఎస్‌పల్లి సర్పంచ్ కొనపల సురేష్ మాట్లాడుతూ తమ గ్రామానికి పశువైద్య కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. శ్రీరాంపురం సర్పంచ్ బల్లెడ సుమన్ మాట్లాడుతూ తమ గ్రామంలో కూడా పశువైద్య కేంద్రం మంజూరు చేయాలని కోరారు. అలాగే సోంపేట గ్రామానికి చెందిన శ్రీసాయి ఎంటర్ ప్రైజెస్ నుంచి సరఫరా అవుతున్న హెచ్‌పి గ్యాస్ సిలెండర్లుకు అదనంగా రవాణా చార్జీలు వసూలుచేస్తున్నారని, కాని ప్రభుత్వ ఆదేశాల మేరకు 20 కిలోమీటర్లు దాటితే బిల్లు రేటుకే తీసుకోవాలని పలువురు పేర్కొన్నారు. ఎంపిపి దేవదాసురెడ్డి మాట్లాడుతూ గృహనిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా సంబంధిత అధికారులు చొరవ చూపాలని ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఎరువులు రైతులు తీసుకోవాలని, అలాగే కంచిలి గ్రామంలో కోపరేటివ్ బ్యాంక్ ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సత్యవతి, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు గుమ్మడి రాందాసు, ఆర్‌బికె అధ్యక్షులు లడ్డుకేశ్వరపాత్రో, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయం, ప్రత్యేక ఆహ్వానితులు దుర్గాశి ధర్మారావు, సర్పంచ్‌లు పలికల జయరాం, మాదిన ధనుంజయం, అయిదం జయరాం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పంట నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి



**ఇచ్ఛాపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త :**

ఖరీఫ్ సాగు పంట నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని తహశీల్దార్ ఎం.లావణ్య కోరారు. రెవెన్యూ, వ్యవసాయశాఖల సంయుక్త సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ 7లోగా నమోదు పూర్తి చేయాలని చెప్పారు. ఉచిత పంటల బీమా, సున్నా వడ్డీ, పంట నష్టపరిహారం, కనీస మద్దతు ధరకు నమోదు తప్పనిసరి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి నర్సింహమూర్తి, డిప్యూటీ తహశీల్దార్ గురుప్రసాద్,ఆర్,శ్రావణ్ పాల్గొన్నారు.అనంతరం బూర్జపాడులో నీట మునిగిన పంటలను పరిశీలించారు. వరదనీటిని సముద్రంలోకి తరలించేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు రేపటి లోగా నీరు తొలగిస్తే పంటలకు ఇబ్బంది ఉండదని, యూరియా, పొటాష్ బూస్టర్ డోస్‌లు వేస్తే సాధారణ స్థితికి పంటలు తేవచ్చునని చెప్పారు.

## ప్రాణాలు హరించిన వరాహం

### - ద్విచక్ర వాహనంపై నుండి పడి వ్యక్తి మృతి



**పాతపట్నం, ఆగస్టు 17 ప్రభాతవార్త :**

పాతపట్నం వెంకటేశ్వర గుడి ఎదురుగా మెయిన్‌రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వరాహం ద్విచక్ర వాహనానికి అడ్డురావడంతో ప్రాణాలు కోల్పోయిన సంఘటన జరిగింది. పాతపట్నం మండలం చినలోగిడి వాసి అభిమన్య ప్రధాన్(34) బుధవారం పంది అడ్డంగా రావడంతో వాహనంపై నుండ పడి మృతిచెందాడు. తలవెనుక బలంగా గాయం కావడంతో చికిత్స పొందుతూ మరణించాడు. పాతపట్నం ఎస్‌ఐ ఎన్ కామేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు. మృతునికి భార్య దీప, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఇటువంటి ప్రమాదాలు భవిష్యత్తులో జరగకుండా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. అలాగే పట్నంలోని విద్యాసంస్థలు అధికంగా ఉన్నందున విద్యాసంస్థల వద్ద స్పీడ్‌బ్రేకర్లు వేసి ప్రమాదాలను నివారించాలని స్థానికులు విన్నవిస్తున్నారు.

## నవరత్నాల పథకాల అమలే ప్రభుత్వ లక్ష్యం

### - గడపగడపకు ఎమ్మెల్సీ విక్రాంత్, ఎమ్మెల్యే కళావతి



**వీరఘట్టం, ఆగస్టు 17 ప్రభాతవార్త**

నవరత్న పథకాలు అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతిలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. ఈ సందర్భంగా పలు వీధుల్లో వీరికి మహిళలు హారతలు పట్టి ఘనంగా స్వాగతం పలికారు. గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలు గురించి ఆరా తీసారు. ఇంటింటికి ప్రభుత్వ పథకాలను చేరువ చేయడమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమని అన్నారు. అర్హతే ప్రామాణికంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు లబ్ధిని అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దమలపాటి వెంకటరమణనాయుడు, జెడ్పీటిసి జంపు కన్నతల్లి, వైకాపా నాయకులు బోగి మణి, కళింగ ప్రేమభూషణరావు, దూసి సుధాకరరావు, సర్పంచ్ పి.గౌరమ్మ, పట్టణశాఖ అధ్యక్షులు దిబ్బ లలితకుమారి, శంభాన శ్రీనివాసరావు, పిన్నింటి దుర్గారావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



**వీరఘట్టం, ఆగస్టు 17 ప్రభాతవార్త :**

మండలం కిమ్మి గ్రామానికి చెందిన రౌతు రమణనాయుడు (66) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు చెప్పిన వివరాలిలా ఉన్నాయి. రౌతు రమణనాయుడు పశువుల కోసం గడ్డి కోసేందుకు పంట పొలంకు వెళ్లాడని, వేరే వ్యక్తి పొలం పనులు చూసేందుకు వెళ్లేసరికి రమణ నాయుడు అక్కడ పడి ఉండడం చూసి అనుమానం వచ్చి గ్రామస్తులకు సమాచారం అందించారు. అక్కడికి వెళ్లి చూసేసరికి మృతి చెందాడని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పాలకొండ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్నికుటుంబ సభ్యులకు అప్పగించారు. విషయం తెలుసుకున్న పాలకొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.శంకరరావు బుధవారం ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి గ్రామస్తుల నుంచి వివరాలు సేకరించారు. మృతునికి ఇద్దరు కుమారులు మృతునికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. కుమారుడు రవికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరికృష్ణ తెలిపారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



**వీరఘట్టం, ఆగస్టు 17 ప్రభాతవార్త :**

ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతిలు బుధవారం మండలంలోని పలు చోట్ల జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని వధువరులను ఆశీర్వదించారు. తెట్టంగి గ్రామంలో ఎంపిటిసి సతివాడ వరలక్ష్మి చిన్నంనాయుడు కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దమలపాటి వెంకటరమణ నాయుడు, ఎఎంసి వైస్‌చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు, వైస్‌సర్పంచ్ పొట్నూరు పరిశినాయుడు పాల్గొన్నారు. నడుకూరులో జరిగిన బత్తుల అప్పలనాయుడు సోదరుని వివాహ వేడుకలో కూడా పాల్గొని వదూవరులను ఆశీర్వదించారు.

## 9వ వార్డు అంగన్వాడీ ప్రీస్కూల్‌లో అక్షరాభ్యాసం



**ఇచ్ఛాపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త :**

మున్సిపాలిటీ 9వ వార్డు జగన్నాథస్వామి కోవెలవీధి అంగన్వాడీ ప్రీస్కూల్‌లో సామూహిక అక్షరాభ్యాసం మరియు అన్నప్రసాన జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బచ్చు జగన్‌రెడ్డి పాల్గొన్నారు. అంగన్వాడీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, మెప్మా ఆర్‌పి, ఆశ కార్యకర్తలు, మహిళా పోలీసు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి



**కోటబొమ్మాళి, ఆగస్టు 17 ప్రభాతవార్త :**

మేకలు, గొర్రెలు పెంపకందారులు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కోరారు. మండలం తాటిపర్తి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ముందుగా మూగజీవాలకు గొర్రెలకు మరియు మేకలకు సామూహిక ఉచిత నట్టల నివారణ మందులను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ జిల్లా సంచాలకులు డాక్టర్ ఎం.కిషోర్, టెక్కలి డివిజన్ ఉపసంచాలకులు డాక్టర్ వి.జయరాజు, కోటబొమ్మాళి సహాయ సంచాలకులు డాక్టర్ మంద లోకనాథం, పశువైద్యులు డాక్టర్ ఎల్.కిరణ్‌కుమార్, డాక్టర్ వెంకటేష్, పిఎసిఎస్ అధ్యక్షులు బాడాన మురళి, సర్పంచ్ ప్రతినిధి రెడ్డి లక్ష్మణరావు పాల్గొన్నారు.


## కాకరాపల్లి సచివాలయం తనిఖీ



**సంతకవిటి, ఆగస్టు 17 ప్రభాతవార్త :**

సంత కవిటి మండలంలో బుధవారం కాకరాపల్లి సచివాలయంను తనిఖీ చేసారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారికి కావల్సిన సేవలనుఅందించాల్సిన బాధ్యత మనది అని చెప్పారు. రైతులు ప్రతి ఒక్కరు ఇకెవైసి చేయించాలని చెప్పడం జరిగింది. ఇకెవైసి చేసిన వారికి పంట నష్టం వర్తిస్తుందని అన్నారు.

## బాలికల జూనియర్ కళాశాలల్లో వసతులు ఏర్పాటు చేయండి



**ఇచ్ఛాపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త :**

నూతనంగా నిర్మాణంచేపడుతున్న ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని జనసేన నాయకులు దాసరి రాజు కోరారు. రెండేళ్ల క్రితం పూర్తయినప్పటికి భవనాలు ప్రారంభించలేదని చెప్పారు. ప్రభుత్వం మరుగుదొడ్లు నిర్మాణానికి నిధులు మంజూరుచేయకపోవడంతో కాంట్రాక్టర్ తన సొంత నిధులతో మరుగుదొడ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. దీనిపై జిల్లా వృత్తివిద్యాధికారి తోట ప్రకాశరావు కూడా సంప్రదించారు.



# ఫ్యాన్స్‌కు పండగే!

ఇండస్ట్రీలో ఇదొక విశేషమ..సుమారు 40 ఏళ్ల క్రితం విడుదల కావాల్సిన సినిమా ఒకటి ఇపుడు విడుదల కాబోతోంది. లెజండరీ హీరో దివంగత అక్కినేని నాగేశ్వరరావు, జయసుధ కలిసి నటించిన చిత్రం 'ప్రతిభింబాలు'.. ఈసినిమా ఎందుకో అపట్లో రిలీజ్ కాలేదు.. కారణాలు ఏమైతేనే. ఇపుడు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇది అక్కినేని, సినిమా ప్రేమికులకు మంచి సంతోషం కల్గించే వార్త.. ఎఎన్నార్ జయంతి పురస్కరిచుకుని ఈ ఏడాది సెప్టెంబర్20న ఈసినిమాన విడుదల చేయబోతున్నట్టు నిర్మాత రాధాకృష్ణమూర్తి తెలిపారు.. ఈ సినిమా థియేటర్లద్వారానే రిలీజ్ చేయనున్నట్టు పేర్కొన్నారు. ఈ మూవీలో ఇంకా తులసి, గుమ్మడి, కాంతారావు వంటి సీనియర్ నటీనటులు నటించారు.. సింగీతం శ్రీనివాసరావు , కెఎస్ ప్రకాష్ రావు దర్శకత్వం వహించిన చిత్రమిది. ఈచిత్రానికి చక్రవర్తి సంగీతం సమకూర్చారు..



# బేబీ బంప్‌తో కత్రినా!

కత్రినాకైఫ్.. 'మల్లీశ్వరి' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల అభిమానాన్ని చూర గొన్న అందాల భామ.. ఈచిత్రం విడుదలై 18 ఏళ్లు అయ్యింది.. విక్కీ కౌశల్‌ను వివాహమాడిన ఈ అందాల బొమ్మ లైఫ్‌లో సెటిల్ అయ్యిం ది..ఇదిలా ఉండగా పెళ్లైన తర్వాత ఓ ఫొటోగ్రాఫ్‌ను షేర్ చేసి ఇదిగో కత్రిన బేబీ బంప్ అంటూ ముంబై మీడియా ఓ ప్రచారాన్ని ఊదరగొట్టింది. కానీ ఇన్ని రోజులు ప్రతిసారీ సోషల్‌మీఇయాలోఈ పుకార్లను కొట్టిపారే సిందీ భామ.. ఇపుడు తాజాగా కత్రినా వదులుగా ఉన్న బ్రౌజర్ స్వెట్ షర్ట్ ధరించి ఎయిర్‌పోర్ట్‌లో కన్పించింది.. ఈ లుక్ ప్రెగ్నెన్సీ పుకార్లకు ఉసిగొల్పింది.. దీంతో ఓ నెటిజన్ ఆమె గర్భవతిగా కన్పి స్తోంది. ఇది మంది విషయం.. అని పేర్కొనగా, మరొకరు మాత్రం ఫిట్ ఫ్లాట్ టమ్మీ ఉన్న నటీమణుల్లో ఆమె ఒకరు.. కనుక ఇది (బేబీ బంప్) ఇపుడు స్పష్టంగా కన్పిస్తోంది త్వరలోనే ప్రకటిస్తారని ఆశిస్తున్నాను .అంటూ పేర్కొన్నారు. త్వరలో వీరి జంట అధికారికంగా ఈ విషయాన్ని ప్రకటిస్తారని ఫ్యాన్స్ ఆశగా ఎదురుచూస్తున్నారు.

# ఇది బిగ్ అచీవ్‌మెంట్...


క్రేజీ నిర్మాణ సంస్థలు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్లపై హీరో నిఖిల్, అనుపమ పరమేశ్వరన్ జంటగా చందు మొండేటి దర్శకత్వంలో కార్తికేయకు సీక్వెల్‌గా వచ్చిన కార్తికేయ2 చిత్రాన్ని టిజి విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ సంయుక్తంగా నిర్మించారు.. ఈనెల 13న థియేటర్లలో విడుదలై విజయవంతంగా ప్రదర్శించబడుతున్న సందర్భంగా చిత్రయూనిట్ సక్సెస్‌మీట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా జరుపుకున్నారు.. ఈ కార్యక్రమానికి ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, దిల్‌రాజు డైరెక్టర్ శ్రీవాసు, మైత్రీ అధినేత నవీన్ ఎర్నేని తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా అల్లు అరవింద్ మాట్లాడుతూ, ఈసినిమాను హిందీలో సరదాగా రిలీజ్ చేద్దామని 50 థియేటర్లలో రిలీజ్ చేస్తే అది రెండో రోజుకు 700 థియేటర్లలో ఆడుతుంది.. అంటే ఇవాల సినిమా లాంగ్వేజ్ అనే బారికేడ్లను క్రాస్ అయ్యి ప్రజల గుండెల్లోకి వెళ్లింది అంటే సినిమాలోసత్తా లేకపోతే అన్ని థియేటర్లలో ఆడదు కదా.. కాబట్టి ఈసినిమా ఇంకా పెద్ద విజయం సాధించాలని అన్నారు.. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ, ఇండియా వైజ్ అందరి ప్రేక్షకులకు రీచ్ చేసిన కార్తికేయ2 సినిమా హోల్ టీంకు కంగ్రాట్స్ అన్నారు.. ఆగస్టు నెల ఇండ్రస్టీకి ఊపిరి పోసిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. చిత్ర నిర్మాత జి.విశ్వప్రసాద్ మాట్లాడుతూ, మా సినిమాను ఇంత పెద్ద హిట్ చేసిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. చందు మొండేటి చాలా హార్డ్‌వర్క్ చేశారని, నిఖిల్, అనుపమ, టీం అలాగే టెక్నికల్ టీం అందరూ బాగా సపోర్ట్ చేయటంతో సినిమా బాగా వచ్చిందన్నారు. కార్యక్రమంలో హీరో అఖిల్, శ్రీవాస్, చిత్ర దర్శకుడు చందు మొండేటి తదితరులు మాట్లాడారు.

**కార్తికేయ2 సక్సెస్‌మీట్‌లో ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్**



# రామ్‌కమల్ ముఖర్జీ ...'1770'

ప్రముఖ బెంగాలీ రచయిత బంకించంద్ర చటర్జీ రచించిన ఆనందమర్ అనే నవల రచించిన వందే మాతర గీతాన్ని మన జాతీయ గేయంగా మనం స్వీకరించాం... ఆ పాట రాసి 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా దానికి సంబంధించిన మోషన్ పోస్టర్‌ను నిర్మాతలు శేలేంద్రకుమార్, సంజయ్ కుట్టి, కృష్ణకుమార్ బి. సూరజ్ శర్మ విడుదల చేశారు. ఈసందర్భంగా ప్రతిష్టాత్మక ప్రాజెక్టు 1770ను ప్రకటించారు.. ఎస్ఎస్1 ఎంటర్‌టైన్‌మెంట్, పికె ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై బహుభాషా చిత్రంగా ఈచిత్రాన్ని బకించంద్ర చటర్జీగారు రాసిన ఆనంద్ మఠ్ అనే నవలను ఆధారంగా చేసుకుని రూపొందించబోతున్నారు. పాన్‌ఇండియా దర్శకుడు రాజమౌళి దర్శకత్వ శాఖలో ఈగ, బాహుబలి వంటి భారీ చిత్రాలకు పనిచేసిన అశ్విన్ గంగరాజు ఈసినిమాను డైరెక్టు చేయబోతున్నారు. కార్యక్రమంలో దర్శకుడు అశ్విన్ గంగరాజు, రామ్‌కమల్, శైలేంద్ర, పికె ఎంటర్‌టైన్‌మెంట్ అధినేత సూరజ్ శర్మ, సుజోయ్ కుట్టి, కృష్ణకుమార్.బి తదితరులు మాట్లాడారు. 1770 చిత్రాన్ని హిందీ, తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, బెంగాలీ భాషల్లో రూపొందిస్తున్నారు.. ఈసినిమాలో ప్రధాన తారగణంను దసరాకు ముందుగానే నిర్ణయించ నున్నారు.. దీపావళినాటికి మొత్తం నటీనటులు, సాంకేతిక నిపుణులను ప్రకటిస్తామని తెలిపారు. ప్రస్తుతం దర్శకుడు అశ్విన్ తన టీంతో ఈచిత్రాన్ని పీరియాడిక్ సినిమాగా యూనిక్‌గా రూపొందించటానికి రీసెర్చ్‌చేస్తున్నారు.





# ఫుల్ ఎంటర్‌టైనర్

**-దర్శకులు వంశీధర్, లక్ష్మీనారాయణ**

పూర్ణోదయ మూవీ క్రియేషన్స్ అధినేత ఏడిద నాగేశ్వర రావు మనుమరాలు శ్రీజ నిర్మాతగా శ్రీజ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో నిర్మిస్తున్న చిత్రం ఫస్ట్‌డే ఫస్ట్‌షో. మిత్రవింద మూవీస్ సహ నిర్మాతగా వ్యవహ రిస్తోంది. ఈచిత్రాన్ని ఏడిదశ్రీరామ్ సమర్పి స్తున్నారు. శ్రీకాంత్‌రెడ్డి, సంచిత భాషు ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. సెప్టెంబర్ 2న చిత్రం విడుదల కానున్న సందర్భంగా చిత్ర దర్శకులు వంశీధర్‌గౌడ్, లక్ష్మీనారయణ మీడియాతో మాట్లాడారు. వారి మాటల్లోనే.. ఈ కథ మాకు చాలా ఎక్స‌యిట్ చేసింది.. దర్శకులుగా లాంచ్ అవ్వటం కంటే కథను అద్భుతంగా తీయాలనే ఆలోచనపైనే దృష్టిపెట్టాం.. తొలిసారిగా డైరెక్టర్‌గా అనుభవం లేదు.. మరొకరు ఉంటే బాగుంటుందని అనుకున్నాం.. దీంతో మేమిద్దరం అద్భుతమైన సమన్వయంతో పనిచేశాం.. ఇందులో హీరో పేరు శ్రీను. పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ అభిమాని... కాలేజీలో ఒక అమ్మాయిని ఇష్టపడుతుంటాడు. ఆ అమ్మాయి చాలా రోజుల తర్వాత శ్రీనుతో తొలిసారి మాట్లాడుతుంది.. పవన్‌కల్యాణ్ ఖుషి సినిమా ఫస్ట్‌డే ఫస్ట్‌షో టికెట్లు కావాలని అడుగుతుంది.. ఆ టికెట్లు సంపాదించటానికి శ్రీను ఎలాంటి ప్రయత్నాలు చేశాడనేది చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుంది.. ఈ కథ మొత్తం రెండు రోజుల్లో జరుగుతుంది.. హీరో గోల్,. ఫస్ట్‌డే ఫస్ట్‌షో టిక్కెట్లు సంపాదించటం . ఆగోల్ రీచ్ అయ్యే క్రమంలో చాలా సర్‌ప్రైజ్‌లు ఉంటా యి . కథ అందరికీ కనెక్ట్ అవుతుంది. ఇందులో చాలా అంశాలు రీక్రియేట్ చేశాం..సీనియర్లతో పనిచేయటం చాలా మంచి అనుభవం... వారి అనుభవంతో యాడ్ చేసిన ఫ్లేవర్ అద్భుతం అన్పించింది. వారితో పనిచేయటానికి కాస్త భయపడ్డాం.. తనికెళ్ల భరణిగారు లాంటి సీనియర్ నటులకు మనం ఏం చెప్పగలం.. అన్పించేది.. అయతే వాళ్లు గొప్ప ప్రోత్సాహం ఇచ్చారు. అంద రి సీన్స్ అద్భుతంగా వచ్చాయి. యంగ్‌టీంతో పనిచేయటాన్ని వాళ్లు ఎంజాయ్ చేశారు. పూర్ణో దయ అంటేనే క్లాసిక్.. సినిమాను ప్రేమించే నిర్మాతలు. సినిమాలో స్వర్ణయగం చూశారు.. శ్రీజ గారు చాలా ఉత్సాహంగా ఉంటారు. కొత్తగా చేయబోతున్న సినిమాల్లో చాలా కొన్ని ఆలోచనలు ఉన్నాయి. ఇంకా ఏదీ ఖరారు కాలేదు..

# 'ఒకే ఒక జీవితం' వీడియో

హీరో శర్వానంద్ 30వ సినిమాగా తెరకెక్కుతున్న చిత్రం ఒకే ఒక జీవితం... నూతన దర్శకుడు శ్రీకార్తీక్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. విభిన్నమైన కథాంశంతో ప్రేక్షకులను అలరించే ప్రముఖ నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ఈచిత్రంతో తెలుగు అడుగుపెడుతోంది.. ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ఆర్ ప్రభు నిర్మిస్తున్న ఈచిత్రం సెప్టెంబర్ 9న థియేటర్లలో విడుదల కాబోతోంది.. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఒకటే కదా.. సాంగ్ లిరికల్ వీడియోను విడుదల చేశారు. ఈపాట కథానాయకుడి జీవితం సోల్‌మేట్ సెర్చింగ్ నేపథ్యంలో చాలా ఆసక్తికరంగా సాగింది.. జేక్స్ బిజోయ్ ఈ పాట కోసం యూత్‌ఫుల్ ట్రెండీ ట్యూన్‌ను కంపోజ్ చేయగా, పాటకు కృష్ణకాంత్ అందించిన సాహిత్యం ఆకట్టుకుంది.. గౌతమ్ భరద్వాజ్ పాటను ఎనర్జిటిక్‌గా పాడిన విధానం ఆకట్టుకుంది. ఈసినిమా టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. అమ్మ పాట అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంది.. తెలుగు, తమిళ ద్విభాషా చిత్రంగా తెరకెక్కిన ఈ మూవీకి తరుణ్ భాస్కర్ డైలాగులు అందిస్తున్నారు. ఈచిత్రం తమిళంలో కణం పేరుతో ఏకకాలంలో విడుదల కానుంది..



# అందరూ ఎంజాయ్ చేస్తారు: రజనీ తాళ్లూరి

కామెడీ డ్రామా కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న చిత్రం 'కళాపురం'.. ఈచిత్రం ఈనెల 26న రిలీజ్ అవుతోంది.. ఇటీవల డిఫరెంట్‌కాన్సెప్ట్ కథలతో సినిమాలను ఎంపిక చేసుకుంటున్న కరుణకుమార్ ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ జీ స్టూడియోస్ , ఆర్4 ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రజనీతాళ్లూరి నిర్మిస్తున్నారు.. సత్యం రాజేష్, చిత్రం శీను, రక్షిత్ అట్లూరి తదితరులు నటించారు. తాజాగా ఈచిత్రం యూనిట్ మీడియాతో మాట్లాడింది.. నిర్మాత రజనీ మాట్లాడుతూ, తన భర్త ఈచిత్ర నిర్మాణంలో ఎంతగానో సపోర్ట్‌చేశారన్నారు. సినిమా చాలా బాగా వచ్చింద౯న్నారు. టీం కష్టపడి పనిచేసిందన్నారు. ఆగస్టు 26న ఈచిత్రం విడుదల కాబోతోందని తెలిపారు.. అందరూ ఈ మూవీని ఎంజాయ్ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు కరుణకుమార్, జీస్టూడియో నిమ్మకాయల ప్రసాద్, సత్యం రాజేష్, చిత్రశీను తదితరులు మాట్లాడారు.








# ఆది కెరీర్‌లో బెస్ట్ మూవీ

ఆది సాయికుమార్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం తీన్‌మార్ ఖాన్.. విజన్ సినిమాస్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం3గా ప్రముఖ వ్యాపారవేత్త డాక్టర్ నాగం తిరుపతిరెడ్డి ఈసినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. ఇందులో పాయల్ రాజ్‌పుత్‌హీరోయిన్‌గా నటిస్తోంది. నాటకం వంటి విభిన్న కథాంశంతో కూడుకున్న చిత్రాన్ని తెరకెక్కించి ప్రేక్షకులను అలరించిన దర్శకుడు కళ్యాణ్. జి.గోగణన దర్శకత్వంలో ఈమూవీ రూపొందింది.. ఇప్పటికే విడుదలైన టీజర్, పోస్టర్లకు మంచి స్పందన వచ్చింది. ఆగస్టు 19న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసంద ర్భంగా యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. నిర్మాత నాగం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కల్యాణ్ స్టోరీ చెప్పగానే సింగిల్ టేక్‌లో ఓకే చెప్పానని, ఆ తర్వాత ఆది బాబు దగ్గరకు వెళ్లి కథ చెప్పటం జరిగిందన్నారు. ఆయన వెంటనే ఓకే అన్నారని అన్నారు. ఆదిగారి కెరీర్ బెస్ట్ సినిమా ఇస్తానని అన్నానని, ఒక్కరోజు షూటింగ్ వెళ్లటంతో ఆది బాబుతో నాకు మంచి ర్యాపో ఏర్పడింది.. మంచి స్నేహితుడిగా మారిపోయాడని అన్నారు.. సాయికార్తీక్ వల్లే ఈసినిమాకు బీజం పడిందన్నారు.. సినిమాకు సంగీతంతో ప్రాణం పోయాలని సాయికార్తీక్‌తో అంటే ప్రాణం పెట్టాడు అన్నారు. తీన్‌మార్ ఖాన్ అనేది మా టీంకు బెస్ట్ మూవీ అవుతుందన్నారు. ఆగస్టు 19న ఈచిత్రం విడుదల కాబోతోందన్నారు.. కార్యక్రమంలో సంగీత దర్శకుడు సాయికార్తీక్, సాయికుమార్, ఆది సాయికుమార్, సిద్దు జొన్నలగడ్డ, అడివి శేష్, సుధీర్‌బాబు, దర్శకుడు కళ్యాణ్ జి.గోగణ, శ్రీకాంత్ అయ్యంగార్, పాయల్ రాజ్‌పుత్ తదితరులు మాట్లాడారు.



# సినిమాను సక్సెస్ చేయాలని కోరుతున్నా

డిఫరెంట్ టైటిల్, నేటితరం ఆడియనన్స కోరుకునే థ్రిల్లింగ్ సబ్జెక్టుతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. అం.అ: మూవీ. మునుపెన్నడూ చూడని డిఫరెంట్ కథకు తెరరూపమిస్తూ డైరెక్టర్ శ్యామ్ మండల ఈసినిమాను రూపొందిస్తున్నారు.. సుధాకర్ జంగం, లావణ్య హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం అం అ: .. రంగస్థలం మూవీ మేకర్స్ శ్రీపద్మఫిలిమ్స్ బ్యానర్‌పై జొరిగె శ్రీనివాస్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఈనెట 19న విడుదల కాబోతోంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. నిర్మాత శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ, ఈచిత్రాన్ని ప్రారంభించటానికి చాలా టైం పట్టిందన్నారు. ఈ కథకు కొత్తవాళ్లు అయితే బాగుంటుందని అన్పించిందన్నారు. ఆ టైంలో సుధాకర్ కన్పించారన్నారు. రెండు పాండమిక్స్ వచ్చినా తట్టుకున్నామన్నారు.. దర్శకుడు ఎంతో కష్టపడి సినిమాను తెరకెక్కించారని అన్నారు. అందరూ చాలా కష్టపడి పనిచేశారన్నారు.. ఆగస్టు 19న విడుదల కాబోతోందని, ఈ సినిమాను అన్నివర్గాల ప్రేక్షకులు ఆదరిస్తారని భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, దర్శకుడు శ్యాం మండల, హీరోయిన్ సిరి కనకాల, ఎడిటర్ జెపి, కెమెరామెన్ శివారెడ్డి తదితరులు మాట్లాడారు.




# 'మూడు చేపల కథ'



సమంత ఫేమం ముఖేష్‌కుమార్ దర్శకత్వం వహించిన రెండో చిత్రం మూడు చేపల కథ.. విడుదలకు రెడీ అవుతోంది.. రియలిస్టిక్ డాక్యుమెంటరీ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈచిత్రం ట్రైలర్ ఆవిష్కరణ సంస్థ కార్యాలయంలో నిరాడంబరంగా జరిగింది.. దర్శకుడు ముఖేష్ కుమార్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లోని సత్యసాయి జిల్లా, కదిరిలో జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా మూడు చేపల కథ ను రూపొందిం చామన్నారు.. అందరినీ అమితంగా ఆకట్టుకుంటుందనే నమ్మకం ఉందన్నారు. అతి త్వరలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు.. ఇంకా ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు అప్పాజీ, జీలన్,అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ పాల్గొన్నారు.. పృధ్వీ, అర్షద్ షేక్, బాలాజీ, సాయినాథ్, హర్ష, రెహ్మనన్ తదితరులు నటిస్తున్నారు.

# దసరాకు 'ఐక్యా' రిలీజ్

ఒఎల్‌పి మూవీస్ పతాకంపై కాయగూరల రాజేశ్వరి సమర్పించు సాయి చరణ్, పల్లవి జంటగా శ్రీనివాస్ జిఎల్‌బి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ఐక్యా... ఈచిత్రం షూటింగ్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని దసరాకు విడుదలకు సిద్ధంగా ఉంది.. ఈసందర్భంగా చిత్ర దర్శకుడు జిఎల్‌బి శ్రీనివాస్ మాట్లాడారు.. ఈనెల 25తో షూటింగ్ కంప్లీట్ అవుతుందన్నారు. ఒక ఐటమ్‌సాంగ్ సత్యప్రకాస్‌గారితో చేస్తున్నామని, గతంలో కూడ మూడు షెడ్యూల్స్‌లోచిత్రం పూర్తయిపోయిం దన్నారు. రెండు సాంగ్స్ చాలా బాగా వచ్చాయన్నారు. వరికుప్పల యాదగిరి, నాగేంద్రప్రసాద్ ఒక పాట రాస్తున్నారన్నారు. చాలా బాగా వచ్చాయన్నారు. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సినిమాను చేశామని, ప్రొడ్యూసర్‌గార ఎంతో సహకరించారన్నారు. కార్యక్రమంలో నిర్మాత కాయగూరల లక్ష్మీపతి మాట్లాడుతూ, తన సోదరుని కుమారుడు సాయి చరణ్ హీరోగా నటిస్తున్నాడని, వైజాగ్‌లోని ఓ ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో యాక్టింగ్ కోర్సులో శిక్షణ పొందినట్టు తెలిపారు.



విజయనగరం వార్త 25
గురువారం, 18 ఆగస్టు 2022 పార్వతీపురం మన్యం

# 9వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం



సాలూరు, ఆగస్టు 17 ప్రభాతవార్త :

వైఎస్సార్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజలకు ఏ కష్టం లేకుండా నీడనిచ్చే గొడుగు లాగ కాపాడుతామని బుధవారం ఉదయం పట్టణంలో తొమ్మిదో వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం డిప్యుటీ సిఎం పీడిక రాజన్నదొర ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో గొడుగు వేసుకుని ఇంటింటికి వెళ్ళి ప్రజలను పలకరించారు. కౌన్సిలర్ గొర్లె జగన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సచివాలయ వాలంటీర్లు స్థానికుల ఇంటి వద్దకు వెళ్ళి వారికి అందుతున్న సంక్షేమ పథకాలు డిప్యుటీ సిఎంకు వివరించారు. అనంతరం ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని వారు చెప్పిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ముఖ్యమంత్రి మూడేళ్ళ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఇంకా రెండేళ్ళలో మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోనే రాష్ట్రం అభివృద్ధిచెందుతుందన్నారు. ఆయనను మళ్లీ సీఎంను చేయాలని కోరారు. ఎమ్మెల్సీ రఘురాజు, కమిషనర్ శంకరరావు, వైస్ చైర్మన్ అప్పలనాయుడు, జరజాపు సూరిబాబు, రాపాక మాధవరావు, పిరిడి రామకృష్ణ, దండి శ్రీనివాసరావు, మేడిశెట్టి అప్పలనాయుడు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సవరణ బిల్లు ఉపసంహరించుకోవాలి



పార్వతీపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సవరణ బిల్లు, రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ జి.వో నెంబర్ 22ను ఉపసంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అద్యక్షులు మూడడ్ల కృష్ణమూర్తి అన్నారు. బుధవారం పార్వతీపురం మన్యం జిల్లా విద్యుత్‌శాఖ డివిజనల్ అధికారి కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో దర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచి విద్యుత్ సవరణ బిల్లు చట్టమైతే విద్యుత్ ఉత్పత్తి సంస్థలు విద్యుత్ పంపిణీ సంస్థలు మొత్తం కార్పొరేట్ కంపెనీల ప్రైవేటు ఏజెన్సీల వరం అవుతాయని ఇలాంటి సందర్భంలో కేంద్ర ప్రభుత్వం నియమించే కేంద్ర రెగ్యులేటర్ కమిషన్ చేతుల్లోకి వెళుతుందని ఇలా అయితే రాష్ట్ర ప్రభుత్వం ఆజమాయిషీ కూడా ఉండదని ఇలాంటి సందర్భంలో ప్రైవేటు కంపెనీలకు లాభదాయకమైన ధర నిర్ణయిస్తారని సబ్సిడీలు ఉండవు రైతులపైన పేద వినియోగదారులపైన విపరీతమైన బారం పడుతుందని ఇలాంటి సందర్భంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి నెలకొంటుందని కాబట్టి రైతలపైన విద్యుత్ భారం వేయడం సరికాదని అందువలన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జి.వో 22ను ఉపసంహరించుకోవాలన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ యదావిధిగా కొనసాగించి రైతులను అన్ని విదాలుగా ఆదుకోవాలని ఈ సందర్భంగా ఎ.పి రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో కోరుతున్నామన్నారు. లేకపోతే ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తామని నాయకులు అన్నారు. ధర్నా అనంతరం విద్యుత్ శాఖ డిఇ బి.వి కిశోర్‌కుమార్ పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ ఉపాధ్యక్షులు బంటుదాసు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు కరణం రవీంద్ర అఖిల భారత గ్రామీణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.సంఘం, సిఐటియు జిల్లా అద్యక్షులు జి. వెంకటరమణ, సిఐటియు నాయకులు కె.సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో చెరగని ముద్ర వేయాలి : ఎంపిపి



బొండపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలపట్ల ప్రజల్లో చెరగని ముద్ర వేయాలని ఎంపిపి చల్ల చెల్లంనాయుడు కోరారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో బుధవారం ఎంపిడిఒ ఎ.వేదవతి అద్యక్షతన వలంటీర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి చల్లచలంనాయుడు మాట్లాడుతూ వలంటీర్లు చిత్తశుద్దితో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. సమావేశాలకు హాజరు కాని వలంటీర్లకు ఉద్వాసన తప్పదన్నారు. ప్రజలకు వాస్తవ పరిస్థితులను వివరించాల్సిన బాధ్యత వలంటీర్లు తీసుకోవాలని జడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు కోరారు. ఈ సమావేశంలో ఇఒపిఆర్‌డి సి.మెచ్ సుగుణకరరావు తదితరులు పాల్గొన్నారు.

# శంబంగి సోదరులతో గ్రామాభివృద్ధి



బొబ్బిలి, ఆగస్టు 17 ప్రభాతవార్త :

నియోజకవర్గంలో శంబంగి సోదరులు చేసిన అభివృద్ధికి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నియోజకర్గంలో ఎక్కడ ఏవిధమైన పనులు చేపట్టాలన్నా తమ సొంతపనిగా భావించి అభివృద్ధి పథంలో నడుపుతున్నారు. తాగునీరు, సాగునీరు, డ్రైనేజీ కాలువలు, సిసి రోడ్లు, ప్రతీ గ్రామంలో మౌళిక సదుపాయాలు కల్పించడంలో అందవేసిన చెయగా పని చేస్తున్నారు. ప్రతీ గడపకు వెళ్లి ప్రభుత్వం నుంచు ఎంత వరకు ఉపకారం జరుగుతుంది, ప్రభుత్వ పథకాలలో మీరు భాగస్వాములు కావాలని కోరుతున్నారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువస్తున్న సమస్యలకు పరిష్కరిస్తున్నారు. దీనితో శంబంగి సోదరులు చేసిన సేవలు ప్రజలలో చిరస్థాయిగా నిలుస్థాయనడంలో సందేహం లేదు. ఏ గ్రామంలో చూసినా శంబంగి మార్కు ఉంటుందని నియోజకర్గ ప్రజలు అంటున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి తుట్ట నిరంజన్, కొల్లి రామకృష్ణ, కొల్లి రామినాయుడులు, కార్యదర్శి జగదీష్ పాల్గొన్నారు.

# యాప్ డౌన్‌లోడ్ చేసే ప్రసక్తే లేదు!



గరివిడి, ఆగస్టు 17 ప్రభాతవార్త :

ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్ ఆధారిత హాజరు నమోదుపై ఉపాధ్యాయ లోకం సహాయ నిరాకరణ చేపట్టింది. సొంత మొబైల్ ఫోన్‌లో యాప్ డౌన్‌లోడ్ చేసుకునే ప్రసక్తే లేదని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు గళం విప్పారు. ఈ మేరకు పాఠశాలల ప్రదానోపాధ్యాయులకు మండల విద్యాశాఖాధికారికి వినతి పత్రాలు అందించి తమ నిరసనను తెలియజేశారు. ప్రభుత్వం ఉపాధ్యాయులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఉపాధ్యాయ సంఘాల నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం డివైజ్‌లు, డేటా ఇస్తేనే యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని వివరాలు నమోదు చేస్తామని గరివిడి మండలంలో గల అన్ని ఉపాధ్యాయ సంఘాల నేతలు వెల్లడించారు. గరివిడి మండల విద్యాశాఖాధికారి పి. రామారావుకు మండల యుటిఎఫ్ అద్యక్షులు మీసాల రవికుమార్, ఎపిటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు మీసాల వెంకటరమణ, పిఆర్‌టియు కార్యదర్శి బి.నారాయణరావు వినతి త్రం అందించారు. అలాగే తాటిగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రామారావుకి ఆ పాఠశాల ఉపాధ్యాయులు, యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.సత్యశ్రీనివాస్, దనుంజయ్ జగన్నాథరావులు వినతి పత్రం అందించారు. ప్రభుత్వం ఉపాధ్యాయులపై వేదింపు చర్యలకు పాల్పడటం దారుణమని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కవ్వింపు చర్యలకు పాల్పడటం హేయమైన చర్య అని ఉపాధ్యాయులు ధ్వజమెత్తారు.

# ఘనంగా స్వర్గీయ సాంబశివరాజు జయంతి వేడుకలు

## – రోగులకు రొట్టెలు, పండ్లు వృద్ధులకు బట్టలు పంపిణీ



నెల్లిమర్ల, ఆగస్టు 17 ప్రభాతవార్త :

మాజీ మంత్రి, వైసిపి సీనియర్ నాయకుడు స్వర్గీయ పెనుమత్స సాంబశివరాజు 89వ జయంతి వేడుకలు స్వగ్రామంలో మొయిదలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన స్మృతి స్థలం వద్ద ఏర్పాటు చేసిన చిత్ర పటానికి ఆయన కుమారుడు, ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు), ఆ గ్రామ ఎంపీటీసీ , సాంబశివరాజు మనుమలు పెనుమత్స సంతోష్‌రాజు, అజిత్‌వర్మ, అభిమానులు, గ్రామస్తులు , పలువురు పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నెల్లిమర్లలోని మారుతి ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కుసుమంచి వృద్ధాశ్రమంలో వృద్ధులకు సురేష్‌బాబు, సంతోష్‌రాజు తదితరులు బట్టలను వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు,మొయిద పిఎసిఎస్ చైర్మన్ అట్టాడ కనకారావు, మొయిద సర్పంచ్ అట్టాడ కృష్ణ,నెల్లిమర్ల జూట్ మిల్లు శ్రామిక సంఘం అద్యక్షుడు పతివాడ అప్పారావు,కొండగుంపాం సర్పంచ్ పతివాడ అప్పన్న, పిఎసిఎస్ మాజీ అద్యక్షుడు పి.అప్పలరాజు, పూతికపేట మాజీ సర్పంచ్ యడ్ల గోవిందరావు,పార్టీ నాయకులు మొయిద లక్ష్మణరావు, రెడ్డి రామారావు, అట్టాడ శ్రీను, ఎడ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు స్వర్గీయ సాంబశివరాజు జయంతిని పురస్కరించుకుని విజయనగరం ప్రేమ సమాజంలోని వృద్దులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



విజయనగరం (ప్రభాత వార్త) :

భగవద్గీత యొక్క మూడు ఆత్మల సారం సంపూర్ణంగా తెలియజేయాలని ఉద్దేశ్యంతో ప్రబోధ సేవా సమితి, ఇందు జ్ఞాన వేదిక సంస్థ తరపున శ్రీకృష్ణాష్టమి వేడుకలు ప్రతి ఏటా నిర్వహిస్తున్నామని సంస్థ అధ్యక్షులు వి.శంకరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వేడుకలను ప్రబోధ సేవా సమితి, ఇందూజ్ఞాన వేదిక సంస్థ ఆధ్వర్యంలో గురజాడ కళాభారతి గ్రౌండ్‌లో ఈనెల 19వ తేదీన ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. త్రైతసిద్ధాంత ఆదికర్త ప్రబోధానంద యోగీశ్వరుల ఆశీస్సులతో గురజాడ కళా వేదికలో ఐదు రోజుల పాటు జన్మాష్టమి వేడుకలు జరుగుతాయని, శుక్రవారం మొదటిరోజు శ్రీకృష్ణుని పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం పూజలతో పాటు జ్ఞాన ప్రవచనాలు, గీతా శ్లోకాల పోటీలు విద్యార్థులకు నిర్వహిస్తామని తెలిపారు. విజయనగరం పట్టణంలో 23వ తేదీ మంగళవారం రోజు పల్లకీపై శ్రీకృష్ణ పరమాత్మ ప్రతిమను ఊరేగింపు నిర్వహిస్తామని, ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరారు. ప్రబోధసేవా సమితి తరపున విజయనగరం జిల్లాలో బొబ్బిలి, గజపతినగరం, రాజాం, చీపురుపల్లి మండలం గొల్లలపాలెంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రాజేష్, సివిఎస్ నాయుడు, రాజు, వంశీ, సూరిబాబు, ప్రసాద్, కోటి, రాము, జగ్గారావు పాల్గొన్నారు.

# అసంతృప్తి నాయకులు ఒకటైన వేళ!



పూసపాటిరేగ, ఆగస్టు 17 ప్రభాతవార్త :

పూసపాటిరేగ మండల స్థాయిలో ఉన్న నాయకులపై కొన్ని పంచాయతీలకు సంబందిచిన సీనియర్ నాయకులు కొంతకాలంగా అసంతృప్తితో ఉన్న విషయం అందరికీ తెలిసిందే. వర్గాల వారీగా ఎవరికి వారు సమావేశాలు పెట్టుకోవడం వలన మండలంలో ఉన్న వైసిపి కార్యకర్తలకు పెద్ద తలనొప్పిగా మారుతుందని చెప్పుకునేవారు. బుధవారం వెంపడాం గ్రామంలో జరిగిన ఒక చిన్న కార్యక్రమంలో వర్గ రాజకీయాలకు ముగింపు పలికి ఒకటైన సందర్భంగా కార్యకర్తలు ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎం.పి బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ సురేష్‌బాబు, రానున్న రోజుల్లో వైఎస్సాఆర్‌సిపి జెండాను ప్రతి పల్లెలోనూ రెపరెపలాడాలని వైఎస్సాఆర్ నాయకులు, కార్యకర్తలకు సూచించారు.


# పాచిపెంటకు అవార్డుల పంట!



పాచిపెంట, ఆగస్టు 17 ప్రభాతవార్త :

మండలంలో వివిధ రంగాల్లో పనిచేసిన ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తించి రాష్ట్ర హోంమంత్రి చేతుల మీదుగా పలువురు ఉద్యోగులకు అవార్డులు అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా వీరికి ప్రసంసా పత్రాలను 15రోజున అందించారు. పాచిపెంట మండల కేంద్రంలో స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్న పాంచాలి కృష్ణాజీరావుకు గత రెండు దశాబ్దాలుగా ప్రతి యేటా అనేక ప్రశంసా పత్రాలను జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు అందుకున్నారు. ఈయన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పేద విద్యార్థులకు ఆర్థికంగా సహాయ సహకారాలు అందించి వారి విద్యాభివృద్ధికి సహకరిస్తూ అనేక సేవా కార్యక్రమంలో ముందుండటంతో అధికారులు ప్రజాప్రతినిధులు గుర్తించి అనేక సన్మానాలు కార్యక్రమాలు చేపట్టారు. అదేవిధంగా పాచిపెంట మండలం వ్యవసాయ అధికారిగా పని చేసిన కొల్లి తిరప్పరావుకు రాష్ట్ర హోం మంత్రి జిల్లా కలెక్టర్ సమక్షంలో ఆగస్టు 15న ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అలాగే స్థానిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న వైద్యాధికారిణి వి.వి. లక్ష్మికి ప్రశంసా పత్రం అందుకున్నారు.

# నరకాన్ని తలపిస్తున్న రోడ్లు..!



శృంగవరపుకోట, ఆగస్టు 17 ప్రభాతవార్త :

ప్రస్తుతం చాలా ప్రాంతాలలో మట్టి రోడ్డును మెటల్ రోడ్డుగా, సిసి, ఏకంగా తారు రోడ్లుగా నిర్మాణాలు జరుగుతుండటం చూస్తున్నాం... కానీ తారు రోడ్డు పూర్తిగా మట్టి రోడ్డుగా మారడం విశేషం. ఈ విచిత్రం మండలంలోని బొడ్డవర ప్రాంతంలో చోటు చేసుకుంది. గత 20 ఏళ్ళ క్రితం బొడ్డవర నుంచి అమ్మపాలెం రైల్వేస్టేషన్, మెట్టపాలెం, లక్ష్మీపురం గ్రామాల వరకు పక్కాగా తారు రోడ్డు నిర్మాణం చేపట్టారు. అయితే ఈ తారురోడ్డుపై గ్రామాలతో పాటు సమీపంలో కొండ ప్రాంతంలో ఉన్న దారపర్తి గిరిజన ప్రాంతం ప్రజలకు కూడా అందుబాటులో ఉంది. అయితే ఈ రోడ్డులో రెండు తెల్లరాయి పరిశ్రమలు ఉన్నాయి. ఈ పరిశ్రమలకు రోజూ రాత్రి, పగలు భారీ వాహనాలు రాకపోకలు జరిగాయి. దీంతో భారీ వాహనాల రాకపోకలతో తారు రోడ్డు పూర్తి స్థాయిలో దెబ్బతింది. అలాగే మట్టి లారీలు రాకపోకలు కూడా జరగడంతో రోడ్డు గుండా పెద్ద పెద్ద గోతులు ఏర్పడి భయాందోళనగా రోడ్డు తయారైంది. దీంతో ఆయా గ్రామాలకు నిత్యం రాకపోకలు సాగిస్తున్న పాదచారులు, వాహనదారులు నరకాన్ని అనుభవిస్తున్నారు. గత మూడేళ్లుగా ఇదే పరిస్థితి. ఇప్పటికైనా సంబందిత అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి తారురోడ్డు మరమ్మతులకు తగు చర్యలు చేపట్టాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు.

## జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, విలువల సాధన కోసమే

# ఏపీయూడబ్ల్యుజే ఆవిర్భవించింది




విజయనగరం (ప్రభాత వార్త) :

జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, పత్రికా ప్రమాణాలు, విలువల సాధన కోసమే ఏపీయూడబ్ల్యుజే యూనియన్ ఆవిర్భవించిందని వక్తలు కొనియాడారు. యూనియన్ 65వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా యూనియన్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో బుధవారం గురజాడ పబ్లిక్ స్కూల్ వద్ద పలువురు రచయితలకు సన్మానం చేశారు. యూనియన్ రాష్ట్రకార్యదర్శి పి.ఎస్.ఎస్.వి. ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి పంచాది అప్పారావు అధ్యక్షత వహించారు. వాజీ ఛానల్ ఎండి జి.శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. జిల్లాకు చెందిన రచయితలు డాక్టర్ జక్కు రామకృష్ణ, దవళ సర్వేశ్వరరావు, చివుకుల శ్రీలక్ష్మి, శ్రేయ, డోకి చంద్రశేఖర్‌లను యూనియన్ ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఏపీయూడబ్ల్యుజే యూనియన్ జర్నలిస్టల సంక్షేమానికి చేపడుతున్న కార్యక్రమాలు హర్షణీయమన్నారు. మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి జర్నలిస్టులకు అండగా ఉండాలన్నారు. సమాజంలో జర్నలిస్టుల పాత్ర అమోఘమైందన్నారు. యూనియన్ వ్యవస్థాపకులు మానికొండ చలపతిరావుకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు టి.రాధాకృష్ణ, వి.మహాపాత్రో, ఎలిశెట్టి సురేష్, కె.జె.శర్మ వై.ఎస్.పంతులు, నాగరాజు, రవి, విజయభాస్కర్, చక్రవర్తి, గొట్టాపు త్రినాధ్, పి.శ్రీనివాసరావు, భరత్ కుమార్, కెమెరామేన్ శ్రీనివాస్, వెంకట్, గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అంబటి సత్రం వద్ద ప్రెస్‌క్లబ్ ఆవరణలో ఉన్న జర్నలిస్టు పితామహుడు సి.వై.చింతామణి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

# ఎస్సీ, ఎస్టీ అత్యాచార కేసుల పరిహారం సత్వరమే అందజేయాలి

## జిల్లా కలెక్టర్ సూర్యకుమారి



విజయనగరం (ప్రభాత వార్త) :

ఎస్సీ, ఎస్టీ అత్యాచార కేసులను త్వరితగతిన పరిష్కరిస్తూ బాధితులకు అందవలసిన పరిహారాన్ని సత్వరమే అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశించారు. ఈ విషయంలో పోలీస్, డిఆర్‌ఓల మధ్య సమన్వయం ఉండాలన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సమావేశం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విచారణలో ఫిర్యాదుదారుల నివేదికలు తప్పుగా తేల్చినపుడు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ వారి అనుమతి పొందిన తరువాత మాత్రమే ఫాల్స్ కేసుగా ధ్రువీకరణ చేయాలన్నారు. అత్యాచార బాధితులకు భూమి మంజూరు విషయంలో జాప్యం జరుగుతున్నదని డిడి కలెక్టర్ దృష్టికి తీసుకురాగా నిర్దేశిత ప్రదేశంలో భూమి అందుబాటులో లేకపోవడంతో మంజూరు చేయలేదని గంట్యాడ, పూసపాటిరేగ తహశీల్దార్లు తెలిపారు. 15 రోజుల్లో భూమిని గుర్తించి మంజూరు చేయాలని ఇద్దరు తహశీల్దార్లుకు కలెక్టర్ సూచించారు. ఎస్సీ, ఎస్టీ రక్షణ చట్టం క్రింద మార్చి నుండి జులై వరకు జిల్లాలో మొత్తం 54 కేసులు నమ్మోదయ్యాయని అదనపు ఎస్పీ సత్యనారాయణ తెలిపారు. ఇందులో 40 కేసులు విచారణలో వున్నాయని, కోర్టులో ఏడు కేసులు ట్రయల్‌లో ఉన్నాయని, ఏడు కేసులు బదిలీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ గణపతిరావు, సోషల్ వెల్ఫేర్ డిడి రత్నం, ట్రాఫిక్, ఎస్సీ, ఎస్టీ సెల్ డిఎస్పీలు, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్, జిల్లా అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.

# వాడివేడిగా జరిగిన సర్వసభ్యసమావేశం



దత్తిరాజేరు, ఆగస్టు 17 ప్రభాతవార్త :

మండల కార్యాలయ భవనంలో బుధవారం ఎంపిపి గేదెల సింహాద్రప్పలనాయుడు అద్యక్షతన వాడివేడిగా సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఆ గ్రామాల పరిధిలో మంచినీటి కొళాయిలు లేవని వీధిలైట్లు వేయడానికి లైన్‌మాన్ అందుబాటులో లేరని గ్రామ ప్రజల ముందు తలదించుకునే పరిస్థితి ఏర్పడుతుందని ఎంపిపి ముందు మొరపెట్టుకున్నారు. అదేవిధంగా వెలుగు కార్యాలయంలో పని చేస్తున్న బుక్ కీపర్లు లబ్దిదారులకు బ్యాంకుల్లో రుణాలు పొందేటప్పుటు చేతివాటం చూపిస్తున్నారని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఎంపిపి, జడ్పీటీసీ ముందు మొరపెట్టుకున్నారు. అన్ని శాఖాధికారులతో ఎంపిపి మాట్లాడే సమస్యలు పరిష్కరించే విధంగా చూస్తానని సమావేశంలో తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపిపి బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, వైస్ ఎఎంసి చైర్మన్ మండల శ్రీనివాసరావు, పిఎసిఎస్ అద్యక్షులు సుమల శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ సభ్యులు మంత్రి అప్పలనాయుడు, తహశీల్దార్ రమణమ్మ, ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం, మండల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# పెద్దలు వాడిన ఆహారం తింటే వ్యాధులు దూరం

## – కర్షకమహర్షి ఆసుపత్రి అధినేత డాక్టర్ ద్వారపురెడ్డి రామ్మోహనరావు



గరుగుబిల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త :

మనం కష్టపడే ప్రతి రూపాయి కడుపుకోసమేనని అలాంటి బయట వండే ఫాస్ట్‌ఫుడ్‌ని రుచులు కోసం అలవాటు పడి అనారోగ్య పాలవుతున్నారని కర్షకమహర్షి ఆసుపత్రి అదినేత డాక్టర్ ద్వారపురెడ్డి రామ్మోహనరావు అన్నారు. మండలలోని కొత్తూరు గ్రామంలో బుధవారం సమావేశంలో మాట్లాడుతూ స్వచ్ఛమైన ఆహారాన్ని విడిచి పెడుతున్నాం మనకు పూర్వీకులు కాలం నుంచి మన పెద్దలు వాడిన ఆహారం మనం వాడితే ఎటువంటి వ్యాధులు మన దరికి చేరవు. ఆ ఆహారం ఏమిటి అనేది మనం చూసుకున్నట్లయితే పాలు, తేనే, బెల్లం పాకం, నువ్వులు పచ్చివి వేరుశెనగ గుడ్లు, పచ్చివి బాదం, జీడిపప్పు, ఖర్జ్రం, కిస్‌మిస్ పండ్లు తినటం వలన ఆరోగ్యంగా ఉంటామని మరి ముఖ్యంగా పచ్చగడ్డిలో 97 శాతం ప్రోటీన్లు మూడు శాతం నీరు ఉంటుందని పచ్చగడ్డి మనం తీసుకోవటం వలన మంచ ఆరోగ్యాన్ని ఇస్తుంది పప్పులు ఆకుకూరలు కాయగూరలు పచ్చివి మాత్రమే తినాలి వండి పదార్థాలలో కార్బొహైడ్రెట్స్ ప్రోటీన్స్ విటమిన్స్, మినరల్స్ తగ్గటమే కాక విషపూరితమైన ఆహారం అవుతుందని అన్నారు. ప్రస్తుత వాతావరణంలో బతకాలి అంటే పాత ఆహారం అయినా పోపు గింజనలు పండ్లు కాయగూరలు, దంపులు ఆకుకూరలు పచ్చిగా తినాలన్నారు. మీరు కూడా ఈ ఆహారపు అలవాట్లు పాటిస్తే ఎటువంటి అనారోగ్యం రాదని వండినవి తిని ఎంత మంది డాక్టర్లు దగ్గరికి వెళ్లిన ఫలితం ఉండదని వివరించారు.

18-8Pg10:Layout 1 8/18/22 12:38 AM Page 1



# ఆట



# నేటినుంచి భారత్ వర్సెస్ జింబాబ్వే

## అరుదైన రికార్డుకోసం దీపక్ హుడా తహతహ

**హరారే:** జింబాబ్వేతో మూడు వన్డేలసిరీస్ గురువారంనుంచి ప్రారంభం అవుతోంది. మొత్తం మూడు మ్యాచ్‌లను హరారే లోనే నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభం అయ్యే మొదటిమ్యాచ్‌కు సంబంధించి టీమిండియా జట్టుమొత్తం ఇపుడు హరారేలోనే మకాంచేసింది. నీటికొరత కారణంగా ఎక్కువ స్విమ్మింగ్ పూల్స్‌లో ఉండవద్దంటూ బిసిసిఐ కూడా క్రికెటర్లకు ఆదేశాలు జారీచేసింది. ఇదిలా ఉంటే మొదటి వన్డేలో విజయంసాధిస్తే దీపక్ హుడా అరుదైన రికార్డు సాధిస్తాడు. గత ఫిబ్రవరిలో జట్టులోకి అరంగేట్రంచేసిన దీపక్ హుడా ఇప్పటివరకూ 14 మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో తొమ్మిది టి20లు, ఐదు వన్డేలు ఉన్నాయి. ఈ 14 మ్యాచ్‌ల్లోనూ టీమిండియా విజయం సాధించింది. దాంతో దీపక్‌హుడా టీమ్‌లో ఉంటే టీమిండియా గెలుపు ఖాయమన్న ప్రచారం ముమ్మరం అయింది. హుడా కూడా విధ్వంసక హిట్టింగ్‌తో టీమ్‌స్కోరును పెంచుతున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఎంట్రీ అయ్యాక 14 మ్యాచ్‌ల్లో విజయాలను చవిచూసిన భారత ఆటగాడు ఎవరూ లేరు. ఓవరాల్‌గా మాత్రం ఈ రికార్డ్‌లో రొమేనియాకి చెందిన సాత్విక్ నదిగొట్ల 15 మ్యాచ్‌లతో టాప్‌లో ఉన్నాడు. సాత్విక్ దీపక్‌హుడా తర్వాత ఈరికార్డులో దక్షిణాఫ్రికా డేవిడ్‌మిల్లర్ 13 మ్యాచ్‌లతో ఉన్నాడు. ఇపుడు హరారేమ్యాచ్‌లతో దీపక్ హుడా మరో రికార్డుసాధించేపనిలో ఉన్నాడు. ప్రస్తుతం జట్టులో కెఎల్‌రాహుల్‌శిఖర్‌దావన్ రుతురాజ్‌గైక్వాడ్, శుభమ న్‌గిల్, దీపక్‌హుడా, రాహుల్‌త్రిపాఠి, ఇషాన్‌కిషన్, సంజూశాంసన్‌వంటివారు జింబాబ్వే వన్డే సిరీస్‌లో ఎంపికయ్యారు. అయితే ఈ వన్డేసిరీస్‌లో జింబాబ్వే జట్టును తేలిగ్గా అంచనావేయవద్దని క్రికెట్ పండితులు చెపుతున్నారు. బంగ్లాదేశ్‌ను చిత్తుచేసి వన్డే, టి20 సిరీస్‌సొంతంచేసుకుంది. కోచ్‌గా లక్ష్మణ్ ఇప్పటికే జట్టుసభ్యులకు సూచనలిస్తున్నాడు. ఇప్పటివరకూ ముఖాముఖి 673 వన్డేమ్యాచ్‌లు ఆడాయి. భారత్ 51 విజయాలుసాధిస్తే జింబాబ్వే 10మ్యాచ్‌ల్లో గెలిచింది. రెండుమ్యాచ్‌లు ఎటూ ఫలితం తేలలేదు. ఇరుజట్లు ఎనిమిది ద్వైపాక్షిక సిరీస్‌ల్లో ఢీకొనగా ఏడింటిని భారత్, ఒకసిరీస్‌ను జింబాబ్వే సొంతంచేసుకున్నాయి.

## నన్ను బలిపశువుచేసే కుట్రజరుగుతోంది

### విండీస్ మేనేజ్‌మెంట్‌పై ఆండ్రూ రస్సెల్ ధ్వజం



**న్యూఢిల్లీ:** వెస్టిండీస్ టీమ్‌మేనేజ్‌మెంట్‌పై ఆ దేశ ఆల్‌రౌండర్ ఆండ్రీ రస్సెల్ మండిపడ్డాడు. వెస్టిండీస్ క్రికెట్ జట్టులో తనను బలిపశువుచేసే ప్రయత్నాలుచేస్తున్నారని ఆరోపించాడు. జట్టుకోచ్ ఫిల్ సిమ్మన్స్ సీనియర్ ఆటగాడు ఆండ్రూ రస్సెల్‌మధ్య మాటలయుద్ధం కొనసాగుతోంది. సిమ్మన్స్ తన మాటల్లో జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించడంకంటేఫ్రాంచైజీ క్రికెట్ ఆడేందుకు చాలామంది ఇష్టపడుతున్నారని తెలిపాడు. అలాగే టీమ్‌కు ఆడాలని ఎవరినీ రిక్వెస్ట్‌చేయమని కూడా చెప్పాడు. ఈ వ్యాఖ్యలపై రస్సెల్ స్పందించాడు. ఇలాంటిపరిస్థితి వస్తుందని ముందే నాకు తెలుసని, ఇపుడు నిశ్శబ్దంగా ఉండటమే మేలని ట్వీట్‌చేసాడు. ఇంగ్లండ్ వేదికగా జరుగుతున్న ది హండ్రెడ్ టోర్నమెంట్ ఆడుతున్న రస్సెల్ మరోసారి కీలకంగా మాట్లాడాడు. తనను బలిపశువునుచేసేందుకు విండీస్ మేనేజ్‌మెంట్ ఇలాంటి ఆరోపణలుచేస్తోందనిముందే ఊహించానని చెప్పాడు. విండీస్ కోచ్ వ్యాఖ్యలపట్ల సైలెంట్‌గా ఉంటా. అంతకుముందు జరిగిన చర్చల్లో స్పష్టంగా మాట్లాడుకున్నాం. అందుకే ఇప్పుడు చెడ్డవాడిగాచేసి బలిపశువులా బస్సుకిందకు తోసేయాలనిచూస్తున్నారు. విండీస్‌జట్టుతో ఆడాలని, రెండుప్రపంచకప్‌లను గెలవాలని ఉంది. అయితే అలాంటి అవకాశం ఉందని మాత్రం చెప్పలేను. నిజాయితీగా చెప్పాలంటేఫ్రాంచైజీతరపున ఆడేటపుడు రెండు సెంచరీలుచేసానని చెప్పాడు. మాకు కూడా కుటుంబాలున్నాయని, కెరీర్‌లో వచ్చిన అవకాశాలు అందుకోవాల్సిన అవసరం ఉందని అన్నాడు. ఇపుడు తనకు 34 ఏళ్లు అని ఇప్పటికీ విండీస్‌కోసం ప్రపంచకప్‌లను గెలిపించాలనే లక్ష్యంతోఉన్నానని రస్సెల్ పేర్కొన్నాడు.

## తండ్రి కాబోతున్న యుజ్వేంద్రచాహల్?



**న్యూఢిల్లీ:** టీమిండియా వెటరన్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ త్రండి కాబోతున్నాడు. ఆతని సతీమ ణికొరియోగ్రాఫర్ ధనశ్రీవర్మ గర్భిణీ అని తెలుస్తోంది. అందరితో సరదాగాను, విభిన్నపోస్టులతో ఫాన్స్‌కు సైతం మతిపోగోట్టే చాహల్ ఇటీవల ఒక సీరియస్ పోస్టుతో అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఎన్నడూ లేనివిధంగా ఓక్రియేటివ్ పిక్చర్‌ను షేర్‌చేసాడు. దానిపై న్యూలైఫ్ లోడింగ్ అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. దాంతో ఆతని సతీమణి ప్రెగ్నెంట్ అయినట్లుందని ఫ్యాన్స్ కామెంట్‌చేస్తున్నారు. త్వరలోనే చాహల్ తండ్రి కానున్నట్లు ఆతడికి అభినందనలు చెపుతున్నారు. రెండురోజులక్రితమే చాహల్ సోషల్‌మీడియాలో జుగుప్సాకరమైన ట్రోలింగ్ చవిచూసాడు. ఆతని సతీమణి పై కొందరు ఆకతాయిలు హద్దులు దాటి విమర్శించారు. జాగ్రత్తగా ఉండాలనిసూచించారు. లేకుంటే వెటరన్ వికెట్‌కీపర్ దినేశ్ కార్తీక్‌కు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. సూర్య ఇచ్చిన పార్టీకి ధనశ్రీ చాహల్‌తోకాకుండా సూర్యకుమార్‌యాదవ్‌తో హాజరవడమే ఈ సందేహాలకు తావిచ్చింది. వీటన్నింటినీ కొట్టిపారేసిన చాహల్ తాజాగా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా చేసిన పోస్ట్ ఇపుడు తాను తండ్రి కాబోతున్నట్లు పరోక్షంగా చెప్పినట్లయింది.

## కెకెఆర్ హెడ్‌కోచ్‌గా చంద్రకాంత్ పండిట్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో కోల్‌కత్తా నైట్‌రైడర్స్ హెడ్‌కోచ్‌గా చంద్రకాంత్ పండిట్ ఎంపికయ్యాడు. ఐపిఎల్ 2022 సీజన్‌లో కోల్‌కత్తా హెడ్‌కోచ్‌గా న్యూజిలాండ్ మాజీ క్రికెటర్‌బ్రెండన్ మెక్‌కలమ్ వ్యవహరించాడు. కానీ ఈ ఏడాద ఐపిఎల్‌లో కోల్‌కత్తానైట్‌రైడర్స్ కనీసం ప్లే ఆఫ్స్‌కి కూడా అర్హత సాధించలేదు. మరోవైపు మెక్‌కల్లమ్ ఇటీవల ఇంగ్లండ్ టీమ్‌కి హెడ్‌కోచ్‌గా వెళ్లాడు. దాంతో ఆతని స్థానంలో కోల్‌కత్తా నైట్‌రైడర్స్ హెడ్‌కోచ్‌గా చంద్రకాంత్‌ని నియమించినట్లు కెకెఆర్ బుధవారం వెల్లడించింది. కోచ్‌గా రంజీల్లో చంద్రకాంత్‌కి తిరుగులేని రికార్డు ఉంది. ఆతని పర్యవేక్షణలో ముంబయి టీమ్ మూడుసార్లు రంజీ టైటిల్‌ని గెలవగా విదర్భ రరెండుసార్లు అదికూడా బ్యాక్‌టు బ్యాక్ విజేతగా నిలిచింది. అలాగే మధ్యప్రదేశ్‌కూడా ఒకసారి చంద్రకాంత్‌కోచింగ్‌లో రంజీటైటిల్ గెలిచింది.

## ఫాన్స్‌తో రోహిత్ సెక్యూరిటీకి పాట్లు

**ముంబయి:** టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మని చూసేందుకు ముంబయిలో ఫాన్స్ ఎగబడ్డారు. గురువారం నుంచి జింబాబ్వేతో మూడు వన్డేల సిరీస్‌ని భారత్‌జట్టు ఆడుతుండగా ఇప్పటికే కెఎల్‌రాహుల్ కెప్టెన్సీలోని టీమిండియా అక్కడికిచేరుకుంది. కానీ ఈ టూర్‌కి రోహిత్‌శర్మని ఎంపికచేయని భారత్ సెలక్టర్లు ఆతడికి రెస్ట్ ఇచ్చారు. ఈనెల 27 నుంచి ఆసియా కప్‌ప్రారంబం కానుండటంతో రోహితతోపాటు కోహ్లీ, రిషబ్‌పంత్, రవీంద్రజడేజా తదితరులకు రెస్ట్ ఇచ్చారు. ఈ విరామంలో రోహిత్ ఫ్యామిలితో ఎంజాయ్‌చేస్తున్నాడు. ముంబయిలోని ఒక రెస్టారెంట్‌లోభోజనానికి రోహిత్‌శర్మ వెళ్లాడు. కానీ అక్కడికి వచ్చిన సమాచారం తెలుసుకున్న అభిమానులు పెద్ద సంఖ్యలో రెస్టారెంట్‌కు చేరుకున్నారు. వారిని కట్టడిచేయడం సెక్యూరిటి సిబ్బందికి భారంగామారింది. అదేసమయంలో రోహిత్‌శర్మ తనభోజనంముగించుకుని రెస్టారెంట్ వెలుపలికి వచ్చాడు. కనిపించగానే ఫాన్స్ గట్టిగా కేకలువేస్తూ ఆతని వద్దకు వచ్చేందుకు దూకుడుగా వచ్చారు. దాంతో సెక్యూరిటీ వారిని అదుపుచేయలేకపోయారు. వెంటనే రోహిత్ శర్మ వద్దకివెళ్లిన సెక్యూరిటీసిబ్బంది రెస్టారెంట్‌లోపలికి మళ్లీ వెళ్లాలని విజ్ఞప్తిచేసారు. దాంతో హిట్‌మాన్ మళ్లీ లోపలికి వెళ్లాడు. ఫాన్స్‌ను అక్కడినుంచి పంపించేసిన తర్వాత రోహిత్ ఇంటికివెళ్లాడు. ఇపుడు ఈ విడియో నెట్‌లో చక్కర్లు కొడుతోంది.







## జీవనభృతికోసం వినోద్ కాంబ్లి తంటాలు

### పనిప్పించాలని ముంబయి క్రికెట్ అసోసియేషన్‌కు విజ్ఞప్తి

**ముంబయి:** భారత దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ ఒకప్పటి సహచర ఆటగాడు వినోద్ కాంబ్లి పనికోసం ఇపుడు ముంబయి క్రికెట్ అసోసియేషన్‌ను అభ్యర్థిస్తున్నాడు. సచిన్‌తోకలిసి స్కూల్‌డేస్‌లోనే ప్రపంచ రికార్డుస్థాపించిన కాంబ్లి అంతర్జాతీయ క్రికెట్‌లోను తన ఎంట్రీని ఘనంగా చాటుకున్నాడు. భారత్ తరపున ఆడిన మొదటి ఏడు టెస్టుల్లోనే 113.29 సగటుతో 793 పరుగులుచేసాడు. వీటిలో రెండు డబుల్ సెంచరీలున్నాయి. జట్టులోకి వచ్చిన కొత్తలోనే ఆతడు వ్యసనాల బారినపడ్డాడు. అతిగా మద్యంసేవించడం, గొడవలు ఆతడిని భారత్‌జట్టుకి క్రమంగా దూరంచేసాయి. 1993లో టెస్టుల్లోకి అరంగేట్రంచేసిన వినోద్ కాంబ్లి 1995 తర్వాత మళ్లీ ఐదురోజుల ఫార్మాట్‌లో ఆడలేకపోయాడు. అలాగే 2000 తర్వాత వన్డేలకీ దూరం అయ్యాడు. ఓవరాల్‌గా ఆతని కెరీర్‌కేవలం తొమ్మిదేళ్లలోనే ముగిసింది. మరోవైపు ఆతని సహచర క్రికెట్ సెచిన్ టెండూల్కర్ ఏకంగా 2 4ఏళ్లు అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడిన సంగతి తెలిసిందే. కాంబ్లి రిటైర్మెంట్ తర్వాత పూర్తిగా క్రికెట్‌కు దూరం అయ్యాడు. వినోద్‌కాంబ్లి కేవలం బిసిసిఐ అందిస్తున్న 30వేల పింఛన్‌తోనే జీవనం సాగిస్తున్నాడు. ఈ పింఛన్ ఎంతమాత్రం సరిపోవడంలేదని అందుకే కుటుంబాన్ని చూసుకునేందుకు తనకు క్రికెట్‌పరంగా కోచ్ లేదా ఏదైనా పని ఇప్పించాలని ముంబయి క్రికెట్ అసోసియేషన్‌కు విజ్ఞప్తిచేస్తున్నట్లు చెప్పాడు. కోచ్ లేదా మరేదైనా పనిలోచేరాలని నిర్ణయించుకున్నట్లు 50 ఏళ్ల కాంబ్లి చెప్పాడు. కోచ్‌గా పనిచేసేందుకు బరువు తగ్గిన కాంబ్లీ తెల్లగడ్డంతో గుర్తుపట్టలేనివిధంగా మారాడు. ఒకవైపు స్క్రీన్ దెబ్బతిన్న ఫోన్‌నే వాడుతున్నాడు. క్రికెట్ క్లబ్‌కు క్యాబ్‌లో వెళ్లలేని దుస్థితి. ఆతడి సన్నిహితుడు నదీమ్ మెమన్ తన కార్లో బాంద్రా వెస్ట్‌లోని ఆతడినివాసంలో పికప్‌చేసుకుంటాడు. ఇంటికెళ్లేందుకుకూడా డబ్బులకోసం మిత్రునివద్ద చేతులు చాచేపరిస్థితి వచ్చిందని కాంబ్లి వాపోతున్నాడు.

# వాణిజ్యం

## ఆర్‌బిఐ సావరిన్ గోల్డ్ బాండ్ల జారీ

**ముంబై, ఆగస్టు 17:** ఈ నెలాఖరులో కేంద్ర ప్రభుత్వం సావరిన్ గోల్డ్ బాండ్ స్కీమ్ రెండవ సిరీస్ ఆగస్టు 22 నుంచి ప్రారంభమవుతోంది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా సావరిన్ గోల్డ్ స్కీమ్ రెండవ సిరీస్ ఆగస్టు 22 నుంచి 26 వరకు తెరవబడుతుంది. అంటే ఈ ఐదు రోజుల పాటు తక్కువ ధరకే బంగారాన్ని కొనుగోలు చేయవచ్చు. అయితే సావరిన్ గోల్డ్ బాండ్ స్కీమ్ 2022-23 సిరీస్-2 కోసం బంగారం ధరను ప్రభుత్వం ఇంకా నిర్ణయించలేదు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సావరిన్ గోల్డ్ బాండ్ స్కీమ్ సిరీస్ జూన్ నెలలో ప్రారంభించబడింది. దీని కింద జూన్ 20 నుంచి 24 వరకు చౌకగా బంగారాన్ని కొనుగోలు చేసేందుకు ప్రజలకు అవకాశం కల్పించారు. మొదటి సిరీస్ సమయంలో బంగారం ధర గ్రాముకు 5,091 రూపాయలుగా ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి కస్టమర్ల నుంచి మంచి స్పందన వచ్చింది. ఫిజికల్ గోల్డ్ డిమాండ్‌ను తగ్గించాలనే ఉద్దేశ్యంతో మొదటగా ప్రభుత్వ గోల్డ్ బాండ్ పథకాన్ని నవంబర్ 2015లో దేశంలో ప్రవేశపెట్టింది. దీని కింద ఒక వ్యక్తి ఆర్థిక సంవత్సరంలో గరిష్టంగా 500 గ్రాముల బంగారు బాండ్లను కొనుగోలు చేయవచ్చు. కొనుగోలుదారులు కేవలం ఒక్క గ్రాము నుంచి తమ పెట్టుబడులను ప్రారంభించవచ్చు. ఈ బంగారు బాండ్ కోసం ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసి డిజిటల్ మార్గంలో చెల్లించే పెట్టుబడిదారులు కూడా తగ్గింపు పొందుతారు. దీనివల్ల గ్రాముకు రూ.50 తగ్గింపు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంకు నిర్ణయించింది. దీని వల్ల ఆన్‌లైన్‌లో కొనుగోలు చేయడం లాభదాయకమని చెప్పుకోవాలి.



## మిరే అసెట్ ఎంఎఫ్ నుంచి రెండు కొత్త ఫండ్స్


**ముంబై, ఆగస్టు 17:** మిరే అసెట్ మ్యూచువల్ ఫండ్, భారతదేశంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న ఫండ్ సంస్థల్లో ఒకటి, తమ రెండు కొత్త ఫండ్స్ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. అవి మిరే అసెట్ గ్లోబల్ ఎలక్ట్రిక్ అండ్ అటానమస్ వెహికిల్స్ ఇటిఎఫ్‌సి ఫండ్ ఆఫ్ ఫండ్ మరియు మిరే అసెట్ గ్లోబల్ ఎక్స్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ టెక్నాలజీ ఇటిఎఫ్ ఫండ్ ఆఫ్ ఫండ్. భారతదేశంలోని మ్యూచువల్ ఫండ్ పరిశ్రమలో భవిష్యత్తు సాంకేతికతతో ప్రమేయం ఉన్న కంపెనీల ఆధారితమైన ఇటువంటి ఫండ్స్‌ను ప్రారభించడం ఇదే మొదటి సారి. మిరే అసెట్ గ్లోబల్ ఎలక్ట్రిక్ అండ్ అటానమస్ వెహికిల్స్ ఇటిఎఫ్‌సి ఫండ్




అండ్ ఫండ్ వివిధ భౌగోళిక ప్రదేశాల్లో ఎలక్ట్రిక్ మరియు అటానమస్ వాహనాలను, వాటికి సంబంధించిన సాంకేతికత, విడిభాగాలు, మెటీరియల్స్ అభివృద్ధి కోసం పనిచేసే కంపెనీల ఆధారితమైన విదేశీ ఇటిఎఫ్‌లలో మదుపు చేస్తుంది. మిరే అసెట్ గ్లోబల్ ఎక్స్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ టెక్నాలజీ ఇటిఎఫ్ ఫండ్ అండ్ ఫండ్ గ్లోబల్ ఎక్స్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ టెక్నాలజీ ఇటిఎఫ్ యూనిట్లలో మదుపు చేస్తుంది. కనీస మొత్తం ఐదువేలుగా మదుపుచేయాల్సి ఉంటుంది. తర్వాత రూ.1తో పెంచుకోవచ్చు. ఈ రెండు వైవిధ్యభరితమైన పోర్టుఫోలియోతో సంబంధిత ఫండ్స్‌లోని విద్యుత్, మరియు ఆటానమస్ వాహణాలు, కృత్రిమ మేధ టెక్నాలజీల్లో వివిధ దేశాలకు, పర్యావరణ వ్యవస్థకు చెందిన కంపెనీలపై అవగాహతో మదుపుచేస్తుందని సంస్థ మేనేజర్ సిద్ధార్థ్ శ్రీవాస్తవ వెల్లడించారు. గడచిన ఏడేళ్లలో 20.4శాతం రాబడిని ఎఐక్యూ సూచి అందించిందని సిద్ధార్థ్ వెల్లడించారు.

## గూగుల్ ఉద్యోగులకు షాక్ !

**వాషింగ్టన్, ఆగస్టు 17:** ఆర్థిక మాంద్యం ప్రపంచ దేశాల్ని ఆందోళనకు గురి చేస్తుంది. దీంతో అన్నీ రంగాలకు చెందిన జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఖర్చుల్ని తగ్గించుకుంటున్నాయి. నియామకాల్ని నిలిపివేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రముఖ టెక్ దిగ్గజం గూగుల్ కూడా భారీ ఎత్తున ఉద్యోగుల్ని తొలిగించనున్నట్లు తాజా పరిణామాలు చెబుతున్నాయి. గూగుల్ ఇటీవల రెండవ త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. ఆదాయాలు, రాబడుల పరంగా అంచనాల కంటే బలహీనంగా ఉండడంపై గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉద్యోగుల పనితీరును ప్రశ్నించారు. ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్నా, వారిలో పనిచేసేది కొంతమందేనంటూ టాప్ ఎగ్జిక్యూటివ్‌లతో జరిగిన ఇంటర్నల్ మీటింగ్‌లో పిచాయ్ అన్నట్లు తెలుస్తోంది. పిచాయ్ వ్యాఖ్యలతో గూగుల్




త్వరలో ఉద్యోగుల్ని తొలగించనుంది అంటూ పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. ఈ తరుణంలో ఉద్యోగుల్ని తొలగించేందుకు గూగుల్ సిద్ధమైంది. వచ్చే వార్షిక ఫలితాల విడుదల సమయానికి ఉద్యోగుల సేల్స్, ప్రొడక్టివిటీ విభాగాల్లో పర్‌పార్మెన్స్ బాగుంటే సరేసరి. లేదంటే వేటు తప్పదని గూగుల్ క్లౌడ్ సేల్స్ విభాగానికి చెందిన ఉద్యోగులతో తెలిపారు. ది న్యూయార్క్ పోస్ట్ కూడా గూగుల్ ఉద్యోగాల నియామకాన్ని నిలిపివేయడం, అదే సమయంలో తొలగింపుపై ఉద్యోగులు ఆందోళక వ్యక్తం చేస్తున్నారని తెలిపింది.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 105 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 127 |
| విత్ స్కిన్ | (with skin) | 184 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 210 |

## చక్కెర సంస్థపై ఎస్‌బిఐ దివాలా పిటీషన్





**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** దేశీయంగా అతి పెద్ద చక్కెర, ఇథనాల్ తయారీ సంస్థ బజాజ్ హిందుస్థాన్ షుగర్‌పై దివాలా చట్టం కింద చర్యలు తీసుకోవాలంటూ ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎస్‌బిఐ పిటీషన్ వేసింది. నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ అలహాబాద్ బెంచ్‌లో ఈ మేరకు అభ్యర్థన దాఖలు చేసింది. ఈ ఆర్థిక సంవత్సరం జూన్ త్రైమాసికంలో రుణ వాయిదా, కూపన్ రేటు వడ్డీ చెల్లింపుల్లో జాప్యం చేయడంతో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం కంపెనీ ఖాతాను మొండి పద్దు కింద వర్గీకరించినట్లు ఎస్‌బిఐ పేర్కొంది. కంపెనీ గత ఆర్థిక సంవత్సరంలో 5,607 కోట్ల రూపాయల టర్నోవర్‌పై 268 కోట్ల రూపాయల నికర నష్టం ప్రకటించింది. బజాజ్ హిందుస్థాన్ షుగర్‌కు ఉత్తరప్రదేశ్‌లో 14 ప్లాంట్లు ఉన్నాయి.

## స్టాక్ సూచీలకు కొనుగోళ్ల మద్దతు!

### లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, ఆగస్టు 17:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు తగ్గడంతో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపారు. దీంతో వరుసగా నాలుగో రోజూ లాభపడ్డాయి. విదేశీ ఇన్వెస్టర్లు కూడా కొనుగోళ్లకు దిగడం మార్కెట్లలో కొనుగోళ్ల సందడి నెలకొంది. దీంతో సెన్సెక్స్, నిఫ్టీలు ఫుల్ జోష్‌లో ఉన్నాయి. బుధవారం ట్రేడింగ్ ప్రారంభంలో సెన్సెక్స్ 59,938 పాయింట్ల వద్ద ప్రారంభమై ఇంట్రాడేలో 60,323 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి 417.92 పాయింట్లు పెరిగి 60,260.13 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 119 పాయింట్లు పెరిగి 17,944.25 పాయింట్ల వద్ద స్థిరపడింది. బజాజ్



ఫిన్‌సర్వ్, భారతీ ఎయిర్ టెల్, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టపోయాయి.

## ఫుల్‌బాల్ క్లబ్‌పై ఎలాన్ మస్క్ ఫోకస్

**వాషింగ్టన్, ఆగస్టు 17:** సోషల్ మీడియా దిగ్గజం ట్విట్టర్‌ను కొనుగోలు చేయాలన్న డీల్ నుంచి అర్థాంతంగా వైదొలగి న్యాయ పోరాటంలో చిక్కుకున్న ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఇప్పుడు ఇంగ్లిష్ ఫుల్ బాల్ క్లబ్ మాంచెస్టర్ యునైటెడ్ జట్టుపై కన్నేశారు. ఈ ప్రముఖ ఫుట్ బాల్ క్లబ్‌ను కొనుగోలు చేయాలని చూస్తున్నారు. ఈ విషయాన్ని ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. 'నిజం చెప్పాలంటే నేను రిపబ్లికన్ పార్టీ ఎడమ భాగాన్ని, డెమెక్రాటిక్ పార్టీ కుడి భాగాన్ని సపోర్ట్ చేస్తా' అని ట్వీట్ చేసిన ఎలాన్ మస్క్ ఆ వెంటనే 'నేను మాంచెస్టర్ యునైటెడ్‌ను కూడా కొంటున్నా. మీ అందరికీ స్వాగతం' అని మరో ట్వీట్ చేశారు. అయితే ఇలాంటి ట్వీట్ల విషయంలో మస్క్ వైఖరి ఏమిటో స్పష్టంగా తెలియనప్పటికీ, ఈ వార్త ఫుల్‌బాల్ వర్గాల్లో సర్వత్రా ఆసక్తి రేకెత్తించింది. ప్రస్తుతం అమెరికాకు చెందిన గ్లేజర్ కుటుంబం ఆధ్వర్యంలో ఉన్న మాంచెస్టర్ క్లబ్ కొన్నేళ్లుగా నిరాశపరుస్తోంది. దాంతో క్లబ్ బాధ్యతలు గ్లేజర్ నుంచి మరొకరు తీసుకోవాలని మాంచెస్టర్ అభిమానులు కోరుకుంటున్నారు. క్లబ్‌ను మస్క్ కొనుగోలు చేయాలని కొందరు భావిస్తున్నారు. అయితే ట్విట్టర్ కొనుగోలు నిర్ణయం నుంచి అర్థాంతరంగా తప్పుకున్న నేపథ్యంలో టెస్లా అధినేత ఎలాన్‌మస్క్ మాంచెస్టర్ క్లబ్ విషయంలో కూడా అదే చేస్తారని, అందుకే మస్క్ ట్వీట్లను అంత సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదని మరికొందరు అంటున్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.